

'ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో గడపాలి. అందుకు సంక్షేమ పథకాలు పెద్దన్న పాత్ర పోషించాలి'

సత్యమేవ జయతే

సాక్షి


WWW.SAKSHI.COM

పేజీలు: 16+16+12 వెల: ₹ 5.50

సంపుటి: 15 సంచిక: 270

బుధవారం 21-12-2022

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL


శ్రీ వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
మాట తప్పని, మడమ తిప్పని, విలువలకు విశ్వసనీయతకు,
ఎనలేని కీర్తి విలువలు గల రాజకీయాలకు మీరే స్ఫూర్తి,
అందుకే ప్రజలకు మీరంటే అనురక్తి,
సూర్యచంద్రుల్లా వెలుగుతోంది మీ ఘనకీర్తి...
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు
గౌ॥ శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు...
మద్దిశెట్టి వేణుగోపాల్, దర్శి శాసనసభ్యులు

సత్యమేవ జయతే

సాక్షి


WWW.SAKSHI.COM

పేజీలు: 16+16+12 వెల: ₹ 5.50

సంపుటి: 15 సంచిక: 270

బుధవారం 21-12-2022

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'పారిశ్రామిక రంగానికి దీటుగా సేద్యరంగం ఎదగాలి. వ్యవసాయ ఫలాలు పదింతలు పెరగాలి'



మా యువ ముఖ్యమంత్రివర్యులకు


జన్మదిన శుభాకాంక్షలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ...
ప్రజల హృదయాలలో శాశ్వత స్థానం సంపాదిస్తూ...
ఆంధ్ర ప్రజల అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న
మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు

శ్రీ వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి గారికి

మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు...










బాలినేని ప్రణీత్‌రెడ్డి

YSRCP యువ నాయకులు, ప్రకాశం జిల్లా.

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 16+16+12 వెల: ₹ 5.50
సంపుటి: 15
సంచిక: 270
బుధవారం 21-12-2022
SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL


'సామాన్యులకు వైద్యం ఏనాడూ ఖరీదుగా ఉండకూడదు. అందుకే అందరికీ ఆరోగ్యశ్రీ'



రూ.33 కోట్ల ప్రైజ్‌మనీ
దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు తొలిసారి నిర్వహించనున్న ఎస్ఏ టి20 లీగ్ ప్రైజ్‌మనీగా రూ.33 కోట్లు ఇవ్వనున్నట్లు లీగ్ కమిషనర్, మాజీ కెప్టెన్ గ్రేమ్ స్మిత్ వెల్లడించారు. జనవరి 10 నుంచి ఫిబ్రవరి 11 వరకు ఈ లీగ్ జరగనుంది. 10లో

కేంద్రానికి రూ.4 లక్షల కోట్లు
2014 నుంచి ఇప్పటివరకు ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాల విక్రయం ద్వారా కేంద్రానికి రూ.4 లక్షల కోట్లు వచ్చాయి.
వివరాలు 10లో ▸

వాహన పరిశ్రమ వృద్ధికి విఘాతం
అన్ని కార్లకు ఒకే పన్ను రేటు సరికాదని.. అది వాహన పరిశ్రమ వృద్ధికి విఘాతమని మారుతీ సుజుకీ చైర్మన్ భార్గవ వ్యాఖ్యానించారు.
వివరాలు 10లో ▸

డ్రగ్స్ టెస్టులకు సిద్ధం
'డ్రగ్స్ టెస్టులకు సిద్ధం. ఏం లేదని తేలితే చెప్పు దెబ్బలు తింటావా?' అని బీజేపీ నేత బండి సంజయ్‌కి కేటీఆర్ సవాల్ విసిరారు.
వివరాలు 6లో ▸

ఇంగ్లండ్ క్లీన్‌స్వీప్
టెస్టు సిరీస్‌ను ఇంగ్లండ్ 3-0తో సొంతం చేసుకుంది. స్వదేశంలో పాక్ 'క్లీన్‌స్వీప్' కావడం ఆ జట్టు చరిత్రలో ఇదే తొలిసారి.
వివరాలు 10లో ▸

న్యూస్‌రీల్

రామోజీ, చంద్రబాబు దగాకోరులు
రామోజీరావు, చంద్రబాబు దగాకోరులని రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు ధ్వజమెత్తారు. స్థిర నివాసం లేని వ్యక్తి చంద్రబాబు అని, పచ్చళ్లు అమ్ముకున్న రామోజీకి 2 వేల ఎకరాలు ఎలా వచ్చాయని నిలదీశారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎక్కడైనా అవినీతి చేశానని నిరూపించగలరా అని రామోజీకి, చంద్రబాబుకు సవాల్ విసిరారు.
వివరాలు 8 ▸

ఆ భూమి మాది కాదు: ఆర్టీసీ
బాపట్లలో వైఎస్సార్‌సీపీ కార్యాలయం నిర్మిస్తున్న స్థలం తమది కాదని ఆర్టీసీ సంస్థ ప్రకటించింది. 1990లో ఆర్టీసీకి కేటాయించిన ఆ స్థలాన్ని 2008లోనే అప్పటి టీడీపీ ప్రభుత్వం రద్దు చేసి ఏపీఐఐసీకి అప్పగించిందని తెలిపింది.
వివరాలు 2 ▸

ఒదిగితేనే ఎదుగుదల

అధికారంలో ఉన్న వారు ఇది నేర్చుకోవాలి.. ప్రభుత్వ సెమీ క్రిస్మస్ వేడుకల్లో సీఎం జగన్

- ప్రజలకు సేవకులమని గుర్తుపెట్టుకోవాలి.. మన నుంచి దేవుడు కోరుకునేది అదొక్కటే
- ఇంకా గొప్ప సేవకుడిగా మీ అందరికీ సేవచేసే అవకాశం దేవుడు ఇవ్వాలని కోరుకుంటున్నాను
- క్రిస్మస్ కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి


విజయవాడలో ప్రభుత్వం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్

సాక్షి, అమరావతి: అధికారంలో ఉన్న వారు ప్రజలకు సేవకులుగా ఒదిగి ఉండటం నేర్చుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు. విజయవాడలోని ఎ-ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం సెమీక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించి తేనీటి విందు ఏర్పాటుచేసింది. రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్ కేక్ కట్‌చేసి క్రైస్తవ ప్రముఖులకు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉండి ఇంకా ఒదిగి ఉండేలా నేర్చుకోవాలన్నారు. ప్రజలకు ఇంకా మంచిచేసే అవకాశం.. గొప్ప సేవకుడిగా ఉండేలా దేవుడు అవకాశం ఇవ్వాలని సీఎం ఈ సందర్భంగా ప్రార్థించారు. ముఖ్యమంత్రి ఇంకా ఏమన్నారంటే..

ఈ రోజు నాతో పాటు వేదికపై ఉన్న పెద్దలు మోస్ట్ రెవరెండ్ జోసెఫ్, డాక్టర్ జార్జ్, పాస్టర్ జాన్‌వెస్లీ, బాలస్వామి, ఇక్కడ ఉన్న ఫాదర్లు, పాస్టర్లే కాకుండా ఇక్కడికి వచ్చినా, రాలేకపోయినా నా అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ములందరికీ కూడా ఈ క్రిస్మస్ మాసంలో ఈ వేడుక జరుపుకుంటున్న

మిగతా 2వ పేజీలో ▶

> దేవుడు మన నుంచి కోరుకునేది ఒక్కటే.. అధికారంలో ఉన్న వారు అధికార దర్పంతో వ్యవహరించకూడదని, వారు ప్రజలకు సేవకులుగా ఉండాలని కోరుకుంటాడు. నేను అదే నమ్ముతాను. దేవుడి ఆశీస్సులతో మీ అందరి చల్లని దీవెనలతో ఇంకా గొప్ప సేవకుడిగా ఉండాలని కోరుకుంటున్నాను.
> \- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సచివాలయాల సేవలూ
ఇంటి వద్దకే!

- ఇంటి నుంచే వివిధ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం
- ఇందుకోసం వెబ్‌సైట్‌లో మార్పులు.. ప్రస్తుతం సచివాలయాల్లో అందుబాటులో 545 రకాల ప్రభుత్వ సేవలు
- సేవలందించడానికి వీలుగా అవన్నీ ఒకే పోర్టల్ ద్వారా అందుబాటులోకి..
- సిబ్బంది ఆమోదం తర్వాత ఇంటి వద్దే సర్టిఫికెట్లు



సాక్షి, అమరావతి: ఇంట్లో కూర్చొని ఆన్‌లైన్‌లో సినిమా, బస్, రైలు టిక్కెట్లు బుక్ చేసుకున్నట్టే.. గ్రామ, వార్డు సచివాలయాల సేవలు కూడా ఆన్‌లైన్ ద్వారా అందుబాటులోకి రానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం ప్రజలు ఇంటి వద్దనే ఉండి దరఖాస్తు చేసుకునేలా గ్రామ, వార్డు సచివాలయాల వెబ్‌సైట్‌ను తీర్చిదిద్దుతోంది. దీని ద్వారా ప్రభుత్వం సచివాలయాల్లో

మిగతా 2వ పేజీలో ▶

వెంటనే రుణాలివ్వండి

- మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపించే అర్హులకు సహకరించండి
- బ్యాంకర్ల ఉప కమిటీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం
- దరఖాస్తు చేసుకున్న వారందరికీ రుణాలివ్వాలి
- రుణాల మంజూరులో రిసోర్సు పర్సన్లను భాగస్వామ్యం చేయాలి

6లో



159 స్పెషలిస్ట్ వైద్య పోస్టుల భర్తీ పూర్తి



- 12 విభాగాల్లో నియామకం.. 89 పోస్టులు శాశ్వత, 70 పోస్టులు కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ

6లో

తలసేమియాతో బాధపడుతున్న బాలికకు సీఎం భరోసా

- శాన్వికకు సహాయం చేస్తానని సీఎం హామీ.. అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఆదేశాలు

2లో

క్లుప్తంగా...

యడ్లపల్లిలో నేడు సీఎం జగన్ పర్యటన

సాక్షి,అమరావతి: సీఎం వైఎస్ జగన్ ఈ నెల 21న (బుధవారం) బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం యడ్లపల్లిలో పర్యటించను న్నారు. ఉదయం 10 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి 11 గంటలకు యడ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేరుకుంటారు. 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 8 వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొంటారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 1.30 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి 2.00 గంటలకు తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

రాజ్యసభ ప్యానల్ వైస్ చైర్మన్‌గా విజయసాయిరెడ్డి

- తొలిసారి నామినేటెడ్ ఎంపీ పీటీ ఉష కూడా..
- రాజ్యసభలో చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ వెల్లడి



సాక్షి, న్యూఢిల్లీ: రాజ్యసభ ప్యానల్ వైస్ చైర్మన్‌గా వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయసాయి రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజ్యసభలో ప్రకటించారు. మంగళవారం సభ ప్రారంభమయ్యాక ఆయా స్టాండింగ్ కమిటీల నివేదికలు ప్రవేశపెట్టిన అనంతరం చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ప్యానల్ వైస్ చైర్మన్లుగా విజయసాయిరెడ్డి, పీటీ ఉషలను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 19 నుంచి ఈ నియామకం వర్తిస్తుందని చెప్పారు. రాజ్యసభ చరిత్రలో రాష్ట్రపతి నామినేట్ చేసిన సభ్యుడు/సభ్యురాలు ప్యానెల్ వైస్ చైర్మన్ బాధ్యతల్లో నియమితులు కావడం ఇదే తొలిసారి అని తెలిపారు. అనంతరం సభ్యులంతా విజయసాయిరెడ్డి, పీటీ ఉషలను అభినందించారు. విజయసాయిరెడ్డి రాజ్యసభ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 7న భువనేశ్వర్ కలితా, ఎల్‌హనుమంతయ్య, తిరుచ్చి శివ, సుఖేందు శేఖర్‌రాయ్, సస్మిత్ పాత్రా, సరోజ్ పాండే, సురేంద్రసింగ్ నాగర్‌లను ప్యానెల్ వైస్ చైర్మన్లుగా నియమించిన విషయం విదితమే. వైఎస్సార్‌సీపీ లోక్‌సభా పక్ష నేత మిథున్‌రెడ్డి లోక్‌సభలో ప్యానెల్ స్పీకర్‌గా వ్యవహరిస్తున్న విషయం విదితమే.

రక్తదాతల నుంచి అనూహ్య స్పందన

- ఇంకా పేరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలనుకున్న వారు చేసుకోండి
- ప్రభుత్వ స్కిల్ డెవలప్‌మెంట్ సలహాదారులు చల్లా మధుసూదన్‌రెడ్డి

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేయనున్న రక్తదాన కార్యక్రమానికి ప్రపంచ వ్యాప్తంగా అనూహ్య స్పందన వస్తోందని ప్రభుత్వ సలహాదారు(స్కిల్ డెవలప్ మెంట్) చల్లా మధుసూదనరెడ్డి తెలిపారు. ఇంకా పేరు నమోదు చేసుకోవాలనుకున్న వారు త్వరపడి www. ysrcpblooddonation. com వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఇది గాక ఆఫ్‌లైన్‌లో రక్తదానం చేసేందుకు పలువురు ఆసక్తి చూపారని తెలిపారు.

ఆస్ట్రేలియాలో రక్తదాన శిబిరం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆస్ట్రేలియా వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ సి.సూర్యనారాయణరెడ్డి పర్యవేక్షణలో కృష్ణారెడ్డి, భరత్, బ్రహ్మారెడ్డి ,రామాంజీ తదితరులు ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్‌లో మంగళవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ప్రవాసాంధ్రులు మాట్లాడుతూ సీఎం జగన్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకుంటూ జనరంజక పాలన కొనసాగించాలన్నారు.

ట్యాబ్‌లపై తప్పుడు రాతలు.. ప్రజల దృష్టి మళ్లించేందుకే..

పచ్చ మీడియా కథనాలను ఖండించిన విద్యాశాఖ



సాక్షి, అమరావతి : ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులను అత్యుత్తమ ప్రమాణాలతో ప్రపంచస్థాయి పౌరులుగా తీర్చిదిద్ది వారు అంతర్జాతీయ అవకాశాలను కూడా అందుకునేలా రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలుచేస్తుంటే.. వాటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఒక వర్గానికి చెందిన పచ్చ మీడియా ఇష్టారాజ్యంగా తప్పుడు వార్తలు వండి వారుస్తోంది. రాష్ట్రంలో 5.18 లక్షల మంది విద్యార్థులు, టీచర్లకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను బుధవారం సీఎం చేతుల మీదుగా పంపిణీ చేయించేందుకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లుచేసిన సంగతి తెలిసిందే. ఈ తరుణంలో మంగళవారం ఒక వర్గానికి కొమ్ముకాస్తున్న పచ్చపత్రిక 'ల్యాప్ పోయి ట్యాబ్ వచ్చే'.. అంటూ అసత్యాలతో ఓ కట్టుకథను అల్లింది. ఇందులోని అంశాలన్నీ పూర్తిగా అవాస్తవం, సత్యదూరమని విద్యాశాఖ మంగళవారం తీవ్రంగా ఖండించింది. వాస్తవాలేమిటో సవివరంగా ప్రకటించింది. ఆ వివరాలు..

తప్పుడు వార్తలోని మొదటి ఆరోపణ

రాష్ట్రంలోని 9 నుంచి 12వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి నేడు కేవలం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు మాత్రమే అందిస్తోంది.

వాస్తవం ఇదీ: ఇది నిజం కాదు. గతంలో అమ్మఒడికి బదులు విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే, ప్రస్తుతం ఇస్తున్న ట్యాబ్ అమ్మఒడికి అదనం. ఈ ట్యాబ్, ఈ-కంటెంటు ఖరీదు రూ.31,899. దీనివల్ల ప్రతి విద్యార్థికీ అమ్మఒడికి అదనంగా అంతకుమించిన లబ్ధి కలుగుతోంది. విద్యార్థికి 8, 9 తరగతుల కంటెంట్‌ను సెక్యూర్డ్ డిజిటల్ (ఎస్డీ) కార్డు ద్వారా ప్రస్తుతం అందిస్తున్నారు. వచ్చే ఏడాది పదో తరగతి కంటెంట్‌ను అప్‌లోడ్ చేస్తారు. దీనివల్ల 4,59,564 మంది విద్యార్థులకు అత్యుత్తమ ఈ-కంటెంట్ ఈ ట్యాబ్‌ల ద్వారా అందుతుంది. అంతేకాక.. 4, 5, 6, 7, 9, 10 తరగతులకు సంబంధించిన 32 లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా బైజూస్ ఈ-కంటెంట్‌ను అందుబాటులోకి తెచ్చాం. దీని ఖరీదు బహిరంగ మార్కెట్లో రూ.15వేలు.

రెండో ఆరోపణ

అమ్మఒడికి రూ.15వేలు ఇస్తుండగా.. విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందించేందుకు రూ.21వేలు ఖర్చవుతుందని ఆ ప్రాజెక్టును ప్రభుత్వం అటకెక్కించింది.

వాస్తవం ఇదీ: ఈ ఆరోపణా అవాస్తవమే. గత ఏడాది ల్యాప్‌టాప్ చిప్‌ల కొరత ఏర్పడింది. దీనివల్ల ల్యాప్‌టాప్‌ల విక్రేతలు కోట్ చేసిన ధర అంచనా విలువకన్నా 16 శాతం మేర అధికంగా ఉంది. అంతేకాక.. వారు నిర్ణీత సమయం కన్నా 200 రెట్లు ఆలస్యంగా సరఫరా చేస్తామని, ఆ మేరకు తమకు వ్యవధి ఇవ్వాలని అడిగారు. ఈ రెండింటినీ దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీవల్ల ప్రయోజనం ఉండదని ప్రభుత్వం భావించింది. పైగా.. ల్యాప్‌టాప్‌ల కోసం 22 శాతం మంది విద్యార్థులు మాత్రమే ఆప్షన్ ఇచ్చారు. కానీ, ఇప్పుడు 8వ తరగతిలోని వంద శాతం మంది విద్యార్థులు అమ్మఒడి కింద ఇచ్చే నిధులతో పాటు ట్యాబ్‌లను కూడా అందుకోనున్నారు.

తలసేమియాతో బాధపడుతున్న బాలికకు సీఎం భరోసా

- శాన్వికకు ప్రభుత్వం తరఫున సహాయం చేస్తానని సీఎం హామీ
- అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఆదేశాలు
- బాలికకు ధైర్యం చెప్పిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



నిషితకుమారితో మాట్లాడి శాన్విక ఆరోగ్యం గురించి తెలుసుకుంటున్న సీఎం వైఎస్ జగన్

దర్శి: ప్రకాశం జిల్లా దర్శి పట్టణానికి చెందిన తలసేమియా బాధిత బాలికకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆపన్నహస్తం అందించారు. దర్శిలో మంగళవారం జరిగిన ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ కుమారుడి రిసెప్షన్ వేడుకలకు హాజరైన ముఖ్యమంత్రి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన నిషితకుమారి ఏకైక సంతానం అయిన ఎనిమిదేళ్ల బసవనాట శాన్విక అనారోగ్య పరిస్థితిని స్థానికులు, నాయకులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. శాన్విక తలసేమియాతో బాధపడుతోందని, నెలకు రెండుసార్లు రక్త మార్పిడి చేయించాల్సి వస్తోందని చెప్పారు. నెలకు రూ.12 వేలకుపైగా ఖర్చవుతున్నట్లు తెలిపారు. ఓ నెగిటివ్ గ్రూపు రక్తం దొరకటం కూడా కష్టంగా ఉందన్నారు. పాపకు బోన్‌మ్యారో (ఎముక మజ్జ) చికిత్స చేయించాలని, అందుకు దాదాపు రూ.30 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు చెప్పినట్లు సీఎంకు తెలిపారు. గ్రామ సచివాలయంలో వెటర్నరీ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నానని, సుమారు ఆరేళ్ల కిందట తన భర్త తనను పట్టించుకోకుండా వదిలేసి ఇంటినుంచి వెళ్లిపోయాడని బాలిక తల్లి నిషితకుమారి చెప్పారు. తన ఉద్యోగంతో కుటుంబాన్ని పోషించుకుంటున్నానని, లక్షలు ఖర్చు పెట్టి వైద్యం చేయించే స్థోమత లేదని ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు. ప్రస్తుతం తల్లిదండ్రుల వద్ద ఉంటున్నానని, వారి పోషణ బాధ్యత కూడా తానే చూసుకుంటున్నానని తెలిపారు. చిన్నారి శాన్వికతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడారు. అధైర్యపడవద్దని, ప్రభుత్వం తరఫున సహాయం చేస్తామని బాధితురాలి కుటుంబానికి ధైర్యం చెప్పారు. అవసరమైన ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ దినేష్ కుమార్‌ను ఆదేశించారు.

జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటాం

పాప నాకు ప్రాణం.. నా పాపకు ప్రాణం పోస్తానన్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి నేను జీవితాంతం రుణ పడి ఉంటా. నువ్వు బాధపడకు.. నేను చూసుకుంటానని ఆయన నాకు భరోసా ఇచ్చారు. వెంటనే నా పాపకు వైద్యం చేయించాలని అధికారులను ఆదేశించారు. మధ్యాహ్నం కల్లా సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి, కలెక్టర్ దినేష్‌కుమార్ నుంచి, తహశీల్దార్ కార్యాలయం నుంచి ఫోన్‌లు చేసి పాప వివరాలు తీసుకున్నారు. నా పాపకు ప్రాణం పోస్తున్నారు. నాకెంతో సంతోషంగా ఉంది.

– నిషితకుమారి, శాన్విక తల్లి

సచివాలయాల సేవలూ ఇంటి వద్దకే!

▶ మొదటి పేజీ తరువాయి

అందజేస్తున్న 545 రకాల ప్రభుత్వ సేవలు ప్రజల ముంగిటకే వస్తాయి. ఇంట్లో ఇంటర్‌నెట్‌తో కూడిన స్మార్ట్‌ఫోన్/ల్యాప్‌టాప్/డెస్క్‌టాప్ ఉంటే చాలు.. ఎవరైనా తమ వ్యక్తిగత మెయిల్ ఐడీల ద్వారా 545 రకాల ప్రభుత్వ సేవలకు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఇంటి వద్దే ధ్రువీకరణ పత్రాలు పొందే వీలు..

రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక పాలనలో విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చింది. దీంతో ప్రజలు తమ సొంత గ్రామం దాటి వేరే ఊరు వెళ్లాల్సిన అవసరం లేకుండానే సొంత ఊరిలోనే 545 రకాల ప్రభుత్వ సేవలను పొందుతున్నారు. ప్రతి నెలా పంపిణీ చేసే పింఛన్లు, రేషన్ వంటివాటిని ఇప్పటికే వలంటీర్ల ద్వారా లబ్ధిదారుల వద్దకే ప్రభుత్వం చేరవేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రజలు ప్రభుత్వ సేవలు పొందడానికి సచివాలయానికి కూడా వెళ్లాల్సిన అవసరం కూడా లేకుండా ఇళ్ల వద్దకే ప్రభుత్వ సేవలను తీసుకువెళ్లనుంది. ఈ క్రమంలో ఎవరైనా ఇంటి వద్ద నుంచే ఆన్‌లైన్ ద్వారా సచివాలయాల సేవలకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆ దరఖాస్తులు నేరుగా ఆయా శాఖల సిబ్బందికి చేరతాయి. వాటి ఆమోదం అనంతరం తిరిగి మెయిల్ ఐడీ ద్వారా ఆ సేవలకు సంబంధించిన సర్టిఫికెట్లను ఇంటి వద్దనే పొందే వీలుంటుందని అధికారులు వెల్లడించారు.

నూతన వధూవరులకు సీఎం జగన్ ఆశీర్వాదం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం ప్రకాశం జిల్లా దర్శిలో స్థానిక ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ కుమారుడు రాజీవ్, రోహితల వివాహ రిసెప్షన్ వేడుకలకు హాజరయ్యారు. నూతన వధూవరులకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ముఖ్యమంత్రికి మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, వైఎస్సార్‌సీపీ రీజినల్ కో ఆర్డినేటర్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ ఘనస్వాగతం పలికారు. రిసెప్షన్‌కు పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. – దర్శి

ఒదిగితేనే ఎదుగుదల

▶ మొదటి పేజీ తరువాయి

శుభసందర్భంలో అందరికీ మెర్రీ క్రిస్మస్ తెలియజేస్తున్నాను. కాసేపటి క్రితం ఇక్కడికి వచ్చాక ఏం మాట్లాడాలని అడిగాను. దేవుడి గురించి చెప్పాలంటే నా కంటే ఇక్కడ ఉన్న వారు చాలా చక్కగా చెబుతారు. మనం నేర్చుకోదగ్గ పాఠం ఒకటి ఉంది. మన నుంచి దేవుడు కోరుకునేది ఒక్కటే. అధికారం అన్నది అధికారం కాదు. అధికారంలో ఉన్నవాళ్లు ప్రజలకు ఇంకా ఒదిగి ఉండాలి. ఇంకా సేవకులమని గుర్తుపెట్టుకోవాలి. ఈరోజు నేను మీ బిడ్డగా ఉన్నానంటే అందుకు దేవుడి దయ, మీ అందరి చల్లని దీవెనలే కారణం. దేవుడి దయతో ఇంకా మంచిచేసే అవకాశం.. ఇంకా ఒదిగి ఉండే అవకాశం దేవుడు ఇవ్వాలని, ఇంకా గొప్ప సేవకుడిగా మీ అందరికీ సేవచేసే అవకాశం దేవుడు ఇవ్వాలని మనసారా కోరుకుంటున్నాను. ఈ క్రిస్మస్ సందర్భంగా ప్రతి ఇంట్లో ఉన్న వారికి మరొక్కసారి మెర్రీ క్రిస్మస్ శుభాకాంక్షలు అంటూ సీఎం జగన్ తన సందేశాన్ని అందించారు.

క్రీస్తు జననం లోకానికి పండుగ

ఇక ఏపీ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా మాట్లాడుతూ క్రీస్తు జననం లోకానికి పండుగ అన్నారు. సీఎం వైఎస్ జగన్ అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలోని అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమానికి సువర్ణాధ్యాయం మొదలైందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ముస్లిం మైనార్టీల కోసం కేవలం రూ.2,655కోట్లు ఖర్చుచేస్తే వైఎస్సార్‌సీపీ మూడున్నరేళ్లలో రూ.20,330.63 కోట్లు ఖర్చుచేయడం గొప్ప విషయమన్నారు. ప్రభుత్వ సలహాదారు (సామాజిక న్యాయం) జూపూడి ప్రభాకర్, ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, బిషప్ రాజారావు, హోసన్న మినిస్ట్రీస్ జాన్‌వెస్లీ, బందెల రాజు మాట్లాడారు.

ఉత్తమ సేవలకు అవార్డులు అందించిన సీఎం

ఇక పలు రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన ఏడుగురికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవార్డులు అందజేశారు. సామాజిక సేవలో ఉన్నం మేరీ సుజాత, వల్లూర్ అశోక్‌కుమార్.. వైద్య రంగంలో డాక్టర్ కోలా విజయ కిసింజెర్.. విద్యా రంగంలో కంచి డొమినిక్‌రెడ్డి, డాక్టర్ ఎం. సంద్ర కార్మెల్ సోఫియా.. సాహిత్యంలో తేర జాన్‌జర్షన్ శ్రీనివాస్, పెద్దేటి యోహాన్‌లకు అవార్డులను అందించి సత్కరించారు.

తేనేటి విందులో సీఎం వైఎస్ జగన్

అనంతరం ఇచ్చిన తేనేటి విందులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోపాటు ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, మంత్రులు అంబటి రాంబాబు, ఆదిమూలపు సురేష్, తానేటి వనిత, విడదల రజిని, జోగి రమేష్, కారుమూరి నాగేశ్వరరావు, శాసన మండలి వైస్ చైర్మన్ జకియాఖానం, ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్యేలు వెలంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ రుహుల్లా, కృష్ణాజిల్లా జెడ్పీ చైర్మన్ ఉప్పాల హారికా రాము, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఏపీ ఫైబర్‌నెట్ చైర్మన్ పి.గౌతంరెడ్డి, విజయవాడ తూర్పు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దేవినేని అవినాష్, పలువురు క్రైస్తవ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయం నిర్మిస్తున్న భూమి మాది కాదు: ఆర్టీసీ

2003 నుంచి ఆ భూమి ఏపీఐఐసీ ఆధీనంలోనే ఉంది

సాక్షి, అమరావతి: బాపట్లలో వైఎస్సార్‌సీపీ కార్యాలయం నిర్మిస్తోన్న స్థలం ఆర్టీసీది కాదని ఆ సంస్థ ప్రకటించింది. 'ఆర్టీసీ స్థలంలో వైఎస్సార్ సీపీ కార్యాలయం' అని కొన్ని పత్రికలు ప్రచురించిన కథనం పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేసింది. 1990లో ఆర్టీసీకి కేటాయించిన ఆ స్థలాన్ని 2003లోనే అప్పటి టీడీపీ ప్రభుత్వం రద్దు చేసి ఏపీఐఐసీకి తిరిగి అప్పగించిందని మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఆ ప్రకటనలో పేర్కొన్న వివరాల ప్రకారం..1990లో ఏపీఐఐసీ బాపట్లలో సర్వే నంబర్ 1291/2ఏతో ఉన్న 10.62 ఎకరాలను ఆర్టీసీకి కేటాయించింది. సేల్ డీడ్ ద్వారా రూ.3.60 లక్షలకు కేటాయించడంతో ఆర్టీసీ ఆ భూమిని 1990 జనవరి 1న తమ ఆధీనంలోకి తీసుకుంది. అందులో 6.54 ఎకరాల్లో ఆర్టీసీ బస్ స్టేషన్‌ను నిర్మించి మిగిలిన 4.08 ఎకరాలను భవిష్యత్ అవసరాల కోసం ఉంచింది. ఆ భూమిని నిరుపయోగంగా ఉంచడం ఒప్పంద నిబంధనలకు విరుద్ధమని 2003లో అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఆర్టీసీకి నోటీసులిచ్చారు. 2003, డిసెంబర్ 8న ఆ భూమిని ఏపీఐఐసీ తిరిగి స్వాధీనం చేసుకుంది. ఆ భూమి ఏపీఐఐసీకి చెందినదని బోర్డు కూడా ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి ఆ భూమిపై ఆర్టీసీకి ఎలాంటి హక్కు లేదు. ఆ భూమి ఏపీఐఐసీ ఆధీనంలోనే ఉంది. ఆ భూమిని ఏ సంస్థకైనా కేటాయించే అధికారం ఏపీఐఐసీకి ఉంది. అందులో ఆర్టీసీకి ఎలాంటి ప్రమేయం ఉండదు' అని వివరించింది.

ఘనంగా సీఎం జగన్ ముందస్తు జన్మదిన వేడుకలు


- రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు నాటిన వైఎస్సార్‌సీపీ పార్టీ శ్రేణులు, ప్రజలు
- శ్రీకాకుళం జిల్లా లావేరులో మెగా రక్తదాన శిబిరం
- వివిధ క్రీడల్లో పోటీలు.. విజేతలకు బహుమతులు
- గొల్లపూడిలో 600 కిలోల భారీ కేక్‌ను కట్ చేసిన నేతలు.. నేడూ కొనసాగనున్న వేడుకలు



గొల్లపూడిలో 600 కిలోల కేక్ కట్ చేస్తున్న మంత్రి మేరుగు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు



విశాఖలో మొక్క నాటిన మేయర్, ప్రజాప్రతినిధులు, అధికారులు



రాజమహేంద్రవరంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు విద్యార్థినుల శుభాకాంక్షలు

సాక్షి, నెట్‌వర్క్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదినాన్ని పురస్కరించుకుని గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. వీటిలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మూడు రోజుల వేడుకల్లో భాగంగా రెండో రోజు మంగళవారం వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటారు. కడపలో మహిళలకు కబడ్డీ, లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్స్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. మేయర్ సురేష్‌బాబు, హరూన్ బజాజ్ ఎండీ అహ్మద్‌బాషా పర్యవేక్షించారు. బద్వేలులోని బీఆర్ అంబేడ్కర్ గురుకుల స్కూల్‌లో ఎమ్మెల్యే దాసరి సుధ, జమ్మలమడుగు నియోజకవర్గం గుండ్లకుంటలో మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి మొక్కలు నాటారు. వేములలోని వి.కొత్తపల్లెలో వైఎస్సార్‌సీపీ నేత భాస్కర్‌రెడ్డి కేక్ కట్ చేశారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో మంత్రి ఉషశ్రీ చరణ్, రాయదుర్గంలో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, శింగనమలలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, అనంతపురంలో ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి, తాడిపత్రిలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ఉరవకొండలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి తదితరులు మొక్కలు నాటారు. అనంతపురంలో విద్యార్థులు సీఎం జగన్ ఫొటోతో కూడిన మాస్కులు ధరించి సందడి చేశారు. శ్రీసత్యసాయి జిల్లా కదిరిలో ఎమ్మెల్యే డాక్టర్ సిద్ధారెడ్డి, హిందూపురంలో ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్, మడకశిరలో ఎమ్మెల్యే తిప్పేస్వామి, పెనుకొండలో ఎమ్మెల్యే శంకర నారాయణ మొక్కలు నాటారు. శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం వెంకటాపురంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రకాశం జిల్లాలో వైఎస్సార్‌సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి, జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలు బుర్రా మధుసూదన్ యాదవ్, కేపీ నాగార్జునరెడ్డి తదితరులు పలుచోట్ల మొక్కలు నాటారు. నూజివీడు మండలం తుక్కులూరులో ఉన్న జీబీఎల్ వృద్ధాశ్రమంలో ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు పండ్లు పంపిణీ చేశారు. రాజమహేంద్రవరంలో విద్యార్థులతో సీఎం జన్మదిన వేడుకలను నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా, రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిళారెడ్డి పాల్గొన్నారు. ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడిలో 600 కేజీల కేక్‌ను నాయకులు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి మేరుగు నాగార్జున, ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్యేలు సామినేని ఉదయభాను, వెలంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు, కైలే అనిల్ కుమార్, వసంత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఎమ్మెల్సీలు ఎండీ రుహుల్లా, లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురామ్, విజయవాడ మేయర్ భాగ్యలక్ష్మి, తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్ పాల్గొన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో మొక్కలు నాటారు. విశాఖ స్విపర్ పార్క్‌లో జిల్లా కలెక్టర్ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు, నెడ్‌క్యాప్ చైర్మన్ కేకే రాజు, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, గాజువాకలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మొక్కలు నాటారు. క్వీన్ మేరీ పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ బహుమతులు అందజేశారు. డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు, మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యేలు పెట్ల ఉమాశంకర్ గణేష్, ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, చెట్టి పాల్గుణ, కె.భాగ్యలక్ష్మి, నాగులాపల్లి ధనలక్ష్మి వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటారు. విజయనగరం జిల్లాలో డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎమ్మెల్యేలు బొత్స అప్పలనరసయ్య, అప్పలనాయుడు, కర్నూలు జిల్లాలో మంత్రి గుమ్మనూరు జయరాం, నంద్యాల, కర్నూలు జిల్లాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, బీవై రామయ్య ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటారు.



శుద్ధి, అశుద్ధి అనేవి ఆ వ్యక్తి మీద ఆధారపడి ఉంటాయి.
ఎవరూ మరొకరిని శుద్ధి గావించలేరు.
– బౌద్ధ ధర్మం

సాక్షి
బుధవారం, డిసెంబర్, 21

ఆలోచనలు భేష్... ఆచరణ?

అవును. నాలుగేళ్ళ చర్చోపచర్చల తర్వాత ప్రపంచ జీవవైవిధ్య పరిరక్షణ ఒప్పందం (సీబీడీ)పై ఆలోచన ముందుకు కదిలింది. ఏకంగా 190కి పైగా దేశాలు ఈ ఒప్పందం చేసుకోవడం, ఘనంగా 23 భారీ లక్ష్యాలు అందులో ప్రస్తావించడం కచ్చితంగా చరిత్రాత్మకం. ఈ భారీ ఆలోచనకు కీలకమైన ఆచరణే ఇక మిగిలింది. కెనడాలోని మాంట్రియల్‌లో ఐక్యరాజ్య సమితి సారథ్యంలో జరిగిన జీవవైవిధ్యంపై భాగస్వామ్యపక్షాల 15వ సదస్సు (కాప్15) అక్షరాలా ఒక మైలురాయి. అయితే, ఐరాస పెద్దలే అన్నట్టు అన్నీ సత్వరం అమలుచేసి, పురోగతి సాధిస్తేనే విజయం సాధ్యం. అందుకే, ఈ చరిత్రాత్మక పరిణామంపై ఏకకాలంలో ఇటు ఆశలూ, అటు అనుమానాలూ తలెత్తుతున్నాయి.

డిసెంబర్ 7 నుంచి 19 వరకు జరిగిన 'కాప్15'లో 196 దేశాల అధికారిక ప్రతినిధులు, 10 వేల మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. మొన్న నవంబర్ 20న ఈజిప్ట్‌లో 27వ ఐరాస పర్యావరణ సదస్సు (కాప్ 27) ముగిసిందో లేదో, ఈ జీవవైవిధ్య సదస్సు జరిగింది. ప్రకృతిని కాపాడకుండా, పునరుద్ధరించకుండా భూతాపోన్నతిని 1.5 డిగ్రీలకే పరిమితం చేయడం కుదిరేపని కాదు. అలా జీవవైవిధ్య సదస్సులు కీలకం. అయితే తుపానులు, కరిగిపోతున్న హిమానీనదాలతో పర్యావరణ సంక్షోభం కళ్ళకు కట్టినట్టు, జీవవైవిధ్య నష్టం తెలియదు. అందుకే, తీవ్రంగా పరిగణించక తప్పు చేస్తుంటారు. ఈ సదస్సులకు దేశాధినేతలెవరూ హాజరు కారు. సీబీడీ నిబంధనలు, లక్ష్యాలపై పర్యవేక్షణా తక్కువే. వెరసి పర్యావరణ సదస్సులంత ప్రచారం, రాజకీయ పటాటోపం కనిపించవు.

నిజానికి, మూడు దశాబ్దాల క్రితమే 1992లో రియో డిజెనీరోలో జరిగిన ధరిత్రి సదస్సులోనే 150 మంది ప్రభుత్వ నేతలు సీబీడీపై తొలిసారి సంతకాలు చేశారు. జీవవైవిధ్య పరిరక్షణ దాని ప్రధాన ఉద్దేశం. ఆపైన ఆ ఒప్పందానికి మొత్తం 196 దేశాలు ఆమోదముద్ర వేశాయి. అమెరికా మాత్రం ఆమోదించలేదు. అలాగని సంక్షోభం లేదని కాదు. రానున్న రోజుల్లో 34 వేల వృక్ష జాతులు, 5200 జంతు జాతులు అంతరించిపోతాయని ఐరాస అంచనా. ప్రపంచంలోని పక్షిజాతుల్లో ప్రతి ఎనిమిదింటిలో ఒకటి కనుమరుగవుతుందట. అలాగే, భౌగోళిక జీవవైవిధ్యానికి ఆలవాలమైన సహజ అరణ్యాల్లో దాదాపు 45 శాతం ఇప్పుడు లేవు. ఇందులో అధికభాగం గత శతాబ్దిలో సాగిన విధ్వంసమే. తలసరి కర్బన ఉద్గారాల పెరుగుదల, ఉష్ణోగ్రతల్లో మార్పులకు ఇది కారణమని గుర్తించట్లేదు. అదే సమస్య. ఈ నేపథ్యంలో జీవవైవిధ్య నష్టాన్ని నివారించి, 2030 నాటి కల్లా ప్రకృతిని మళ్ళీ దోవలో పెట్టడమే లక్ష్యంగా తాజా 'కాప్15' జరిగింది.

పర్యావరణ మార్పులపై 2015లో జరిగిన ప్యారిస్ ఒప్పందం ఎలాంటిదో, జీవవైవిధ్య పరిరక్షణకు ఈ 'కాప్15' మాంట్రియల్ ఒప్పందం అలాంటిదని విశ్లేషకుల మాట. పారిశ్రామికీకరణకు ముందు నాటి ఉష్ణోగ్రతలతో పోలిస్తే భూతాపోన్నతి 2 డిగ్రీల సెల్సియస్ మించరాదనీ, అసలు 1.5 డిగ్రీల లోపలే ఉండేలా ప్రయత్నించాలనీ దేశాలన్నీ అప్పట్లో ప్యారిస్ ఒప్పందంలో ఏకగ్రీవంగా అంగీకరించాయి. ఇప్పుడీ మాంట్రియల్ ఒప్పందంలో భాగంగా '30కి 30' అంటూ, 2030 నాటికి 30 శాతం భూ, సముద్ర ప్రాంతాలను పరిరక్షించాలని నిర్దేశించుకున్నాయి. జీవ వైవిధ్య పరిరక్షణకు 2030కల్లా 20 వేల కోట్ల డాలర్లు సమీకరించాలని తీర్మానించాయి. పేదదేశాలకు చేరే మొత్తాన్ని 2025 కల్లా ఏటా కనీసం 2 వేల కోట్ల డాలర్లకు పెంచాలని యోచిస్తున్నాయి.

విఫలమైన 2010 నాటి జీవవైవిధ్య లక్ష్యాల స్థానంలో మొత్తం 23 లక్ష్యాలను ఈ సదస్సు నిర్ణయించింది. అయితే, వివిధ దేశాలు తమ పరిస్థితులు, ప్రాధాన్యాలు, సామర్థ్యాలకు తగ్గట్టుగా వాటిని మలుచుకొనే స్వేచ్ఛనిచ్చారు. ఇది భారత్ చేసిన సూచనే. ఇక, వర్ధమాన దేశాల్లో వ్యవసాయ, మత్స్యసబ్సిడీలు, పురుగుమందుల వినియోగంపై వేటు పడకుండా భారత్, జపాన్ తదితర దేశాలు కాచుకున్నాయి. అయితే, లోటుపాట్లూ లేకపోలేదు. ప్రపంచంలోనే పెద్ద వర్షారణ్యాలున్న కాంగో లాంటి ఆఫ్రికన్ దేశాలు చమురు, సహజవాయు అన్వేషణ ప్రమాదంలో పడ్డాయి. అవి కొన్ని అంశాల్లో అసమ్మతి స్వరం వినిపించినా ఈ కొత్త ఒప్పందాన్ని ఖరారు చేశారు. వచ్చే 2030కి సహజ జీవావరణ వ్యవస్థలు 5 శాతం వృద్ధి చెందేలా చూడాలన్న లక్ష్యాన్ని చివరలో తీసేయడమూ నష్టమే. నిర్దిష్ట లక్ష్యాలు లేకుంటే ఆశయాలు మంచివైనా ఆచరణలో విఫలమవుతాం.

'కాప్–15' జీవవైవిధ్య ఒప్పందపు సంకల్పంతోనే సరిపోదు. ఒప్పందానికి ఊ కొట్టిన దేశాలు తీరా దాన్ని పాటించకున్నా చర్యలు తీసుకొనే అవకాశం లేదు. అందుకే, 23 లక్ష్యాల సాధనపై అనుమానం, ఆందోళన. గతంలో జీవవైవిధ్య ప్రణాళికల అమలులో ప్రపంచ దేశాలు ఘోరంగా విఫలమయ్యాయి. 2010లో జపాన్‌లోని ఐచీలోనూ ఇలాగే 20 లక్ష్యాలను 2020 నాటికల్లా అందుకోవాలని పెట్టుకున్నాం. కానీ, వాటిలో ఒక్కటీ సాధించలేదు. మరోసారి అలాంటి అప్రతిష్ఠ రాకూడదు.

తక్షణం కార్యరంగంలోకి దూకాలి. పరిమితవనరుల్ని యథేచ్ఛగా వాడుతూ, కర్బన ఉద్గారాలకు కారణమవుతున్న ధనిక పాశ్చాత్య ప్రపంచానికి ముకుతాడు వేయాలి. జంతుజాలాన్నీ, పశుపోషణతో అడవుల నరికివేత సాగుతున్న అమెజాన్ వర్షారణ్యాల్నీ కాపాడుకోవాలంటే ఆ దేశాల ఆహారపుటలవాట్లు మారాలి. మూలవాసుల హక్కుల్ని గౌరవించాలన్న మాటా ఆహ్వానించదగ్గదే. దశాబ్దాల క్రితమే చేయాల్సిన పనికి ఇప్పటికైనా నడుం కట్టడం మంచిదే. ప్రపంచం కలసికట్టుగా నడవాల్సిన వేళ కెనడా, చైనాల సహ ఆతిథ్యంలో ఈ సదస్సు, ఒప్పందం శుభపరిణామాలే!

చైనా వ్యూహానికి దూకుడే విరుగుడా?

విశ్లేషణ



లెఫ్టినెంట్ జనరల్ ప్రదీప్ బాలి (రిటైర్డ్)

భారత, చైనా సైనికుల మధ్య తవాంగ్ ప్రాంతంలో జరిగిన ఘటన అనూహ్యమేమీ కాదు. తనకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలపై పట్టు సాధించేందుకు చైనా దూకుడుగా వ్యవహరిస్తుందన్నది నిర్వివాదాంశం. చైనా దృష్టిలో ఆసియాలో తన ఆధిపత్యానికి గండికొట్టగల దేశం భారత్ మాత్రమే. అందుకే తన షరతులతోనే సరిహద్దు వివాదాలను పరిష్కరించుకోవాలని చైనా నాయకత్వం భావిస్తోంది. అయితే భారతీయ సైనికులు కైలాశ్ పర్వత శ్రేణిలోని కీలక ప్రాంతాలను ఆక్రమించినప్పుడు మాత్రమే చర్చలు కొంతైనా ముందుకు సాగాయి. చైనా మన మాటలు వినాలంటే, మనం దానిపై ఎంతో కొంత పట్టు సాధించాలి. యాంగ్ట్సేలోనూ చైనా దళాలు వెంటనే వెనక్కు తగ్గడమూ ఈ విషయాన్నే సూచిస్తోంది!



అరుణాచల్ ప్రదేశ్ పశ్చిమభాగంలో... భారత, చైనా సైనికుల మధ్య ఘర్షణ చెలరేగింది. ఈ నెల తొమ్మిదిన తవాంగ్ ప్రాంతంలోని యాంగ్ట్సే వద్ద ఇరు వర్గాల మధ్య జరిగిన ఈ ఘటన అనూహ్యమేమీ కాదు. ఏదో ఒక రోజు తప్పదన్న అంచనాలు చాలాకాలంగా ఉన్నాయి. వాస్తవాధీనరేఖ వెంబడి చాలాకాలంగా ఒక రకమైన ఉద్రిక్త వాతావరణం కొనసాగుతూండటం ఇందుకు కారణం. ఈ ఘర్షణకు ముందస్తు సూచన ఏదైనా ఉందీ అంటే... అది భారత – అమెరికా మిలటరీ ప్రదర్శనలకు పొరుగుదేశం చైనా పెద్ద ఎత్తున అభ్యంతరం వ్యక్తం చేయడం! వాస్తవాధీన రేఖకు వంద కిలోమీటర్ల దూరంలో ఉత్తరాఖండ్ సెంట్రల్ సెక్టర్‌లో భారత, అమెరికా మిలటరీ దళాలు కలిసికట్టుగా విన్యాసాలు చేసిన విషయం తెలిసిందే.

యాంగ్ట్సే వద్ద చెలరేగిన ఘర్షణలు తూర్పు లదాఖ్ ఘటనల తరువాత రెండేళ్లకు జరిగాయి. ఈ రకమైన తోపులాటలు, ఘర్షణలు, పరస్పర దాడులు అరుణాచల్ ప్రదేశ్, సిక్కింలలోని వివాదాస్పద ప్రాంతాల్లో చాలాకాలంగా కొనసాగుతూనే ఉన్నాయి. అయితే 2020 జూన్‌లో గల్వాన్ లోయలో రెండుపక్కల సైనికులకు ప్రాణనష్టం జరిగిన నేపథ్యంలో తాజా ఘటనలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

చైనాకు చెందిన పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ(పీఎల్ఏ) సైనికులు ఈ మధ్యకాలంలో వీధిపోరాటల విషయంలో బాగా ఆరితేరినట్లు కనిపిస్తోంది. వాస్తవాధీన రేఖ వెంబడి వీరు ముళ్లతో కూడిన కర్రలతో, టేజర్లతో(కరెంట్ షాక్ కొట్టే ఆయుధం) ప్రత్యర్థులపైకి విరుచుకుపడుతున్నారు. మందు గుండు ఆయుధాలు వినియోగించడం ఇక్కడ సాధ్యం కాదు మరి!

గల్వాన్ ఘర్షణ... ఫలితంగా జరిగిన ప్రాణనష్టం... భౌతిక దాడుల విషయంలో పీఎల్ఏ చేసుకున్న మార్పుల తీవ్రత ఎలాంటిదో తెలిపింది. అయితే తవాంగ్ ఘటనకు భారతీయ సైనికులు సర్వసన్నద్ధంగా ఉన్నట్లు స్పష్టమవుతోంది. ప్రత్యర్థి బలగాల మోహరింపును అడ్డుకోవడం, అదనపు సిబ్బందితో తమ స్థానాన్ని పదిలపరచుకోవడం, తగిన రక్షణ ఏర్పాట్లు చేసుకోవడం స్పష్టంగా కనిపిస్తోంది. చలికాలంలో తేమతో కూడిన దుస్తులపై టేజర్లు ప్రయోగిస్తే దాని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కొన్నిసార్లు ప్రాణాలు కూడా కోల్పోవచ్చు. కాబట్టి... భారతీయ సైనికుల కోసం పెద్ద పెద్ద ఆయుధాలు, ఇతర వ్యవస్థలను సమకూర్చడంతోపాటు ఘర్షణలను ఎదుర్కొనేందుకు ఉపయోగించే పరికరాలనూ అందించాల్సిన అవసరముంది. పిడిగుద్దులు, ఘర్షణలతో బెదిరించాలని చూస్తున్న శత్రువును ఎదుర్కొనేందుకు ఇవి బాగా ఉపయోగపడతాయి.

వ్యూహాత్మక సంకేతం

అగ్రరాజ్యాల్లో ఒకటైన అణ్వస్త్ర సామర్థ్యం కలిగిన దేశం... తన సరిహద్దుల్లో వీధిపోరాటాల స్థాయికి దిగజారడం చాలామందికి ఆశ్చర్యంగా అనిపించవచ్చు కానీ... ఇవన్నీ తమ అసలు ఉద్దేశాలను వ్యక్తం చేసేందుకు వ్యూహాత్మకంగా ఇస్తున్న సంకేతాలుగా పరిగణించాలి. చైనా నాయకత్వం మరింత దూకుడుగా, నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తుందని చెప్పడం! చైనీస్ కమ్యూనిస్టు పార్టీ 20వ కాంగ్రెస్ రెండు నెలల క్రితం బీజింగ్‌లో విజయవంతంగా ముగిసింది. ఇందులోనే ప్రపంచ వేదికపై చైనా వ్యవహారశైలి ఎలా ఉండబోతోందో స్పష్టమైంది. ఇండోనేసియాలో జరిగిన జీ20 సమావేశాల్లో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ వైఖరి కూడా చైనా ఆధిపత్య ధోరణికి అద్దం పట్టేదే.

సుదీర్ఘ శత్రుత్వం

కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెస్‌లో స్థానిక సరిహద్దు వివాదాలతో ఎలా వ్యవహరించబోయేదీ అధికారికంగానే వివరించారు. సౌత్ చైనా సముద్రంలో తైవాన్‌తో ఉన్న వివాదాలు... కొన్ని ద్వీపాల విషయంలో జపాన్‌తో ఉన్న చిక్కులు, హిమాలయా ప్రాంతంలోని వాస్తవాధీన రేఖ విషయంలోనూ తమ వైఖరి ఏమిటన్నది అక్కడే నిర్ణయమైంది.

తైవాన్, ఇతర సముద్ర సంబంధిత సమస్యలను ఆర్థిక ప్రభావంతో లేదా బలవంతంగానైనా పరిష్కరించాలని చైనా భావిస్తోంది. అయితే... భారత్ విషయంలోనే చైనా ఆందోళన. ఏకంగా 3,488 కిలోమీటర్ల పొడవైన వాస్తవాధీన రేఖతో కూడిన సరిహద్దు.... దాని వెంబడే గుర్తించిన వివాదాస్పద, సున్నితమైన ప్రాంతాలు కూడా ఉన్నాయి. ఈ సరిహద్దుపై ఉన్న వివాదాలు అన్నీ ఇన్నీ కాదు. సద్దుమణిగేందుకు చైనా ఏ రకమైన అవకాశమూ ఇవ్వలేదు. నిత్యం ఎక్కడో ఒక చోట అగ్గి రాజేస్తూ వివాదాన్ని కొనసాగిస్తోంది. 'సెంట్రల్ టిబెటన్ అడ్మినిస్ట్రేషన్ ఇన్ ఎక్సైల్', దలైలామా భారత నేలపై ప్రవాసంలో ఉండటం భారత, చైనా ద్వైపాక్షిక సంబంధాల్లో వివాదాస్పదమైన అంశంగా నిలుస్తోంది. అంతేకాకుండా... చైనా దృష్టిలో ఆసియా ప్రాంతంలో తన ఆధిపత్యానికి గండికొట్టగల దేశం భారత్ మాత్రమే. తద్వారా భారత్ అగ్రరాజ్యం స్థాయిని అందుకోగలదని చైనా భావిస్తోంది. అందుకే తన షరతులతోనే భారత్‌తో సరిహద్దు వివాదాలను పరిష్కరించుకోవాలని చైనా కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వం భావిస్తోంది.

ఇప్పుడప్పుడే సమసేది కాదు

తూర్పు లదాఖ్ ప్రాంతంలో పీఎల్ఏతో 2020 మే నెల నుంచి వివాదం మొదలైంది. పలు దఫాలు చర్చలు నడిచినా సాధించింది ఏమీ లేదు. ఫలితంగా భారత సైనికులు దీర్ఘకాలంపాటు అననుకూల వాతావరణంలో గస్తీ నిర్వహించాల్సి వస్తోంది. భారతీయ సైనికులు కైలాశ్ పర్వత శ్రేణిలోని కీలక ప్రాంతాలను ఆక్రమించినప్పుడు మాత్రమే చర్చలు కొంతైనా ముందుకు సాగాయి అని చెప్పవచ్చు. ఈ పరిణామంతో చైనా ఖంగుతింది. వెంటనే తాము నిర్మించిన ఆవాసాలను, ఇతర నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించింది. పాంగ్‌యాంగ్ సో ఉత్తరభాగ తీరం వెంబడి తన దళాలను ఉపసంహరించుకుంది కూడా. చైనా మన మాటలు వినాలంటే... మనం దానిపై ఎంతో కొంత పట్టు సాధించాలని చెబుతోంది ఈ ఘటన. యాంగ్ట్సేలోనూ చైనా దళాలు వెనువెంటనే వెనక్కు తగ్గడం కూడా ఈ విషయాన్నే సూచిస్తోంది!

ఒక్క విషయమైతే స్పష్టం. వాస్తవాధీన రేఖ వెంబడి ఈ ఇబ్బందికరమైన పరిస్థితులు కొనసాగుతూనే ఉంటాయన్నది మనమూ అంగీకరించాల్సి ఉంటుంది. తనకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలపై పట్టు సాధించేందుకు పీఎల్ఏ దూకుడుగా వ్యవహరిస్తుందన్నదీ నిర్వివాదాంశం. అదే సమయంలో ద్వైపాక్షిక సంబంధాలనూ, సరిహద్దు వివాదాలనూ వేర్వేరుగా చూడాలని చైనా ఒత్తిడి తీసుకువస్తుంది. ప్రతిగా భారత్ సరిహద్దుల్లో శాంతి నెలకొంటేనే అన్ని విషయాలను సమగ్రంగా సమీక్షించవచ్చునని అంటోంది. అయితే ఈ పరిస్థితి వల్ల భారత ఆర్మీ ఏడాది పొడవునా... అనుకూల పరిస్థితుల్లో గస్తీ కాయాల్సిన పరిస్థితి కొనసాగనుంది.

చైనా ఒకవైపు తన మిలిటరీ దూకుడును కొనసాగిస్తూనే... భారత్‌తో సరిహద్దు వివాదాలను దీర్ఘకాలం నాన్చే ప్రయత్నం చేస్తుందని ప్రస్తుత పరిణామాల ఆధారంగా అంచనా కట్టవచ్చు. ఇందుకు భారత్ అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలి. దౌత్యం, మిలిటరీ రెండింటిలోనూ అన్నమాట. జాతీయ భద్రతను దృష్టిలో పెట్టుకుంటే... యాంగ్ట్సే, గల్వాన్ లాంటి ఘటనలు జరక్కుండా ముందస్తుగానే నివారించడం ఎంతైనా అవసరం.

వ్యాసకర్త మిలిటరీ వ్యవహారాల వ్యాఖ్యాత
('ద ట్రిబ్యూన్' సౌజన్యంతో)

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

శీఘ్ర విధానం



ప్రస్తుతం చైనా కోవిడ్ లక్ష్యపు సారాంశం: ఎవరికి కావాలంటే వారికి సోకనీ, ఎవరు కావాలంటే వారు చావనీ. శీఘ్ర సంక్రమణలు, శీఘ్ర మరణాలు, శీఘ్ర తారస్థాయి, శీఘ్రంగా ఉత్పత్తి పునఃప్రారంభం.

– జెన్నిఫర్ జెంగ్, చైనా అంశాల వ్యాఖ్యాత

తేలికైన వ్యాయామం



నన్ను తరచుగా అడిగే ఒక ప్రశ్న: "టీకా వేసుకున్న వెంటనే నేను ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?" నా మొట్టమొదటి సలహా ఏమిటంటే, మీ గుండె మీద ఒత్తిడి పడేలా బరువైన వ్యాయామాలు చేయవద్దు. ఎక్కువ రోజులు కాకపోతే కనీసం 60 రోజులపాటు! ముందు మీ శరీరం నయం కానివ్వండి!

– రాబర్ట్ డబ్ల్యూ. మెలోనీ, టీకా శాస్త్రవేత్త

అదే చూశారా?



సైన్సులో నోబెల్ పురస్కారం పొందింది కేవలం ముగ్గురే ముస్లింలు. అందులో ఒకరైన పాకిస్తానీ ప్రొఫెసర్ డాక్టర్ అబ్దుస్ సలామ్ సమాధి ఫలకం మీదున్న 'ముస్లిం' అనేమాటను కొట్టేశారు. ఆయన అహ్మదీ అయిన కారణంగా. సైన్సును ముస్లింలు ఆ విధంగా ప్రశంసిస్తారు.

– ఇంతియాజ్ మహమూద్, ఫ్రీ థింకర్

ముగ్గురు మొనగాళ్లు



పీలే, మారడోనా, మెస్సీ. ఏ కాలానికైనా ముగ్గురు అతిగొప్ప ఫుట్‌బాల్ క్రీడాకారులు! కేవలం చర్చల్లా ఇందులో ఎవరు ముందు, ఎవరు వెనక అన్నదే.

– హెన్రీ వింటర్, ఫుట్‌బాల్ రచయిత

అప్పుడే ఆసక్తి



చరిత్ర, బోర్ కొట్టకుండా అవగాహన కల్పించాలి. చరిత్ర, సంచలనం లేకుండానే థ్రిల్ కలిగించాలి. రెండూ ఒకే సమయంలో జరగాలి.

– అమిత్ పాండేలియా, కాలమిస్ట్

అమ్మ కడుపు చల్లగా...

సందర్భం



డా. మేరుగు నాగార్జున

ఆంధ్రప్రదేశ్‌లో సాగుతున్న వినూత్న ప్రజా సంక్షేమ పాలన... ఆదర్శ పాలనగా దేశ వ్యాప్తంగా పేరు గడిస్తోంది. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే రాష్ట్ర ప్రగతిగా నమ్మిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తనదైన ముద్రతో ముందుకు దూసుకు వెళుతున్నారు. సీఎంగా మూడున్నరేళ్ల పదవీ కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలను అమల్లోకి తీసుకొచ్చారు.

వైసీపీ అధికారంలోకి రాకముందు పెన్షన్లను మంజూరు చేయడానికి పరిమితులు విధించి ఒకరు మరణిస్తే తప్ప వారి స్థానంలో మరొకరికి కొత్తగా పెన్షన్ ఇవ్వలేని దారుణ పరిస్థితులు ఉండేవి. పెన్షన్ కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన దుస్థితి ఉండేది. అయితే ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అర్హత కలిగిన వారికి పెన్షన్ల మంజూరు చాలా సులభతరంగా మారింది. ఒకటవ తేదీన సూర్యోదయానికి ముందే ఇంటికొచ్చి తలుపుతట్టి పెన్షన్ మొత్తాలను అందించే సరికొత్త వ్యవస్థ రాష్ట్రంలో ఏర్పడింది. ఈ రోజున రాష్ట్రంలో 'వైఎస్సార్ పెన్షన్ కానుక'ను అందుకుంటున్న 62.31 లక్షల మంది పెదవులపై చెరగని చిరునవ్వులు కనిపిస్తున్నాయి. పెన్షన్లను మాత్రమే కాదు, రేషన్ కూడా ఇప్పుడు ఇంటి ముందుకే వస్తోంది.

వైసీపీ అధికారంలోకి వచ్చాక తెచ్చిన కొత్త వ్యవస్థలతో పైరవీకారులు, దళారులకు చోటు లేకుండా పోయింది. 'కులం చూడం, మతం చూడం, పార్టీలు అసలే చూడం... పేదరికం ఒక్కటే అర్హతకు ప్రామాణికం...'' అన్నదే సంక్షేమ పథకాల అజెండాగా జగన్ ముందుకు సాగుతున్నారు.

ఈ రోజున రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న అమ్మఒడి, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా దీవెన, వైఎస్సార్ రైతుభరోసా, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలకు సంబంధించిన మొత్తాలను మధ్య దళారుల ప్రమేయం లేకుండా, ఒక్క బటన్ నొక్కడం ద్వారా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేస్తున్న డీబీటీ (డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్స్‌ఫర్) విధానం సీఎం జగన్ రాకతోనే వచ్చింది. ఈ విధానంలో సుమారు రూ.1.85 లక్షల కోట్ల రుపాయలకు పైగా రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సీఎం నేరుగా అందించారు. పథకాల అమలుకు సంబంధించిన 'సంక్షేమ క్యాలెండర్'ను ప్రకటించి దాన్ని అమలు చేయడం వైసీపీ ప్రభుత్వ ప్రత్యేకత.

మహాత్మాగాంధీ గ్రామ స్వరాజ్య కలలకు ప్రతిరూపంగానే జగన్ గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థకు రూపకల్పన చేశారు. ఈ సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్‌కం సర్టిఫికెట్, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్, రెసిడెన్స్ సర్టిఫికెట్, మ్యారేజ్ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ లాంటి ముఖ్యమైన సర్టిఫికెట్లను ఈ రోజున ప్రజలు సచివాలయాల ద్వారా సులభంగా అందుకోగలుగుతున్నారు.

రాష్ట్రంలో 30 లక్షల మంది నిరుపేదలకు ఎలాంటి వివాదాల్లేకుండా ఇళ్ల స్థలాలను అందించడం కూడా సచివాలయాల ద్వారా మత్రమే సాధ్యమయింది. ఏపీలోని వాలంటీర్ల వ్యవస్థను అనేక రాష్ట్రాలు తామూ ఏర్పాటు చేసుకోవాలని అనుకోవడం గమనార్హం. రైతుకు విత్తనాల అందజేత నుంచి మొదలుకొని వ్యవసాయోత్పత్తుల అమ్మకాల దాకా ఆసరాగా నిలిచే రైతు భరోసా కేంద్రాలు (ఆర్‌బీకే) కూడా ఈ రోజున యావత్ దేశ విదేశీ ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈమధ్యనే బ్రిటిష్ హైకమిషనర్ కూడా ఆర్‌బీకేలను సందర్శించి వాటి పనితీరును ఎంతగానో ప్రశంసించడం తెలిసిందే.

సామాజిక న్యాయం కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ లాంటి మహానుభావులు నిర్దేశించిన మార్గాన్ని వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తోంది. పరిపాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నది వైసీపీ ప్రభుత్వం నమ్మిన సిద్ధాంతం. శాసనసభ స్పీకర్‌గా బీసీ వర్గానికి చెందిన తమ్మినేని సీతారాం, శాసనమండలి ఛైర్మన్‌గా ఎస్సీ వర్గానికి చెందిన కొయ్యే మోషేన్ రాజు, మండలి డిప్యూటీ ఛైర్‌పర్సన్‌గా మైనార్టీ వర్గానికి చెందిన జకియా ఖానం ఎన్నికవ్వడానికి ఈ సిద్ధాంతమే కారణం. శాసనమండలి ఛైర్మన్‌గా ఎస్సీ, డిప్యూటీ ఛైర్మన్‌గా మైనార్టీ వర్గీయులను నియమించడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమం.

ఇది కాకుండా శాశ్వత ప్రాతిపదికన బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేయడంతో పాటుగా ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరు కమిషన్లు ఏర్పాటు చేశారు. నామినేటెడ్ పదవులు, నామినేటెడ్ పనుల్లో 50 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారికి రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేసి, దాన్ని అమలు చేసిన తొలి ప్రభుత్వం వైసీపీదే. కాగా, అందులోనూ 50 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించిన ఘనతా సీఎం జగన్‌దే.



నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం

గత మూడున్నరేళ్ల కాలంలోనే రెగ్యులర్, ఔట్ సోర్సింగ్‌లతో కలిపి ఇప్పటి వరకూ 2,61,571 ఉద్యోగాలను బీసీ వర్గాల వారికి ఇవ్వడం, గ్రామ వార్డు సచివాలయాల్లో ఇచ్చిన 1.30 లక్షల శాశ్వత ఉద్యోగాలలో 83 శాతం ఉద్యోగాలను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారికే ఇవ్వడం రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయమే. ఈ విధంగా నవ్యాంధ్ర రాష్ట్రాన్ని సంక్షేమ యుతంగా ప్రగతి పథంలో నడిపిస్తున్న జగన్ మోహన్ రెడ్డి కలకాలం ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ఎవరు మాత్రం కోరుకోరు!

వ్యాసకర్త ఏపీ సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు

ఇటు సంక్షేమం–అటు సంగ్రామం

తెలుగునాట రాజకీయాలలో, ఆ మాటకొస్తే... దేశ రాజకీయాలలోనే ఆయనదొక విలక్షణ బాణీ. లక్ష కంఠాలు ఏక కంఠమై గర్జించిన వాణి. అభివృద్ధి అనే అందమైన బూచిని చూపిస్తూ, అన్ని రంగాలను కొల్లగొట్టేస్తూ ఒక బలమైన సిండికేట్ ఏర్పాటు చేసుకొని పేద, మధ్యతరగతి ప్రజల్ని గాలికొదిలేసి... స్వప్రయోజనాలనే రాజకీయాలుగా చలామణి చేస్తున్నవారి కుయుక్తులపై రణన్నినాదం చేసి, పేదల పక్షాన నిలిచిన జన ఘన నేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి.

అభివృద్ధి అంటే ఆకాశహర్మ్యాల నిర్మాణం పేరుతో కమిషన్లు, భూములు కొట్టేయడం కాదనీ, సుపరి పాలన అంటే రంగురంగుల ప్రచార హంగామా కాదనీ, పాత డప్పును గోతిలో పాతేసి కొత్త చరితకు భేరి కొట్టిన జనమేజయుడు జగన్. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని దోపిడీ పీడనల నుంచి విముక్తి చేయగల ఏకైక నాయకుడు జగన్‌మోహన రెడ్డి అని విశ్వసించిన జనం ఆయనకు అఖండ విజయాన్ని అందించారు.

తమ 'గారడీ' నుంచి జనం ఎలా తేరుకున్నారో అర్థం కాని 'సిండికేట్' విస్తుపోయింది. నిత్యం కోట్లు దండుకునే కోటరీ విలవిల లాడిపోయింది. తమకు రావాల్సిన పైకం పేదల సంక్షేమానికి వెళుతుంటే తల్లడిల్లిపోతూ సిండికేట్ కొంగొత్త కుట్రలు, కుహకాలకు తెర తీసింది.

సహజంగా కొత్త ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఆ ప్రభుత్వం పని తీరు పరిశీలించడానికి, ప్రజాతీర్పును శిరసావహించటానికి కొంత కాలం వేచి చూస్తాయి ప్రతిపక్షాలు. కానీ ఆంధ్రప్రదేశ్ తమ సొంత 'ఎస్టేట్' అని భ్రమించిన 'సిండికేట్' తమ పరాజయాన్ని తట్టుకోలేకపోయింది. జగన్ ఘన విజయాన్ని భరించలేక పోయింది. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన నెల రోజులనుంచే 'కుల కూట' విషం చిమ్మటం ప్రారంభించాయి. ప్రతి కుట్రను భగ్నంచేస్తూ, తన సహనానికి ఎన్నిసార్లు తూట్లు పొడుస్తున్నా, ఎన్ని కష్టాలకు గురిచేస్తున్నా, ఎన్ని నష్టాలకు ఎరచేస్తున్నా గురి తప్పని విలుకానిలా సాగిపోతున్న జగన్ మోహన్ రెడ్డి ప్రస్థానంపై 'నారాచాలను' న్యాయాస్త్రాలుగా సంధిస్తూ తమ కులాల స్వర్గ సీమ 'అమరావతి'ని అయినా కాపాడు కోకపోతే తమ భూదాహానికి పరిష్కారం ఉండదని 'కులకూట' విషాన్ని అన్ని రూపాల్లో చిమ్మటం మొదలుపెట్టారు.

సందర్భం



పి. విజయబాబు

అయినా జనంతో కలిసి, జనంతో ఎగిసి నిత్యనూతన దీక్షతో సంక్షేమం వైపు సాగిపోతున్నారు జగన్. ఒక వైపు సంక్షేమ పాలన అందిస్తూనే మరోవైపు శకుని సంతతితో యుద్ధం చేస్తున్నారు.

ఇప్పుడు విషశక్తుల కుయుక్తులు రాష్ట్రంలో రక్తపాతాన్ని సృష్టించే మహా సంగ్రామానికి తెరతీశాయి. ఇందులో అమాయకులు ఎందరు సమిధలు అయినా వారికి లెక్కలేదు. జాలి, దయ అసలే ఉండదు.

అందుకే జగన్ మోహన్ రెడ్డి ఒక కీలకమైన వ్యాఖ్య చేశారు. 'ఇప్పుడు జరుగుతున్నది కుల సంఘర్షణ కాదు, వర్గ పోరాటం' అని. ఉన్నోడు మరింత ఉన్నతుడై తరతరాలకు తులతూగే సంపదను దోచుకోవడానికి చేసిన కుట్రలకు చెక్ పెట్టి... ఆ సంపదను చెక్కుల రూపంలో, పథకాల రూపంలో పేదలకు పంచుతున్న ధోరణులపై ఈ వర్గం ఉరిమి ఉరిమి చూస్తోంది. వివిధ రూపాల్లో రక్తబీజులను యుద్ధానికి పంపుతోంది. బంగారు లేడి లాంటి ఈ చద్మ వేషధారులు కలహాల కుంపట్లు రాజేయడానికి చేస్తున్న ప్రయత్నాల నేపథ్యంలో ముఖ్యమంత్రి చేసిన హెచ్చరిక చాలా కీలమైనది. ఈ క్లాస్ వార్ (వర్గ సంఘర్షణ)ను ఎదుర్కోవడంలో ప్రజాస్వామిక శక్తులన్నీ ముందుకు కదలాలి. అన్నీ ఆయనే చూసుకుంటాడులే అని మిన్నకుంటే మళ్ళీ తీరని నష్టం తప్పదు.

జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యం ఏ కత్తితో చీల్చలేనిది. ఏ నిప్పుతో కాల్చలేనిది. మనం ఆయనకు చేయి అందించలేక పోయినా చిటికెన వేలు అయినా అందించవలసిన సమయం ఇది. రాజధాని పేరుతో నిర్మించుకునే స్వర్గం చేజారటాన్ని సహించలేని శక్తులు ఇప్పుడు అన్ని విధాలుగా తెగబడటానికి సిద్ధమయ్యాయి. తాము స్వర్గీవరించుకుంటున్నాము అనుకున్న స్వర్గాన్ని వర్గాతీత సమాజానికి అనువదించుకుంటూ సాగుతున్న జగన్ ధైర్యం అక్షతం. ఆయన దీక్ష అచలం. ఆయన ప్రేరణలు ఆచరణలో అద్భుతాలు! కానీ ఈ కుతాంత్రిక శక్తుల ఆగడాలను ఎత్తి చూపే కాగడాలను అందించవలసిన బాధ్యత ప్రజాస్వామ్య వాదులదే!

వ్యాసకర్త అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం
మొబైల్: 94404 32324

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు, మార్గశిర మాసం, తిథి: బ.త్రయోదశి రా.7.58 వరకు, తదుపరి చతుర్దశి, నక్షత్రం: అనూరాధ తె.5.29 వరకు (తెల్లవారితే గురువారం), తదుపరి జ్యేష్ఠ, వర్జ్యం: ఉ.10.11 నుండి 11.43 వరకు, దుర్ముహూర్తం: ప.11.34 నుండి 12.20 వరకు, అమృత ఘడియలు: రా.7.26 నుండి 9.58 వరకు: రాహుకాలం : ప.12.00 నుండి 1.30 వరకు: యమగండం : ఉ.7.30 నుండి 9.00 వరకు : సూర్యోదయం 6.29 : సూర్యాస్తమయం 5.26.

7 కల్యాణ మండపాల అడ్వాన్స్ బుకింగ్ తాత్కాలిక నిలుపుదల



జస్టిస్ కె సురేష్ రెడ్డి

తిరుమల: టీటీడీ ఆధ్వర్యంలో తిరుమలలో నిర్వహిస్తోన్న 7 కల్యాణ మండపాల్లో అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉన్నందున 2023 మార్చి 1 నుంచి అడ్వాన్స్ బుకింగ్ తాత్కాలికంగా నిలుపుదల చేశారు. వీటిలో ఎస్ఎంసీ–226ఎ, ఎస్ఎంసీ–226బి, ఎస్ఎంసీ–237ఎ, ఎస్ఎంసీ–237బి, ఎస్ఎంసీ–248ఎ, ఎస్ఎంసీ–248బి, ఏటీసీ–99 కల్యాణమండపాలు ఉన్నాయి. లోక కల్యాణార్థం తిరుమలలోని నాదనీరాజనం వేదికపై 25న ఆదివారం 14వ విడత బాలకాండ అఖండ పారాయణం నిర్వహించనున్నట్లు టీటీడీ తెలిపింది.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

శ్రీవారిని రాష్ట్ర మంత్రి దాడిశెట్టి రాజా, తమిళనాడు మంత్రి అన్బిల్ మహేష్, ఏపీ స్పెషల్ సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, సీఐఎస్ఎఫ్ డీజీ శీల్‌వర్ధన్ సింగ్, తెలంగాణ ఎమ్మెల్సీ దయానంద్, ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.సురేష్ రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. కాగా, తిరుమలలో 18 కంపార్టుమెంట్లు నిండి ఉన్నాయి. సర్వ దర్శన టోకెన్లు లేనివారికి 24 గంటలు, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 3 గంటలు పడుతోంది.

22న వైకుంఠ ద్వార 'శ్రీవాణి' కోటా..

జనవరి 2 నుంచి 11 వరకు వైకుంఠ ద్వార దర్శనం కోసం శ్రీవాణి టికెట్ల ఆన్‌లైన్ కోటాను ఈ నెల 22న ఉదయం 9 గంటలకు టీటీడీ విడుదల చేయనుంది. రోజుకు 2,000 టికెట్లు చొప్పున ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. ఆన్‌లైన్‌లో ఈ టికెట్లను బుక్ చేసుకున్న భక్తులకు మహా లఘు దర్శనం ఉంటుంది.

రూ.కోటి ఎర్రచందనం స్వాధీనం

- మూడు చోట్ల దాడుల్లో 127దుంగలు, 6బైక్‌లు సీజ్
- 15మంది కూలీలు, మేస్త్రీలు అరెస్ట్

తిరుపతి అలిపిరి: శేషాచలం అటవీ ప్రాంతంలో జరిపిన మూడు వేర్వేరు దాడుల్లో భారీగా ఎర్రచందనం స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్ట్ చేశారు. ఈ మేరకు టాస్క్‌ఫోర్స్ ఎస్పీ చక్రవర్తి మంగళవారం వివరాలు వెల్లడించారు. సోమవారం సాయంత్రం శ్రీకాళహస్తి అటవీ రేంజ్ పరిధిలోని రామాపురం రిజర్వాయర్ వద్ద ఎర్రచందనం దుంగలు తరలిస్తున్న 8మందిని అరెస్ట్ చేశారు. 74 ఎర్రచందనం దుంగలతోపాటు మూడు బైక్‌లను సీజ్ చేశారు. మంగళవారం ఉదయం ఏర్పేడు మండలం చిందేపల్లి వద్ద దాడి చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకుని 28 ఎర్రదుంగలతో పాటు బైక్‌ను సీజ్ చేశారు. అలాగే రేణిగుంట నుంచి కేవీబీ పురం వెళ్లే మార్గంలో ఎస్ఎల్‌పురం గ్రామం వద్ద డంపింగ్ చేసిన ఎర్రచందనం దుంగల వద్ద ఇద్దరు బైక్‌తో సహా దొరికారు. విచారణలో ఐదుగురి పాత్ర ఉన్నట్లు గుర్తించి అరెస్ట్ చేసి 25 ఎర్రచందనం దుంగలతోపాటు రెండు బైక్‌లను సీజ్ చేశారు. ఈ కేసుల్లో ప్రధానంగా చెన్నై మురుగన్ కీలకంగా ఉన్నట్లు విచారణలో తేలింది. మూడు వేర్వేరు కేసుల్లో మొత్తం 127ఎర్రచందనం దుంగలతో పాటు 6బైక్‌లు సీజ్ చేయగా 15మందిపై కేసులు నమోదు చేశారు. ఈ ఎర్రచందనం విలువ రూ.కోటికి పైగా ఉంటుందని ఎస్పీ తెలిపారు.


శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మారెళ్లపాడులో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి


పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టంలో వృద్ధురాలికి పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే కళావతి

గడప గడపకు మన ప్రభుత్వం


వైఎస్సార్ జిల్లా గొల్లపల్లెలో సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి


గుంటూరు జిల్లా పొన్నూరులో సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

క్లుప్తంగా...

ఏపీలో పుంజుకున్న నిర్మాణ రంగం: నరెడ్కో

- 23 నుంచి విజయవాడలో ప్రాపర్టీ షో

సాక్షి, అమరావతి: కోవిడ్ అనంతరం ఏపీలో నిర్మాణ రంగం వేగం పుంజుకుందని నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (నరెడ్కో) విజయవాడ చాప్టర్ అధ్యక్షుడు అమర్నాథ్, కార్యదర్శి హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. మధ్య తరగతి ప్రజల అవసరాలే లక్ష్యంగా పలు గృహ నిర్మాణ సంస్థలతో కలిసి ఈ నెల 23 నుంచి 25 వరకు ప్రాపర్టీ షో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మంగళవారం విజయవాడలోని సంస్థ కార్యాలయంలో వీరు విలేకరులతో మాట్లాడారు. విజయవాడ బందర్ రోడ్డులోని శేషసాయి కల్యాణ మండపంలో ఈ ప్రాపర్టీ షో ఉంటుందని దీన్ని మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రారంభిస్తారని చెప్పారు. ఇందులో నిర్మాణ, రియల్ ఎస్టేట్ సంస్థలు, బ్యాంక్‌లు తమ స్టాళ్లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈసారి రూ.20 లక్షల నుంచి ఫ్లాట్ల ధరలు ఉంటాయని, గరిష్ఠంగా రూ.3 కోట్ల విలువైన నిర్మాణాలు ఉంటాయన్నారు. ఓపెన్ ప్లాట్ ధరలు కూడా చ.గ. రూ.2,800 నుంచి అందుబాటులో ఉంటాయన్నారు.

ఈఏపీ సెట్ బైపీసీ స్ట్రీమ్‌లో సీట్ల కేటాయింపు



సాక్షి, అమరావతి: ఈఏపీసెట్‌కు సంబంధించి బైపీసీ స్ట్రీమ్‌లో నిర్వహించిన తొలివిడత కౌన్సెలింగ్‌లో సోమవారం రాత్రి విద్యార్థులకు సీట్లు కేటాయించినట్లు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ సి.నాగరాణి తెలిపారు. 189 కాలేజీల్లో ఇంజనీరింగ్, బీఫార్మసీ, ఫార్మా డీ విభాగాల్లో 10,456 సీట్లు ఉండగా 10,398 సీట్లు భర్తీ అయ్యాయన్నారు. ఈఏపీసెట్ బైపీసీ స్ట్రీమ్‌లో 83,411 మంది అర్హత సాధించగా 15,178 మంది తొలివిడత కౌన్సెలింగ్‌కు రిజిస్టరయ్యారు. వీరిలో 14,658 మంది ఆప్షన్లను నమోదు చేశారు. ఇంకా 58 సీట్లు మిగిలి ఉన్నాయి.

పారామెడికల్ కోర్సుల్లో వెబ్ ఆప్షన్‌ల నమోదుకు నోటిఫికేషన్



సాక్షి, అమరావతి: బీపీటీ, బీఎస్సీ పారామెడికల్ టెక్నాలజీ, బీఎస్సీ నర్సింగ్, ఇతర పారామెడికల్ కోర్సుల్లో 2022–23 విద్యా సంవత్సరానికి ప్రవేశాల్లో భాగంగా చివరి విడత వెబ్‌కౌన్సెలింగ్‌కు ఆప్షన్‌లను డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఆహ్వానించింది. ఈ మేరకు మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. బుధవారం ఉదయం 9 గంటల నుంచి ఈ నెల 26న మధ్యాహ్నం 2 గంటల్లోపు https://ugparamedical.ntruhsadmissions.comలో ఆప్షన్‌లు నమోదు చేసుకోవాలి. కొత్తగా అడ్మిషన్‌ల కోసం అనుమతులు లభించిన కళాశాలల్లోని సీట్లు, రెండో విడత కౌన్సెలింగ్ అనంతరం ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశాల కోసం చివరి విడత కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు వర్సిటీ వర్గాలు తెలిపాయి.

వ్యర్థాల నిర్వహణపై అధ్యయన యాత్ర

- నేటి నుంచి మూడు రోజులు కర్ణాటకలో నిర్వహణ
- హాజరవుతున్న స్వచ్ఛాంధ్ర అధికారులు, మున్సిపల్ కమిషనర్లు

సాక్షి, అమరావతి: ఘన, ద్రవ వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడంపై పలువురు మున్సిపల్ కమిషనర్లు కర్ణాటకలోని మైసూరు, మంగళూరుతో పాటు పలు యూఎల్బీల్లో పర్యటించనున్నారు. బుధవారం నుంచి మూడు రోజుల పాటు జరిగే ఈ అధ్యయన యాత్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఇందులో స్వచ్ఛాంధ్ర ఎండీ సంపత్ కుమార్‌తో పాటు పలు కార్పొరేషన్లు, మున్సిపాలిటీల కమిషనర్లు, ఎంఏయూడీ అధికారులు పాల్గొంటున్నారు. ఈ పర్యటనలో వ్యర్థాలు, మురుగు నీటిని ఉత్తమ పద్ధతుల్లో నిర్వహించడంపై అధ్యయనం చేస్తారు. ఈ మేరకు పర్యటనలో పాల్గొనే అధికారులకు అనుమతినిస్తూ మంగళవారం పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై. శ్రీలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు.

వెంటనే రుణాలివ్వండి

- మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపించే అర్హులకు సహకరించండి
- బ్యాంకర్ల ఉప కమిటీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు
- దరఖాస్తు చేసుకున్న వారందరికీ రుణాలివ్వాలి
- రుణాల మంజూరులో రిసోర్సు పర్సన్లను భాగస్వామ్యం చేయాలి



సాక్షి, అమరావతి: మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు కేంద్ర ప్రభుత్వం అర్హత నిబంధనలను సడలించిన నేపథ్యంలో రాష్ట్రంలో ఆ యూనిట్లు స్థాపించే వారికి బ్యాంకులు వీలైనంత త్వరగా రుణాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల జరిగిన బ్యాంకర్ల ఉప కమిటీ సమావేశంలో ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం నిబంధనల సడలింపు, రుణాల మంజూరుకు బ్యాంకులు తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం పలు సూచనలు చేసింది. ఈ పథకం కింద ఎక్కువ మంది సాధారణ వ్యక్తులే యూనిట్ల స్థాపనకు దరఖాస్తు చేసుకుంటారని, వారు ఐటీ చెల్లింపుదారులుగా ఉండబోరని, అందువల్ల ఐటీ రిటర్న్‌ల కోసం బ్యాంకులు ఒత్తిడి తేవద్దని ప్రభుత్వం స్పష్టం చేసింది. మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ రుణాలను మంజూరు చేయాల్సిందిగా బ్యాంకులకు రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈవో స్పష్టం చేశారు.

సర్టిఫికెట్ల పేరుతో ఒత్తిడి తేవద్దు

రాష్ట్రంలో యూనిట్ల స్థాపనకు 400 దరఖాస్తులు బ్యాంకులు వద్ద ఉన్నాయని, వెంటనే వాటన్నింటినీ పరిష్కరించాల్సిందిగా రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ బ్యాంకులకు సూచించారు. లబ్ధిదారుడు ప్రతిపాదించిన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ స్థాపనకు సాధ్యత ఉంటే వెంటనే రుణం మంజూరు చేయాలని ఏజీఎం సూచించారు. బ్యాంకు బ్రాంచీల స్థాయిలో దరఖాస్తులను తిరస్కరించవద్దని, పథకానికి సంబంధించి జిల్లా సమన్వయ అధికారి దృష్టికి తీసుకువెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల దరఖాస్తుదారులకు రుణాలు మంజూరు సమయంలో మున్సిపల్ ట్రేడ్ లైసెన్సు, పొల్యూషన్ సర్టిఫికెట్ల పేరుతో ఒత్తిడి తేవద్దని, బ్యాంకు నిబంధనల మేరకే అవసరమైన డాక్యుమెంట్లనే తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్‌కు సవివరమైన ప్రాజెక్ట్ రిపోర్ట్, డాక్యుమెంటేషన్, బ్యాంకు రుణం పొందడంలో సహాయంతో సహా హ్యాండ్ హోల్డింగ్ మద్దతును అందించడానికి ప్రతి జిల్లాకు జిల్లా రిసోర్స్ పర్సన్లు ఉన్నారని, రుణాలు మంజూరులో వారిని భాగస్వామ్యం చేయాలని బ్యాంకులకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

18 ఏళ్లు నిండినవారు అర్హులు

కేంద్రం ఇటీవల అర్హత నిబంధనలు సడలించిన మేరకు 18 సంవత్సరాలు నిండిన వారు మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు అర్హులు. అలాగే 8వ తరగతి ఉత్తీర్ణత సాధించాలనే నిబంధనను కేంద్రం తొలగించింది. విద్యార్హతతో సంబంధం లేకుండా ఈ పథకం కింద బ్యాంకుల నుంచి రుణాలు పొందేందుకు అర్హులేనని స్పష్టం చేసింది. ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం కింద వ్యక్తిగతంగా యూనిట్ల స్థాపనకు దరఖాస్తు చేసుకునే వారికి బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం అందించడం, ఆ యూనిట్లు సమర్థవంతంగా పనిచేసే విధంగా చేయిపట్టుకుని నడిపించడమే ప్రభుత్వ లక్ష్యం. ఇప్పటికే ఉన్న వ్యక్తిగత సూక్ష్మ సంస్థల మధ్య పోటీతత్వాన్ని పెంపొందించడానికి, వ్యక్తిగతంగా కొత్త యూనిట్లు స్థాపనకు అవసరమైన మూలధన పెట్టుబడికి ఈ పథకం తోడ్పాటు అందిస్తుంది. ఇప్పటికే ఉన్న మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్‌ల విస్తరణ, అప్‌గ్రేడేషన్ లేదా కొత్త యూనిట్ ఏర్పాటుకు బ్యాంకుల నుంచి రుణాలు పొందవచ్చు. ప్రాజెక్ట్ వ్యయంలో లబ్ధిదారుల వాటా కనీసం 10 శాతం ఉండాలి. ఈ పథకం కింద, వ్యక్తిగతంగా యూనిట్ల స్థాపనకు, యాజమాన్య సంస్థలు, భాగస్వామ్య సంస్థలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఏర్పాటు చేసే యూనిట్‌లకు గరిష్ఠంగా రూ.10 లక్షల పరిమితితో అర్హత గల ప్రాజెక్ట్ వ్యయంలో 35 శాతం క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ రూపంలో ఆర్థిక సహాయం అందిస్తారు.

హెరిటేజ్ కోసమే 'ఈనాడు' తప్పుడు కథనాలు

- చంద్రబాబు హయాంలో 9 సహకార డెయిరీలు మూసివేత
- విజయా డెయిరీ చైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి

బద్వేలు అర్బన్ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు చెందిన హెరిటేజ్ డెయిరీ కోసమే ఈనాడు దినపత్రిక తప్పుడు కథనాలు ప్రచురిస్తున్నదని విజయా డెయిరీ చైర్మన్ ఎస్.వి.జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. ఈనాడు దినపత్రికలో 'సర్వం అమూల్ పాలు' అంటూ మంగళవారం ప్రచురించిన కథనంపై ఆయన మండిపడ్డారు. వైఎస్సార్ జిల్లా బద్వేలులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధతో కలిసి విలేకరులతో మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 9 సహకార డైరీలను చంద్రబాబునాయుడు తన హెరిటేజ్ సంస్థ కోసం నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. పాడిరైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి కో–ఆపరేటివ్ సంస్థ అయిన అమూల్‌ను రాష్ట్రానికి తీసుకురావడంతో పాడిరైతులకు ఇప్పటి వరకు రూ.2 వేల కోట్ల మేర లబ్ధి చేకూరిందన్నారు. అయినా ఈనాడు పత్రిక తప్పుడు కథనాలు ప్రచురించడం సిగ్గుచేటని చెప్పారు.

అభివృద్ధి దిశగా విజయా డెయిరీ..

గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు వైఖరితో నష్టాల్లో కూరుకుపోయిన విజయా డెయిరీని సీఎం జగన్ ఆదేశాలతో అభివృద్ధి బాటలో నడిపిస్తున్నామని ఆ డెయిరీ చైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. నెలకు రూ.5 లక్షలు లోపు ఆదాయం ఉన్న డెయిరీని నేడు కోటి రూపాయల ఆదాయం వచ్చేలా చేశామని, ఇందుకు ప్రభుత్వ సహకారం ఎంతగానో ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పాడి రైతులకు మేలు జరిగిందా, ప్రస్తుత జగనన్న ప్రభుత్వంలో మేలు జరిగిందా అన్న విషయంపై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,

తెలంగాణ

కేసీఆర్‌తో పంజాబ్ సీఎం భేటీ

- బీఆర్‌ఎస్ ఏర్పాటుపై కేసీఆర్‌కు అభినందన



సాక్షి, హైదరాబాద్: పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌సింగ్ మాన్ ప్రగతిభవన్‌లో బీఆర్‌ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తో భేటీ అయ్యారు. మంగళవారం సాయంత్రం ప్రగతిభవన్‌కు చేరుకున్న భగవంత్‌సింగ్‌కు కేసీఆర్ పుష్పగుచ్ఛమిచ్చి సాదరంగా స్వాగతం పలికి, లోపలకి తోడ్కొని వెళ్లారు. దేశంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులతో పాటు తెలంగాణ ప్రగతి, పంజాబ్‌లో పాలన తదితర అంశాలపై ఇద్దరూ చర్చించారు. జాతీయ స్థాయిలో బీఆర్‌ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన నేపథ్యంలో కేసీఆర్‌కు భగవంత్‌సింగ్ అభినందనలు తెలిపారు. ఇరు రాష్ట్రాల్లో వ్యవసాయ, పారిశ్రామిక రంగ స్థితిగతులపై సుదీర్ఘ చర్చ జరిగింది. పంజాబ్‌లో పారిశ్రామిక పెట్టుబడుల కోసం తాము చేస్తున్న ప్రయత్నాలను భగవంత్‌సింగ్ వివరించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు, రైతుబీమా, దళితబంధు పథకాలు, సాగునీటి రంగంలో తెలంగాణ సాధించిన పురోగతి తదితరాలు ఈ భేటీలో ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, పంజాబ్ శాసనసభ స్పీకర్ సర్దార్ కుల్తార్‌సింగ్ సంధ్వాన్, డిప్యూటీ స్పీకర్ జైకిషన్ సింగ్ రౌరీ, రాజ్యసభ సభ్యుడు విక్రమ్‌జీత్ సింగ్ సాహ్ని, ఎమ్మెల్యే కుల్వంత్ సింగ్ పండోరి ఈ నెల 24న తెలంగాణకు రానున్నారు.

తప్పుడుదారిలో స్థలాలు తీసుకోవటం
చంద్రబాబుకే చెల్లింది

సుప్రీంకోర్టు స్టే ఇచ్చిన స్థలంలో పార్టీ కార్యాలయం నిర్మించారు

- నిబంధనల ప్రకారమే బాపట్లలో వైఎస్సార్‌సీపీ కార్యాలయానికి స్థలం కేటాయింపు
- 'ఈనాడు' తప్పుడు కథనాలకు బెదిరేదిలేదు
- ఎంపీ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు మోపిదేవి వెంకటరమణారావు


మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు, ఎమ్మెల్యే కోన రఘుపతి

బాపట్ల: తప్పుడుదారిలో స్థలాలను తీసుకోవటం, సుప్రీంకోర్టు స్టేలో ఉన్న స్థలంలో సైతం పార్టీ కార్యాలయాలు నిర్మించుకోవటం, దళితులు నివసిస్తున్న భూములను లాక్కుని పార్టీ కార్యాలయం నిర్మించడం చంద్రబాబునాయుడుకే చెల్లుతుందని ఎంపీ, వైఎస్సార్‌సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మోపిదేవి వెంకటరమణారావు ధ్వజమెత్తారు. వాటిని దగ్గరుండి ప్రోత్సహించే ఈనాడు రామోజీరావు కళ్లకు ఆనాడు ఆ తప్పుడు పనులే కనిపించలేదని ఎద్దేవా చేశారు. బాపట్లలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు పార్టీ కార్యాలయాలకు స్థలాలను కేటాయించే విధంగా 21–02–2016వ తేదీన జీవో నంబరు 340 ఇచ్చారని గుర్తుచేశారు. ఆ జీవోకు అనుగుణంగా బాపట్లలోని పరిశ్రమలశాఖ నుంచి ఆర్టీసీకి కేటాయించగా వారు నిరుపయోగంగా ఉంచటంతో పలుసార్లు నోటీసులు ఇచ్చి స్వాధీనం చేసుకున్న స్థలాన్ని మాత్రమే కేటాయించమని కోరినట్లు చెప్పారు. ఈ మేరకు పరిశ్రమలశాఖ, రెవెన్యూశాఖ స్వాధీనం చేసుకున్న భూమిని పార్టీ కార్యాలయానికి కేటాయిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసిన తరువాతే స్వాధీనం చేసుకుని పార్టీ కార్యాలయానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. చంద్రబాబునాయుడు 1997లో జూబ్లీహిల్స్‌లో కోట్లాది రూపాయల విలువైన స్థలాన్ని ఎన్టీఆర్ భవన్ పేరుతో అద్దెకు తీసుకుని ఆయన్ని పరలోకానికి పంపి ఆభూమిని అన్యాక్రాంతం చేశారని గుర్తుచేశారు. మంగళగిరిలో జాతీయరహదారి పక్కనే కోట్లాది రూపాయిల విలువైన భూమిని పార్టీ కార్యాలయానికి కేటాయించుకోగా సుప్రీంకోర్టు కూడా స్టే ఇచ్చిందని చెప్పారు. స్టేని సైతం లెక్కచేయకుండా చంద్రబాబు పార్టీ కార్యాలయం నిర్మించుకున్న విషయం రామోజీరావుకు కనిపించలేదా అని ప్రశ్నించారు. గుంటూరులో విలువైన పిచ్చుకులకుంటలో 1,500 గజాలకు మరో 100 గజాలు ఆక్రమించుకుని పార్టీ కార్యాలయం నిర్మించడం, శ్రీకాకుళంలో దళితుల భూములను లాక్కుని పార్టీ కార్యాలయం నిర్మించడం, విశాఖపట్నంలో 2,500 గజాల విలువైన భూమి స్వాధీనం వంటివి ఈనాడుకు కనిపించలేదా అని ప్రశ్నించారు. మార్గదర్శి చిట్‌ఫండ్ కంపెనీపై సీబీసీఐడీ విచారణ జరుగుతుంటే విచారణకు ఎందుకు సహకరించలేదని నిలదీశారు. రికార్డుల్లో తప్పులుండటం వల్లనే సీబీసీఐడీకి రికార్డులు చూపించటంలేదని చెప్పారు. ఇప్పటికైనా నిబంధనలకు విరుద్ధంగా ఏంజరుగుతుందో గమనించి మాట్లాడాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు నరాలశెట్టి ప్రకాశరావు, నాయకుడు చేజర్ల నారాయణరెడ్డి పాల్గొన్నారు.

డ్రగ్స్ టెస్టులకు సిద్ధం

- బండి సంజయ్‌కి మంత్రి కేటీఆర్ సవాల్
- ప్రధాని మోదీని కూడా శాంపిల్ ఇవ్వమని కోరతా..



సిరిసిల్ల: 'డ్రగ్స్ కేసులో పరీక్షల కోసం నా రక్తం, చర్మం, వెంట్రుకలు, ఆఖరికి నా కిడ్నీ కూడా ఇస్తా. ఆ పరీక్షల్లో ఏం లేదని తేలితే.. కరీంనగర్ చౌరస్తాలో చెప్పు దెబ్బలు తింటావా? నీ చెప్పుతో నువ్వే కొట్టుకుంటావా?' అని రాష్ట్ర మంత్రి కె.తారక రామారావు.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కి సవాల్ విసిరారు. 'ఫాల్తు గాళ్లు.. ఫాల్తు మాటలు.. నేను ప్రధాని మోదీని కూడా శాంపిల్ ఇమ్మని కోరతా' అంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 'ఇక్కడే ఉంటా.. ఎవరిని పంపిస్తావో పంపించు' అని అన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ, రుద్రంగిలలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన సాయంత్రం సిరిసిల్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాలుగేళ్లలో బండి సంజయ్ రాష్ట్రానికి, ఎంపీగా గెలిపించిన కరీంనగర్‌కు ఏం చేశాడని ప్రశ్నించారు. సిరిసిల్లకు మెగా పవర్‌లూమ్ క్లస్టర్ ఇవ్వాలని, కమలాపూర్‌కు చేనేత సమూహం ఇవ్వాలని ఢిల్లీలో ఎనిమిదేళ్లుగా ఎక్కని కొండ లేదు.. మొక్కని బండ లేదని అన్నారు. కరీంనగర్‌కు ట్రిపుల్ ఐటీ, తీగలగుట్టపల్లి వద్ద రైల్వే ఆర్‌ఓబీ తేలేదని విమర్శించారు. 'పనికి మాలిన పాదయాత్రలు.. పస లేని మాటలు మాని... నిజంగా నువ్వు హిందువువే అయితే.. వేములవాడకు రూ.500 కోట్లు మంజూరు చేయించాలి..' అని సంజయ్‌కి సవాల్ విసిరారు. 'నీకు హిందీ రాకుంటే.. నీకు వచ్చిన తెలుగులోనో.. నీకు వచ్చిన భాషలో మాట్లాడి నిధులు సాధించాలి. కరీంనగర్‌కు ఏం చేస్తావో చెప్పాలి' అని డిమాండ్ చేశారు.

రైతులే కేంద్ర బిందువుగా..

'పొద్దుగాల లేస్తే.. సీఎం కేసీఆర్‌ను తిట్టడం కాదు.. రైతులకు, నేత కార్మికులకు నువ్వు చేసిన ఒక్క మంచి పని ఏంటో చెప్పు..' అని కేటీఆర్ నిలదీశారు. కేంద్రంలో బీజేపీకి 2023 బడ్జెట్టే చివరిదని, రాష్ట్రానికి నిధులు సాధించాలని చెప్పారు. దేశమంతటా తెలంగాణ సంక్షేమ పథకాలు అందించేందుకు, రైతులే కేంద్ర బిందువుగా సీఎం కేసీఆర్ టీఆర్‌ఎస్‌ను బీఆర్‌ఎస్‌గా మార్చారని చెప్పారు.

పట్టాలపైకి 'పాడికుండ'

చిత్తూరు విజయ డెయిరీకి మంచిరోజులు

- అప్పట్లో 'హెరిటేజ్' కోసం ఈ సంస్థను గుదిబండలా మార్చిన చంద్రబాబు
- పక్కా ప్రణాళికతో దానిని నష్టాల బాట పట్టించారు
- 68వేల పాడి రైతులను రోడ్డున పడేశారు
- మూతపడిన ఈ డెయిరీని తెరిపిస్తామన్న వైఎస్ జగన్
- మరో ఎన్నికల హామీ అమలుకు తాజాగా కేబినెట్ ఆమోదం
- ప్రభుత్వ నిర్ణయంతో ఉమ్మడి చిత్తూరు జిల్లా పాడి రైతుల హర్షాతిరేకాలు



సాక్షి ప్రతినిధి, తిరుపతి: గత ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మరో హామీని పట్టాలెక్కించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో కీలక ముందడుగు వేశారు. చంద్రబాబు తన పా'పాల' డెయిరీ హెరిటేజ్ కోసం చిత్తూరు విజయ డెయిరీని గుదిబండలా మార్చి మూయిస్తే.. దాని పూర్వవైభవం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇప్పుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు తాజాగా జరిగిన కేబినెట్ సమావేశం కూడా ఆమోదం తెలిపింది. త్వరలో పనులు ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలుసుకున్న ఉమ్మడి చిత్తూరు జిల్లా పాడి రైతులు, కార్మికులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

చిత్తూరు విజయ డెయిరీ ప్రస్థానమిలా..

చిత్తూరు కేంద్రంగా 50 మంది పాడి రైతులతో 1969లో ప్రారంభమైన విజయ డెయిరీ అనూహ్యంగా అభివృద్ధి చెందింది. రోజుకు ఆరువేల లీటర్ల నుంచి 4 లక్షల లీటర్ల సేకరణకు దినదినాభివృద్ధి చెందింది. 68వేల మంది పాడి రైతు కుటుంబాలకు కల్పతరువుగా మారింది. ఆ తర్వాత ఎన్టీఆర్ సీఎంగా ఉన్న సమయంలో రెవెన్యూ మంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు చిత్తూరు పర్యటన సందర్భంగా విజయ డెయిరీని సందర్శించారు. పాడి గురించి ఆరాతీసి పాలద్వారా వచ్చే రాబడిని గ్రహించి హెరిటేజ్ కోసం అడుగులు వేశారు. చిత్తూరు డెయిరీ మూసివేసేందుకు పన్నాగం పన్నారు. టీడీపీ నేత, తన ముఖ్య అనుచరుడు దొరబాబుని డెయిరీ చైర్మన్‌గా నియమించారు. యూనియన్లు ఉన్నా ఎవ్వరూ నోరెత్తకుండా చేశారు. ఎండీ, మేనేజర్‌నూ తన వైపు తిప్పుకున్నారు. అనంతరం తన పథకాన్ని అమలుచేశారు. లాభాల్లో ఉన్న ఈ డెయిరీని నష్టాల బాట పట్టించారు. ఎగుమతి అయ్యే టన్నుల కొద్దీ నెయ్యి, పౌడర్‌ను రహస్యంగా నిల్వచేసేవారు. అలా ప్రతిరోజూ 35 టన్నుల నెయ్యి, మరో 32 టన్నుల పౌడర్‌ని నిల్వ చూపించి టెండరుదారులకు తక్కువకే అప్పగించేవారు. ఇలా రోజువారి నష్టాలు పెరిగి చివరకు డెయిరీ మూతకు చంద్రబాబు కారణమయ్యారు.

రాజకీయ అవినీతి ఊబిలో..

చిత్తూరు డెయిరీలో గ్రామం నుండి జిల్లా స్థాయి వరకు సహకార సంఘాల ఎన్నికలు ఒక పెద్ద రాజకీయ వ్యవహారంగా మార్చేశారు. దీంతో డెయిరీ అవినీతిలో కూరుకుపోయింది. ఫలితంగా రైతులకు సరఫరా చేసిన పాలకు బిల్లులు సకాలంలో చెల్లించలేకపోయింది. పాడి రైతుల ఆందోళనలతో అతి కష్టంపై బిల్లులు చెల్లించేవారు. చివరకు రైతులకు ఈ బిల్లులు చెల్లించలేక 2002 ఆగస్టు 31న చిత్తూరు విజయ డెయిరీ మూతపడింది. అదే సమయంలో ప్రైవేటు డైరీలు పుంజుకున్నాయి. కరువు కారణంగా పంటలు దెబ్బతింటుండటంతో జీవనాధారం కోసం ఎక్కువమంది రైతులు ఆవులను కొనుగోలు చేయడం ప్రారంభించారు. ఈ ప్రైవేటు డెయిరీలన్నీ ఏకమయ్యాయి. పాల ఉత్పత్తిదారులను దోపిడీ చేయటం ప్రారంభించాయి. ప్రభుత్వ సహకార సంఘాల నుండి పోటీరాకుండా బాబు చక్రం తిప్పేవారనే అనేక ఆరోపణలు ఉన్నాయి.

కావాలనే నష్టాలబాట



అప్పట్లో డెయిరీలో అంతా నిజాయితీగా పనిచేసేవాళ్లం. అవినీతికి పాల్పడేవారే లేరు. అయినా నష్టాలు చూపించారు. ఎవరో పనికట్టుకుని కావాలనే మూతేశారు. డెయిరీ మూసేయటంవల్ల అనేకమంది రోడ్డు మీద పడ్డారు. ఇప్పుడు మళ్లీ ప్రభుత్వం తెరిపిస్తానంటోంది. డెయిరీకి పూర్వవైభవం తీసుకొస్తే సంతోషిస్తాం.

– రామచంద్ర, చిత్తూరు డెయిరీ కార్మికుడు

హెరిటేజ్ కోసమే..




చిత్తూరు విజయ డెయిరీ మూడు పువ్వులు ఆరుకాయలుగా ఉండేది. దేశంలోనే ఎక్కడా లేని విధంగా పాల పదార్థాలు తయారయ్యేవి. ప్రత్యేకంగా ఇక్కడి చీజ్‌కు మంచి గిరాకీ ఉండేది. హెరిటేజ్ కోసం చిత్తూరు డెయిరీని మూసేశారు. మాకు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా 140 మందిని బయటకు నెట్టేశారు. కొందరు వీఆర్‌ఎస్ తీసుకున్నారు. మరికొందరు అనారోగ్యంతో మరణించారు. లాభాల్లో ఉన్నప్పటికీ కావాలనే రైతులకు పేమెంట్ ఇవ్వకుండా మార్కెటింగ్‌ని దెబ్బతీశారు.

– దశరథన్, టైమ్ స్కేల్ వర్కర్, విజయ డెయిరీ, చిత్తూరు

159 స్పెషలిస్ట్ వైద్య పోస్టుల భర్తీ పూర్తి

- 89 పోస్టులు శాశ్వత, 70 పోస్టులు కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ

సాక్షి, అమరావతి: ఏపీ వైద్య విధాన పరిషత్ ఆస్పత్రుల్లో స్పెషలిస్ట్ వైద్య పోస్టుల భర్తీ కోసం చేపట్టిన వాక్–ఇన్ ఇంటర్వ్యూలు ముగిశాయి. 13 స్పెషాలిటీలకు సంబంధించిన 250 పోస్టుల భర్తీకి ఈనెల 14, 16, 19 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహించగా.. 389 మంది వైద్యులు హాజరయ్యారు. 12 స్పెషాలిటీ విభాగాల్లో 159 పోస్టులు భర్తీ అయ్యాయి. వీటిలో 89 పోస్టులను శాశ్వత, 70 పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేశారు. మైక్రోబయాలజీలో ఒక పోస్టు నోటిఫై చేయగా.. నలుగురు వైద్యులు హాజరయ్యారు. కానీ ఎవ్వరూ అర్హత సాధించకపోవడంతో ఆ పోస్టు భర్తీ అవ్వలేదు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు గిరిజన, మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో సైతం వైద్యులను అందుబాటులోకి తీసుకురావడంపై వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అయితే శాశ్వత పద్ధతిలో ఇస్తున్న వేతనాలకు ఆయా ఆస్పత్రుల్లో పని చేయడానికి వైద్యులు ముందుకు రావడం లేదని గుర్తించారు. గిరిజన, గ్రామీణ ప్రాంత ఆస్పత్రుల్లో విధులు నిర్వర్తించేందుకు అవసరమైన వైద్యులను ఆకర్షించేందుకు కాంట్రాక్ట్ విధానంలో అధిక వేతనాలను ప్రకటించారు. గిరిజన ఆస్పత్రుల్లో రూ.2.50 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.2 లక్షల చొప్పున వేతనాలను ఖరారు చేశారు. దీంతో గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లోని ఆస్పత్రులను ఎంపిక చేసుకుని మరీ వైద్యులు పోస్టింగ్‌లు తీసుకున్నారు. ఇంటర్వ్యూల్లో భర్తీ చేసిన 159 పోస్టుల్లో 44 శాతం అంటే 70 పోస్టులు కాంట్రాక్ట్ విధానంలోనే భర్తీ అయ్యాయి.



Happy Birthday
to
Sri YS Jagan Mohan Reddy garu
The Young & Energetic Chief Minister of
Andhra Pradesh
meil
Megha Engineering and Infrastructures Ltd
Playing vital Role in Building Strong India
Irrigation | Drinking Water | Power Generation
Power Transmission | Roads | Hydrocarbons | Megha Gas
Railways | Buildings | Industrial infrasractures
Effeluent Treatment | Defence Equipment | Ports

తమిళనాడు గవర్నర్‌కు విశాఖ శ్రీ శారదా పీఠం ఆహ్వానం


ఆర్.ఎన్.రవికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న స్వాత్మానందేంద్ర

సింహాచలం: తమిళనాడు గవర్నర్ రవీంద్ర నారాయణ రవిని మంగళవారం చెన్నైలోని రాజ్‌భవన్‌లో విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి కలిశారు. 2023 జనవరి 27 నుంచి 31 వరకు జరగనున్న విశాఖ శ్రీ శారదాపీఠం వార్షికోత్సవాలకు ఆహ్వానించారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే రాజశ్యామల యాగంలో పాల్గొనాలని కోరారు.

నైపర్ కౌన్సిల్ సభ్యుడిగా ఎంపీ గురుమూర్తి


మద్దెల గురుమూర్తి

తిరుపతి మంగళం: కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ, ఫార్మాస్యూటికల్స్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఎన్ఐపీఈఆర్ – నైపర్) సంస్థ కౌన్సిల్ సభ్యుడిగా తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఎన్నికయ్యారు. ఔషధ శాస్త్రాల్లో అధునాతన అధ్యయనాలు, పరిశోధనలకు అత్యుత్తమ కేంద్రంగా మారాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ జాతీయస్థాయి స్వయం ప్రతిపత్తి గల సంస్థలో తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఎంపీ గురుమూర్తి ధన్యవాదాలు తెలిపారు. ఈ సంస్థ సభ్యుడిగా ఎన్నికవడానికి సహకరించిన వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ ఫ్లోర్ లీడర్ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు, ఎంపీ విజయసాయిరెడ్డికి, సహచర సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మళ్లీ అరకు ఇన్‌స్టెంట్ కాఫీ రెడీ

- మూడేళ్ల తర్వాత సంక్రాంతి కానుకగా మార్కెట్‌లోకి...
- రూ.3, రూ.12 సాచెట్స్, టిన్స్‌లో లభ్యం
- రెండు రోజుల్లో ప్రాసెసింగ్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు
- ఇప్పటికే 40టన్నుల కాఫీ పండ్లు సేకరించిన జీసీసీ



అరకు కాఫీపండ్లు (ఇన్‌సెట్‌లో) అరకు ఇన్‌స్టెంట్ కాఫీ సాచెట్స్, టిన్స్

సాక్షి, విశాఖపట్నం: అంతర్జాతీయ కాఫీ మార్కెట్లో తనకంటూ ప్రత్యేకతను సంతరించుకున్న అరకు కాఫీ నుంచి ఇన్‌స్టెంట్ సాచెట్స్ మళ్లీ అందుబాటులోకి రానున్నాయి. మూడేళ్ల విరామం అనంతరం ఇన్‌స్టెంట్ కాఫీ సాచెట్స్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు గిరిజన సహకార సంస్థ (జీసీసీ) సర్వం సిద్ధంచేసింది. ఇప్పటికే 40 టన్నుల కాఫీ పండ్లు సేకరించి ప్రాసెసింగ్‌కు అప్పగించింది. సంక్రాంతి పండుగకు ఘుమఘుమలాడే అరకు ఇన్‌స్టెంట్ కాఫీ తాగేలా మార్కెట్‌లోకి తీసుకురానుంది. అరకు ఇన్‌స్టెంట్ కాఫీని 2018లో మార్కెట్‌లోకి తీసుకొచ్చిన జీసీసీ లాభాలబాటలో పయనించింది. మార్కెట్‌లోకి వచ్చిన కొద్ది నెలల్లో బ్రాండ్‌గా దూసుకెళ్లిన అరకు కాఫీకి మంచి డిమాండ్ ఏర్పడింది. అయితే ఇన్‌స్టెంట్ కాఫీ ప్రక్రియ చేపట్టే బెంగళూరుకు చెందిన వాహన్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థకు డబ్బులు చెల్లించకపోవడం, అధికారులతో విభేదాలు, కోవిడ్ కారణంగా 2019 మొదట్లోనే సరఫరాకు బ్రేక్ పడింది. అప్పటి నుంచి ఇన్‌స్టెంట్ కాఫీ ఉత్పత్తి నిలిచిపోయింది. కొత్తగా జీసీసీ ఎండీగా సురేష్‌కుమార్ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సదరు సంస్థతో పలుమార్లు చర్చలు జరిపారు. వారికి ఇవ్వాల్సిన బకాయిలు చెల్లించడంతో తిరిగి ఇన్‌స్టెంట్ ప్రక్రియ చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధంచేశారు.

తొలివిడతగా 40 టన్నుల సేకరణ

రెండు రోజుల్లో ఇన్‌స్టెంట్ కాఫీ ప్రక్రియ ప్రారంభించేందుకు జీసీసీ సన్నద్ధమవుతోంది. ఇప్పటికే గిరిజనుల నుంచి పదిశాతం కన్నా తక్కువ తేమ ఉన్న నాణ్యమైన 40 టన్నుల కాఫీ పండ్లను సేకరించింది. దీనివల్ల మంచి రుచితోపాటు సువాసన కూడా కాఫీకి తోడవుతుంది. ఈ పండ్లని రోస్టింగ్, ఇతర ప్రక్రియలతో ఇన్‌స్టెంట్ కాఫీ పౌడర్‌గా మార్చనున్నారు. 2 గ్రాములు, 10 గ్రాముల ప్యాకెట్లతోపాటు 50, 100 గ్రాముల టిన్స్ కూడా మార్కెట్‌లోకి తీసుకురావాలని జీసీసీ ఏర్పాట్లు చేసింది. రూ.3, రూ.12 చొప్పున సాచెట్స్ అమ్మకపు ధరలుగా నిర్ణయించింది. తొలివిడతగా గిరిజనుల నుంచి సేకరించిన 40 టన్నులతో ఇన్‌స్టెంట్ కాఫీ పొడిని మార్కెట్‌లోకి తీసుకురానుంది.

ఎప్పటికప్పుడు తాజాగా అందిస్తాం

ఎప్పటికప్పుడు నాణ్యమైన ఇన్‌స్టెంట్ కాఫీని వినియోగదారులకు అందించేందుకు సిద్ధమయ్యాం. రెండు రోజుల్లో ప్రాసెసింగ్ ప్రారంభమవుతుంది. జనవరి 10 తర్వాత మార్కెట్‌లోకి విడుదల చేస్తాం. ప్రతి మూడు నెలలకు ఒకసారి కొత్త ఇన్‌స్టెంట్ కాఫీ సాచెట్స్ వచ్చేలా తయారీ ప్రక్రియ నిర్వహించాలని నిర్ణయించాం. మిగిలిన కంపెనీ బ్రాండ్‌ల సాచెట్స్‌లో చూపించే పరిమాణం కంటే తక్కువ కాఫీ పొడి ఉంటుంది. కానీ, అరకు ఇన్‌స్టెంట్ కాఫీ సాచెట్స్ మాత్రం ఎంత పరిమాణం చెప్పామో.. అంతే ఉండేలా కచ్చితత్వంతో అందిస్తాం. గిరిజనులకు లాభాలను అందించేలా జీసీసీ ప్రతి నిర్ణయం తీసుకుంటోంది.

– జి.సురేష్‌కుమార్, జీసీసీ మేనేజింగ్ డైరెక్టర్

ఆర్టీసీ కార్మికులకు సీఎం జగన్ న్యాయం చేశారు

ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి

తిరుపతి అర్బన్: ఆర్టీసీ కార్మికుల కష్టాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలుసుకుని వారందరికీ న్యాయం చేశారని ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి అన్నారు. ఆర్టీసీ వైఎస్సార్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ తొలి మహాసభను తిరుపతిలో మంగళవారం నిర్వహించారు. కార్మికులను ఉద్దేశించి మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీలో ప్రతి ఉద్యోగికి మంచి చేయాలనే సంకల్పంతో సీఎం జగన్ ఉన్నారన్నారు. ఆర్టీసీ వైఎస్సార్ ఎంప్లాయీస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కార్మికులకు మేలు చేశారన్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చంద్రయ్య, ఆర్టీసీ డైరెక్టర్లు రాజారెడ్డి, మంజుల, పలు డిపోల గౌరవాధ్యక్షులు బియ్యపు పవిత్రారెడ్డి, జయరాంరెడ్డి, నారప్పరెడ్డి, ఉద్యోగ సంఘం రాష్ట్ర నేత లతారెడ్డి, జిల్లా నేత అర్జున్, తిరుపతి కార్యదర్శి రాంబాబు పాల్గొన్నారు. వైఎస్సార్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా చల్లా చంద్రయ్య, కార్యనిర్వాహక అధ్యక్షులుగా జేఎం నాయుడు, ముఖ్య ఉపాధ్యక్షురాలిగా లతారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డీఎస్‌పీ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మన్యం అందాలు అపురూపం

హైకోర్టు జడ్జి జస్టిస్ దేవానంద్



చింతపల్లి (అల్లూరి సీతారామరాజు జిల్లా): ఆంధ్రా కశ్మీర్‌ను తలపించే లంబసింగి అందాలు అపురూపంగా ఉన్నాయని హైకోర్టు జడ్జి జస్టిస్ బట్టు దేవానంద్ అన్నారు. సోమవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి లంబసింగిలో బస చేసిన ఆయన మంగళవారం వేకువజామున అక్కడికి సమీపంలోని చెరువులవేనం కొండను సందర్శించారు. వెండి మబ్బులను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తే పర్యాటకుల సంఖ్యతో పాటు గిరిజనులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి ఎస్.రెడ్డి ప్రసన్న, ఎస్ఐ మహ్మద్ షరీఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

చెరువులవేనం అందాలను చిత్రీకరిస్తున్న హైకోర్టు జడ్జి దేవానంద్

స్టెమ్‌లో ప్రాక్టికల్ ఓరియెంటెడ్‌గా బోధన

- ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాల ఆచార్యులు ఏ.కృష్ణమంజరి పవార్
- యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ ఇంటర్నేషనల్ విజిటర్ లీడర్‌షిప్ ప్రోగ్రాం 2022కు హాజరు


కృష్ణ మంజరి పవార్

ఏయూక్యాంపస్(విశాఖ తూర్పు) : సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథ్‌మేటిక్స్(స్టెమ్)లో ప్రాక్టికల్ ఓరియెంటెడ్‌గా బోధన జరుగుతుందని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాల ఆచార్యులు ఏ.కృష్ణమంజరి పవార్ తెలిపారు. ఇటీవల అమెరికా ప్రభుత్వం ప్రొఫెషనల్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమంలో భాగంగా యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ ఇంటర్నేషనల్ విజిటర్ లీడర్‌షిప్ ప్రోగ్రాం 2022ను నిర్వహించింది. భారత దేశం నుంచి కృష్ణమంజరి పవార్ ఎంపికయ్యారు. ఏయూలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన అమెరికన్ కార్నర్ సౌజన్యంతో ఈ అవకాశం పవార్‌కు లభించింది. 'హిడెన్ నో మోర్-ఎంపవరింగ్ విమెన్ లీడర్స్ ఇన్ స్టెమ్' పేరుతో అమెరికాలోని విభిన్న ప్రాంతాల్లో 20 రోజుల పాటు కార్యక్రమం జరిగింది. విభిన్న శాస్త్ర అంశాలు, పరిశోధన కేంద్రాలు, బోధన రంగాలలో పనిచేస్తున్న 41 మంది మహిళలు భాగస్వాములయ్యారు. వీరికి స్టెమ్ రంగంలో మహిళలకు అవకాశాలు, భవిష్యత్ తరాలను వారు ఏ విధంగా మార్గదర్శనం చేయాలి అనే విషయాలను వివరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో, ప్రధానంగా విశ్వవిద్యాలయంలో మహిళలు అందిస్తున్న సహకారం, ప్రోత్సహిస్తున్న విధానాన్ని అమెరికాలో ప్రపంచ దేశాల ప్రతినిధులకు తెలియజేసినట్లు పవార్ చెప్పారు. అమెరికాలో అనుసరిస్తున్న టెల్ యువర్ స్టోరీ విధానం బాగా నచ్చిందని తెలిపారు. త్వరలో మాల్దీవుల నుంచి వచ్చిన నీష, నేను సంయుక్తంగా ఒక పరిశోధన ప్రాజెక్టుకు దరఖాస్తు చేస్తున్నామని, మా ప్రతిపాదన వారికి నచ్చితే ఐదు వేల డాలర్ల ప్రాజెక్టును అందిస్తారని, ఇది వర్సిటీ పరంగా నాకు లభించిన మంచి అవకాశంగా ఆమె పేర్కొన్నారు.

రామోజీ, చంద్రబాబు దగాకోరులు

రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు


మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్: రామోజీరావు, చంద్రబాబు దగాకోరులని రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు ధ్వజమెత్తారు. స్థిర నివాసం లేని వ్యక్తి చంద్రబాబు అని, పచ్చళ్లు అమ్ముకున్న రామోజీకి 2 వేల ఎకరాలు ఎలా వచ్చాయని నిలదీశారు. శ్రీకాకుళం జిల్లా కళ్లేపల్లిలో మంగళవారం సచివాలయ అదనపు భవనాల ప్రారంభోత్సవం సందర్భంగా ధర్మాన మాట్లాడారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎక్కడైనా అవినీతి చేశానని నిరూపించగలరా అని రామోజీకి, చంద్రబాబుకు సవాల్ విసిరారు. టీడీపీ నాయకులు చేస్తున్న అడ్డదారి పనులను ప్రశ్నిస్తే.. ఈనాడులో తనపై వార్తలు రాస్తారని అన్నారు. హైదరాబాద్‌లో ఉంటూ ఇంతవరకూ విజయవాడ కేంద్రంగా స్థిర నివాసం కూడా ఏర్పాటు చేసుకోలేని చంద్రబాబును ప్రజలు ఎలా నమ్ముతారని దుయ్యబట్టారు. అధికారం కోసం అడ్డదారులు తొక్కేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. విద్య, వైద్యంలో ఏపీ పనితీరు బాగుందని, ధరల నియంత్రణ కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తుంది తప్ప రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించదన్నారు. పక్క రాష్ట్రాలతో పోల్చినా అవే ధరలు ఉన్నాయని పేర్కొన్నారు.

నిబంధనల ప్రకారమే భూమిని కేటాయించాం

- వైఎస్సార్‌సీపీ కార్యాలయానికి భూమి లీజుపై బాపట్ల కలెక్టర్
- 2016 నాటి జీవో ఆధారంగానే చట్టబద్ధంగా కేటాయించినట్లు వెల్లడి
- ఆర్టీసీకి ఆ భూమితో సంబంధం లేదని స్పష్టీకరణ
- అవాస్తవాలు ప్రచురించవద్దని మీడియాకు సూచన

బాపట్ల: రెవెన్యూ స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూమిని చట్టబద్ధంగానే వైఎస్సార్‌సీపీ కార్యాలయానికి 33 ఏళ్లపాటు లీజుకు కేటాయించామని బాపట్ల జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. ఇందులో ఎలాంటి అక్రమాలు జరగలేదన్నారు. 2016 నాటి జీవో ఆధారంగా ఏడాదికి రూ.1,000 చొప్పున అద్దె చెల్లించేలా కేబినెట్‌లో ఆమోదం లభించిన తదుపరి అధికారికంగా ఉత్తర్వులు జారీ అయ్యాయని తెలిపారు. 'ఈనాడు' అచ్చేసిన తప్పుడు కథనంపై ఆమె మంగళవారం బాపట్లలో మీడియాతో మాట్లాడారు. 1990లో 100 ఎకరాల భూమిని ఏపీఐఐసీకి ప్రభుత్వం కేటాయించిందన్నారు. అందులో 10 ఎకరాలను ఏపీఎస్ ఆర్టీసీకి ఇవ్వగా.. ఆ సంస్థ 6 ఎకరాల్లో డిపో ఏర్పాటు చేసుకుందని చెప్పారు. మిగిలిన 4 ఎకరాలు ఖాళీగా ఉండడంతో తిరిగి ఇవ్వాలని.. 2003లోనే ఆర్టీసీకి ఏపీఐఐసీ మూడుసార్లు షోకాజ్ నోటీసులు జారీ చేసిందన్నారు. ఆ సంస్థ స్పందించకపోవడంతో భూమిని వెనక్కి తీసుకుంటామని మరోసారి నోటీసులిచ్చారని వివరించారు. తదనంతరం ఆ భూమి సర్వహక్కులు యజమానిగా ఉన్న ఏపీఐఐసీకి చెందాయన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 2020లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి.. నిరుపయోగంగా ఉన్న ఖాళీ భూములన్నింటితో ల్యాండ్ బ్యాంకు ఏర్పాటు చేసిందని కలెక్టర్ గుర్తు చేశారు. ల్యాండ్ బ్యాంకు ఏర్పాటు నేపథ్యంలో గుంటూరు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. దాని ప్రకారం.. ఏపీఐఐసీకి, ఆర్టీసీకి ఆ భూమితో ఎలాంటి సంబంధం లేదన్నారు. యాజమాన్య హక్కులన్నీ రెవెన్యూ శాఖకే చెందాయన్నారు. 2016 జీవో ఆధారంగా స్థానిక ఎమ్మెల్యే కోన రఘుపతి వైఎస్సార్‌సీపీ కార్యాలయం కోసం అర్జీ పెట్టుకున్నారని చెప్పారు. 50 శాతానికి మించి మెజార్టీ ఉన్న రాజకీయ పార్టీకి భూమి కేటాయించే అధికారాలున్న చట్టాలను పరిగణనలోకి తీసుకున్నట్లు ఆమె తెలిపారు. సంబంధిత దరఖాస్తును పరిశీలించిన ప్రభుత్వం కేబినెట్‌లో అధికారికంగా ఆమోదించిందని చెప్పారు. ఆ మేరకు చట్టబద్ధంగానే 33 ఏళ్లకు లీజుకిచ్చినట్లు చెప్పారు. నిరాధారమైన ఆరోపణలతో మీడియా అవాస్తవాలు ప్రచురించడం మంచి పద్ధతి కాదన్నారు. సమగ్ర వివరాలు తెలుసుకొని స్పష్టమైన సమాచారంతో ప్రజా ప్రయోజనకరమైన కథనాలివ్వాలని సూచించారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు, ఆర్టీసీ, ఏపీఐఐసీ అధికారులు పాల్గొన్నారు.

కోర్టుకొచ్చి వివరణ ఇవ్వండి

శ్రీశైలం ఈవో లవన్నకు హైకోర్టు ఆదేశం



సాక్షి, అమరావతి: శ్రీశైలంలోని వ్యాపారులకు లలితాంబిక వ్యాపార సముదాయంలో షాపుల కేటాయింపు వ్యవహారంలో స్వయంగా కోర్టు ముందు హాజరై వివరణ ఇవ్వాలని శ్రీశైలం దేవస్థానం ఈవో లవన్నను హైకోర్టు మంగళవారం ఆదేశించింది. షాపుల కేటాయింపు వ్యవహారంలో పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. హైకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధంగా శ్రీశైలం దేవస్థానం అధికారులు తమను షాపుల నుంచి ఖాళీ చేయిస్తున్నారంటూ ఎండీ రఫీ మరో 24 మంది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై జస్టిస్ కృష్ణమోహన్ విచారణ జరిపారు. పిటిషనర్ల తరఫు న్యాయవాది ఎం.విద్యాసాగర్ వాదనలు వినిపిస్తూ, షాపుల కేటాయింపు విషయంలో హైకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను ఈవో అమలు చేయడం లేదన్నారు. దీంతో కొత్తగా నిర్మించిన లలితాంబిక వ్యాపార సముదాయం-2లో షాపుల కోసం ఐచ్ఛికాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఇదే సమయంలో పిటిషనర్లను వారి షాపుల నుంచి బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారని వివరించారు. వాదనలు విన్న న్యాయమూర్తి, ఈ వ్యవహారంపై లోతుగా విచారణ జరపాల్సిన అవసరం ఉందన్నారు. షాపుల కేటాయింపుపై గతంలో ఇచ్చిన ఆదేశాల అమలు, పిటిషనర్ల ఐచ్ఛికాల విషయంలో పూర్తి వివరాలతో తమ ముందు హాజరు కావాలని ఈవో లవన్నను న్యాయమూర్తి ఆదేశించారు.

వీరప్పన్ అనుచరుడికి బెయిల్


బెయిల్‌పై విడుదలైన జ్ఞానప్రకాశ్ (తెల్ల చొక్కా వ్యక్తి)

దొడ్డబళ్లాపురం (కర్ణాటక): గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ ప్రధాన అనుచరుల్లో ఒకరైన జ్ఞానప్రకాశ్(63)కి బెయిల్ మంజూరైంది. 1993లో జరిగిన పాలార్ మారణకాండ కేసులోని ప్రధాన నిందితుల్లో జ్ఞానప్రకాశ్ ఒకరు. అప్పట్లో కర్ణాటకలోని చామరాజనగర జిల్లాలో మందుపాతర పేల్చిన ఘటనలో కర్ణాటక, తమిళనాడుకు చెందిన 22 మంది పోలీస్, అటవీ శాఖ సిబ్బంది దుర్మరణం పాలయ్యారు. ఆ తరువాత అడవిదొంగ వీరప్పన్‌ను పట్టుకునే క్రమంలో జ్ఞానప్రకాశ్ పోలీసులకు పట్టుబడ్డాడు. ఇతనికి 1997లో టాడా కోర్టు ఉరిశిక్ష విధించింది. అయితే, 2014లో సుప్రీంకోర్టు ఆ శిక్షను జీవిత ఖైదుగా మార్చింది. సుమారు 28 ఏళ్ల నుంచి మైసూర్ సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తున్న జ్ఞానప్రకాశ్ చాలారోజులుగా ఊపిరితిత్తుల క్యాన్సర్, ఇతర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో అతని భార్య సెల్వమేరీ సుప్రీం కోర్టును ఆశ్రయించడంతో బెయిల్ జారీ చేయాలని జిల్లా కోర్టుకు ఆదేశాలు వచ్చాయి. మంగళవారం ఉదయం అతడు విడుదల అయ్యాడు.

907 మంది మావో సానుభూతిపరుల లొంగుబాటు


జవాన్లతో లొంగిపోయిన మావోయిస్టు సానుభూతిపరులు

మల్కన్‌గిరి: ఒడిశాలోని మల్కన్‌గిరి జిల్లాకు చెందిన 907 మంది మావోయిస్టు సానుభూతిపరులు పోలీసులకు లొంగిపోయారు. జిల్లాలోని చిత్రకొండ సమితి స్వాభిమాన్ ఏరియా గెనుబెడ బీఎస్ఎఫ్ క్యాంపు వద్ద మంగళవారం వీరంతా లొంగిపోయారు. మల్కన్‌గిరి జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన వీరంతా మావోలకు ఇన్‌ఫార్మర్లుగా, ఇతర కార్యకలాపాలకు సహాయకులుగా వ్యవహరిస్తున్నారు. అయితే, తమ ప్రజలకు తామే ఇన్‌ఫార్మర్లుగా పనిచేయడం ఇష్టం లేక జన జీవనంలోనే తమకు రక్షణ ఉందని తెలుసుకుని లొంగిపోయినట్లు వారు తెలిపారు. ప్రభుత్వం తరఫున వారికి సాయం అందే ఏర్పాట్లు చేస్తామని జవాన్లు తెలిపారు. లొంగిపోయిన వారు తమ వద్ద ఉన్న మావోయిస్టుల దుస్తులు, ఇతర సామాన్లను కాల్చివేశారు.


వర్ధిల్లు నూరేళ్ళు...
వర్ధిల్లు వెయ్యేళ్ళు!!
జననేతకు
జన్మదిన శుభాకాంక్షలు
75 సంవత్సరాల భారతావనిలో
పేదరిక నిర్మూలన కోసం శ్రమిస్తున్న
ఏకైక నాయకుడు...
బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో
వెలుగులు నింపుతున్న
మహనీయుడు...
సాహసమే శ్వాసగా శ్వాసించి,
దేశ రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన
యోధుడు...
సంక్షేమం, అభివృద్ధి మంత్రంగా
ఆంధ్రరాష్ట్ర ప్రజానీకాన్ని పునీతం చేసిన
భగీరథుడు...
మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు
శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు.
మీ ప్రేమకు పాత్రుడు...
పడమట సురేష్ బాబు
వై.ఎస్.ఆర్.సి.పి. మాజీ సమన్వయకర్త
పెనమలూరు నియోజకవర్గం
కృష్ణాజిల్లా.
ఛైర్మన్, రక్ష ఫౌండేషన్

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు	
సెన్సెక్స్ ▽	నిఫ్టీ ▽
104	35
61,702	18,385

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు (తొలిరెండు రాత్రి 11.30 ముగింపు)

సూచీ	విలువ		మార్పు
నాస్‌డాక్	10,550	▲	4
డోజోన్స్	32,877	▲	120
ఎఫ్‌టీఎస్ఈ 100	7,371	▽	10
డాక్స్	13,885	▽	58
షాంఘై	3,074	▽	33
నికాయ్	26,568	▽	670

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ రూ.లలో

ముంబై	
బంగారం (99.9 స్వచ్ఛత)	54,248
బంగారం (99.5 స్వచ్ఛత)	54,031
వెండి (కిలో)	66,898

ఫారెక్స్ రేట్లు రూ.లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	81.92	83.59
£	యూరో	ఎస్‌బీఐ	86.33	89.42
€	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	99.03	102.38
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	60.95	62.94
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	54.27	56.60
S$	సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	60.14	62.09
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	21.07	22.75
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	21.63	23.43
¥	చైనా యువాన్	థామస్‌కుక్	10.75	12.78

రోజంతా నష్టాల్లోనే

- కనిష్టాల నుంచి భారీ రికవరీ
- ఆదుకున్న ఐటీ, ఇంధన షేర్లు



ముంబై: ప్రపంచ మార్కెట్లలో నెలకొన్న ప్రతికూల సంకేతాలతో దేశీయ ఈక్విటీ మార్కెట్లు మళ్లీ నష్టాలను చవిచూశాయి. ఉదయం ప్రతికూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా నష్టాల్లోనే కదలాడాయి. మిడ్‌సెషన్ నుంచి ఐటీ, ఇంధన షేర్లు రాణించడంతో సూచీలు భారీ నష్టాలను రికవరీ అయ్యాయి. ఇంట్రాడేలో 703 పాయింట్ల పతనం నుంచి కోలుకున్న సెన్సెక్స్ ఆఖరికి 104 పాయింట్ల స్వల్ప నష్టంతో 61,702 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో నిఫ్టీ 217 పాయింట్లు క్షీణించింది. మార్కెట్ ముగిసే సరికి 35 పాయింట్లు నష్టపోయి 18,385 వద్ద నిలిచింది. అధిక వెయిటేజీ రిలయన్స్ ఇండస్ట్రీస్, టీసీఎస్ షేర్లు ఒకశాతానికి పైగా రాణించి సూచీల రికవరీకి తోడ్పాటు అందించాయి. డాలర్ మారకంలో రూపాయి విలువ ఎనిమిది పైసలు పతనమై 82.70 స్థాయి వద్ద స్థిరపడింది. మూడు రోజుల వరుస అమ్మకాల తర్వాత విదేశీ ఇన్వెస్టర్లు రూ.456 కోట్ల షేర్లను కొన్నారు. సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.495 కోట్ల షేర్లను కొన్నారు. బ్యాంక్ ఆఫ్ జపాన్ పదేళ్ల ప్రభుత్వ బాండ్లపై రాబడి గరిష్ట పరిమితిని పెంచడం, చైనాలో కరోనా వైరస్ విజృంభణతో ఆసియా మార్కెట్లు రెండుశాతం నష్టపోయాయి. యూరప్ మార్కెట్లు 0.50% పతనమయ్యాయి.

రేటింగ్ యథాతథం: ఫిచ్

న్యూఢిల్లీ: భారత్ సావరిన్ క్రెడిట్ రేటింగ్‌ను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు అంతర్జాతీయ రేటింగ్ దిగ్గజం ఫిచ్ ప్రకటించింది. ప్రస్తుతం ఈ రేటింగ్ స్టేబుల్ అవుట్‌లుక్‌తో 'బీబీబీ -'గా ఉంది. చెత్త రేటింగ్‌కు ఇది ఒక అంచె అధికం. ఒక దేశానికి రేటింగ్ దిగ్గజ సంస్థలు ఇచ్చే రేటింగ్ ఆధారంగానే ఆ దేశంలోకి వచ్చే 'పెట్టుబడుల' నిర్ణయాలు



ఆధారపడి ఉండే సంగతి తెలిసిందే. దేశ వృద్ధి అవకాశాలు, అంతర్జాతీయ ఆర్థిక ఒడిదుడుకులను తట్టుకుని నిలబడ్డం, రుణ బాధ్యతల విషయంలో పటిష్టత వంటి అంశాలు తన 'యథాతథ' నిర్ణయానికి కారణమని వివరించింది. అయితే ప్రభుత్వ ఆదాయాలు- వ్యయాలకు మధ్య నికర వ్యత్యాసం 2022–23 6.4%గా ఉండాలని బడ్జెట్ నిర్దేశిస్తే, ఇది 6.6 శాతానికి పెరిగే అవకాశం ఉందని పేర్కొంది.

వాహన పరిశ్రమ వృద్ధికి విఘాతం

- కార్లు అన్నింటికీ ఒకే పన్ను సరికాదు
- మారుతీ చైర్మన్ భార్గవ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: చిన్నా, పెద్ద తేడా లేకుండా అన్ని కార్లకు ఒకే పన్ను రేటు వర్తింపచేయడం సరికాదని ఆటోమొబైల్ దిగ్గజం మారుతీ సుజుకీ చైర్మన్ ఆర్‌సీ భార్గవ వ్యాఖ్యానించారు. పరిశ్రమ వృద్ధికి ఇలాంటి ధోరణి మంచిది కాదని ఆయన చెప్పారు. దేశీ ఆటో పరిశ్రమలో కీలక విభాగమైన చిన్న కార్లపై అత్యధికంగా నియంత్రణ నిబంధనలపరమైన భారం ఉంటోందని భార్గవ తెలిపారు. తయారీ రంగం వేగంగా వృద్ధి చెందితే దేశ ఆర్థిక వృద్ధి రేటు కూడా అధికంగా ఉంటుందని ఆయన చెప్పారు. కానీ దురదృష్టవశాత్తూ ప్రభుత్వం ఎంతగా కృషి చేస్తున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో విధానాలు పూర్తిగా అమలు కాకపోతుండటం వల్ల అలా జరగడం లేదని భార్గవ చెప్పారు. 'పెద్ద కార్లతో పోలిస్తే చిన్న కార్లపై నియంత్రణపరమైన మార్పుల భారం చాలా ఎక్కువగా ఉంటోంది. ఇదే మొత్తం మార్కెట్ ధోరణులను మార్చేస్తోంది. ఇది కార్ల పరిశ్రమకు గానీ దేశానికి గానీ మంచిది కాదని భావిస్తున్నాను' అని ఆయన పేర్కొన్నారు. చిన్నా, పెద్ద కార్లకు ఒకే రకమైన పన్నును విధించడం సరికాదని ఆయన తెలిపారు. దాదాపు 50 శాతం స్థాయి పన్నుల భారంతో పరిశ్రమ వృద్ధిపై ప్రతికూల ప్రభావం పడుతోందని ఆయన తెలిపారు. ఏ దేశంలో కూడా ఇంత పన్నులతో ఆటోమొబైల్స్ వంటి పరిశ్రమ వృద్ధి చెందలేదని భార్గవ చెప్పారు. ప్రస్తుతం ఆటోమొబైల్స్‌పై వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) 28 శాతంగా ఉండగా, వాహనం రకాన్ని బట్టి 1–22% వరకు సెస్సు అదనంగా ఉంటోంది. పూర్తిగా తయారైన రూపంలో (సీబీయూ) దిగుమతయ్యే కార్లపై కస్టమ్స్ సుంకం 60–100% వరకూ ఉంటోంది.

ఆటో ఎక్స్‌పోలో మారుతీ ఎలక్ట్రిక్ కారు

వాహన తయారీ దిగ్గజం మారుతీ సుజుకీ.. జనవరిలో జరిగే ఆటో ఎక్స్‌పో వేదికగా ఎలక్ట్రిక్ కాన్సెప్ట్ ఎస్‌యూవీని ప్రదర్శించనుంది. అలాగే రెండు సరికొత్త ఎస్‌యూవీలు సైతం కొలువుదీరనున్నాయి. మొత్తం 16 మోడళ్లు ప్రదర్శనకు రానున్నాయి.

ఎంఎస్ఎంఈలకూ సిబిల్ స్కోరు



ముంబై: ఇప్పటివరకూ వ్యక్తులకు మాత్రమే క్రెడిట్ స్కోరు ఇస్తున్న ట్రాన్స్‌యూనియన్ సిబిల్ తాజాగా చిన్న, మధ్య తరహా సంస్థలకు (ఎంఎస్ఎంఈ) కూడా ర్యాంకింగ్ వ్యవస్థను ఆవిష్కరించింది. ఆన్‌లైన్ పీఎస్‌బీ లోన్స్‌తో కలిసి 'ఫిట్ ర్యాంక్'ను ప్రవేశపెట్టింది. కరెంటు అకౌంట్లు, ఆదాయపు పన్ను రిటర్నులు, జీఎస్‌టీ రిటర్నుల ఆధారంగా 6 కోట్ల పైచిలుకు ఎంఎస్ఎంఈలకు 1–10 స్కోరును ఇవ్వనుంది. చిన్న వ్యాపారాలకూ రుణ సదుపాయాన్ని మరింత అందుబాటులోకి తెచ్చేందుకు, అలాగే ఆర్థిక సంస్థలు మొండిబాకీల వల్ల నష్టపోకుండా తగు జాగ్రత్తలు తీసుకునేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడనుంది. రుణం కోసం దరఖాస్తు చేసుకున్న సంస్థ చెల్లింపు సామర్థ్యాలపై ఆర్థిక సంస్థ ఒక అవగాహనకు వచ్చేందుకు ర్యాంకింగ్ సహాయపడగలదని సిబిల్ ఎండీ రాజేశ్ కుమార్ తెలిపారు. కొత్తగా ఆవిష్కరించిన సాధనాన్ని ఉపయోగించి బ్యాంకులు రూ. 1 కోటి వరకూ రుణాలు ఇచ్చే అవకాశం ఉందని భావిస్తున్నట్లు ఆయన వివరించారు.

ఇక టెండర్ ద్వారానే బైబ్యాక్

- ప్రస్తుత విధానాలకు దశలవారీగా చెల్లుచీటీ
- బ్లూ బాండ్లు, యెల్లో బాండ్ల జారీకి చాన్స్
- గ్రీన్ వాషింగ్ రిస్కులకు ఇకపై చెక్
- బోర్డు సమావేశంలో సెబీ తాజా నిర్ణయాలు



ముంబై: క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ షేర్ల బైబ్యాక్ విధానాన్ని క్రమబద్ధీకరించేందుకు నడుం బిగించింది. ఇందుకు మంగళవారం (20న) జరిగిన బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకుంది. దీంతోపాటు ఎఫ్‌పీఐల రిజిస్ట్రేషన్ సమయాన్ని కుదించడం, స్టాక్ ఎక్స్ఛేంజీలు, ఇతర మార్కెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థలలో సుపరిపాలన పెంపు, తదితర పలు చర్యలను చేపట్టింది. చైర్మన్ మాధవీ పురీ బచ్ అధ్యక్షతన సమావేశమైన సెబీ బోర్డు పలు ప్రతిపాదనలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

స్టాక్ ఎక్స్ఛేంజీల రూట్‌కు చెక్

లిస్టెడ్ కంపెనీలు ఈక్విటీ షేర్ల బైబ్యాక్‌లను స్టాక్ ఎక్స్ఛేంజీల ద్వారా చేపట్టే విధానానికి దశలవారీగా తెరపడనుంది. ఈ విధానంలో లొసుగులకు చెక్ పెడుతూ భవిష్యత్‌లో టెండర్ మార్గంలోనే వీటిని అనుమతించనుంది. ఇకపై ప్రస్తుత విధానంలో స్టాక్ ఎక్స్ఛేంజీల ద్వారా బైబ్యాక్‌ను చేపడితే ఇందుకు కేటాయించిన నిధులను 75% వరకూ వినియోగించవలసి ఉంటుంది. ప్రస్తుతం ఈ పరిమితి 50 శాతంగా ఉంది. షేర్ల కొనుగోలు వివరాలపై స్పష్టత కోసం స్టాక్ ఎక్స్ఛేంజీలలో ప్రత్యేక విండోను ఏర్పాటు చేయవలసి ఉంటుంది.

కేకి మిస్త్రీ కమిటీ సూచనలు

హెచ్‌డీఎఫ్‌సీ వైస్‌చైర్మన్, సీఈవో కేకి మిస్త్రీ అధ్యక్షతన ఏర్పాటైన సెబీ కమిటీ షేర్ల బైబ్యాక్ మెకనిజంలో మార్పులను సూచించింది. 2025 ఏప్రిల్‌కల్లా స్టాక్ ఎక్స్ఛేంజీల విధానానికి గుడ్‌బై చెప్పమని సలహా ఇచ్చింది. టెండర్ ఆఫర్ మార్గంలో బైబ్యాక్‌ను 18 రోజుల్లోగా పూర్తి చేయవలసి ఉంటుంది. వీటితోపాటు రికార్డ్ డేట్‌కు ఒక రోజు ముందువరకూ బైబ్యాక్ ధరను పెంచేందుకు వీలు కల్పించింది.ప్రస్తుతం బైబ్యాక్‌లకు స్టాక్ ఎక్స్ఛేంజీలు, టెండర్ ఆఫర్ మార్గాలను అనుమతిస్తున్న సంగతి తెలిసిందే.

గ్రీన్ బాండ్లకు దన్ను: గ్రీన్ బాండ్ల మార్గదర్శకాలకు బలాన్నిస్తూ బ్లూ బాండ్లు, యెల్లో బాండ్ల జారీకి అనుమతించింది. తద్వారా నిలకడైన ఫైనాన్స్‌కు కొత్త విధానాలను ప్రవేశపెట్టింది. గ్రీన్ రుణ సెక్యూరిటీలలో భాగంగా వాటర్ మేనేజ్‌మెంట్, సముద్ర సంబంధ(మెరైన్) రంగాలకు బ్లూ బాండ్లు, సోలార్ ఎనర్జీకి యెల్లో బాండ్లను ప్రవేశపెట్టింది. అంతేకాకుండా గ్రీన్‌వాషింగ్ సంబంధ రిస్కులకు చెక్ పెట్టనుంది. అంటే గ్రీన్ బాండ్ల జారీ ద్వారా సమీకరించే నిధులను పర్యావరణ లబ్ధి అంతగాలేని ప్రాజెక్టులకు మళ్లించడాన్ని అడ్డుకోనుంది. కాలుష్య నివారణ, నియంత్రణలతోపాటు.. పర్యావరణ అనుకూల ప్రాడక్టులకు నిధులు లభించేలా నిబంధనలకు తెరతీసింది. దేశీ కంపెనీలు ఈఎస్‌జీ, గ్రీన్ బాండ్ల ద్వారా 2021లో 7 బిలియన్ డాలర్లను సమీకరించాయి. 2020లో ఇవి కేవలం 1.4 బిలియన్ డాలర్లుకాగా.. 2019లో 4 బిలియన్ డాలర్లు సమకూర్చుకున్నాయి. గ్రీన్ బాండ్లలో అత్యధికం విదేశీ ఎక్స్ఛేంజీలలో లిస్టవుతున్నాయి.

మూడు కీలక విభాగాలుగా

స్టాక్ ఎక్స్ఛేంజీలుసహా క్లియరింగ్ కార్పొరేషన్లు, డిపాజిటరీలు తదితర మార్కెట్ మౌలిక సంస్థ(ఎంఐఐ)లలో మరింత సుపరిపాలనకు నిబంధనలు సవరించింది. దీంతో మెరుగైన పారదర్శకత, జవాబుదారీతనాలకు చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ఎంఐఐలను మూడు విభాగాలుగా వర్గీకరించింది. వీటిని క్రిటికల్ ఆపరేషన్స్, రెగ్యులేటరీ, కంప్లయెన్స్, రిస్క్ మేనేజ్‌మెంట్, బిజినెస్ డెవలప్‌మెంట్‌సహా ఇతర కార్యకలాపాలుగా పేర్కొంది.

ఇతర నిబంధనలు...

- మ్యూచువల్ ఫండ్ పథకాలకు ఎగ్జిక్యూషన్ ఓన్లీ ప్లాట్‌ఫామ్స్(ఈవోపీ) విధానానికి తెరతీసింది. తద్వారా ఎంఎఫ్ స్కీముల ప్రత్యక్ష పథకాలలో పెట్టుబడులకు సరళతను తీసుకువచ్చింది. డిజిటల్ మార్గంలో వీటికి సంబంధించిన కొనుగోలు, రిడెంప్షన్‌లను చేపట్టేందుకు వీలుంటుంది.
- కొన్ని సందర్భాలలో ట్రేడింగ్ సర్వీసుల వైఫల్యంతో ఇన్వెస్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలకు చెక్ పెడుతూ ఇన్వెస్టర్ రిస్కులు తగ్గించే ప్లాట్‌ఫామ్‌ను వచ్చే ఏడాది(2023–24) మూడో త్రైమాసికానికల్లా ప్రవేశపెట్టే వీలుంది. తద్వారా స్టాక్ బ్రోకర్లు అందించే సర్వీసుల్లో అవాంతరాలు ఎదురైనప్పుడు ఇన్వెస్టర్లకు రక్షణగా ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్ అందుబాటులోకి వచ్చే వీలుంది.
- లిస్టెడ్ కంపెనీల బాటలో రియల్టీ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్స్(రీట్స్), ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్స్(ఇన్విట్స్)కు సైతం పాలనా సంబంధ మార్గదర్శకాలు రూపొందించింది. ఆడిటర్ల ఎంపిక, క్లెయిమ్‌కాని, చెల్లించని పంపిణీకాని నిధులు తదితర అంశాలలో నిబంధనలను క్రమబద్ధీకరించింది. దీంతో ఈ నిధులు ఇన్వెస్టర్ రక్షణ, ఎడ్యుకేషన్ ఫండ్‌కు బదిలీకానున్నాయి.

8 ఏళ్లలో రూ. 4 లక్షల కోట్లు

డిజిన్వెస్ట్‌మెంట్‌తో కేంద్రం ఖజానాకు వచ్చిన మొత్తం



న్యూఢిల్లీ: నరేంద్ర మోదీ సర్కార్ 2014లో అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకూ ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాల విక్రయం (డిజిన్వెస్ట్‌మెంట్) ద్వారా కేంద్రానికి రూ.4.04 లక్షల కోట్లు వచ్చాయి. 59 సంస్థల్లో ఆఫర్ ఫర్ సేల్ మార్గంలో వాటాల విక్రయంతో అత్యధికంగా రూ.1.07 లక్షల కోట్లు ఖజానాకు సమకూరినట్లు ఆర్థిక శాఖ మంగళవారం వెల్లడించింది. ఎయిరిండియాతో పాటు 10 కంపెనీల్లో వాటాల విక్రయంతో గత 8 ఏళ్లలో ప్రభుత్వానికి రూ. 69,412 కోట్లు వచ్చాయి. 45 కేసుల్లో షేర్ల బైబ్యాక్ కింద రూ.45,104 కోట్లు లభించాయి. 2014–15 మధ్య 17 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు లిస్టయ్యాయి. వీటితో కేంద్రానికి రూ.50,386 కోట్లు వచ్చాయి. వీటిలో ఎల్‌ఐసీ పబ్లిక్ ఇష్యూ ద్వారా అత్యధికంగా రూ. 20,516 కోట్లు లభించాయి. అటు పారదీప్ ఫాస్ఫేట్, ఐపీసీఎల్, టాటా కమ్యూనికేషన్స్‌లో తనకు మిగిలి ఉన్న వాటాలను కేంద్రం మొత్తం రూ. 9,538 కోట్లకు విక్రయించింది.

సాక్షి స్పోర్ట్స్



టాటా ఓపెన్ బరిలో సాకేత్

భారత్‌లో జరిగే ఏకైక ఏటీపీ–250 టెన్నిస్ టోర్నీ టాటా ఓపెన్‌లో ఆంధ్రప్రదేశ్ ప్లేయర్ సాకేత్ మైనేని భారత్‌కే చెందిన యూకీ బాంబ్రీతో కలిసి బరిలోకి దిగనున్నాడు. వచ్చే ఏడాది జనవరి 2 నుంచి 7 వరకు పుణేలో ఈ టోర్నీ జరుగుతుంది. ఈ ఏడాది సాకేత్–యూకీ ఏటీపీ చాలెంజర్ టోర్నీల్లో ఆరు డబుల్స్ టైటిల్స్ సాధించారు. ఏటీపీ డబుల్స్ ర్యాంకింగ్స్‌లో ప్రస్తుతం సాకేత్ 84వ స్థానంలో ఉన్నాడు. డిఫెండింగ్ చాంపియన్ జోడీ బోపన్న, రామ్‌కుమార్ ఈసారి వేర్వేరు భాగస్వాములతో కలసి ఆడనున్నారు.

నిఖత్ శుభారంభం



భోపాల్‌లో జరుగుతున్న జాతీయ సీనియర్ మహిళల బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్ (50 కేజీలు) శుభారంభం చేసింది. తమిళనాడు బాక్సర్ అభినయతో జరిగిన తొలి రౌండ్ బౌట్‌లో నిఖత్ పంచ్‌ల ధాటికి అభినయ తట్టుకోలేకపోవడంతో రిఫరీ బౌట్‌ను తొలి రౌండ్‌లోనే నిలిపి వేశారు.



అభిమాన సంద్రం మధ్య...

సొంతగడ్డపై అర్జెంటీనా జట్టు సంబరాలు

బ్యూనస్ ఎయిర్స్: 'థ్యాంక్యూ చాంపియన్స్'... అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో మంగళవారం ప్రతీ రోడ్డుపై, ప్రతీ వీధిలో కనిపించిన బ్యానర్లు ఇవి. విశ్వవిజేతగా నిలిచిన తర్వాత స్వదేశం తిరిగొచ్చిన ప్రపంచకప్ హీరోలు అక్కడి ఫ్యాన్స్ వీరాభిమానంలో తడిసి ముద్దయ్యారు. మంగళవారం తెల్లవారుజామున 3 గంటలకు విమానం దిగినప్పటి నుంచి రోజంతా ఆటగాళ్లు, అభిమానుల సంబరాలకు విరామం లేకుండా పోయింది. 36 ఏళ్ల తర్వాత అర్జెంటీనా వరల్డ్‌కప్ గెలుచుకున్న ఘనతను దేశంలో ప్రతీ ఒక్కరూ వేడుకగా జరుపుకోవాలనే ఉద్దేశంతో మంగళవారం ఆ దేశంలో జాతీయ సెలవు దినంగా ప్రకటించారు. దాంతో సంబరాల ఆనందం రెట్టింపైంది. ఓపెన్ టాప్ బస్సులో ఆటగాళ్లంతా అభివాదం చేస్తూ ముందుకు సాగారు. దారి మొత్తం ట్రోఫీని మెస్సీ తన చేతుల్లో ఉంచుకొని ప్రదర్శిస్తుండగా, సహచరులు నృత్యాలతో ఉత్సాహపరిచారు. భారీ సంఖ్యలో ఉన్న అభిమానుల మధ్య నుంచి ప్రపంచకప్‌లో అర్జెంటీనా జట్టు అధికారిక గీతంగా మారిపోయిన ముకాకోస్... ముకాకోస్‌ను ఆలాపిస్తూ ఫ్యాన్స్ మరింత జోష్ నింపారు. ముందుగా విమానాశ్రయం వద్ద, ఆ తర్వాత అర్జెంటీనా ఫుట్‌బాల్ సమాఖ్య అధికారిక కార్యాలయం వద్ద, ఆపై లక్షలాది జనం మధ్య ప్రతిష్టాత్మక 'ఒబెలిస్కో స్క్వేర్' వద్ద అంబరాన్నంటేలా ఈ సంబరాలు కొనసాగాయి.



మెస్సీ


ఆంధ్ర 277/5



అభిషేక్ రెడ్డి

కోయంబత్తూరు: తమిళనాడుతో మంగళవారం మొదలైన రంజీ ట్రోఫీ క్రికెట్ టోర్నీ గ్రూప్ 'బి' లీగ్ మ్యాచ్‌లో తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆంధ్ర తొలి ఇన్నింగ్స్‌లో 90 ఓవర్లలో 5 వికెట్లు నష్టపోయి 277 పరుగులు సాధించింది. ఓపెనర్ అభిషేక్ రెడ్డి (85; 8 ఫోర్లు, 2 సిక్స్‌లు)... మిడిలార్డర్ బ్యాటర్స్ రికీ భుయ్ (68; 9 ఫోర్లు, 1 సిక్స్), కరణ్ షిండే (55 బ్యాటింగ్; 7 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీలు చేశారు. షేక్ రషీద్ (37; 4 ఫోర్లు), కెప్టెన్ హనుమ విహారి (21; 3 ఫోర్లు) తక్కువ స్కోర్లకే వెనుదిరిగారు. కరణ్ షిండేకు జతగా కేవీ శశికాంత్ (4 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. తమిళనాడు బౌలర్లలో సాయికిశోర్ రెండు వికెట్లు పడగొట్టాడు.

మళ్లీ ఓడిన మన అమ్మాయిలు



హర్మన్‌ప్రీత్

- ఐదో టి20లో ఆస్ట్రేలియా విజయం
- 4–1తో సిరీస్ కైవసం

13 హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలో ఆస్ట్రేలియా చేతిలో భారత్ ఓడిన మ్యాచ్‌లు.

1 ద్వైపాక్షిక టి20 సిరీస్‌లో వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో 150 అంతకంటే ఎక్కువ స్కోరు చేసిన తొలి జట్టుగా ఆస్ట్రేలియా నిలిచింది.

ముంబై: గత మ్యాచ్‌లోనే ఆస్ట్రేలియా మహిళల చేతికి టి20 సిరీస్ అప్పగించిన భారత మహిళల జట్టు చివరి పోరులోనూ చతికిలపడింది. ఫలితంగా సొంతగడ్డపై సిరీస్‌ను ఓటమితో ముగించింది. మంగళవారం జరిగిన ఐదో టి20 మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 54 పరుగులతో భారత్‌పై నెగ్గి సిరీస్‌ను 4–1తో సొంతం చేసుకుంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 196 పరుగులు చేయగా... భారత్ 20 ఓవర్లలో 142 పరుగులకే ఆలౌటైంది. ఆసీస్ పేసర్ హీతర్ గ్రాహమ్ (4/8) 'హ్యాట్రిక్'తో భారత్‌ను దెబ్బ తీసింది. తాను వేసిన ఇన్నింగ్స్ 13వ ఓవర్‌లోని చివరి రెండు బంతులకు దేవిక, రాధ యాదవ్‌లను అవుట్ చేసిన హీతర్... 20వ ఓవర్ తొలి బంతికి రేణుక సింగ్‌ను అవుట్ చేసి 'హ్యాట్రిక్' పూర్తి చేసుకుంది. అంతకుముందు ఆస్ట్రేలియా తరఫున యాష్లే గార్డ్‌నర్ (32 బంతుల్లో 66 నాటౌట్; 11 ఫోర్లు, 1 సిక్స్), గ్రేస్ హారిస్ (35 బంతుల్లో 64 నాటౌట్; 6 ఫోర్లు, 4 సిక్స్‌లు) మెరుపు అర్ధ సెంచరీలతో చెలరేగారు. 67 పరుగుల వద్దే ఆసీస్ నాలుగో వికెట్ కోల్పోగా, ఆ తర్వాత గార్డ్‌నర్, హారిస్ కలిసి జట్టుకు భారీ స్కోరు అందించారు. వీరిద్దరు ఐదో వికెట్‌కు అభేద్యంగా 62 బంతుల్లోనే 129 పరుగులు జోడించడం విశేషం. తొలి 10 ఓవర్లలో ఆస్ట్రేలియా స్కోరు 72 పరుగులు కాగా, తర్వాతి 10 ఓవర్లలో జట్టు 124 పరుగులు సాధించింది. 197 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ ఏ దశలోనూ విజయం దిశగా సాగలేదు. ఒక్క దీప్తి శర్మ (53; 8 ఫోర్లు, 1 సిక్స్) చివరి వరకు పోరాడటం మినహా ఇతర బ్యాటర్లంతా విఫలమయ్యారు. హర్లీన్ (24) ఫర్వాలేదనిపించగా... టాప్ బ్యాటర్లు స్మృతి మంధాన (4), షఫాలీ వర్మ (13), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (12) ప్రభావం చూపలేకపోవడంతో జట్టుకు ఓటమి తప్పలేదు.



రహానే, యశస్వి

ముంబై 457/3

యశస్వి జైస్వాల్, రహానే సెంచరీలు

ముంబై: మరోసారి హైదరాబాద్ బౌలర్లు తేలిపోయారు. రంజీ ట్రోఫీ క్రికెట్ టోర్నీలో భాగంగా హైదరాబాద్‌తో మంగళవారం మొదలైన గ్రూప్ 'బి' లీగ్ మ్యాచ్‌లో తొలిరోజు ముంబై ఆట ముగిసే సమయానికి 90 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 457 పరుగులు సాధించింది. యశస్వి జైస్వాల్, అజింక్య రహానే సెంచరీలు సాధించగా... సూర్యకుమార్ యాదవ్ త్రుటిలో శతకాన్ని కోల్పోయాడు. ఓపెనర్ పృథ్వీ షా (19; 4 ఫోర్లు) కార్తికేయ బౌలింగ్‌లో తక్కువ స్కోరుకే అవుటైనా... యశస్వి జైస్వాల్ (162; 27 ఫోర్లు, 1 సిక్స్), సూర్య (90; 15 ఫోర్లు, 1 సిక్స్) హైదరాబాద్ బౌలర్ల భరతం పట్టారు. వీరిద్దరు రెండో వికెట్‌కు 153 పరుగులు జోడించారు. శశాంక్ బౌలింగ్‌లో సూర్య అవుటయ్యాక వచ్చిన కెప్టెన్ అజింక్య రహానే (139 బ్యాటింగ్; 18 ఫోర్లు, 2 సిక్స్‌లు) కూడా దూకుడుగా ఆడాడు. మూడో వికెట్‌కు 206 పరుగులు జత చేశాక శశాంక్ బౌలింగ్‌లో యశస్వి అవుటయ్యాడు. సర్ఫరాజ్ (40 బ్యాటింగ్; 6 ఫోర్లు), రహానే నాలుగో వికెట్‌కు అజేయంగా 75 పరుగులు జోడించారు.

కెరీర్ బెస్ట్ ర్యాంక్‌లో సాత్విక్–చిరాగ్ జోడీ



న్యూఢిల్లీ: ఈ ఏడాది అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టి (భారత్) జోడీ ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) పురుషుల డబుల్స్ ర్యాంకింగ్స్‌లో రెండు స్థానాలు ఎగబాకి కెరీర్ బెస్ట్ ర్యాంక్‌ను అందుకున్నారు. మంగళవారం విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాత్విక్, మహారాష్ట్ర ప్లేయర్ చిరాగ్ 75,806 పాయింట్లతో ఐదో ర్యాంక్‌లో నిలిచారు. ఈ సంవత్సరం సాత్విక్–చిరాగ్ ద్వయం ఇండియన్ ఓపెన్ సూపర్–500, ఫ్రెంచ్ ఓపెన్ సూపర్–750 టోర్నీలలో టైటిల్స్ సాధించింది. అంతేకాకుండా కామన్వెల్త్ గేమ్స్‌లో స్వర్ణం, ప్రపంచ చాంపియన్‌షిప్‌లో కాంస్యం, థామస్ కప్‌లో తొలిసారి భారత్ చాంపియన్‌గా అవతరించడంలోనూ వీరిద్దరు కీలకపాత్ర పోషించారు. పురుషుల సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో లక్ష్య సేన్ ఏడో ర్యాంక్‌లో కొనసాగుతుండగా... ప్రణయ్ రెండు స్థానాలు పురోగతి సాధించి తొమ్మిదో ర్యాంక్‌కు చేరుకున్నాడు. కిడాంబి శ్రీకాంత్ 11వ స్థానంలో ఉన్నాడు. మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు ఆరో ర్యాంక్‌లో మార్పు లేదు. మహిళల డబుల్స్‌లో పుల్లెల గాయత్రి–ట్రెసా జాలీ జోడీ రెండు స్థానాలు ఎగబాకి 18వ ర్యాంక్‌లో నిలిచింది.

ఇంగ్లండ్ క్లీన్‌స్వీప్



కరాచీ: పాకిస్తాన్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను ఇంగ్లండ్ 3–0తో సొంతం చేసుకుంది. చివరి టెస్టులో గెలుపు కోసం మ్యాచ్ నాలుగో రోజు మంగళవారం ఇంగ్లండ్ మరో 55 పరుగులు చేయాల్సి ఉండగా... 11.1 ఓవర్లలో లక్ష్యాన్ని అందుకుంది. రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 2 వికెట్ల నష్టానికి 170 పరుగులు చేసింది. బెన్ డకెట్ (82 నాటౌట్; 12 ఫోర్లు), బెన్ స్టోక్స్ (35 నాటౌట్; 3 ఫోర్లు) మూడో వికెట్‌కు అభేద్యంగా 73 పరుగులు జోడించి ఆటను ముగించారు. సిరీస్‌లోని తొలి టెస్టులో 74 పరుగులతో, రెండో టెస్టులో 26 పరుగులతో ఇంగ్లండ్ విజయం సాధించింది. హ్యారీ బ్రూక్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'... 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్'గా నిలిచాడు. జట్టులో ఇద్దరు సీనియర్ పేసర్లు అండర్సన్, స్టువర్ట్ బ్రాడ్ లేకుండా 2007 తర్వాత ఇంగ్లండ్ గెలిచిన తొలి మ్యాచ్ ఇదే కావడం విశేషం. స్వదేశంలో పాక్ 'క్లీన్‌స్వీప్' కావడం ఆ జట్టు టెస్టు చరిత్రలో ఇదే మొదటిసారి.

రూ. 33.5 కోట్ల ప్రైజ్‌మనీ

దక్షిణాఫ్రికా టి20 లీగ్ కమిషనర్ గ్రేమ్ స్మిత్ ప్రకటన

SA20

కేప్‌టౌన్: దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు తొలిసారి నిర్వహించనున్న ఎస్ఏ టి20 లీగ్‌లో మొత్తం ప్రైజ్‌మనీ వివరాలను ప్రకటించారు. టోర్నీలో 7 కోట్ల ర్యాండ్‌లు (రూ. 33 కోట్ల 35 లక్షలు) ప్రైజ్‌మనీగా ఇవ్వనున్నట్లు లీగ్ కమిషనర్, మాజీ కెప్టెన్ గ్రేమ్ స్మిత్ వెల్లడించారు. దక్షిణాఫ్రికా ఫ్రాంచైజీ క్రికెట్‌లో ఇప్పటి వరకు ఇదే అతి పెద్ద మొత్తం. జనవరి 10 నుంచి ఫిబ్రవరి 11 వరకు జరిగే ఈ టోర్నమెంట్‌లో మొత్తం 33 మ్యాచ్‌లు నిర్వహిస్తారు. మొత్తం 6 జట్లు ఇందులో పాల్గొంటుండగా... ఆరు టీమ్‌లనూ ఐపీఎల్‌కు చెందిన యాజమాన్యాలే కొనుగోలు చేశాయి. ముంబై ఇండియన్స్ కేప్‌టౌన్, పార్ల్ రాయల్స్, జొహన్నెస్‌బర్గ్ సూపర్ కింగ్స్, ప్రిటోరియా క్యాపిటల్స్, డర్బన్ సూపర్ జెయింట్స్, సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ పేర్లతో జట్లు బరిలోకి దిగుతాయి.

23న మహిళా వర్సిటీలో స్పాట్ అడ్మిషన్లు

తిరుచానూరు (తిరుపతి జిల్లా): శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో ఎంసీఏ, ఎంబీఏ (మీడియా మేనేజ్‌మెంట్) కోర్సులకు ఈ నెల 23న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు వర్సిటీ ఎంబీఏ విభాగం హెడ్ విజయలక్ష్మి మంగళవారం తెలిపారు. స్పాట్ అడ్మిషన్ ద్వారా సీటు పొందిన వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదని స్పష్టం చేశారు. పూర్తి వివరాలను www.spmvv.ac.in లో పొందుపరిచినట్లు చెప్పారు.

'వరదాపురం' డీజిల్ దందా

సాక్షి, పుట్టపర్తి/పెనుకొండ రూరల్: శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత గోనుగుంట్ల సూర్యనారాయణ (వరదాపురం సూరి) డీజిల్ దందా బట్టబయలైంది. ఆయన కుమారుడి పేరుతో ఉన్న నితిన్ సాయి కన్‌స్ట్రక్షన్ కంపెనీకి చెందిన ట్యాంకర్ (ఏపీ39 టీటీ 2855)లో కర్ణాటక నుంచి ఆంధ్రప్రదేశ్‌లోకి డీజిల్ అక్రమ రవాణా చేస్తుండగా.. పెనుకొండ సమీపంలో 44వ జాతీయ రహదారిపై పోలీసులు మంగళవారం ఉదయం పట్టుకున్నారు.

వారిది ఫేక్ సర్పంచుల సంఘం

- రాజేంద్రప్రసాద్ సంఘాన్ని నమ్మొద్దు
- ఉమ్మడి గుంటూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు చిలకలపూడి పాపారావు



మాట్లాడుతున్న చిలకలపూడి పాపారావు

అనంతపురం టవర్‌క్లాక్: రాష్ట్రంలో ఇటీవల సర్పంచులు కాని వారు కూడా సర్పంచుల సంఘమంటూ ముందుకొస్తున్నారని, అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దని ఉమ్మడి గుంటూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు చిలకలపూడి పాపారావు సూచించారు. ఆయన మంగళవారం అనంతపురం ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో విలేకరులతో మాట్లాడారు. రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలోనిది ఫేక్ సర్పంచుల సంఘం అని స్పష్టం చేశారు. వచ్చే నెల ఐదున తాడేపల్లిలో రాష్ట్రస్థాయి సర్పంచుల సమావేశం ఏర్పాటు చేసి, నూతన కమిటీలను ఎన్నుకుంటామన్నారు. సర్పంచుల గౌరవ వేతనాన్ని రూ.3 వేల నుంచి రూ.15 వేలకు పెంచాలని, గ్రామ పంచాయతీల్లో గ్రీన్ అంబాసిడర్ల జీతాలు ప్రభుత్వమే భరించాలన్నారు. గ్రామ సచివాలయాల కార్యకలాపాలు సర్పంచుల ఆధీనంలో ఉండేలా చూడాలని, గడప గడపకు కార్యక్రమం కింద రూ.20 లక్షల చొప్పున విడుదల చేస్తున్న నిధులతో సర్పంచుల ఆధ్వర్యంలోనే పనులు జరిగేలా చూడాలని కోరారు. మైనర్ పంచాయతీల్లోని తాగునీటి పథకాలు, వీధి లైట్లకు ఉచిత కరెంటు ఇవ్వాలని, సర్పంచులకు రూ.20 లక్షల వరకు ప్రమాద బీమా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ కడప జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కోనిరెడ్డి శివచంద్రారెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం నాయకులు పత్తిపాటి రమేష్ రెడ్డి, పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

ఫలిస్తున్న ఆపరేషన్ 'క్లీన్'

- నిరంతరాయంగా ఇంటింటి చెత్త సేకరణ
- పట్టణాలకు 2,465 హైడ్రాలిక్ టిప్పర్ల అందజేత
- 42 యూఎల్బీల్లో ఇప్పటికే సేవలందిస్తున్న వాహనాలు



సాక్షి, అమరావతి: 'క్లీన్ ఆంధ్రప్రదేశ్' కార్యక్రమంలో భాగంగా చేపట్టిన సంస్కరణలు ఫలిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణ ఇప్పటికే మెరుగుపడింది. ఇంటింటికీ మూడు రంగుల చెత్త డబ్బాల పంపిణీతో ప్రజల్లో సైతం మార్పు కనిపిస్తోంది. ఇంటి వద్దకే చెత్త తరలింపు వాహనాలు వస్తుండటంతో ప్రజలు కూడా సహకరిస్తున్నారు. ముఖ్యంగా ఎక్కువ జనాభా గల మునిసిపల్ కార్పొరేషన్లు, గ్రేడ్–1 మునిసిపాలిటీల్లో చెత్త తరలింపునకు ఆధునిక హైడ్రాలిక్ టిప్పర్లను ప్రభుత్వం అందించింది. మొత్తం 42 యూఎల్బీలకు 2,525 హైడ్రాలిక్ టిప్పర్లు అవసరమని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ అధికారులు గుర్తించారు. వాటిలో 2,465 హైడ్రాలిక్ టిప్పర్లను ఆయా యూఎల్బీలకు అందజేశారు. మరో 60 టిప్పర్లను సంక్రాంతి తర్వాత అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. గ్రేడ్–2, 3 మునిసిపాలిటీలు, నగర పంచాయతీలకు సైతం 1,123 ఈ–ఆటోలను అందించనున్నారు. వీటిలో 387 వాహనాలను వచ్చే నెలలో అందించనున్నారు. హైడ్రాలిక్ టిప్పర్ల ద్వారా చెత్తను సేకరించి, ట్రాన్స్‌పోర్టు స్టేషన్లకు తరలించేందుకు వినియోగిస్తున్నారు. దీంతో ఆయా పట్టణాల్లో బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం తగ్గినట్టు అధికారులు గుర్తించారు. గతంలో వీధుల్లో ఏర్పాటు చేసిన చెత్త డబ్బాలను తొలగించడంతో పాటు ఆయా ప్రాంతాల్లో తిరిగి చెత్త వేయకుండా చర్యలు చేపట్టారు.

137 జీటీఎస్‌ల నిర్మాణానికి ప్రణాళిక

ఏరోజుకారోజు ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను ప్రాథమిక దశలో స్థానికంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌పోర్టు స్టేషన్లకు తరలిస్తున్నారు. ఇందుకోసం ఆయా పట్టణాల్లో ప్రతి 8 నుంచి 10 వార్డుకు ఒకటి చొప్పున చెత్త రవాణా కేంద్రాన్ని (జీటీఎస్) ఏర్పాటు చేస్తున్నారు. ఇలా 83 మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఇందుకోసం రూ.185 కోట్లతో 137 జీటీఎస్‌ల నిర్మాణానికి ప్రణాళిక అమలు చేయగా.. ప్రస్తుతం 100 జీటీఎస్‌ల నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయి. ఈ జీటీఎస్‌ల నుంచి ప్రాసెస్ చేసిన చెత్తను పునర్ వినియోగానికి ఉపయోగపడే వాటిని వేరు చేసి, మిగిలిన చెత్తను విద్యుత్ తయారీ ప్లాంట్‌కు తరలించనున్నారు. అందుకోసం చెత్తను సమగ్ర పద్ధతిలో నిర్వహించేందుకు గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ నుంచి వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్లకు తరలించనున్నారు. అందుకోసం రాష్ట్రంలోని 71 యూఎల్బీల్లో ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్లు (ఐఎస్‌డబ్ల్యూఎం) ఏర్పాటు చేయనున్నారు. వీటిలో ఐదు ప్లాంట్లు నిర్మాణంలో ఉండగా.. వినుకొండ, రాయచోటి యూఎల్బీల్లో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్లలో తడి చెత్తను శుద్ధి చేసే పనులు ప్రారంభించారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్న ఈ ప్లాంట్లలో తడి, పొడి చెత్తను ఒకేసారి ఒకేచోట శుద్ధి చేసేందుకు అవకాశముంటుంది.

రూ.54.04 కోట్లతో 'సింహాచలం' అభివృద్ధి

రూ.63.48 కోట్లతో అన్నవరం ఆలయం అభివృద్ధికి ప్రతిపాదనలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఆధ్యాత్మిక పర్యాటకాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం.. ఆలయాల వద్ద పెద్ద ఎత్తున మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టింది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రసాద్ పథకం కింద రూ.54.04 కోట్లతో సింహాచలం దేవస్థాన సమగ్రాభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేసింది. దీనికి త్వరలో టెండర్లను ఆహ్వానించనుంది. పాత పుష్కరిణి వద్ద భక్తులు సేదతీరేందుకు ఆధునిక సౌకర్యాలతో 2 అంతస్తుల్లో ప్రత్యేక హాళ్లను నిర్మించనుంది. అన్నవరం దేవస్థానాన్ని కూడా అభివృద్ధి చేసేందుకు రూ.63.48 కోట్లతో ప్రతిపాదనలు పంపించింది. శ్రీశైలం దేవస్థానంలో ఇటీవల రూ.43.49 కోట్లతో పలు అభివృద్ధి పనులను పూర్తి చేశారు. వీటిని ఈ నెల 26న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రారంభించనున్నారు.

వైజాగ్‌లో స్టార్టప్ ఎకో సిస్టం అభివృద్ధి చేయండి

- ఏపీలో టైర్–2 నగరాలపైనా దృష్టి సారించండి
- ఎంపీ జీ.వి.ఎల్. నేతృత్వంలో కేంద్రమంత్రికి ఐటీఏఏపీ బృందం వినతి

సాక్షి, న్యూఢిల్లీ: వైజాగ్‌తో సహా ఆంధ్రప్రదేశ్‌లోని టైర్–2 నగరాల్లో స్టార్టప్ ఎకో సిస్టం అభివృద్ధి చేయడంతోపాటు ఈ సంస్కృతిని పెద్దఎత్తున ప్రోత్సహించడంలో కేంద్రప్రభుత్వం మద్దతు ఇవ్వాలని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఐటీఏఏపీ) కోరింది. దీనికోసం టైర్–2 నగరాల్లో ఉత్పత్తి అభివృద్ధి, స్టార్టప్ కంపెనీల కోసం ప్రమోషన్ స్కీం ప్రారంభించాలని విజ్ఞప్తి చేసింది. ఐటీఏఏపీ హై పవర్డ్ ప్రతినిధి బృందం మంగళవారం ఎంపీ జీ.వి.ఎల్.నరసింహారావు నేతృత్వంలో కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను న్యూఢిల్లీలో కలిసింది. వైజాగ్‌లో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ ఎస్టీపీఐ ఇంక్యుబేషన్ సెంటర్‌ను వేగవంతం చేయడం, వైజాగ్‌ఎన్‌ఐఈఎల్‌ఈటీ సెంటర్, నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ, సీడీఏసీ సెంటర్, సైబర్ సెక్యూరిటీపై నేషనల్ లెవల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ఎమర్జింగ్ టెక్ స్కిల్లింగ్ ఎకోసిస్టం అభివృద్ధి చేయడంలో సహాయం చేయాలని కేంద్రమంత్రిని కోరింది. వైజాగ్‌లో జరగనున్న ఐటీ సమ్మిట్–2023కు ముఖ్య అతిథిగా హాజరు కావాలని మంత్రిని ఐటీఏఏపీ ప్రెసిడెంట్ శ్రీధర్ కొసరాజు ఆహ్వానించారు.

పొగాకు తోటల్లో ప్రత్యామ్నాయ పంటలు

ఈ ఏడాది ఐదు జిల్లాల్లో 7,450 ఎకరాల్లో పంటల మార్పిడి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పొగాకు సాగు విస్తీర్ణాన్ని క్రమంగా తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. పంటల మార్పిడి పథకం కింద పొగాకు సాగు చేసే రైతులను ఇతర పంటల సాగు వైపు మళ్లించాలని లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలో ఒకప్పుడు 3.75 లక్షలకు పైగా ఎకరాల్లో పొగాకు సాగయ్యేది. సాగు విస్తీర్ణాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం కొన్నేళ్లుగా కృషి చేస్తుండటంతో.. ప్రస్తుతం సాగు విస్తీర్ణం 2 లక్షల ఎకరాలకు పరిమితమైంది. దీనిని మరింత తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోంది. గడచిన నాలుగేళ్లలో రూ.14.59 కోట్లను వెచ్చించి 37,437 ఎకరాల్లో పొగాకు స్థానంలో ఇతర పంటల సాగును ప్రోత్సహించగా.. ఈ ఏడాది మరో 7,450 ఎకరాల పొగాకు తోటలను ఇతర పంటల వైపు మళ్లించనున్నారు. ఇందుకోసం రూ.4.05 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది.

అపరాలు, మొక్కజొన్న, చిరు ధాన్యాలపై దృష్టి

క్లస్టర్ డెమోన్‌స్ట్రేషన్ ప్రాజెక్ట్ కింద ఈ ఏడాది పొగాకు సాగయ్యే ప్రాంతాల్లో అపరాలు, మొక్కజొన్న, చిరు ధాన్యాలను సాగు చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. పొగాకు ఎక్కువగా సాగయ్యే ప్రకాశం, బాపట్ల, ఏలూరు, తూర్పు గోదావరి, నెల్లూరు జిల్లాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ ఐదు జిల్లాల్లో ఎంపిక చేసిన ప్రాంతాల్లో క్లస్టర్‌కు 50 ఎకరాల చొప్పున అపరాల సాగు కోసం 107 క్లస్టర్స్‌ను, మొక్కజొన్న సాగు కోసం 32 క్లస్టర్స్‌ను, చిరు ధాన్యాల సాగు కోసం 10 క్లస్టర్స్‌ను గుర్తించారు. అపరాలు సాగు చేసేందుకు క్లస్టర్‌కు రూ.1.80 లక్షలు, మొక్కజొన్న, చిరుధాన్యాల సాగు కోసం క్లస్టర్‌కు రూ.1.20 లక్షల చొప్పున ప్రభుత్వం ఆర్థిక చేయూత అందిస్తుంది.

సాగు తగ్గించడంపై ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలో పొగాకు సాగును తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. ఒకప్పుడు 3.75 లక్షల ఎకరాల్లో సాగయ్యే పొగాకు ప్రభుత్వ కృషి ఫలితంగా 2 లక్షల ఎకరాలకు తగ్గింది.

– చేవూరు హరికిరణ్,
స్పెషల్ కమిషనర్, వ్యవసాయ శాఖ

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794.


'పారదర్శకతతో పథకాలు అమలు చేస్తే చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందుతుంది'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+16+12 వెల: ₹ 5.50

సంపుటి: 15 సంచిక: 270

బుధవారం 21-12-2022

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



ప్రతి అడుగు రాజన్న రాజ్యం కోసం
వైయస్సార్ జీవన భీమా
వైయస్సార్ ఆసరా
వైయస్సార్ ఆరోగ్య శ్రీ.
వాలంటీర్ వ్యవస్థ
గ్రామ సచివాలయం
ఫీజు రీయింబర్స్‌మెంట్
రైతు భరోసా
పేదలకు ఇళ్ళ స్థలాలు
వైయస్సార్ పెన్షన్ పెంపు
జగనన్న గోరుముద్ద
జగనన్న వసతి దీవెన
వైయస్సార్ లా నేస్తం
అమ్మ ఒడి
The LEADER
BORN FOR THE PEOPLE
జన్మదిన శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న
ముఖ్యమంత్రివర్యులు గౌ॥ శ్రీ వై.యస్. జగన్‌మోహన్ రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు.
SRC INFRA DEVELOPERS PVT LTD
Anantapur Office Address : Kakateeya Residency Court Road, ANANTAPUR
Banglore Office Address : RMV Ext., Sadashiva Nagar, BANGALORE


'పారిశ్రామిక రంగానికి దీటుగా సేద్యరంగం ఎదగాలి. వ్యవసాయ ఫలాలు పదింతలు పెరగాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+16+12 వెల: ₹ 5.50

సంపుటి: 15 సంచిక: 270

బుధవారం 21-12-2022



మహిళలకు ఆరోగ్య పాఠాలు

బాధ్యతలను అధిగమిస్తూ.. సమాజంలో ఉన్నతిని సాధిస్తూ వేలాది మందికి ఉపాధినిచ్చే స్థితికి చేరుకోవడం నేటి మహిళా సాధికారతను తెలియజేస్తుంది. అయితే, మహిళలు వ్యాపార రంగంలో రాణించడం అంత సామాన్య విషయమేమీ కాదు. వరల్డ్ టాప్ బిజినెస్ లీడర్స్‌గా పేరొందిన మహిళల అత్యంత విలువైన వ్యాపార పాఠాలను ఉమెన్ ప్రెసిడెంట్స్ ఆర్గనేషన్ (డబ్ల్యూపీవో) మన ముందుంచింది. దీనిపై ప్రత్యేక కథనం. - ఫ్యామిలీలో

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



తల్లుల ఫుట్‌బాల్

గిరిజన మహిళల్లో చైతన్యం తేవడానికి వినూత్నంగా నిర్వహిస్తున్న మాత్ర శక్తి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌పై ప్రత్యేక కథనం.

వివరాలు 6లో ▸



మ్యాడ్‌స్కిల్స్‌కు మహర్దశ

హార్డ్‌స్కిల్, సాఫ్ట్‌స్కిల్‌కు ఇప్పుడు మూడో విభాగం తోడైంది. అదే మ్యాడ్ స్కిల్. కంపెనీల నిర్ణయాల్లో ఈ స్కిల్ కీలక పాత్ర పోషిస్తోంది.

వివరాలు 6లో ▸



బీటెక్‌తో సర్కారీ కొలువులు

బీటెక్ ఉత్తీర్ణులకు వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో, వివిధ శాఖల్లో ఉద్యోగాలు అందుకునే చాన్స్ ఉంది.

వివరాలు 8లో ▸



రాష్ట్రంపై దిగ్గజాల దృష్టి

ఏపీలో అదానీ, సెంచురీప్లై, ఆదిత్య బిర్లా, ఆర్సెలార్‌మిట్టల్ , అపాచీ తదితర సంస్థల భారీ పెట్టుబడులు.

వివరాలు 3లో ▸

విద్యార్థికి విలువైన కానుక

5.18 లక్షల మందికి ట్యాబ్‌ల పంపిణీ నేడు

బాపట్ల జిల్లా యడ్లపల్లిలో లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం జగన్

- ఆ తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేల చేతుల మీదుగా మండలాల్లో పంపిణీ
- ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులతోపాటు టీచర్లకూ అందచేత
- ప్రీ లోడెడ్ బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లను సిద్ధంచేసిన పాఠశాల విద్యాశాఖ
- రూ.16,500 విలువైన ట్యాబ్‌తో పాటు రూ.15,500 విలువైన బైజూస్ కంటెంట్ ఉచితం
- ఇలా ఒక్కో విద్యార్థికి చేకూరే లబ్ధి విలువ రూ.32వేలు
- ట్యాబ్‌ల కోసమే రూ.686 కోట్లు వెచ్చిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- బైజూస్ కంటెంట్ విలువ రూ.778 కోట్లు
- మొత్తంగా రూ.1,464 కోట్లతో పిల్లలకు లబ్ధి



సాక్షి, అమరావతి: ప్రపంచస్థాయిలో పోటీపడేలా మన విద్యార్థులను తీర్చిదిద్దేందుకు.. వారికి అత్యుత్తమ పరిజ్ఞానంతో కూడిన బోధనను అందించేందుకు వీలుగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు, వారికి బోధనచేసే టీచర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ట్యాబ్‌లు అందిస్తోంది. ఉత్తమ ప్రమాణాలతో కూడిన బైజూస్ కంటెంట్‌తో కూడిన ఈ ట్యాబ్‌ల పంపిణీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం బాపట్ల జిల్లా చుండూరు మండలం యడ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించనున్నారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ మంత్రులు, ఎమ్మెల్యేల చేతుల మీదుగా విద్యార్థులకు వీటిని అందజేస్తారు.

4.59 లక్షల మంది విద్యార్థులు, 59వేల మంది టీచర్లకు..

విద్యార్థులు, టీచర్లు బోధనాభ్యసన ప్రక్రియను సమర్థవంతంగా కొనసాగించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఈ ట్యాబ్‌లను అందిస్తోంది. అత్యంత నాణ్యత కలిగిన వీటి ద్వారా విద్యార్థులు పాఠశాలల్లోనే కాకుండా ఇంటివద్ద కూడా వీలున్న వేళల్లో ఆయా అంశాలను అభ్యసించుకోవచ్చు. ఇక రాష్ట్రవ్యాప్తంగా 9,703 ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న 4,59,564 మంది విద్యార్థులు, 59,176 మంది టీచర్లకు మొత్తంగా 5,18,740 మందికి ఈ ట్యాబ్‌లను అందిస్తున్నారు. విద్యార్థులకు నాణ్యమైన ట్యాబ్‌లలో

మిగతా 2వ పేజీలో ▶

నేడు ఊరూవాడా సీఎం జన్మదిన వేడుకలు

- నేడు సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజు సందర్భంగా విస్తృతంగా సేవా కార్యక్రమాలు
- తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాలు, విదేశాల్లోనూ సంబరాలు
- వస్త్ర, అన్నదానాలు, ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ
- రెడ్‌క్రాస్‌తో కలిసి భారీ ఎత్తున రక్తదాన శిబిరాలకు ఏర్పాట్లు
- రాష్ట్రమంతా మొక్కలు నాటనున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు
- గత రెండు రోజులుగా ఎన్నో సేవా కార్యక్రమాలు
- నేడు రాష్ట్రవ్యాప్తంగా కేక్‌లు కట్ చేయనున్న లబ్ధిదారులు, ప్రజలు



సాక్షి, నెట్‌వర్క్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని బుధవారం రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాలు, విదేశాల్లో భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘనంగా ఏర్పాట్లు చేశాయి. ఇందులో భాగంగా అన్ని నియోజకవర్గాల్లో మొక్కలు నాటడంతోపాటు అన్నదానం, వస్త్రదానాలు చేయనున్నారు. అలాగే ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేస్తారు. రెడ్‌క్రాస్ సంస్థతో కలిసి రక్తదాన శిబిరాలను

మిగతా 2వ పేజీలో ▶

సామాజిక సాధికారత కోసం సీఎం మహాయజ్ఞం

2లో

సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకల్లో పాల్గొని ప్రజలు ప్రేమాభిమానాలు చాటుకుంటున్నారు

- క్రీడా పోటీలు, మొక్కలు నాటే కార్యక్రమాలకు వెల్లువెత్తిన ప్రజలే అందుకు నిదర్శనం
- నేడు మరింత భారీ ఎత్తున పాల్గొననున్న ప్రజలు
- ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి

న్యూస్‌రీల్

ప్రాథమిక సంస్కరణలు



- అటు అకడమిక్ మార్పులు.. ఇటు పథకాలతో ప్రోత్సాహం
- విద్యార్థుల సామర్థ్యాల పెంపు
- అమ్మ ఒడితో తల్లులకు అండదండ
- నాడు- నేడుతో విద్యాసంస్థల రూపురేఖల్లో సమూల మార్పు

మహిళల భద్రతకు 'దిశ' నిర్దేశం



- అక్కచెల్లెమ్మలకు అండగా నిలుస్తున్న యాప్
- పటిష్ట వ్యవస్థతో సమర్థంగా పర్యవేక్షణ
- దిశ యాప్..దేశంలోనే విప్లవాత్మక ఆవిష్కరణ

వివరాలు లోపలి పేజీల్లో..

కోటి ఎకరాల జలధారలు



- వరుసగా నాలుగో ఏడాది జలసిరులతో కొత్త చరిత్ర
- జలయజ్ఞంలో భాగంగా వైఎస్సార్ చేపట్టిన నెల్లూరు, సంగం బ్యారేజీని పూర్తి చేసిన సీఎం వైఎస్ జగన్
- ప్రణాళికబద్ధంగా సాగునీటి ప్రాజెక్టుల పూర్తి

ఎంఎస్ఎంఈలు బలోపేతం



- సత్ఫలితాలిచ్చిన సీఎం జగన్ చేయూత
- కోవిడ్ వేళ ఒక్క యూనిట్ కూడా మూతపడకుండా చర్యలు
- వైఎస్సార్ నవోదయం, రీస్టార్ట్ ప్యాకేజీతో అండగా ప్రభుత్వం

ఆరోగ్య భాగ్యం



- పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్యానికి భరోసా
- ఆరోగ్యశ్రీ, 108,104 సేవలకు జవసత్వాలు
- ఆరోగ్య శ్రీ తో 3,225 చికిత్సలకు ఉచిత వైద్యం
- టీడీపీ హయాంలో అరకొరగా 1,059 చికిత్సలకు మాత్రమే...

వివరాలు లోపలి పేజీల్లో..



ప్రజా యోధుడు..

ప్రజల కోసం పదేళ్ల పాటు మడమ తిప్పని పోరాటం

- అణచివేత, వ్యక్తిత్వ హననానికి ఎదురొడ్డిన ధీరుడు
- క్లిష్ట పరిస్థితుల్లో వైఎస్సార్ బాటలో మొదలైన ప్రయాణం
- ప్రజా హితమే లక్ష్యంగా అలుపులేని పోరాటాలు
- దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో చారిత్రక విజయం
- సంక్షేమాభివృద్ధి పథకాలతో సీఎం జగన్ సుపరిపాలన

సాక్షి, అమరావతి: సంక్షేమ స్ఫూర్తిదాత.. హరితాంధ్ర రూపశిల్పి.. జలయజ్ఞంతో అపర భగీరధుడిగా తెలుగు ప్రజల హదయాల్లో సుస్థిరంగా నిలిచిపోయిన దివంగత వైఎస్సార్ ఆశయాలను కొనసాగించాలనే దృఢ సంకల్పంతో ముందడుగు వేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పదేళ్ల పాటు తీవ్ర ప్రతికూల పరిస్థితులకు ఎదురొడ్డి వైఎస్సార్ సీపీని తిరుగులేని రాజకీయ శక్తిగా తీర్చిదిద్దారు. ఎందరో ముఖ్యమంత్రులున్నా వారి కుమారులెవరూ రాజకీయంగా బలమైన ముద్ర వేయలేకపోయారు. దేశంలోనే కాదు.. ప్రపంచ చరిత్రలోనే మరణించిన ప్రముఖుల వారసులెవరూ తీవ్రమైన అణచివేత, వ్యక్తిత్వ హననాన్ని ఎదుర్కొంటూ లక్ష్యాన్ని సాధించిన దాఖలాలు లేవు. సీఎం జగన్ ప్రజల్లోనే ఉంటూ స్థిర సంకల్పంతో తన లక్ష్యాన్ని సాధించారు. 2019 ఎన్నికల్లో అఖండ విజయం సాధించి దివంగత వైఎస్సార్‌కు మించి మరో రెండడుగులు ముందుకు వేసి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నారు. పరిపాలనలో తండ్రిని మించిన తనయుడుగా రాజకీయ విశ్లేషకుల ప్రశంసలు అందుకుంటున్నారు.

నిర్బంధాలను లెక్క చేయకుండా..

ఎమ్మెల్యే, ఎంపీ పదవులకు రాజీనామా చేసి వైఎస్సార్ సీపీ తరఫున బరిలోకి దిగిన అభ్యర్థుల తరఫున ఉప ఎన్నికల ప్రచారంలో ఉన్న వైఎస్ జగన్‌ను విచారణ కోసమని పిలిచిన సీబీఐ అక్రమంగా అరెస్టు చేసింది. తమ కోసం ఢిల్లీతో తలపడిన వైఎస్ జగన్‌ను అన్యాయంగా అరెస్టు చేసినా ఉప ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను 17 శాసనసభ, ఒక లోక్‌సభ స్థానంలో రికార్డు మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్, టీడీపీ కుట్రలను జనం చిత్తు చేశారు. వైఎస్ జగన్‌ను సీబీఐ అక్రమంగా నిర్బంధించటాన్ని నిరసిస్తూ 'జగన్ కోసం జనం' ద్వారా కోటి సంతకాలను సేకరించారు.



ప్రజాభ్యుదయమే ఆశగా.. శ్వాసగా

ప్రజాభ్యుదయమే పరమావధిగా వైఎస్సార్ ఆశయ సాధనే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీని వైఎస్ జగన్ స్థాపించారు. కడప లోక్‌సభ స్థానం నుంచి వైఎస్ జగన్, పులివెందుల శాసనసభ స్థానం వైఎస్ విజయమ్మ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులుగా పోటీ చేశారు. తమ కోసం నిలబడిన వారిద్దరినీ ప్రజలు రికార్డు మెజార్టీతో జనం గెలిపించారు. వైఎస్సార్‌సీపీలో చేరేందుకు కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు క్యూ కట్టారు. అయితే కాంగ్రెస్ నుంచి సంక్రమించిన పదవులకు రాజీనామా చేశాకే పార్టీలోకి రావాలని షరతు విధించి రాజకీయాల్లో మాయమవుతున్న నైతిక విలువలను పరిరక్షించేందుకు వైఎస్ జగన్ నడుం బిగించారు. నాడు 19 మంది ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ కాంగ్రెస్ పార్టీకి, పదవులకు రాజీనామా చేసి వైఎస్సార్‌సీపీలో చేరారు.

ఇచ్చిన మాట కోసం ఎందాకైనా..

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 2009 సెప్టెంబరు 2న హెలికాప్టర్ ప్రమాదంలో హఠాన్మరణం చెందటాన్ని తట్టుకోలేక వందల మంది గుండె పగిలి అసువులు బాశారు. ఆ కుటుంబాలను వారి ఇళ్ల వద్దకు వెళ్లి ఓదార్చుతానని వైఎస్ జగన్ మాట ఇచ్చారు. అందుకు కట్టుబడి ఓదార్పు యాత్ర తలపెట్టిన ఆయన్ను నాడు కాంగ్రెస్ అధిష్టానం తీవ్ర ఇబ్బందులకు గురి చేసింది. వైఎస్ జగన్‌ను అణగదొక్కేందుకు టీడీపీ అధినేత చంద్రబాబుతో కాంగ్రెస్ అధిష్టానం చేతులు కలిపి తప్పుడు కేసులు బనాయించింది. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు నైతిక విలువలకు కట్టుబడి కాంగ్రెస్‌కు, ఆ పార్టీ నుంచి సంక్రమించిన కడప ఎంపీ పదవికి, పులివెందుల ఎమ్మెల్యే పదవికి వైఎస్ జగన్, వైఎస్ విజయమ్మ రాజీనామా చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వైఎస్ జగన్ ఉద్యమబాట పట్టారు.

ప్రతిపక్షంలోనూ ప్రజల పక్షమే..

రాష్ట్ర విభజన అనంతరం 2014 ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడి పోటీ చేయగా వైఎస్సార్‌సీపీ ఒంటరిగా బరిలోకి దిగింది. ఓట్ల కోసం టీడీపీ ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వగా.. సాధ్యమయ్యే హామీలను మాత్రమే జగన్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో 67 శాసనసభ, 8 లోక్‌సభ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించింది. కేవలం 5లక్షల ఓట్ల తేడాతో అధికారానికి దూరమైంది. రైతులు, డ్వాక్రా మహిళలను రుణ మాఫీ పేరుతో చంద్రబాబు మోసగించటాన్ని నిరసిస్తూ ప్రజల పక్షాన ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్ ఉద్యమించారు. ప్రత్యేక హోదా సాధన కోసం ఉద్యమబాట పట్టారు. నైతిక విలువకు తిలోదకాలిచ్చి 23 మంది వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలను చంద్రబాబు ఫిరాయింపులకు ప్రోత్సహించటాన్ని నిరసిస్తూ ప్రతిపక్ష నేతగా అసెంబ్లీ సమావేశాలను వైఎస్ జగన్ బహిష్కరించారు. నేనున్నానంటూ ఆయన చేపట్టిన 3,648 కి.మీ. ప్రజాసంకల్ప పాదయాత్ర 134 శాసనసభ నియోజకవర్గాల పరిధిలో 2,516 గ్రామాలను తాకుతూ 341 రోజులపాటు కొనసాగింది. ఇది రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులకు దారి తీసింది.

ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ పోరాటం..

దాదాపు 16 నెలల అక్రమ నిర్బంధం నుంచి బయటకొచ్చిన వైఎస్ జగన్ ప్రజల ఆకాంక్షలు, మనోభావాలను గౌరవిస్తూ రాష్ట్ర విభజనలో కేంద్రం తీరును నిరసిస్తూ ఉద్యమబాట పట్టారు. ఆమరణ దీక్ష చేశారు. లోక్‌సభలో కేంద్రంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు.

చారిత్రక విజయంతో..

2019 సాధారణ ఎన్నికల్లో 50 శాతానికిపైగా ఓట్లతో 151 శాసనసభ, 22 లోక్‌సభ స్థానాలను గెలుచుకుని వైఎస్సార్ సీపీ అఖండ విజయం సాధించింది. దేశ చరిత్రలో సాధారణ ఎన్నికల్లో ఈ స్థాయిలో విజయం సాధించిన రాజకీయ పార్టీ మరొకటి లేదు. 2019 మే 30న అధికారం చేపట్టిన తొలి రోజే సంక్షేమాభివృద్ధి పథకాలకు సీఎం జగన్ శ్రీకారం చుట్టారు. మూడున్నరేళ్లుగా సుపరిపాలనతో ప్రజాభిమానాన్ని చూరగొన్నారు. హామీల్లో ఇప్పటికే 98% అమలు చేసి ఎన్నికల మేనిఫెస్టోకు అసలైన నిర్వచనం చెప్పి రాజకీయాల్లో నవశకానికి తెరతీశారు. వరుసగా పంచాయతీ, మున్సిపల్, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలతోపాటు తిరుపతి లోక్‌సభ, బద్వేలు, ఆత్మకూరు ఉప ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తిరుగులేని విజయం సాధించడం సీఎం జగన్‌కు ప్రజల్లో ఉన్న మద్దతుకు నిదర్శనం.

బియ్యపు గింజలపై జగనన్న సంక్షేమం

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నగరానికి చెందిన విద్యార్థిని కారుమూరి మౌల్య పద్మావతి శ్రీవల్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు, నూతనంగా ఏర్పాటు చేసిన 26 జిల్లాలు, ఆయన జీవితంలో జరిగిన ముఖ్య ఘటనలను బియ్యపు గింజలపై చిత్రించింది. దీన్ని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలలో మంత్రి ఆర్‌కే రోజా, సాంస్కృతిశాఖ సీఈవో ఆర్.మల్లికార్జునరావు, ఆంధ్రప్రదేశ్ సృజనాత్మక సమితి చైర్‌పర్సన్ వంగపండు ఉష ఆవిష్కరించారు.

–విజయవాడ కల్చరల్



బియ్యపు గింజలపై ఉన్న జగనన్న సంక్షేమ పథకాల చిత్రపటాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్‌కే రోజా

టేబుల్ ఫ్యాన్ రెక్కలపై సీఎం చిత్రం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన చిత్రకారుడు అల్లి చంద్రశేఖర్ టేబుల్ ఫ్యాన్ రెక్కలపై ముఖ్యమంత్రి రూపం, నవరత్నాల పేర్లు వినూత్నంగా చిత్రించారు. ముఖ్యమంత్రిపై ఉన్న అభిమానం చాటుకున్నారు.

–జగ్గయ్యపేట అర్బన్



రావి ఆకుపై సీఎం జగనన్న చిత్రం



శ్రీకాకుళంలోని గుజరాతీపేటకు చెందిన పొట్నూరు వెంకట శ్రీనివాసరావుకు వైఎస్సార్ కుటుంబమంటే కొండంత అభిమానం. ఏటా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజుకు ఏదో ఒక చిత్రలేఖనంతో అభిమానం చాటుతుంటాడు. ఈ ఏడాది రావి ఆకుపై సీఎం చిత్రపటాన్ని వేసి అందరిని ఆకట్టుకున్నాడు.

–శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ)

నేడు ఊరూవాడా సీఎం జన్మదిన వేడుకలు



విజయవాడ వారధిపై ఇరువైపులా సీఎం జగన్ ఫ్లెక్సీలు

▶ మొదటి పేజీ తరువాయి

నిర్వహించనున్నారు. సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజుకు సంబంధించి మూడు రోజుల పాటు వేడుకలు నిర్వహించాలని ఇంతకుముందే వైఎస్సార్‌సీపీ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా తొలి రోజు సోమవారం భారీ ఎత్తున క్రీడా పోటీలు నిర్వహించారు. వీటికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఇక రెండో రోజైన మంగళవారం పర్యావరణాన్ని పరిరక్షించడంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలు భారీ ఎత్తున మొక్కలు నాటారు. శ్రీకాకుళం నియోజకవర్గంలో రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, అనంతపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి నేతృత్వంలో భారీ ఎత్తున మొక్కలు నాటారు. శింగనమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి నేతృత్వంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.

కృతజ్ఞత చాటుకుంటున్న ప్రజలు..

దేశ చరిత్రలో ఎక్కడా లేని రీతిలో ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 98 శాతం సీఎం వైఎస్ జగన్ ఇప్పటికే నెరవేర్చారు. మూడున్నరేళ్లుగా వివిధ సంక్షేమ పథకాల కింద లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నగదు బదిలీ (డీబీటీ) రూపంలో రూ.1,77,585.51 కోట్లను జమ చేశారు. అలాగే ఇళ్ల స్థలాలు, ఆరోగ్యశ్రీ తదితర పథకాల ద్వారా నాన్ డీబీటీ రూపంలో రూ.1,41,642.35 కోట్ల ప్రయోజనాన్ని చేకూర్చారు. డీబీటీ, నాన్ డీబీటీ కలిపి ఇప్పటివరకు రూ.3,19,227.86 కోట్లను అందించారు. వివిధ సంక్షేమాభివృద్ధి పథకాల ద్వారా సగటున 89 శాతం కుటుంబాలకు లబ్ధి చేకూర్చారు. దీంతో లబ్ధిదారులు గత రెండు రోజులుగా జరుగుతున్న సీఎం జన్మదిన వేడుకల్లో భారీగా పాల్గొంటున్నారు. తద్వారా సీఎం వైఎస్ జగన్‌కు తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. సోమవారం నిర్వహించిన క్రీడల పోటీల్లోనూ.. మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమంలోనూ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనడమే ఇందుకు నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

నేడు రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా కార్యక్రమాలు..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పుట్టిన రోజును బుధవారం ఘనంగా నిర్వహించేందుకు ప్రజలు, అభిమానులతోపాటు వైఎస్సార్‌సీపీ శ్రేణులు సిద్ధమయ్యాయి. ఊరూవాడ కేక్‌లు కట్ చేసి సీఎం వైఎస్ జగన్‌కు నీరాజనాలు పలకడానికి పోటీ పడుతున్నారు. భారీ ఎత్తున అన్నదానాలు నిర్వహించడానికి సిద్ధమయ్యారు.
అనాథశ్రమాల్లో అనాథలకు వస్త్రాల పంపిణీకి ఏర్పాట్లు చేశారు. అలాగే ఆస్పత్రుల్లో రోగులకు పండ్లను పంపిణీ చేయనున్నారు. ఏపీ, తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాల్లోనూ, విదేశాల్లోనూ రెడ్ క్రాస్‌తో కలిసి భారీ ఎత్తున రక్తదాన శిబిరాలను వైఎస్సార్‌సీపీ నిర్వహిస్తోంది. గతేడాది సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజు సందర్భంగా 38 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించారు. దీన్ని అత్యవసరంగా రక్తం కావాల్సినవారికి అందించి ఎంతోమంది ప్రాణాలను కాపాడారు. ఈ ఏడాది కూడా రక్తదాన శిబిరాల్లో రక్తదాతల నుంచి ప్లెడ్జ్ ఫారమ్స్ సేకరించి.. రోగులకు అత్యవసర సందర్భాల్లో రక్తం అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా ఏర్పాట్లు..

సీఎం జగన్ పుట్టిన రోజున పురస్కరించుకుని గుంటూరు జిల్లా తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం వద్ద మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం పుట్టిన రోజుని పురస్కరించుకుని 21 కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని పార్టీ కార్యాలయ ఇన్‌చార్జ్ లేళ్ల అప్పిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కోట్లాది మంది అభిమానులతోపాటు సంక్షేమ పథకాల లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు కూడా పాల్గొంటారన్నారు. బుధవారం రెడ్‌క్రాస్, వైఎస్సార్‌సీపీ కలిసి రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నాయని తెలిపారు. 175 నియోజకవర్గాల్లో రక్తాన్ని సేకరిస్తున్నామని.. తద్వారా ఆయా ప్రాంతాల్లో రక్తదాతలు అందుబాటులో ఉంటారన్నారు. కేంద్ర కార్యాలయం వద్ద బుధవారం ఉదయం 9.30 గంటలకు దివంగత సీఎం వైఎస్సార్‌కి నివాళి అర్పించడంతో కార్యక్రమాలు మొదలవుతాయని చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలు, కేక్ కటింగ్, దుస్తులు, బహుమతులు పంపిణీ, కొత్త పాటల సీడీ ఆవిష్కరణ, రక్తదానం, అన్నదానం కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తల సమన్వయకర్త పుత్తా ప్రతాప్‌రెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ సలహాదారు చల్లా మధుసూదన్ రెడ్డి, నవరత్నాల అమలు కమిటీ వైస్ చైర్మన్ ఎ.నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి విలువైన కానుక

▶ మొదటి పేజీ తరువాయి

ప్రఖ్యాత బైజూస్ సంస్థ నుంచి అత్యుత్తమ ఈ-కంటెంట్‌ను అప్‌లోడ్ చేయించి ఉచితంగా అందిస్తున్నారు. విద్యార్థులతో పాటు 8వ తరగతి బోధించే టీచర్లకు కూడా ఈ ట్యాబ్‌లు అందిస్తుండడం విశేషం. తరగతి గది బోధనతో ట్యాబ్‌ల్లోని అంశాలను అనుసంధానం చేసి బోధించేందుకు వీలుగా టీచర్లకూ వీటిని అందిస్తున్నారు.

ట్యాబ్‌ల కోసం రూ.686 కోట్ల ఖర్చు

ఇక ట్యాబ్‌ల కోసమే రాష్ట్ర ప్రభుత్వం రూ.686 కోట్లు ఖర్చుచేస్తోంది. ట్యాబ్‌లలో బైజూస్ కంటెంట్‌ను లోడ్‌చేసి ఇస్తున్నందున విద్యార్థులు ఇంటర్నెట్‌తో సంబంధం లేకుండా ఎప్పుడైనా, ఎక్కడ నుంచైనా ఆయా అంశాలను అభ్యసించుకోవచ్చు. ఈ ట్యాబ్‌లకు మూడేళ్ల వారంటీ ఉంటుంది. అత్యుత్తమ విద్యాబోధన అందడమే కాకుండా ఈ ట్యాబ్‌లలో విద్యార్థులు మాక్ పరీక్షలు రాస్తూ ఏమేరకు అభివృద్ధి సాధించామో కూడా తెలుసుకోవచ్చు. పిల్లల్లోని అభ్యాస అంతరాలను పరిష్కరించడం, తరగతికి తగ్గ నిర్దిష్ట అభ్యాస ఫలితాలను అందించడమే లక్ష్యంగా విద్యార్థులకు ప్రభుత్వం ఈ ట్యాబ్‌లను సమకూరుస్తోంది.

వారంపాటు పండగ వాతావరణంలో పంపిణీ..

ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియంను ప్రవేశపెట్టి, క్లాస్ రూమ్‌లో సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్ తెస్తూ, క్లాస్ బయట కూడా విద్యార్థులు సబ్జెక్ట్‌ను ఎల్లవేళలా (24/7) నేర్చుకోవడానికి వీలు కల్పిస్తూ, కేవలం స్థితిమంతుల పిల్లలకే అందుబాటులో ఉన్న ఈ అవకాశాన్ని రాష్ట్రంలోని పేద పిల్లలకు ఒక మంచి మేనమామలా అందిస్తూ.. వారి భవిష్యత్‌కు బంగారు బాటలువేస్తూ సీఎం జగన్ ప్రభుత్వం అందిస్తున్న మరో కానుకే ఈ ట్యాబ్‌ల పంపిణీ. పిల్లలను ప్రపంచ పౌరులుగా తీర్చిదిద్దేలా, విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరికరాల ద్వారా బోధనకు వీలుగా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ ట్యాబ్‌లను బాపట్లలో సీఎం పంపిణీ చేసిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో మంత్రులు, ఎమ్మెల్యేల ద్వారా వారం రోజులపాటు పండుగ వాతావరణంలో వీటిని పంపిణీ చేస్తారు. ఈనెల 28వరకు మండల కార్యాలయాల్లో మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేల సమక్షంలో వీటిని విద్యార్థులకు అందిస్తారు.

మూడున్నరేళ్లలో రూ.54,910.88 కోట్లు ఖర్చు..

అర్హులందరికీ క్రమం తప్పకుండా కుల, మత, పార్టీ వివక్ష లేకుండా, లంచాలకు ఆస్కారం ఇవ్వకుండా పారదర్శకంగా పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగంలో కేవలం సంస్కరణల కోసమే గత మూడున్నర ఏళ్లలో రూ. 54,910.88 కోట్లు వెచ్చించారు.

4వ తరగతి నుంచే అందుబాటులో బైజూస్ కంటెంట్

ప్రభుత్వ పాఠశాలల్లో 4 నుంచి 10వ తరగతి వరకు ఉన్న 32 లక్షల మంది విద్యార్థులకు బైజూస్ యాప్ ద్వారా డిజిటల్ పాఠ్యాంశాలను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అందుబాటులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. తల్లిదండ్రుల స్మార్ట్‌ఫోన్లలో యాప్ ద్వారా వారికి ఈ పాఠాలు అందిస్తున్నారు. ఒక్కో విద్యార్థికి అందించే ఈ కంటెంట్ విలువ రూ.15,500లు. ఇలా మొత్తంగా విద్యార్థులకు రూ.4,960 కోట్ల విలువైన కంటెంట్‌ను ఉచితంగా అందుతోంది. ఇప్పుడు తాజాగా 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల ద్వారా అత్యుత్తమ బోధనకు వీలుగా ప్రభుత్వం వీటిని పంపిణీ చేస్తోంది. ఇకపై ఏటా 8వ తరగతిలోకి వచ్చే దాదాపు ప్రతి విద్యార్థికీ ఈ ట్యాబ్ అందిస్తారు.

వీరితోపాటు 8వ తరగతి నుంచి బోధన చేసే దాదాపు 60 వేల మంది టీచర్లకు కూడా ఈ ట్యాబ్‌లను ఉచితంగా ఇస్తున్నారు. రూ.16,500కు పైగా మార్కెట్ విలువ గల ఈ ట్యాబ్, దాదాపు రూ.15,500 విలువ గల కంటెంట్‌తో కలిపి ప్రతి 8వ తరగతి విద్యార్థికి రూ.32 వేల మేర లబ్ధిచేకూరుతోంది. ట్యాబ్‌ల కోసం రూ.686 కోట్లు ఖర్చుచేస్తుండగా బైజూస్ కంటెంట్ ద్వారా మరో రూ.778 కోట్ల విలువైన పాఠ్యాంశాల కంటెంట్ విద్యార్థులకు ఉచితంగా అందుబాటులోకి వస్తుండడం గమనార్హం. మొత్తంగా రూ.1,464 కోట్ల మేర పిల్లలకు లబ్ధిచేకూరుతోంది. 8, 9 తరగతుల కంటెంట్ అప్‌లోడ్ చేయగా 10వ తరగతి కంటెంట్ కూడా బైజూస్ నుంచి అప్‌లోడ్ కానుంది.

2025కు ఇప్పటి నుంచే సన్నద్ధత

ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2025 విద్యా సంవత్సరంలో సీబీఎస్ఈ విధానంలో ఇంగ్లీష్ మీడియంలో టెన్త్ పరీక్ష రాసేలా పిల్లలను ప్రభుత్వం ఇప్పటినుంచే సన్నద్ధం చేస్తోంది. విద్యార్థులు తమంతట తాము చదువుకోవడంతో పాటు సందేహాలుంటే ఒకటికి రెండుసార్లు మళ్లీ వీడియోలను చూసి వాటిని నివృత్తి చేసుకోవడానికి వీలవుతుంది. ఇంటర్నెట్‌తో సంబంధం లేకుండా ఇంటి దగ్గర ఆఫ్‌లైన్‌లో కూడా పిల్లలు ఈ ట్యాబ్‌ల ద్వారా చదువుకోవచ్చు. బైజూస్ ప్రీమియం యాప్ ద్వారా విద్యార్థులకు మాథ్స్, బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, హిస్టరీ, జియాలజీ, సివిక్స్ సబ్జెక్టులలో అభ్యసన సులువుగా ఉండేలా ఇంగ్లీష్, తెలుగు భాషల్లో ఉచిత ఈ-కంటెంట్‌ను ఈ ట్యాబ్‌ల ద్వారా అందిస్తున్నారు.



పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యేలా...

ఇక ప్రతి చాప్టర్‌ను కాన్సెప్ట్‌లుగా విభజించి 67 చాప్టర్లు, 472 కాన్సెప్ట్‌లపై 300 వీడియోలు, 168 సాల్వ్‌డ్ క్వశ్చన్ బ్యాంక్‌లుగా అందుబాటులో ఉంచారు. పిల్లలకు సులభంగా పాఠ్యాంశాలు అర్థమయ్యేలా టెక్ట్స్ రూపంలో మాత్రమే కాకుండా మంచి చిత్రాలు, వీడియో, ఆడియో, త్రీ డైమెన్షన్ (త్రీడీ) ఫార్ములాలో యానిమేషన్లతో రూపొందించిన కంటెంట్‌ను అందిస్తున్నారు. పిల్లలు తమ స్థాయిని స్వయంగా అంచనా వేసుకునేలా అసెస్‌మెంట్ విధానం, ప్రతి చాప్టర్ తర్వాత 40–50 ప్రశ్నలు, వివిధ గ్రేడ్లలో మాక్ పరీక్షలు కూడా దీనిలో ఉన్నాయి. ట్యాబ్‌లలో అవాంఛనీయ సైట్లు, యాప్స్‌ను నిరోధించే ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను ఏర్పాటుచేశారు. మూడేళ్లపాటు వారంటీతో ఏదైనా సమస్య తలెత్తితే సమీపంలోని సచివాలయాల్లో ఇస్తే చాలు ఒక వారంలో వారు రిపేర్ చేసైనా ఇస్తారు, లేదా దానిని మార్చి వేరేదైనా ఇస్తారు, ఈ బాధ్యతలను సచివాలయలు చూస్తాయి.

క్లాస్‌రూమ్‌లలో స్మార్ట్ టీవీలు

నాడు–నేడు ఫేజ్–1లో పూర్తయిన 15,634 స్కూళ్లలోని 6వ తరగతి ఆపై ఉన్న 30,032 క్లాస్ రూములలో డిజిటల్ డిస్‌ప్లే బోర్డుల ద్వారా చదువులు కొనసాగేలా చేయనున్నారు. ఫౌండేషన్, ఫౌండేషన్ ప్లస్ స్కూళ్లలో స్మార్ట్ టీవీల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

గత మూడున్నరేళ్లలో ఆయా పథకాల వివరాలిలా..

పథకం	లబ్ధిదారుల	అందించిన మొత్తం (రూ. కోట్లలో)
జగనన్న అమ్మ ఒడి	44,48,865	19,617.53
జగనన్న విద్యా దీవెన	24,74,544	9,051.57
జగనన్న వసతి దీవెన	18,77,863	3,349.57
జగనన్న విద్యా కానుక	47,32,065	2,368.33
8వ తరగతి విద్యార్థులు, టీచర్లకు ట్యాబ్‌లు	5,18,740	688.00
(ఇకపై ఏటా 8వ తరగతిలోకి వచ్చే విద్యార్థులకు పంపిణీ)		
జగనన్న గోరుముద్ద	43,26,782	3,239.43
పాఠశాలల్లో నాడు–నేడు మొదటి దశ	15,715 స్కూళ్లు	3,669.00
పాఠశాలల్లో నాడు–నేడు రెండో దశ	22,344 విద్యాసంస్థలు	8,000.00
(మూడు దశల్లో రూ.16,450 కోట్లతో మొత్తం 56,572 విద్యాసంస్థల్లో అభివృద్ధి పనులు)		
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	34,19,875	4,895.45
స్వేచ్ఛ (శానిటరీ నాప్‌కిన్స్)	10,01,860	32.00
మొత్తం	--	54,910.88

సామాజిక సాధికారత కోసం సీఎం మహాయజ్ఞం

- సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకల్లో పాల్గొని ప్రజలు ప్రేమాభిమానాలు చాటుకుంటున్నారు
- క్రీడా పోటీలు, మొక్కలు నాటే కార్యక్రమాలకు వెల్లువెత్తిన ప్రజలే అందుకు నిదర్శనం
- నేడు మరింత భారీ ఎత్తున పాల్గొననున్న ప్రజలు
- ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి

సాక్షి, అమరావతి: తమ వర్గాల్లో ఆర్థిక, రాజకీయ, సామాజిక, విద్య, మహిళా సాధికారత సాధించడానికి మహాయజ్ఞం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద వర్గాలు ఘనంగా నిర్వహిస్తున్నాయని ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. తద్వారా వారంతా సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారని చెప్పారు. సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజును పురస్కరించుకుని నిర్వహిస్తున్న వేడుకల్లో భాగంగా గత రెండ్రోజులుగా క్రీడా పోటీలు, మొక్కలు నాటే కార్యక్రమాల్లో ప్రజలు వెల్లువలా పాల్గొంటుండటమే ఇందుకు నిదర్శనమన్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం సజ్జల మీడియాతో మాట్లాడారు. సీఎం జగన్ సంక్షేమ పథకాల ద్వారా డీబీటీ, నాన్ డీబీటీ రూపంలో రూ.3.19 లక్షల కోట్ల ప్రయోజనాన్ని చేకూర్చారని గుర్తు చేశారు. తద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, పేద ప్రజలలో ఆర్థిక సాధికారత తీసుకురావడానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా మన విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. ఇందుకోసం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని గుర్తు చేశారు. నాడు–నేడుతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారన్నారు. ఎనిమిదో తరగతి చదివే విద్యార్థులకు ట్యాబ్‌తోపాటు బైజూస్ కంటెంట్‌ను ఉచితంగా అందజేస్తున్నారని తెలిపారు. గ్రామ వార్డు నుంచి కేబినెట్ వరకూ అన్ని పదవుల్లోనూ సింహభాగం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఇచ్చారన్నారు. ఆసరా, చేయూత తదితర పథకాల ద్వారా ఆర్థిక తోడ్పాటును అందిస్తూ.. రాజ్యాధికారంలో వాటా ఇస్తూ మహిళా సాధికారతకు కృషి చేస్తున్నారని వివరించారు. గత ప్రభుత్వాలు ఏవైనా సీఎం వైఎస్ జగన్ చేస్తున్న రీతిలో చేశాయా? అని ప్రశ్నించారు. ఎవరూ చేయని రీతిలో చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞత తెలపడానికే బుధవారం భారీ సంఖ్యలో ప్రజలు జన్మదిన వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు.



చంద్రబాబును మించిన ఉన్మాది లేరు..

సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలకు ప్రజాధనాన్ని ఎక్కడా ఖర్చు చేయడం లేదని సజ్జల తెలిపారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ ధనంతో పునాది స్థాయి దాటని పోలవరం ప్రాజెక్టు వద్దకు ప్రజలను తీసుకెళ్లి.. జయము జయము చంద్రన్న అంటూ భజన చేయించుకున్నారని ఎద్దేవా చేశారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ధర్మపోరాటం పేరుతో దీక్షలు చేసింది చంద్రబాబు కాదా? అని ప్రశ్నించారు. తాను అధికారంలో ఉండగా సంక్షేమ పథకాలు అమలు చేయలేని చంద్రబాబు.. ఇప్పుడు సీఎం వైఎస్ జగన్ అమలు చేస్తుంటే ఓర్చుకోలేకపోతున్నారని మండిపడ్డారు. సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన 98.5 శాతం మందికి ప్రయోజనం చేకూర్చితే.. మిగిలిన 1.5 శాతం మందికి ఎందుకు ప్రయోజనం చేకూర్చలేదని చంద్రబాబు విమర్శిస్తున్నారని ధ్వజమెత్తారు. వారికి కూడా లబ్ధి చేకూర్చితే.. సంక్షేమ పథకాలు అమలు ఇంత ఆలస్యమా అంటారని ఎద్దేవా చేశారు. దేశంలో చంద్రబాబును మించిన ఉన్మాద రాజకీయ నాయకుడు మరొకరు ఉండరని స్పష్టం చేశారు. మాచర్లలో చంద్రబాబు ఉన్మాద చర్యలు మరోసారి బహిర్గతమయ్యాయని గుర్తు చేశారు. చంద్రబాబు సాగించిన అరాచకాలు, దమనకాండలతో ఫొటో ఎగ్జిబిషన్ నిర్వహిస్తే.. ఆ ఫొటోలు పెట్టడానికి రాష్ట్రం సరిపోదన్నారు.



సీఎంకు వినూత్నంగా విషెస్

సీఎం వైఎస్ జగన్ జన్మదినం పురస్కరించుకుని తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలంలోని రామవరం జెడ్పీ ఉన్నత పాఠశాల డ్రాయింగ్ టీచర్ ఎం.సత్యానందం ఆయిల్ పాస్టల్స్, పెన్‌ను ఉపయోగించి వేసిన చిత్రం పలువురిని ఆకట్టుకుంది.

–అనపర్తి

ఎంఎస్ఎంఈలు బలోపేతం..

సత్ఫలితాలనిచ్చిన సీఎం జగన్ చేయూత

- కోవిడ్ వేళ ఒక్క యూనిట్ కూడా మూతపడకుండా చర్యలు
- వైఎస్ఆర్ నవోదయం, రీస్టార్ట్ ప్యాకేజీతో అండగా ప్రభుత్వం
- రూ.1715.16 కోట్ల రాయితీలతో పాటు రూ.1144 కోట్ల విద్యుత్ రాయితీ ప్రోత్సాహకాలు
- మూడున్నర ఏళ్లల్లో కొత్తగా 1,08,206 ఎంఎస్ఎంఈల ఏర్పాటు
- 10.75 లక్షల మందికి ఉపాధి.. అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సులో ఎంఎస్ఎంఈలకు అత్యధిక ప్రాధాన్యం



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో వ్యవసాయరంగం తర్వాత అత్యధికంగా ఉపాధి కల్పిస్తున్న సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి యూనిట్ల (ఎంఎస్ఎంఈ)కు చేయూతపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. కోవిడ్ సంక్షోభంలో ఏ ఒక్క యూనిట్ మూత పడకుండా, ఉపాధికి గండి పడకుండా వైఎస్ఆర్ నవోదయం, రీస్టార్ట్ ప్యాకేజీలతో ఊపిరి పోసింది. ప్రభుత్వం కల్పించిన తోడ్పాటుతో ఈ సంక్షోభాన్ని తట్టుకొని నిలబడటమే కాకుండా కొత్తగా మూడున్నరేళ్లల్లో 1,08,206 యూనిట్లు ఏర్పాటు కావడం గమనార్హం. వీటి ద్వారా రూ.20,537.28 కోట్ల పెట్టుబడులు రావడంతో పాటు 10,04,555 మందికి ఉపాధి లభించింది.

గత సర్కారు ఎగ్గొట్టిన రూ.962.05 కోట్ల పారిశ్రామిక ప్రోత్సాహకాలను సీఎం జగన్ ప్రభుత్వం చెల్లించడమే కాకుండా ఏ సంవత్సరం రాయితీలను ఆ ఏడాదే అందచేస్తోంది. అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1,715.16 కోట్ల రాయితీలను, రూ.1,144 కోట్ల విలువైన విద్యుత్ రాయితీ ప్రోత్సాహకాలను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చెల్లించింది. కోవిడ్ సమయంలో లాక్‌డౌన్‌తో పూర్తిగా వ్యాపారం నిలిచిపోయి జీతాలు కూడా చెల్లించలేని స్థితిలో ఉన్న సమయంలో దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రీస్టార్ట్ ప్యాకేజీ ప్రకటించి ఆదుకుందని ఫ్యాప్సీయా ప్రెసిడెంట్ మురళీకృష్ణ గుర్తు చేశారు.

బడుగు వికాసం..

ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి దేశంలోనే తొలిసారిగా వైఎస్ఆర్ జగనన్న బడుగు వికాసం పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా 2020–21లో ఎస్సీ పారిశ్రామికవేత్తలకు రూ.235.74 కోట్లు, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రూ.41.58 కోట్ల రాయితీలను విడుదల చేసింది. 2021–22లో ఎస్సీ పారిశ్రామికవేత్తలకు రూ.111.78 కోట్లు, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రూ.24.41 కోట్లు రాయితీలను విడుదల చేసింది.

గ్లోబల్ ఇన్వెస్టర్ సదస్సులో చోటు..

సాధారణంగా అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సు అంటే భారీ పెట్టుబడులకే ప్రాధాన్యం ఇస్తారు. త్వరలో విశాఖ వేదికగా జరిగే అంతర్జాతీయ పెట్టబడుల సదస్సులో ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం ప్రత్యేకంగా చోటుకల్పిస్తోంది. వచ్చే ఏడాది మార్చి 3–4 తేదీల్లో జరిగే ఈ సమావేశాల్లో ఎంఎస్ఎంఈ ఎగ్జిబిషన్‌తో పాటు ఎంఎస్ఎంఈ కాన్‌క్లేవ్‌ను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారు.

అంతేకాకుండా వచ్చే ఏడాది నుంచి కొత్తగా వచ్చే నూతన పారిశ్రామిక విధానంలో కూడా ఎంఎస్ఎంఈలకు అధిక ప్రాధాన్యతను కల్పించనున్నారు. రాష్ట్రంలోని ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో అన్ని వసతులు ఒకే చోట లభించే విధంగా ఎంఎస్ఎంఈ క్లస్టర్లను అభివృద్ధి చేస్తోంది.

తొలి ప్రాధాన్యం ఎంఎస్ఎంఈ రంగానికే



అత్యధికంగా ఉపాధి కల్పించే ఎంఎస్ఎంఈ రంగానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా పరిశ్రమల శాఖ సమయాన్ని 70 శాతం ఈ రంగానికే కేటాయించాలని నిర్ణయించాం. ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 1.25 లక్షల యూనిట్లు ఏర్పాటు చేయాలనే భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. ఇందుకోసం ఏపీఐడీసీ, ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ (ఏపీటీపీసీ) విభాగాలతో కలిసి పనిచేస్తున్నాం. వీటి ద్వారా కనీసం 9 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది.

–జి.సృజన, పరిశ్రమల శాఖ డైరెక్టర్

అంతర్జాతీయ మార్కెట్‌తో అనుసంధానం



ఎంఎస్ఎంఈల ఉత్పత్తులను అంతర్జాతీయంగా విక్రయించేలా నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ (ఎన్ఎస్ఐసీ) ప్రవేశపెట్టిన ఎంఎస్ఎంఈ మార్ట్‌తో అనుసంధానం చేశాం. ఎంఎస్ఎంఈలకు సులభంగా రుణాలిచ్చేలా బ్యాంకులతో ఒప్పందాలు చేసుకుంటున్నాం. సీఎం ఆదేశాలకు అనుగుణంగా ప్రాజెక్టు ప్రతిపాదన దగ్గర నుంచి విక్రయం వరకు అన్ని విధాలుగా చేయూతనిస్తున్నాం.

–వంకా రవీంద్రనాథ్, ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్

బీసీలకు భారీ లబ్ధి...



- నవరత్నాలతో బలహీన వర్గాలకు అత్యధికంగా ప్రయోజనాలు

డీబీటీ ద్వారా నేరుగా రూ.**85,915** కోట్లు జమ

నాన్ డీబీటీతో మరో రూ.**77,429** కోట్ల మేర లబ్ధి

ఇళ్ల స్థలాల్లో లబ్ధిదారుల్లో అత్యధికంగా **16.70** లక్షల మంది బీసీలే

సాక్షి, అమరావతి: జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీ సామాజిక వర్గానికి గత సర్కారు హయాంలో ఏ రంగంలోనూ తగిన వాటా లభించలేదు. బీసీలంటే దేశానికి బ్యాక్ బోన్ లాంటి వారని పాదయాత్రతో పాటు ఎన్నికల ముందు నిర్వహించిన బీసీ సదస్సులో చెప్పిన సీఎం జగన్ మూడున్నరేళ్లుగా ఆచరించి చూపారు. ఇటు అభివృద్ధి, అటు సంక్షేమంలో బీసీలకు సామాజిక న్యాయం చేకూర్చారు. ఇన్నాళ్లకు బీసీలకు అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో తగిన వాటా లభించింది. రాజ్యాధికారంలో బీసీలకు పెద్ద పీట వేశారు. మంత్రివర్గంలోనే కాకుండా బీసీల్లో వివిధ వర్గాలకు జనాభా ప్రాతిపదికన కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నామినేటెడ్ పదవులు ఇచ్చారు. గత ప్రభుత్వంలో బీసీలకు బ్యాంకు రుణాలు మాత్రమే శరణ్యం కాగా ఇప్పుడు నవరత్నాల ద్వారా పారదర్శకంగా అత్యధిక లబ్ధి చేకూరుతోంది.

వివక్షకు తావు లేకుండా

మాట ప్రకారం కులమతాలు, రాజకీయాలకు అతీతంగా నవరత్నాల లబ్ధిదారులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా ప్రయోజనాలను అందచేస్తోంది. మంత్రులు, ఎమ్మెల్యేల జోక్యం, సిఫార్సులకు తావు లేకుండా వైఎస్ఆర్ నవశకం ద్వారా అర్హతగల ప్రతి ఒక్కరినీ నవరత్నాల పథకాలకు వలంటీర్ల ద్వారా గుర్తించారు. వివక్షకు తావులేకుండా అర్హులను ఎంపిక చేసి వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా నగదు బదిలీ చేశారు.

బీసీలకే అత్యధికంగా లబ్ధి

2019 జూన్ నుంచి ఈ ఏడాది నవంబర్ వరకు నేరుగా నగదు బదిలీతో పాటు నగదేతర బదిలీ పథకాలతో 5,05,32,725 ప్రయోజనాల ద్వారా బీసీలకు రూ.1,63,344 కోట్ల మేర ప్రయోజనం చేకూరింది. ఇందులో నేరుగా నగదు బదిలీతో 3,72,56,695 ప్రయోజనాల ద్వారా బీసీలకు రూ.85,915 కోట్లను వారి ఖాతాల్లో జమ చేశారు. నగదేతర పథకాలతో 1,32,76,030 ప్రయోజనాల ద్వారా బీసీల కోసం రూ.77,429 కోట్లు వ్యయం చేశారు. ఇళ్ల స్థలాల్లో లబ్ధిదారుల్లో అత్యధికంగా 16.70 లక్షల మంది బీసీలే కావడం విశేషం.

రాష్ట్రంపై దిగ్గజాల దృష్టి

రాష్ట్రంలో అదానీ, సెంచురియన్ ప్లై, ఆదిత్య బిర్లా, ఆర్సెలర్ మిట్టల్, అపాచీ తదితర సంస్థల భారీ పెట్టుబడులు

సాక్షి, అమరావతి: ఎన్నడూ లేని విధంగా టాటా, బిర్లా, అదానీ, ఆర్సెలర్ మిట్టల్, సంఘ్వీ, భజాంకా, భంగర్ లాంటి పారిశ్రామిక దిగ్గజాలు రాష్ట్రంలో భారీ పెట్టుబడులు పెడుతున్నాయి. సీఎంగా వైఎస్ జగన్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాష్ట్రానికి 107 మెగా పరిశ్రమల ద్వారా రూ.46,002 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఎంఎస్ఎంఈలు రెట్టింపు స్థాయిలో ఏర్పాటయ్యాయి. కేంద్ర ప్రభుత్వ రంగ పరిశ్రమలకు చెందిన నాలుగు ప్రాజెక్టుల ద్వారా రూ.1,06,800 కోట్ల పెట్టుబడులతో పాటు 79,200 మందికి ఉద్యోగాలు రానున్నాయి. ముఖ్యమంత్రి జగన్ అధ్యక్షతన సమావేశమైన స్టేట్ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ బోర్డు రూ.1,73,021.55 కోట్ల పెట్టుబడులు, 1,38,403 మందికి ఉద్యోగాలు కల్పించే 45 భారీ పరిశ్రమలకు ఆమోదం తెలిపింది.

కియా అదనపు పెట్టుబడులు..

కియా పరిశ్రమ అదనంగా రూ.400 కోట్లతో విస్తరణ పనులు చేపట్టింది. అదానీ డేటా సెంటర్ కోసం విశాఖలో ప్రభుత్వం భూములను కేటాయించింది. త్వరలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన జరగనున్న అదానీ డేటా సెంటర్ (ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్ పార్క్ / బిజినెస్ పార్క్) ద్వారా రూ.14,634 కోట్ల పెట్టుబడులు, 24,990 మందికి ఉద్యోగాలు రానున్నాయి.

- విశాఖ రుషికొండ ఐటీ సెజ్ నుంచి ఏ కంపెనీ తరలిపోలేదు. లులూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ సంస్థలు భూములను తీసుకుని నిర్దేశించిన గడువులోగా పనులు చేపట్టకపోవడంతో నిబంధనల ప్రకారం ప్రభుత్వం వాటిని వెనక్కు తీసుకుంది.
- విశాఖ – చెన్నై పారిశ్రామిక కారిడార్ అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రెండు గ్రీన్ ఫీల్డ్ ఇండస్ట్రియల్ నోడ్‌లను తీర్చిదిద్దింది. విశాఖలోని నక్కపల్లి – రాంబిల్లి క్లస్టర్లను, చిత్తూరు నోడ్‌లో భాగంగా ఏర్పేడు శ్రీకాళహస్తి పారిశ్రామిక క్లస్టర్లలో అంతర్గత మౌలిక సదుపాయాలను కల్పించింది. తిరుపతి స్పెషల్ జోన్‌లోని నాయుడుపేట, అనకాపల్లి స్పెషల్ జోన్‌లోని అచ్యుతాపురం ప్రాంతాలను పారిశ్రామిక ప్రాంతాలుగా అభివృద్ధి చేసింది.
- చెన్నై – బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధిలో భాగంగా కృష్ణపట్నం పారిశ్రామిక నోడ్‌ను తీర్చిదిద్దుతోంది. తిరుపతి జిల్లాలోని 2,500 ఎకరాలలో క్రిస్ సిటీ ఏర్పాటు కోసం ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోంది. హైదరాబాద్–బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను సాధించడమే కాకుండా ఓర్వకల్లు వద్ద భారీ పారిశ్రామిక నగరాన్ని అభివృద్ధి చేస్తోంది.
- దావోస్ సదస్సులో రాష్ట్ర ప్రభుత్వం అదానీ, అరబిందో, గ్రీన్‌కో గ్రూప్, ఏస్ అర్బన్ డెవలప్‌మెంట్ సంస్థలతో పంప్డ్ హైడ్రో స్టోరేజ్, సోలార్ పవర్, విండ్ పవర్ ప్రాజెక్టులను నెలకొల్పేలా రూ.1,26,000 కోట్ల పెట్టుబడుల కోసం ఒప్పందాలను కుదుర్చుకుంది. యువతకు 38 వేల ఉద్యోగాలు లభిస్తాయి.
- 2018–19లో పరిశ్రమల రంగం జీవీఏ వృద్ధి రేటు (స్థిరమైన ధరల వద్ద) 3.17% ఉంది. 2020–21లో లాక్‌డౌన్‌తో పారిశ్రామికోత్పత్తి ఆగిపోయింది. ఆ ఏడాది కేంద్ర జీవీఏ -3.33% నమోదు కాగా రాష్ట్రంలో వృద్ధి రేటు 0.33%గా నమోదైంది. 2021–22లో పారిశ్రామికోత్పత్తిలో కేంద్రం 8% వృద్ధిని నమోదు చేస్తే రాష్ట్రం రెండంకెల వృద్ధి 11% నమోదు చేయడం గమనార్హం.

అర్హతే గీటురాయి

అగ్రవర్ణ పేదలు, కాపులకు చేదోడు

సాక్షి, అమరావతి: సంతృప్త స్థాయిలో అర్హులందరికీ ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యంగా మూడున్నరేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. నవరత్నాల పథకాలను కుల మతాలకు అతీతంగా వర్తింప చేస్తోంది. అగ్రవర్ణ పేదలు, కాపులకు నగదు, నగదేతర బదిలీ పథకాల ద్వారా చేకూర్చిన ఆర్థిక సాయమే ఇందుకు నిదర్శనం. తొలిసారిగా సీఎం జగన్ ప్రభుత్వం అగ్రవర్ణ పేదలను ఆదుకుంది. నగదు బదిలీ, నగదేతర బదిలీ

1.69 కోట్ల మంది అగ్రవర్ణ పేదలకు లబ్ధి

పథకాల ద్వారా 1,69,41,054 మంది అగ్రవర్ణ పేదలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రూ.41,053 కోట్ల మేర లబ్ధి చేకూర్చింది. నగదు బదిలీతో 1,33,84,876 మందికి రూ.29,120 కోట్లను జమ చేయగా నగదేతర పథకాల ద్వారా 35,56,178 మంది అగ్రవర్ణ పేదలకు రూ.11,933 కోట్ల మేర ప్రయోజనం దక్కింది. నగదు బదిలీతో 57,89,528 మంది కాపులకు రూ.17,304 కోట్లను వారి ఖాతాల్లో జమ చేసింది. నగదేతర పథకాలతో 15,39,807 మంది కాపులకు రూ.10,101 కోట్ల మేర ప్రయోజనం చేకూరింది.



'ప్రాథమిక' సంస్కరణలు

పాఠశాల విద్యలోభారీ మార్పులు

అటు అకడమిక్ మార్పులు..
ఇటు పథకాలతో ప్రోత్సాహం

విద్యార్థుల సామర్థ్యాల పెంపు..
అమ్మ ఒడితోతల్లులకు అండదండ

నాడు - నేడుతో విద్యాసంస్థల
రూపురేఖల్లో సమూల మార్పు

బాల్యవిద్యతో పాఠశాల విద్య
మరింత పటిష్టం

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి జగన్ చేపట్టిన సంస్కరణలతో పాఠశాల విద్యారంగం రూపురేఖలే మారిపోయాయి. సీఎంగా బాధ్యతలు చేపట్టగానే విద్యారంగంపై దృష్టిసారించారు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు ఏపీలో అమలు చేస్తున్న విద్యారంగ కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుంటున్నాయి. ఇప్పటికే మనబడి నాడు - నేడు మాదిరిగా కేంద్ర ప్రభు త్వం పీఎంశ్రీ స్కూళ్ల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. నాడు-నేడు కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం యథాతథంగా అమల్లోకి తేవడం గమనార్హం. ఉత్తరప్రదేశ్, అసోం తదితర రాష్ట్రాలకు చెందిన విద్యాధికారులు ఏపీ స్ఫూర్తితో కార్యక్రమాల అమలుకు సిద్ధమయ్యారు.

జగనన్న అమ్మ ఒడి



ఆర్థిక పరిస్థితులు చదువులకు ఆటంకం కారాదనే ఉద్దేశంతో పిల్లలను బడికి పంపే ప్రతి అర్హురాలైన తల్లికీ ఏటా రూ.15 వేలు చొప్పున అందించేలా జగనన్న అమ్మ ఒడి పథకాన్ని సీఎం జగన్ అమల్లోకి తెచ్చారు. ఈ కార్యక్రమం వల్ల బడుల్లో పిల్లల చేరికలు గణనీయంగా పెరిగేందుకు ఆస్కారమేర్పడింది. గత మూడేళ్లలో పెరిగిన గణాంకాలే ఇందుకు తార్కాణం. అమ్మ ఒడి కింద మూడేళ్లలో 44,48,865 మంది తల్లులకు లబ్ధి చేకూర్చి రూ.9,617.53 కోట్లు అందించారు. పిల్లలు స్కూళ్లకు వచ్చి విద్యాభ్యాసం కొనసాగించేలా 75 శాతం హాజరును తప్పనిసరి చేయడం వల్ల ప్రతి ఒక్కరూ పాఠశాలలకు వస్తున్నారు. కరోనా సమయంలో స్కూళ్ల మూత వల్ల కొన్నాళ్లు మినహాయింపునిచ్చారు.

గోరుముద్దతో రుచికరమైన ఆహారం

గతంలో ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులకు నాసిరకమైన పదార్థాలను మధ్యాహ్న భోజనం కింద అందించేవారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే మధ్యాహ్న భోజనాన్ని రుచికరంగా, పౌష్టిక విలువలతో కూడుకునేలా మార్పులు చేశారు. రోజుకోరకమైన మెనూతో చిక్కీలు, కోడిగుడ్లు అందిస్తూ పిల్లలు సంతృప్తిగా భోజనం చేసేలా చర్యలు తీసుకున్నారు. జగనన్న గోరుముద్ద కింద ప్రభుత్వం రూ.3,239.43 కోట్లు ఖర్చు చేసింది. దీనివల్ల ఏటా 43,26,782 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరింది. కోవిడ్ సమయంలో స్కూళ్లు తెరవకపోయినా పిల్లల ఇళ్లకే ఆయా ముడిసరకులను ప్రభుత్వం పంపిణీ చేసింది. విద్యాకానుక కింద 47,32,065 మంది విద్యార్థులకు మేలు చేకూరేలా రూ.2,368.33 కోట్లతో వారి చదువులకు అవసరమైన వస్తువులను అందించారు. ఇక తొలిసారిగా స్కూళ్లను పరిశుభ్రంగా ఉంచేలా స్కూల్ మెయింటినెన్స్ ఫండ్, టాయిలెట్ మెయింటినెన్స్ ఫండ్‌లను అందుబాటులోకి తెచ్చింది.

ఆంగ్ల మాధ్యమం

ఇప్పటివరకు ప్రైవేట్ స్కూళ్లలో మాత్రమే అందుబాటులో ఉన్న ఆంగ్ల మాధ్యమాన్ని ప్రభుత్వ స్కూళ్లలో కూడా ప్రవేశపెట్టి పేద విద్యార్థులు కూడా ఇంగ్లీషు మీడియం చదువులతో ప్రపంచంతో పోటీ పడేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది.

ప్రభుత్వ స్కూళ్లలో సీబీఎస్ఈ విధానం

రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో సీబీఎస్ఈ విధానాన్ని ప్రవేశ పెట్టారు. 2022-23 విద్యా సంవత్సరం నుంచి 1,000 స్కూళ్లకు సీబీఎస్ఈ అఫిలియేషన్ కల్పించారు. 8వ తరగతి నుంచి విద్యార్థులకు సీబీఎస్ఈ సిలబస్‌లో బోధించేలా టీచర్లకు శిక్షణ ఇచ్చారు. దశలవారీగా ఇతర స్కూళ్లకూ సీబీఎస్ఈ విధానాన్ని అమలు చేయనున్నారు.

కరిక్యులమ్ సంస్కరణలతోఅత్యున్నత ప్రమాణాలు

ప్రభుత్వ స్కూళ్లను బాగు చేయడం, విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందించడమే కాకుండా అకడమిక్ అంశాలపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టింది. అత్యున్నత ప్రమాణాలు నెలకొనేలా పలు దేశాల నిపుణుల సలహాలు తీసుకొని అకడమిక్ సంస్కరణలను చేపట్టింది. విద్యార్థుల్లో 21వ శతాబ్దానికి అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించడం, పునాది అక్షరాస్యతను పెంచడం లాంటి లక్ష్యాలతో వీటిని రూపొందించారు. ఈ కరిక్యులమ్‌ను బోధించే టీచర్లకు నైపుణ్యాలను పెంచే శిక్షణ అందచేశారు.

సర్వాంగ సుందరంగా ప్రభుత్వ స్కూళ్లు

ప్రతిపక్ష నేతగా తన సుదీర్ఘ పాదయాత్రలో రాష్ట్రంలో ప్రభుత్వ స్కూళ్ల దుస్థితిని వైఎస్ జగన్ స్వయంగా గమనించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని ప్రభుత్వ స్కూళ్లను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దాలని సంకల్పించారు. ఇందుకు అనుగుణంగా మనబడి నాడు-నేడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం ద్వారా ఆయా స్కూళ్లలో నీటిసరఫరాతో కూడిన మరుగుదొడ్లు, మంచినీటి సదుపాయం, మరమ్మతులు, రంగులు, విద్యుత్తు, లైట్లు, ఫ్యాన్లు, గ్రీన్ చాక్‌బోర్డులు, కిచెన్ షెడ్లు, ప్రహరీలు, అవసరమైన చోట్ల అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని చేపట్టారు. తొలిదశలో రూ.3,669 కోట్ల వ్యయంతో 15,715 స్కూళ్లను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. మరో రెండు విడతల్లో స్కూళ్లతో పాటు ఫౌండేషన్ స్కూళ్లకు సంబంధించిన అంగన్‌వాడీ కేంద్రాలు, జూనియర్ కాలేజీలు, హాస్టళ్లు, మండల రీసోర్స్ సెంటర్లను నాడు - నేడు కింద అభివృద్ధి చేస్తున్నారు. మొత్తంగా ఈ కార్యక్రమం ద్వారా మూడు విడతల్లో 57 వేల విద్యాసంస్థల్లో రూ.16,450 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. ఇప్పటికే తొలిదశ పాఠశాలల్లో కార్పొరేట్ స్కూళ్లను తలదన్నేలా ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది.

డిజిటల్ తరగతులు... బైజూస్‌తో మరింత ముందుకు



రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ స్కూళ్లలో డిజిటల్ తరగతులకు ఏర్పాట్లు చేస్తున్నారు. వీటితో పాటు విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో ప్రఖ్యాత ఎడ్‌టెక్ సంస్థ బైజూస్ పాఠ్యాంశాలను అందుబాటులోకి తెచ్చారు. 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు ప్రత్యేక యాప్ ద్వారా వాటిని అందిస్తున్నారు. బైజూస్ పాఠ్యాంశాలను సమగ్రంగా అందించేందుకు వీలుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఏటా 8వ తరగతికి వచ్చే 5.18 లక్షల మంది విద్యార్థులకు, వారికి పాఠాలు బోధించే టీచర్లకు ఉచితంగా ట్యాబులను అందిస్తున్నారు. ఇందుకోసం రూ.685.87 కోట్లను ప్రభుత్వం వెచ్చిస్తోంది. ఇది కాకుండా డిజిటల్ తరగతుల కోసం రూ.511.28 కోట్లు ఖర్చు చేస్తోంది.

మేనమామ కానుక...



జగనన్న విద్యా కానుకతో ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం

మూడేళ్లలో 2,368.33 కోట్లు వ్యయం

సాక్షి, అమరావతి: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఆత్మస్థైర్యంతో చదువుల్లో దీటుగా రాణించేలా జగనన్న విద్యాకానుక దోహదం చేస్తోంది. విద్యార్థుల చదువులపై అత్యంత శ్రద్ధ వహిస్తూ ఈ పథకం కింద ఇప్పటివరకు రూ.2,368.33 కోట్లు వెచ్చించింది. స్కూళ్లు తెరిచిన తొలిరోజే ప్రతి విద్యార్థికి ఉచితంగా మూడు జతల యూనిఫాం క్లాత్ (కుట్టుకూలితో సహా), ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, స్కూల్ బ్యాగు, ద్వి భాషా పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్కు బుక్కులు, అదనంగా ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు - తెలుగు డిక్షనరీని ప్రభుత్వం అందజేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభు త్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 1 - 10వ తరగతి చదివే 47,40,421 మంది విద్యార్థులకు మేలు జరిగేలా సీఎం జగన్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. పిల్లల చదువుల కోసం వెచ్చించే వ్యయం బంగారు భవిష్యత్తుకు పెట్టుబడి అనే ఉద్దేశంతో పథకాన్ని అమలు చేస్తున్నారు.

ఆంగ్లేయుల కాలం నాటి అస్తవ్యస్త రికార్డులను సరిచేసి పక్కా భూ రికార్డులు, యాజమాన్య హక్కులతో నిశ్చింత కల్పించేలా ప్రారంభించిన భూముల సమగ్ర రీ సర్వే కార్యక్రమం మంచి ఫలితాలనిచ్చింది. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఇప్పటివరకు లేని విధంగా మొత్తం భూ విస్తీర్ణాన్ని కొలిచే బృహత్తర కార్యక్రమాన్ని తలపెట్టినప్పుడు ఎగతాళి చేసినవారంతా నోరు వెళ్లబెట్టేలా సర్వే కొనసాగుతోంది. దశాబ్దాల నాటి భూ వివాదాలకు శాశ్వతంగా తెరదించేలా 2020 డిసెంబర్ 21న వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం మొదలైంది. ట్యాంపరింగ్‌కు అవకాశం లేని రికార్డులతో భూ యజమానులకు పక్కాగా హక్కులు కల్పించడం.. అక్షాంశాలు, రేఖాంశాల ద్వారా హద్దులను గుర్తించి భూమికి రక్షణ కల్పించడమే లక్ష్యంగా రీ సర్వే అత్యంత ఆధునిక రీతిలో జరుగుతోంది. ఎంతో క్లిష్టమైన 20 దశలను పూర్తి చేసి ఇటీవలే తొలి విడతగా 2 వేల గ్రామాల్లో రీ సర్వేను ప్రభుత్వం పూర్తి చేసింది. సుమారు 8 లక్షల మంది రైతులకు భూహక్కు పత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో సీఎం వైఎస్ జగన్ ప్రారంభించారు.

– సాక్షి, అమరావతి



క్యూ ఆర్ కోడ్..

- సర్వే పూర్తైన గ్రామాల్లోని భూములకు కొత్తగా డిజిటల్ రెవెన్యూ రికార్డులను జియో కో-ఆర్డినేట్స్ (అక్షాంశాలు, రేఖాంశాలతో)తో రూపొందించారు. ప్రతి కమతానికి ఆధార్ తరహాలో విశిష్ట సంఖ్య (ఐడీ నెంబర్), క్యూఆర్ కోడ్ జారీ చేయనున్నారు. పట్టాదార్ పాస్‌బుక్కులో పొందుపరిచే ఈ కోడ్‌ను స్కాన్ చేస్తే భూమికి సంబంధించిన అన్ని వివరాలు లభ్యమవుతాయి. భూ యజమానికి తెలియకుండా రికార్డుల్లో మార్పు చేర్పులు, డబుల్ రిజిస్ట్రేషన్‌కు అవకాశం ఉండదు. రీసర్వే గ్రామాల్లో 4.3 లక్షల పట్టాలను సబ్ డివిజన్లు చేశారు. రెండు లక్షల మ్యుటేషన్లు చేశారు. రైతులకు శ్రమ లేకుండా, డబ్బు ఖర్చు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా వీటిని పూర్తి చేసింది.

మీ భూమి.. మీ హక్కు..

తొలి విడతగా **2,000** గ్రామాల్లో పూర్తైన భూముల సమగ్ర సర్వే

8,00,000 మందికి భూ హక్కు పత్రాలు.. డిజిటల్ రికార్డులు


- దేశ చరిత్రలో తొలిసారిగా భూ యజమానులకు ఉచితంగా హక్కు పత్రాలు
- దశాబ్దాల నాటి భూ వివాదాలు శాశ్వతంగా పరిష్కారం

అత్యంత ఆధునిక టెక్నాలజీ

అత్యంత ఆధునిక టెక్నాలజీతో రైతులు సంతృప్తి చెందేలా భూముల సర్వే జరుగుతోంది. ఇందుకోసం విమానాలు, హెలికాప్టర్లు, డ్రోన్లు, కంటిన్యుస్లీ ఆపరేటింగ్ రిఫరెన్స్ స్టేషన్స్ (సీఓఆర్ఎస్), జీఎన్ఎస్ఎస్ రోవర్లను వినియోగిస్తున్నారు. సర్వే కోసం రూ.1,000 కోట్ల వ్యయం కానుందని అంచనా. హద్దులను నిర్ధారించి ప్రభుత్వ ఖర్చుతో భూరక్ష సర్వే రాళ్లను ఏర్పాటు చేస్తున్నారు.

తొలిసారి గ్రామ కంఠాల సర్వే..

గ్రామాలు, మున్సిపాల్టీల్లోని భూములను కూడా తొలిసారిగా సర్వే చేసి ఇళ్ల యజమానులకు ఓనర్‌షిప్ సర్టిఫికెట్లు జారీ చేయనున్నారు. దేశంలో మొదటిసారిగా భూములకు సంబంధించిన అన్ని సేవలను సింగిల్ డెస్క్ విధానంలో గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోకి తెచ్చారు. సర్వే, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ లాంటి అన్ని సేవల్ని ఇక్కడే పొందే సౌలభ్యం కల్పించారు. తొలిసారిగా గ్రామ కంఠాలను సర్వే చేస్తున్నారు. రీసర్వే అభ్యంతరాలు, వినతులను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా మెజిస్టీరియల్ అధికారాలతో మొబైల్ మెజిస్ట్రేట్ బృందాలు పని చేస్తున్నాయి. రీసర్వే పూర్తై తుది ఆర్‌వోఆర్ జారీ అయిన తర్వాత కూడా రికార్డుల్లో ఏవైనా తప్పులు దొర్లితే రైతులు ఏడాది లోపు రికార్డులను అప్‌డేట్ చేసుకునే అవకాశం కల్పించారు. ఇప్పటివరకు 7,300 గ్రామాల్లో డ్రోన్ల ద్వారా 50 వేల చదరపు కిలోమీటర్లకుపైగా భూమిని సర్వే చేశారు. నిర్దేశించిన ప్రకారం 2023 డిసెంబర్ నాటికి సర్వే పూర్తి చేసేలా అధికార యంత్రాంగం శ్రమిస్తోంది.



సిరులకు ప్రా'ధాన్యం'

సిరి ధాన్యాల సాగును రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ప్రోత్సహిస్తోంది. మిషన్ మిల్లెట్ కింద సిరి ధాన్యాల సాగును విస్తరించడంతో పాటు ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించేందుకు వచ్చే ఏడాది జనవరి నుంచి డిసెంబర్ వరకు ప్రతి నెలా మిల్లెట్ మహోత్సవాల పేరిట ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది. రాష్ట్రంలో ఏటా ఖరీఫ్‌లో లక్షన్నర ఎకరాలు, రబీలో 2.50 లక్షల ఎకరాల్లో సజ్జ, జొన్న (మేజర్ మిల్లెట్స్), రాగి, కొర్ర, వరిగ, ఊద, సామ, ఆరిక (మైనర్ మిల్లెట్స్) వంటి చిరు ధాన్యాలు సాగవుతున్నాయి.

– సాక్షి, అమరావతి



- జొన్నలు, సజ్జలు, రాగులు, కొర్రల సాగుపై దృష్టి
- ఐదేళ్లలో 5.25 లక్షల ఎకరాల్లో సాగు లక్ష్యం
- ఈ ఏడాది లక్షన్నర ఎకరాల్లో కొత్తగా సాగు
- 2023లో మిల్లెట్ మహోత్సవాలు

మిషన్ మిల్లెట్ కింద వచ్చే ఐదేళ్లలో కొత్తగా 5.25 లక్షల ఎకరాల్లో చిరు ధాన్యాలను సాగు చేయడం ద్వారా కనీసం 5.39 లక్షల టన్నుల దిగుబడులను అదనంగా సాధించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. ప్రధానంగా 3.46 లక్షల ఎకరాల్లో రాగులు, 1.54 లక్షల ఎకరాల్లో కొర్రలు సాగు చేయాలనే లక్ష్యంతో జిల్లాల వారీగా అనువైన ప్రాంతాలున్న మండలాలను అధికారులు మ్యాపింగ్ చేశారు. ఈ ఏడాది కొత్తగా 50 వేల ఎకరాలు సాగులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రబీలో ఆరుతడి పంటలుగా బోర్ల కింద సిరి ధాన్యాల సాగును ప్రోత్సహిస్తున్నారు. కొండలు, గిరిజన ప్రాంతాలతో పాటు మెట్ట ప్రాంతాల్లో సాగు విస్తీర్ణం పెంచాలని నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వం సజ్జ, జొన్న, రాగి పంటలకు మద్దతు ధరను ప్రకటించగా మిగిలిన సిరి ధాన్యాలకు మిషన్ మిల్లెట్‌లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తోంది.

అవగాహన పెంపొందించేలా..

అంతర్జాతీయ మిల్లెట్ సంవత్సరంగా-2023ను ప్రకటించిన నేపథ్యంలో వచ్చే ఏడాది జనవరి నుంచి ఏడాది పొడవునా రైతులకు విస్తృత అవగాహన కల్పించేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. జనవరిలో మిల్లెట్స్ క్లస్టర్స్ ఏర్పాటు చేయనున్నారు. ఫిబ్రవరిలో కరపత్రాలు, పోస్టర్స్ పంపిణీ, ప్రదర్శన ద్వారా రైతులకు అవగాహన కల్పించ నున్నారు. మార్చిలో రాష్ట్ర, జిల్లా స్థాయి వర్కుషాపులు నిర్వహణ, ఏప్రిల్‌లో సిరిధాన్యాల సాగు, అభివద్ధిపై బుక్‌లెట్స్ పంపిణీ, మే నెలలో జిల్లా స్థాయిల్లో రోడ్ షోలు, ఫుడ్ ఫెస్టివల్స్ నిర్వహించడం, జూన్‌లో మిల్లెట్స్ సాగు చేసే వారికి గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీసెస్ (జీఏపీ) సర్టిఫికేషన్ కోసం శిక్షణ కార్యక్రమాలు, జూలైలో గుర్తించిన క్లస్టర్స్‌లో డెమోన్‌స్ట్రేషన్స్ ద్వారా రైతులకు క్వాలిటీ సీడ్స్ పంపిణీ, ఆగస్టులో చిరు ధాన్యాలలో పోషక విలువలపై పాఠశాల స్థాయిలో అవగాహనా కార్యక్రమాలు, సెప్టెంబర్‌లో ఐసీడీఎస్, మధ్యాహ్న భోజన పథకం (ఎండీఎం)లో చిరు ధాన్యాల వినియోగానికి శ్రీకారం చుట్టడం, అక్టోబర్‌లో ప్రాసెసింగ్, వాల్యూ యాడెడ్ ప్రొడక్ట్స్ అండ్ మార్కెటింగ్ సపోర్టుపై దృష్టి సారించడం, నవంబర్‌లో బోర్లు, ట్యూబ్ వెల్స్ కింద చిరుధాన్యాల సాగుపై రైతుల్లో అవగాహన కల్పించడం, డిసెంబర్‌లో ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు, ఆదర్శ రైతు క్షేత్రాల సందర్శన వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

మిల్లెట్స్ సాగును ప్రోత్సహించడమే లక్ష్యం

రాష్ట్రంలో నాలుగు లక్షల ఎకరాల్లో చిరుధాన్యాలు సాగవుతుండగా రానున్న ఐదేళ్లలో 5.25 లక్షల ఎకరాల్లో సాగు లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. ఈ ఏడాది నిర్దేశించుకున్న 50 వేల ఎకరాల్లో సాగు లక్ష్యానికి మించి రెట్టింపు సాగు చేయాలన్న సంకల్పంతో ముందుకెళ్తున్నాం. 2023ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడంతో ఏడాది పొడవునా కార్యక్రమాల నిర్వహణకు రూపకల్పన చేశాం.

– చేవూరు హరికిరణ్, స్పెషల్ కమిషనర్, వ్యవసాయ శాఖ

వాయు వేగంతో ఉద్యోగాల భర్తీ



సాక్షి, అమరావతి: నాలుగు నెలల్లో 1,34,524 ఉద్యోగాల భర్తీ సరికొత్త రికార్డు. అవి కూడా శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామ, వార్డు సచివాలయాల్లో ఒకే విడతలో లక్షకుపైగా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయడం ఓ రికార్డు కాగా 35 రోజులకే రాత పరీక్షలు నిర్వహించింది. 2019 జులై 26న నోటిఫికేషన్ జారీ కాగా సెప్టెంబరు 8 నాటికి రాత పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా ముగిశాయి. అక్టోబర్‌లో నియామక పత్రాలను కూడా అందచేశారు. వీటికి ఏకంగా 21.69 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 19,50,630 మంది రాత పరీక్షలకు హాజరు కావడం గమనార్హం. పరీక్షలు పూర్తైన 11 రోజులకే ఫలితాలను కూడా వెల్లడించి మరో రికార్డును ప్రభుత్వం నెలకొల్పింది. 2019 నోటిఫికేషన్‌లో మిగిలిపోయిన పోస్టుల భర్తీకి ప్రభుత్వం 2020లో తిరిగి నోటిఫికేషన్ జారీ చేసింది. రెండు విడతల్లో కలిపి మొత్తం 1,21,527 మంది ఉద్యోగాలు పొందారు.

ప్రొబేషన్ ఖరారు.. కొత్త పే-స్కేళ్లతో జీతాలు

సచివాలయ ఉద్యోగులకు నిబంధనల ప్రకారం ప్రొబేషన్ ఖరారు చేసి వారికి కూడా కొత్త పే- స్కేళ్ల ప్రకారం ప్రభుత్వం వేతనాలను అమలు చేస్తోంది. 2019 తొలి విడతలో ఉద్యోగాలు పొందిన వారికి ప్రొబేషన్ ఖరారు ప్రక్రియ ఇప్పటికే పూర్తి కాగా రెండో విడత వారికి నిర్దిష్ట గడువు ప్రకారం వర్తించేలా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది.



ఆరోగ్య భాగ్యం...

పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్యానికి భరోసా

ఆరోగ్యశ్రీ, 108, 104 సేవలకు జవసత్వాలు

ఆరోగ్యశ్రీతో 3,255 చికిత్సలకు ఉచిత వైద్యం

టీడీపీ హయాంలో అరకొరగా 1,059 చికిత్సలు మాత్రమే

సాక్షి, అమరావతి: పేద, మధ్య తరగతి కుటుంబాలకు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా సీఎం జగన్ ఆరోగ్య భరోసా కల్పిస్తున్నారు. దురదృష్టవశాత్తు ఏదైన జబ్బు బారిన పడిన సందర్భాల్లో ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించి ఆదుకుంటున్నారు. ఆరోగ్యశ్రీ పథకంలోకి 3,255 వైద్య చికిత్సలు (ప్రక్రియలు) అందుబాటులోకి తెచ్చారు. టీడీపీ హయాంలో అస్తవ్యస్థమైన ఆరోగ్య రంగానికి జవసత్వాలు కల్పించారు.

పది రకాల కోవిడ్ చికిత్సలు..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే వరకు 2014–19 మధ్య ఆరోగ్యశ్రీ పథకంలో కేవలం 1,059 చికిత్సలు మాత్రమే ఉండగా వైద్యం అరకొరగా అందేది. ప్రజారోగ్యానికి పెద్ద పీట వేసిన సీఎం జగన్ ఆరోగ్యశ్రీకి ఊపిరిలూదేలా విప్లవాత్మక చర్యలు చేపట్టారు. వైద్యం ఖర్చు రూ.వెయ్యి దాటే ప్రతి చికిత్సకు ఆరోగ్యశ్రీ పథకాన్ని వర్తింపజేసేలా అడుగులు ముందుకు వేస్తామని 2019 ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఈ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే వడివడిగా అడుగులు వేశారు. 2020 జనవరిలో చికిత్సలను 2,059కి పెంచారు. అదే సంవత్సరం జూలైలో 2,200 చికిత్సలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. తద్వారా అదనంగా చేర్చిన చికిత్సల్లో 54 క్యాన్సర్ చికిత్సల ప్రక్రియలు అందుబాటులోకి వచ్చాయి. 2020 నవంబర్‌లో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ లాంటి పలు పెద్ద చికిత్సలతో సహా 2,436కి పెంచారు. 2020, 2021 సంవత్సరాల్లో ప్రపంచాన్ని కోవిడ్ మహమ్మారి అతలాకుతలం చేసింది. ఈ వైరస్‌ను సమర్థంగా ఎదుర్కొన్న రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే తొలిసారిగా కరోనాకు సంబంధించి 10 రకాల చికిత్సలను ఆరోగ్యశ్రీలోకి 2021 మే, జూన్ నెలల్లో చేర్చింది. తాజాగా మరో 809 చికిత్సలను చేర్చడంతో మొత్తం చికిత్సల ప్రక్రియ 3,255కు పెరిగింది. ఇలా 2019 నుంచి ఇప్పటి వరకు 2,196 చికిత్సలను పథకంలో చేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుంది.

మూడు రెట్లు అధికంగా ఖర్చు..

టీడీపీ హయాంతో పోలిస్తే సీఎం జగన్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ, 104, 108 వైద్య సేవల కోసం మూడు రెట్లు అదనంగా ఖర్చు చేస్తోంది. 2018–19లో టీడీపీ సర్కారు ఆరోగ్యశ్రీ, 104, 108 సేవల కోసం రూ.1,299.01 కోట్లు ఖర్చు చేసింది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం 2021–22లో ఆరోగ్యశ్రీ కోసం రూ.2,894.87 కోట్లు వ్యయం చేసింది. మరోవైపు ఇదే ఏడాది ఆరోగ్య ఆసరా కోసం సుమారు రూ.300 కోట్లు, 104 సేవల కోసం రూ.114.05 కోట్లు, 108 సేవల కోసం రూ.172.78 కోట్లు వెచ్చించింది. ఇలా మొత్తంగా ఆ ఏడాది రూ.3481.7 కోట్లు ప్రజల ఆరోగ్యం కోసం ఖర్చు చేసింది.

108 సేవలు బలోపేతం..

108 అంబులెన్స్ సేవలకు సీఎం వైఎస్ జగన్ ప్రాణం పోశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 440 అంబులెన్స్‌లు ఉండగా వాటిలో సక్రమంగా పనిచేసేవి కొన్ని మాత్రమే. ఇప్పుడు వీటి సేవలను బలోపేతం చేయడంలో భాగంగా 768 అంబులెన్స్‌లతో విస్తరించారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలతో గతంలో పోలిస్తే ప్రతిస్పందన సమయం గణనీయంగా తగ్గింది. గ్రామీణ ప్రాంతాల్లో 18–19 నిమిషాల్లో, పట్టణ ప్రాంతాల్లో 15–18 నిమిషాల్లో ఘటనా స్థలికి అంబులెన్స్‌లు చేరుకుంటున్నాయి. 2020 జూలై నుంచి ఇప్పటివరకు వరకూ 10 లక్షలకు పైగా ఎమర్జెన్సీ సేవలను అంబులెన్స్‌లు అందించాయి. సేవలు పొందిన వారిలో 19 శాతం మేర గర్భిణులే ఉన్నారు.

ఆరోగ్యశ్రీ పథకంలో సీఎం జగన్ ప్రభుత్వం సంస్కరణలు

అంశం	నాడు(2014–19)	నేడు (2019–2022)
లబ్ధిదారులు	కేవలం బీపీఎల్ కుటుంబాలకు మాత్రమే	రూ.5 లక్షల్లోపు వార్షిక ఆదాయం ఉన్న కుటుంబాలకు వర్తింపు. ప్రస్తుతం 1,41,34,208 కుటుంబాలు పథకం పరిధిలో ఉన్నాయి.
చికిత్సలు	1059 (ఇందులో 942 చికిత్సలు 2014కు ముందే ఉన్నాయి.)	3,255
నెట్‌వర్క్ ఆస్పత్రులు	919	2,228 (ఏపీలో 2026, ఇతర రాష్ట్రాల్లో 202)
సగటున రోజుకు చికిత్స పొందే వారు	1,570	3,300
ప్రీ ఆథరైజేషన్‌కు పట్టే సగటు సమయం	మూడు రోజుల వరకు	24 గంటల లోపే
క్లెయిమ్ ప్రాసెసింగ్ సగటు సమయం	60 రోజులకు పైనే	21 రోజుల లోపు
వ్యయం	రూ.5177.38 కోట్లు	రూ.7,097.45 కోట్లు
పెద్ద చికిత్సలు	ఒక చెవికి కాక్లియర్ ఇంప్లాంటేషన్, గుండె మార్పిడి	2 చెవులకు కాక్లియర్ ఇంప్లాంటేషన్, బోన్‌మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్, కాంప్రహెన్సివ్ క్యాన్సర్ కేర్ (వైద్యానికి అయ్యే ఖర్చుకు పరిమితులు లేకుండా చికిత్స)
ఇతర రాష్ట్రాల్లో నెట్‌వర్క్ ఆస్పత్రులు	పీడియాట్రిక్స్, కార్డియాక్, క్యాన్సర్ స్పెషాలిటీలను కలిగిన 72 ఆస్పత్రులు	17 సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు కలిగిన 202 ఆస్పత్రులు
ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్	లేదు	ఉంది
ఆరోగ్య ఆసరా	లేదు	చికిత్స అనంతరం విశ్రాంత సమయానికి కనిష్టంగా రోజుకు రూ.225, గరిష్టంగా నెలకు రూ.ఐదు వేలు సాయం (రూ.815.30 కోట్ల ఆర్థిక సాయం అందజేత)



ఫలించిన 'పరివర్తన'

- 7,120 ఎకరాల్లో 3.52 కోట్ల గంజాయి మొక్కలు ధ్వంసం

సాక్షి, అమరావతి: ఐదు దశాబ్దాలుగా ఆంధ్రా–ఒడిశా సరిహద్దు (ఏవోబీ)లో వేళ్లూనుకున్న గంజాయి దందాను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూకటివేళ్లతో పెకలించివేశారు. యువత భవిత పట్ల నిబద్ధతతో గట్టి చర్యలు తీసుకున్నారు. గంజాయి, ఎర్రచందనం, అక్రమ మద్యం, ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేకంగా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో(సెబ్)ను ఏర్పాటు చేశారు. సెబ్ ద్వారా 'ఆపరేషన్ పరివర్తన్'తో గంజాయి సాగును నిర్మూలించారు.

టెక్నాలజీతో..

ఆపరేషన్ పరివర్తన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట వ్యూహాన్ని అమలు చేసింది. మన రాష్ట్రంలో ఏవోబీ పరిధిలోని 11 మండలాలతోపాటు ఒడిశాలోని 23 జిల్లాల్లో గంజాయి సాగు నిర్మూలనను పెద్ద ఎత్తున చేపట్టింది. 2021 అక్టోబర్ 30న ప్రారంభించిన ఆపరేషన్ పరివర్తన్ 2022 జనవరి 11 వరకు యజ్ఞంలా సాగింది. గంజాయి సాగు ప్రాంతాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మ్యాపింగ్ చేసింది. ఉపగ్రహ ఛాయా చిత్రాలను విశ్లేషించింది. డ్రోన్ కెమెరాలతో సర్వే చేసింది. గంజాయి తోటలను ధ్వంసం చేయడానికి 406 బృందాలను వినియోగించింది. 120 చెక్ పోస్టులను ఏర్పాటు చేయడంతోపాటు గంజాయి సాగు వల్ల తలెత్తే అనర్థాలపై గిరిజనులను చైతన్యం చేసేందుకు 1,963 అవగాహన సదస్సులు, 93 ర్యాలీలను నిర్వహించింది.

కోట్ల గంజాయి మొక్కలు ధ్వంసం

ఆపరేషన్ పరివర్తన్ ద్వారా ఏవోబీలో 7,120 ఎకరాల విస్తీర్ణంలో గంజాయి సాగును సెబ్ ధ్వంసం చేసింది. 3,52,88,750 గంజాయి మొక్కలను నిర్మూలించింది. ప్రభుత్వం నిర్వహించిన అవగాహన సదస్సులతో గిరిజనులు 395.30 ఎకరాల్లో గంజాయి సాగును ధ్వంసం చేశారు. 577 కేసులు నమోదు చేసి 1,500 మందిని అరెస్ట్ చేశారు.

ప్రత్యామ్నాయ పంటల సాగు

గంజాయి సాగును విడనాడిన గిరిజనులకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించింది. మూడేళ్లలో దశలవారీగా 46,650 ఎకరాల్లో వాణిజ్య పంటల సాగు చేపట్టేందుకు రూ.144 కోట్లతో కార్యాచరణ చేపట్టింది. వేరుసెనగ, రాగి, రాజ్మా, డ్రాగన్ ఫ్రూట్, లిచ్చి, పైనాపిల్, అవకాడో, స్ట్రాబెర్రీ, అల్లం, మిరియాలు, బుష్ పెప్పర్, క్యాబేజీ, కాలీఫ్లవర్, బంగాళ దుంపలు, టొమాటో, బీర, కాకర, ఆనపకాయ పంటల సాగును గిరిజనులు చేపట్టారు. 90 శాతం సబ్సిడీపై విత్తనాలను అందిస్తూ ఈ క్రాపింగ్‌తో గిరిజనులకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోంది.

మహిళలకు వ్యాపార పాఠాలు

బాధ్యతలను అధిగమిస్తూ.. సమాజంలో ఉన్నతిని సాధిస్తూ వేలాది మందికి ఉపాధినిచ్చే స్థితికి చేరుకోవడం నేటి మహిళ సాధికారతను తెలియజేస్తుంది. అయితే, మహిళలు వ్యాపార రంగంలో రాణించడం అంత సామాన్య విషయమేమీ కాదు. ప్రపంచ వ్యాప్తంగా వ్యాపార రంగాన్ని పరిశీలిస్తే 1990లలో మహిళా వ్యాపారుల సంఖ్య 6 శాతం ఉంటే 2019లో 42 శాతానికి మించిందని ఎఐఇఎస్ ఒక రిపోర్ట్ ఇచ్చింది. ఈ సందర్భంగా వరల్డ్ టాప్ బిజినెస్ లీడర్స్‌గా పేరొందిన మహిళల అత్యంత విలువైన వ్యాపార పాఠాలను ఉమెన్ ప్రెసిడెంట్స్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూపిఓ) మన ముందుంచింది.


మోనికా హెర్నాండెజ్, మాస్ గ్లోబల్ కన్సల్టింగ్ హెడ్

మహిళల యాజమాన్యంలో ఉన్న సంస్థలు లాభదాయకంగా ఉంటున్నాయని, వ్యాపార ప్రపంచంలో ఇప్పటికే తమదైన ముద్ర వేసుకున్నాయి. మహిళలు వ్యాపారం చేసే విధానం, తమ బృందాలతో ఎలా వ్యవహరిస్తారు, తమ లక్ష్యాలను ఎలా కొనసాగిస్తారో తెలియజేసింది.

■ సంరక్షణ పాఠం నేర్చుకోవాల్సిందే!

బలహీనతలను దాచడానికి గతంలో చాలా ఒత్తిడి ఉండేది. పని ప్రదేశం నుంచి ఇంటికి వెళ్లడానికి ఉదయం 9 నుంచి సాయంత్రం 5 అనే టైమ్ తెరను కోవిడ్ మహమ్మారి తీసేసింది. బజ్‌బాల్జ్ ఫౌండర్, సీఇవో మెర్రిలీ కిక్ మాట్లాడుతూ 'మన జీవితాల్లో సంరక్షణ అనేది చాలా ముఖ్యమైన పాఠం. సంరక్షణ ఇచ్చే వ్యక్తులు మన జీవితాల నుంచి ఏదో ఒక రోజు చాలా సాధారణంగా వెళ్లిపోవచ్చు. ఆ తర్వాత మన జీవితం?! ఎప్పుడైతే తమ పనిని, తమ బాధ్యతను తామే చూసుకోవడం ఇష్టపడతారో అప్పుడు వారికి వారే సాధారణంగా ఉంటారు' అని తెలియజేస్తారు. తమ బలహీనతలను సైతం బహిర్గతం చేసేటంత ధైర్యం ఉన్నవారు నాయకులు. నిజాయితీగా, ముక్కుసూటిగా వ్యవహించేవారు తమ టీమ్ గౌరవాన్ని పొందుతారు. తమ ఆలోచనల్లో అర్థవంతమైన మార్పు వచ్చి, సురక్షితమైన స్థలాన్ని వారే సృష్టిస్తారు. దీనివల్ల కొత్త ఆవిష్కరణ, ఉత్పాదకత, పురోగతి, వ్యాపార విజయం కలుగుతాయి' అన్నారు.


మెర్రిలీ కిక్, ఫౌండర్, సీఇవో బజ్‌బాల్జ్

■ వైవిధ్యం తప్పనిసరి

టెక్నాలజీ అభివృద్ధి చెందిన ఈ రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా మహిళా సంస్థలు, బిజినెస్ లీడర్లను ఒకే వేదికమీదకు చేర్చుతున్నాయి. మహిళల వ్యాపార వృద్ధి నిర్ధారించడానికి సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, డిజిటల్ సేవలను అందించే మాస్ గ్లోబల్ కన్సల్టింగ్ హెడ్ మోనికా హెర్నాండెజ్ మాట్లాడుతూ– 'సక్సెస్ సాధించిన ఫౌండర్లు సామాజిక బాధ్యతను కలిగి ఉంటారు. వారిలోని అద్భుతమైన ప్రతిభకు మూలమేంటో నాకు తెలుసు. కొంతవరకు సాంకేతిక ప్రతిభను కనుక్కోవడంలో కష్టపడుతూ కంపెనీలకు ప్రాతినిధ్యం వహిస్తుంటారు. టెక్నాలజీలో ఎప్పటికప్పుడు వైవిధ్యం తీసుకురావడం అనేది వ్యాపార పరంగా తప్పనిసరి కూడా' అన్నారు.

■ ప్రామాణికమైన ప్రయోజనం

'కాలానికి తగినట్టు ప్రతిదీ మారుతుందనే మాట మీ అమ్మమ్మ చెప్పిందే కావచ్చు. కానీ, అది నిజం. ఒక ప్రయోజనంతో నడిచే కంపెనీలు లాభాలను పెంచుకోవడంపై మాత్రమే దృష్టి సారించే కంపెనీలను అధిగమించాయి. నాయకత్వం వహించడం నుండి నేను నేర్చుకున్న పాఠం ఏమిటంటే, కస్టమర్లు వారు శ్రద్ధ వహించే సమస్యలపై స్టాండ్ తీసుకునే నాయకులను కోరుకుంటారు. ఒక డేటా ప్రకారం 74 శాతం మంది వినియోగదారులు వస్తువు ఎంపికచేసే సమయంలో ధర–నాణ్యతలో సారూప్యం చూపుతారు. దానికి తగినట్టుగానే ఉత్పత్తిని ఎంచుకుంటారు' అని టెనరల్ సెల్లార్స్‌కు చెందిన జిల్ ఓసుర్ చెబుతారు. మహిళా యాజమాన్యంలోని అక్కడి వైన్ కంపెనీ వ్యాపార నమూనా పూర్తిగా ప్రామాణికమైన ప్రయోజనాన్ని అందించే లాభాపేక్ష కంపెనీలకు అనుకూలంగా మారిందనేది జిల్ మాట.


టెనరల్ సెల్లార్స్, జిల్ ఓసుర్

■ టీమ్ మానసిక భద్రత

గతంలో మహిళా లీడర్లకు తక్కువ అవకాశాలు ఉండేవి. కొత్త వ్యూహాలు, వ్యాపార విజయాన్ని తీసుకురావడానికి సహకారం, మద్దతు, భాగస్వామ్యం వంటివి దశాబ్దాలుగా మార్పు చెందుతూ వచ్చాయి. పనిలో సమానత్వంపై దృష్టి సారించిన సామాజిక ప్రభావ సంస్థ అయిన ఫ్లెక్సిబిలిటీకి చెందిన నాన్సీ గీసెన్ మాట్లాడుతూ 'టీమ్‌లోని సభ్యులందరికీ తమదే అనిపించేలా పనిలో మానసిక భద్రతను సృష్టించడం వల్ల ప్రయోజన స్థాయిలు పెరుగుతాయి. విభిన్న నాయకత్వం మెరుగైన నిర్ణయాలు తీసుకుంటుందని, పోటీదారులను అధిగమిస్తుందని పరిశోధనలూ నిరూపిస్తున్నాయి. ఈ విధానం వల్ల వాటాదారులకూ మరింత విలువ లభిస్తుంది' అని చెబుతారు.


నాన్సీ గీసెన్, సీఈఓ, ఫెక్సిబిలిటీ

■ వనరుల ఉపయోగంలో జాగ్రత్తలు

సమస్యను చూస్తున్నప్పుడు విభిన్న దృక్కోణాలను పరిశీలించడం ఎప్పుడూ ఉత్తమమైనదే. ఉదాహరణకు 'వీడియో గేమ్‌ల తయారీలో ఒక థీమ్‌ని సృష్టించడం కష్టమని మీరు అనుకోవచ్చు. కానీ, వీడియో గేమ్‌లలో మన జీవన విధానాలను జోడిస్తే, వాస్తవ ప్రపంచ నైపుణ్యాలను నేర్పడం ద్వారా అవి మంచి ప్రభావాన్ని చూపుతాయి. మేం మా నిర్ణయాల కన్నా వైఫల్యాల ద్వారా నేర్చుకుంటాం. వనరులను జాగ్రత్తగా ఉపయోగించుకోవడం, బృందంలో ఎలా కలిసి పనిచేయడం.. వంటివి చాలా ముఖ్యమైనవి. అప్పుడే సరైన ఉత్పత్తిని ఇవ్వగలం' అంటారు మ్యాగ్జిమమ్ గేమ్స్‌కు చెందిన క్రిస్టినా సిలీ.


క్రిస్టినా సిలీ, మ్యాగ్జిమమ్ గేమ్స్

■ నచ్చిన వ్యక్తులతో కలిసి పనులు

ప్రపంచం మునుపెన్నడూ లేనంత చిన్నదిగా మారిపోయింది. సక్సెస్ సాధించినవారు తమ వ్యాపారాలను విస్తృతం చేసేటప్పుడు దీనిని పరిగణనలోకి తీసుకుంటారు. దక్షిణాఫ్రికాకు చెందిన ఫుల్ సర్వీస్ మార్కెటింగ్, కమ్యూనికేషన్ కంపెనీ యజమాని తారా టర్కింగ్‌టన్ మాట్లాడుతూ 'మేం కంపెనీ పనుల్లో ప్రతిదానికి కేంద్రంగా ప్రజలను ఉంచుతాం. మేం ఇష్టపడే పనిని నచ్చిన వ్యక్తులతో కలిసి చేయడాన్ని ఎంచుకుంటాం' అని తెలిపింది.

నేడు మహిళలు యజమానులుగా ఉన్నవి 42 శాతం వ్యాపారాలు. అయితే, ఆ వ్యాపారాలలోని ఆదాయం 4.2 శాతంగా మాత్రమే ఉంది. మిలియన్ డాలర్లకు పైగా ఆదాయాన్ని పొందే కంపెనీలలో 20 శాతం మాత్రమే మహిళల యాజమాన్యంలో ఉన్నాయి. మహిళల యాజమాన్యంలోని వ్యాపారాలు మిలియన్ డాలర్ల మార్క్‌కు చేరుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికీ అడ్డంకులు ఉన్నాయి. ఈ మహిళా పారిశ్రామికవేత్తల పాఠాలు, విజయాలు మహిళలకు నాయకత్వం వహించడానికి, అభివృద్ధి చెందడానికి మరిన్ని అవకాశాలకోసం మార్గాన్ని సులభం చేస్తాయి. ●


తారా టర్కింగ్‌టన్, ఫుల్ సర్వీస్ మార్కెటింగ్ – కమ్యూనికేషన్స్

మరో పోరాటం

తల్లుల ఫుట్‌బాల్

కతార్ వైపు అందరూ కళ్లప్పగించి చూస్తున్నప్పుడు అక్కడికి 3000 కిలోమీటర్ల దూరంలోని జార్ఖండ్‌లో కూడా అంతే ఉత్కంఠ భరితమైన మేచ్‌లు జరిగాయి. ఆదివారమే అక్కడా ఫైనల్స్ జరిగాయి. ఎవరు గెలిచారో తర్వాతి సంగతి. కాని పిల్లల తల్లులైన గిరిజన స్త్రీలు క్రీడాదుస్తులు ధరించి బాల్ కోసం పరిగెత్తడం సామాన్యం కాదు. ఆదివాసీ స్త్రీల మీద సాగే బాల్య వివాహాలు, గృహ హింస, మంత్రగత్తె అనే అపవాదు, నిర్బంధ నిరక్షరాస్యత వంటి దురన్యాయాలపై చైతన్యం తేవడానికి ఈ తల్లుల ఫుట్‌బాల్ కప్‌ను నిర్వహిస్తున్నారు. 'మాత్ర శక్తి ఫుట్‌బాల్ టోర్నమెంట్' వినూత్నతపై కథనం.

కతార్‌లో జరిగిన ఫుట్‌బాల్ మేచ్‌లలో రోమాంచిత సన్నివేశాలు చూశారు ప్రేక్షకులు. కాని మొన్న రాంచీలో జరిగిన 'మాత్ర శక్తి ఫుట్‌బాల్ టోర్నమెంట్'లోని సన్నివేశాలు అంతకు తక్కువేమి కావు.

సన్నివేశం 1: అనితా భేంగరాకు 24 ఏళ్లు. టీమ్‌లో జోరుగా ఫుట్‌బాల్ ఆడుతూ హటాత్తుగా ఆగిపోయింది. మేచ్ నుంచి బయటికొచ్చేసింది. కారణం? తన చంటి పిల్లాడి ఏడుపు వినిపించడమే. పాలకు వాడు ఏడుస్తుంటే వాడి దగ్గరకు పరిగెత్తింది. ఆమె లేకుండానే ఆట కొనసాగింది. బిడ్డకు పాలు ఇస్తూ తన టీమ్‌ను ఉత్సాహపరుస్తూ కూచుంది అనిత.

సన్నివేశం 2: 'సెట్టె హజుమ్' (ముందు కొచ్చి కొట్టు), 'రుడుమ్ సెట్టె' (పక్కకు తిరిగి కొట్టు) అని ముండారి భాషలో అరుస్తున్నాడు సుక్కు ముండా. అతను తోడుగా వచ్చిన టీమ్ గ్రౌండ్‌లో ఆడుతూ ఉంది. వారిలో అతని భార్య సునీతా ముండా ఉంది. అసలే అది ఫైనల్ మేచ్. భర్త ఉత్సాహానికి భార్య రెచ్చి పోయింది. గోల్ కొట్టింది. సునీత టీమే ఫైనల్స్‌లో విజేతగా నిలిచింది. సుక్కు ముండా ఉత్సాహానికి అంతే లేదు.

జార్ఖండ్‌లోని రాంచీ, ఖుంతి జిల్లాలోని 23 గ్రామాల నుంచి 32 మహిళా టీములు 'మాత్ర శక్తి ఫుట్‌బాల్ టోర్నమెంట్ 2022'లో పాల్గొన్నాయి. 360 మంది తల్లులు ఈ టీముల్లో ఉన్నారు. కొందరు ఒక బిడ్డకు తల్లయితే మరొకరు ఇద్దరు పిల్లల తల్లి. వీరి వయసు 21 నుంచి 57 వరకూ ఉంది. ఈ టోర్నమెంట్‌ను 2018లో మొదలెట్టారు. జార్ఖండ్‌లో ఆదివాసీల కోసం పని చేస్తున్న 'ప్రతిగ్య' అనే సంస్థ వీటిని నిర్వహిస్తోంది.


కప్పుతో గెలిచిన టీమ్

ఎందుకు ఈ టోర్నమెంట్?

- జార్ఖండ్ ఆదివాసీల్లో స్త్రీయే ప్రధాన పోషకురాలు. కుటుంబాన్ని ఆమె నడపాలి. అందువల్ల ఆమెపై కట్టడి జాస్తి.
- సంస్కృతి రీత్యా ఆమె ఒకే రకమైన దుస్తులు ధరించాలి. ఆటలు ఆడరాదు. ఆడేందుకు వేరే రకం దుస్తులు ధరించరాదు.
- చదువు వీరికి దూరం. బాల్య వివాహాలు, లైంగిక దాష్టీకాలు, మంత్రగత్తెలని చంపడం... ఇవి సర్వసాధారణం.
- ఆరోగ్య స్పృహ, వ్యక్తిగత శుభ్రత లోపం.

వీటిపై పోరాడడానికి, చైతన్యం తేవడానికి, స్త్రీలలో ఐకమత్యం సాధించడానికి, తల్లులను ఇంటి నుంచి కదిలేలా చేస్తే వారి ద్వారా పిల్లలకు చదువు, ఆటలు అందుతాయనే ఉద్దేశం. వీటన్నింటి కోసం ప్రతిగ్య సంస్థ ఈ టోర్నమెంట్‌ను మొదలుపెట్టింది. నాగపూర్‌లో స్లమ్ ఫుట్‌బాల్ పుట్టినట్టు ఇది ఆదివాసీ స్త్రీల ఫుట్‌బాల్.

ఎన్నో సమస్యలు

అయితే 2018లో టోర్నమెంట్ కోసం ప్రతిగ్య వాలంటీర్లు పల్లెలు తిరుగుతుంటే స్త్రీల నుంచే వ్యతిరేకత ఎదురైంది. 'మేమెందుకు ఆడాలి' అన్నారు. భర్తలైతే కాళ్లు విరగ్గొడతాం అన్నారు. చివరకు రాంచీ జిల్లాలోని మైనీ కచ్చప్ అనే తల్లి (40) మొట్టమొదటి ప్లేయర్‌గా ఆడటానికి అంగీకరించింది. ఆమె నుంచి టీమ్ తయారైంది. 2018లో అతి కష్టమ్మీద 6 టీములు పాల్గొన్నాయి. 2019లో 24 టీములు వచ్చాయి. 2022 నాటికి టీముల సంఖ్య 32కు పెరిగింది. వీళ్లెవరికీ సరైన జెర్సీలు లేవు. షూస్ లేవు. కోచ్‌లు లేరు. ప్రచారం లేదు. స్పాన్సర్లు లేరు. ప్రైజ్ మనీని ఏర్పాటు చేయడం కూడా కష్టమే. అయినా సరే ఎంతో ఉత్సాహంగా టోర్నమెంట్‌లో పాల్గొన్నారు.

కూతురూ తల్లి, అత్తా కోడలు

ఈ టోర్నమెంట్‌లో ఒక పల్లెలో కూతురూ తల్లి (కూతురు కూడా తల్లే) టీమ్‌లో చేరారు. అయితే వాళ్లిద్దరూ ఆడటం ఊళ్లో మగవారికి ఇష్టం లేదు. వాళ్లను ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్లే గ్రౌండ్‌కు చేర్చడానికి ఎవరూ సహకరించలేదు. దాంతో వాళ్లు నడుస్తూ వచ్చి ఆట ఆడారు. మరో ఊళ్లో అత్తా కోడలు కలిసి టీమ్‌లో చేరారు. 'ఈ ఆట ఆడక ముందు అత్త నాతో అంటీ ముట్టనట్టు ఉండేది. ఇప్పుడు మేమిద్దరం మంచి స్నేహితులయ్యాము. ఎన్నో మాటలు మాట్లాడుకుంటున్నాము. ఒకరికొకరం తోడయ్యాము' అంది కోడలు. మొదట చర్రుపర్రుమన్న భర్తలు గ్రౌండ్‌లో తమ భార్యలు ఆడుతుంటే మురిసి ప్రోత్సహించడం మొదలెట్టారు.

స్త్రీలందరూ ఈ గేమ్ వంకతో కలిసి మాట్లాడుకుంటున్నారు. తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. వాటి సాధన కోసం ఏం చేయాలో తెలుసుకుంటున్నారు. వాళ్లు తన్నాలనుకుంటున్న బంతి ఆ సమస్యే. ఇలాంటి టోర్నమెంట్‌లు ఎన్నోచోట్ల మరెన్నో జరిగితే బాగుండు.

ముగ్గు - ముచ్చట


15 చుక్కలు ; 8 వచ్చేవరకు మధ్యచుక్క


ఎం.కృష్ణవేణి, జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా


15 చుక్కలు ; 8 వచ్చేవరకు మధ్యచుక్క


గాదిరెడ్డి సుభాషిణి, గుడివాడ

ముగ్గులు పంపవలసిన చిరునామా: ముగ్గు-ముచ్చట, సాక్షి ఫ్యామిలీ, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-34. ఈ మెయిల్: muggulu.sakshi@gmail.com

---

యూత్ పల్స్

మ్యాడ్‌స్కిల్స్‌కు మహర్దశ

మీరు కబడ్డీలో మేటి కావచ్చు. సంగీతంలో ఘనాపాఠీ కావచ్చు. సాహసాలు చేయడంలో 'వారెవా' అనిపించవచ్చు... అయితే ఇవి మీ అభిరుచి, ఆసక్తికి మాత్రమే పరిమితం కావడం లేదు. మీరు మంచి ఉద్యోగంలో ఎంపిక కావడంలో కీలక పాత్ర పోషించే శక్తులు అవుతున్నాయి. కాలంతో పాటు ఉద్యోగ ఎంపిక ప్రమాణాలలో కూడా మార్పు వస్తోంది. ఉద్యోగం రావడానికి ఉపకరించే హార్డ్‌స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ విభాగాలకు ఇప్పుడు మూడో విభాగం కూడా తోడైంది. అదే... మ్యాడ్ స్కిల్స్. ఇంతకీ మ్యాడ్‌స్కిల్స్ అంటే?

ఉద్యోగప్రయత్నాలు చేసేవారి రెజ్యూమ్ లేదా సీవీలలో హార్డ్‌స్కిల్స్, సాఫ్ట్‌స్కిల్స్ అని రెండు విభాగాలు ఉంటాయి. మొదటిది జ్ఞానాన్ని సర్టిఫికెట్లతో తూచే విషయం. రెండోది మార్కులు, ర్యాంకులతో పాటు నైపుణ్యబలాన్ని అంచనావేయడం.

ఇప్పుడు ఈ రెండు విభాగాలతో పాటు 'మ్యాడ్ స్కిల్స్' అనే మూడో విభాగం కూడా తోడైంది. మ్యాడ్ స్కిల్స్ అనగానే వ్యంగ్యం, వ్యతిరేకత ధ్వనించవచ్చుగానీ...ఇక్కడ మ్యాడ్ స్కిల్స్ అంటే 'పనికి రాని వృథా స్కిల్స్' అని అర్థం కాదు. ఉద్యోగుల ఎంపికకు సంబంధించి కంపెనీల నిర్ణయాలలో 'మ్యాడ్ స్కిల్స్' కీలకమైన పాత్ర పోషిస్తున్నాయి.

సాఫ్ట్ స్కిల్స్ కంటే 'మ్యాడ్ స్కిల్స్'ను అరుదైన, అవసరమైన స్కిల్స్‌గా భావిస్తున్నాయి కంపెనీలు.

ఒక మేనేజర్ పోస్ట్ ఎంపికలో అభ్యర్థి అభిరుచులపై కంపెనీలు ప్రత్యేక దృష్టి పెట్టడం అనేది గతంలో అంతగా లేకపోవచ్చు. ఇప్పుడు మాత్రం అది ఒక అనివార్యమైన విషయం అయింది.

రిక్రూట్‌మెంట్ స్పెషలిస్ట్‌లు రెజ్యూమ్‌లోని 'హాబీస్ అండ్ ట్రావెల్స్' స్పేస్‌పై ఆసక్తి కనబరుస్తున్నారు. 'మ్యాడ్ స్కిల్స్'ను కంపెనీలు తమ ప్రత్యేక ఆస్తిగా భావించుకోవడానికి కారణం అవి క్రియేటివ్ స్కిల్స్ రూపంలో తమ కంపెనీకి తోడ్పడతాయనే నమ్మకం.

ఉదాహరణకు కీర్తి అనే అమ్మాయి ఒక కంపెనీలో ఏదో ఉద్యోగానికి అప్లై చేసింది అనుకుందాం. కీర్తికి 'ట్రెక్కింగ్' హాబీ ఉంది. అయితే ఉద్యోగ ఎంపికలో అది ఆమె వ్యక్తిగత అభిరుచికి సంబంధించిన గుర్తింపుకే పరిమితం కావడం లేదు. ఈ అభిరుచి ద్వారా కంపెనీలు తన వ్యక్తిత్వాన్ని అంచనావేయడానికి ఉపయోగపడుతుంది.

'కొత్త ప్రదేశాలలో సర్దుకుపోగలదు' 'సవాళ్లను స్వీకరించగలదు' 'అందరితో కలిసిపోయే స్వభావం ఉంది'...ఇలా కీర్తి గురించి కొన్ని అంచనాలకు రావడానికి వీలవుతుంది.

'ఒక మేనేజర్ పోస్ట్‌కు పదిమంది వ్యక్తులు పోటీ పడితే, అందరి బలాలు సమానంగా ఉన్నాయనుకున్నప్పుడు మ్యాడ్ స్కిల్స్ కీలకం అవుతాయి. అభిరుచుల ఆధారంగా వ్యక్తిత్వంపై ఒక అంచనాకు రావడానికి ఇవి తోడ్పడతాయి. విభిన్నమైన అభిరుచులు, నైపుణ్యాలు, బలమైన వ్యక్తిత్వం, పర్సనల్ ప్రాజెక్ట్‌లకు కంపెనీలు ప్రాధాన్యత ఇస్తున్నాయి' అంటుంది 'యూ విల్ బీ ఏ మేనేజర్ మై సన్' పుస్తక రచయిత్రి సాండ్రిన్.


ప్రతీకాత్మక చిత్రం

ఆటలు (ఫుట్‌బాల్ నుంచి చెస్ బాక్సింగ్ వరకు), ఆర్టిస్టిక్ యాక్టివిటీస్(రచనలు చేయడం నుంచి పాటలు పాడడం వరకు), ప్రధాన స్రవంతికి భిన్నంగా ఔట్ ఆఫ్ ద బాక్స్ ఆలోచించడం ... ఇలా ఎన్నో మ్యాడ్‌స్కిల్స్ (యూనిక్ క్రియేటివ్ స్కిల్స్) విభాగంలోకి వస్తాయి.

'జాబ్ ఔట్‌లుక్ 2022' సర్వే ప్రకారం ఉద్యోగ ఎంపికలో బడా కంపెనీలు ప్రాబ్లమ్ సాల్వింగ్–స్కిల్స్, ' ఇది మాత్రమే నా పని' అని కాకుండా ఇతరత్రా విషయాలలో 'చొరవ' చూపించే నైపుణ్యం, రచన, కమ్యూనికేషన్ స్కిల్స్...మొదలైవాటికి అగ్రస్థానం ఇస్తున్నాయి. అయితే వీటికి సంబంధించిన వేర్లు 'మ్యాడ్ స్కిల్స్'లోనే ఉన్నాయి!

అమెరికాలోని సిలికాన్ వ్యాలీలో ప్రతిధ్వనించిన ఎక్స్‌ప్రెషన్ మ్యాడ్ స్కిల్స్. సిలికాన్ వ్యాలీలోని కంపెనీలు ఉద్యోగ ఎంపికలో మ్యాడ్ స్కిల్స్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఇప్పుడు యూరప్‌లో కూడా ఉద్యోగ ఎంపికలో 'మ్యాడ్ స్కిల్స్' ట్రెండ్‌గా మారింది.

'మంచి మార్కులు, ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నలకు సరియైన సమాధానాలు చెప్పడం అనేవి ఉద్యోగ ఎంపికలో కీలక పాత్ర పోషించినప్పటికీ, మ్యాడ్‌స్కిల్స్ ప్రాధాన్యత వేరు. కంపెనీ అభివృద్ధి చెందాలంటే భిన్నంగా ఆలోచించేవారు ఉండాలి. వారి నుంచే కంపెనీ అభివృద్ధికి అవసరమైన సృజనాత్మక ఐడియాలు వస్తాయి. హార్డ్‌స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ ద్వారా అభ్యర్థిని సులభంగా అంచనా వేయవచ్చు. అయితే మ్యాడ్‌స్కిల్స్ ద్వారా అది అంత సులభం కాకపోయినా అసాధ్యం మాత్రం కాదు' అంటున్నారు విశ్లేషకులు.

'సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అంటే నాకు ఇష్టం. ఉద్యోగాల ఎంపికలో అభ్యర్థి సేవాకార్యక్రమాలు కూడా కీలక పాత్ర వహిస్తున్నాయి అనే విషయం తెలిశాక సంతోషం వేసింది' అంటున్నాడు బెంగళూరుకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి నిఖిల్. ●

బ్యూటిప్స్

బ్లాక్‌హెడ్స్ రాకూడదంటే...

- కనీసం వారానికొకసారయినా ఏదో ఒకరకం ఫేస్‌ప్యాక్ వేస్తుంటే చర్మం మీద బ్లాక్ హెడ్స్, వైట్‌హెడ్స్ వంటివి రావు.
- ముఖానికి నాణ్యమైన ఆస్ట్రింజెంట్ అప్లయ్ చేసి తర్వాత పన్నీటిని అద్దాలి. ఇలా చేయడం వల్ల జిడ్డు వదిలి శుభ్రపడుతుంది. పన్నీటితో చర్మం సాంత్వన పొందుతుంది. దీంతో బ్లాక్‌హెడ్స్ రావడానికి అవకాశం ఉండదు.
- ఫేషియల్ క్రీమ్‌ల వాడకం కూడా బ్లాక్‌హెడ్స్ రావడానికి కారణమవుతుంటుంది. కాబట్టి జిడ్డుచర్మం ఉన్నవాళ్లు వాడాలి.
- ప్రతిరోజూ మైల్డ్ స్క్రబ్ వాడుతుంటే మృతకణాలు తొలగడంతోపాటు బ్లాక్‌హెడ్స్, వైట్‌హెడ్స్ ఏర్పడవు.
- బ్లాక్‌హెడ్స్‌ను గోళ్లతో గిల్లడం కాని, నొక్కడంకాని చేయకూడదు. అలా చేయడం వల్ల ఆ ప్రదేశంలో చర్మ కణాలు సున్నితత్వాన్ని కోల్పోతాయి. దీంతో నునుపుదనం పోయి చర్మం గరుకుగా మారుతుంది. మచ్చలు, గీతలు పడడానికి అవకాశం ఎక్కువ.
- ముఖానికి ఆవిరి పట్టిన తర్వాత ముఖమంతటినీ లేదా బ్లాక్‌హెడ్స్, వైట్‌హెడ్స్ ఉన్న ప్రదేశాన్ని మునివేళ్లతో మెల్లగా నొక్కడం ద్వారా సులువుగా తొలగించవచ్చు.
- మార్కెట్‌లో దొరికే బ్లాక్‌హెడ్స్ రిమూవర్ వాడడం కూడా సులువైన మార్గమే. కాని వాటిని వాడినప్పుడు చర్మం దెబ్బతినే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి నిపుణుల సలహా తప్పనిసరి.





అవ్వాతాతల ఆత్మబంధువు

పెద్దలకు ఇబ్బంది లేకుండా ఇంటి తలుపు తట్టి పింఛన్లు..



సాక్షి, అమరావతి: వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి ఇంటివద్దే పింఛన్లు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి జగన్ అవ్వాతాతలకు ఆత్మ బంధువు అయ్యారు. పెన్షన్ల కోసం ఇప్పుడు పడిగాపులు, ప్రాథేయ పడాల్సిన దుస్థితి లేదు. కొత్తగా అర్హత పొందిన వారి ఇంటికి వలంటీరే వచ్చి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రతి నెలా ఒకటవ తేదీన ఇంటికే వచ్చి చేతిలో డబ్బులు పెట్టి వెళ్తున్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గత మూడున్నరేళ్లలో 21.83 లక్షల మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేసింది. వద్ధాప్య పింఛన్ల అర్హత వయసును 65 నుంచి 60 ఏళ్లకు తగ్గించింది. రాష్ట్రవ్యాప్తంగా 34 లక్షల మంది అవ్వాతాతలు ప్రతి నెలా ఇంటి వద్దే సంతోషంగా వృద్ధాప్య పింఛన్ డబ్బులు తీసుకుంటున్నారు.

మహిళా భద్రతకు.. 'దిశ' నిర్దేశం

అక్క చెల్లెమ్మలకు అండగా నిలుస్తున్న యాప్

పటిష్ట వ్యవస్థతో సమర్థంగా పర్యవేక్షణ

- దేశంలోనే విప్లవాత్మక ఆవిష్కరణ దిశ యాప్
- రికార్డు సంఖ్యలో అత్యధికంగా డౌన్‌లోడ్స్

అక్కచెల్లెమ్మలకు ఓ అన్నగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన అస్త్రమే దిశ మొబైల్ యాప్. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ మహిళల భద్రత కోసం ప్రవేశపెట్టిన దిశ యాప్ పనితీరుతో దేశంలోనే సంచలనం సృష్టించింది. ఆపదలో ఉన్నామని యాప్ ద్వారా సందేశం పంపిన నిమిషాల వ్యవధిలోనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని భద్రత కల్పిస్తుండటంతో అక్క చెల్లెమ్మలకు పూర్తి భరోసానిస్తోంది. మహిళలు, విద్యార్థినులు రికార్డు స్థాయిలో దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. మరోవైపు మహిళల భద్రత కోసం పటిష్టమైన దిశ వ్యవస్థను ఏర్పాటు చేశారు. దీంతో రాష్ట్రంలో మహిళలపై దాడులకు అడ్డుకట్ట పడటమే కాకుండా నేరాలకు పాల్పడే వారికి అతి తక్కువ వ్యవధిలోనే శిక్షలు పడుతున్నాయి.

- సాక్షి, అమరావతి

రికార్డుస్థాయిలో డౌన్‌లోడ్లు



దిశ యాప్‌ను మహిళలు రికార్డుస్థాయిలో డౌన్‌లోడ్ చేసుకోవడం ఈ యాప్ కల్పిస్తున్న భరోసాకు నిదర్శనం. 2020 ఫిబ్రవరి 10న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించిన దిశ యాప్‌ను ఇప్పటివరకు 1.15 కోట్ల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి మొబైల్ యాప్‌లు ఏవీ ఇంత భారీ స్థాయిలో డౌన్‌లోడ్, రిజిస్ట్రేషన్ కాలేదు.

క్షణాల్లో ఆపన్న హస్తం..

దిశ యాప్ ద్వారా ఇప్పటివరకు దాదాపు 10 లక్షల ఎస్‌వోఎస్ వినతులు కమాండ్ కంట్రోల్‌కు చేరాయి. యాప్ డౌన్‌లోడ్ చేసుకోగానే యాప్ పని తీరును పరీక్షించేందుకు చేసే ఎస్ఓఎస్ వినతులు కూడా అత్యధికంగా ఉన్నాయి. ఇప్పటి వరకు చర్యలు తీసుకోదగిన 23,400 ఎస్ఓఎస్ వినతులు వచ్చాయి. పోలీసులు తక్షణం స్పందించి చర్యలు చేపట్టారు. ప్రమాదకర పరిస్థితుల్లో చిక్కుకున్న 1,240 మందికి భద్రత కల్పించారు. నేరాలకు యత్నించిన కేసుల్లో 2,323 మందిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. మొత్తంగా 3,564 ఘటనల్లో బాధితులకు అండగా నిలిచారు.

పటిష్ట వ్యవస్థతో సమర్థ పర్యవేక్షణ

దిశ యాప్ సమర్థవంతంగా పని చేసేందుకు పటిష్ట వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో ఒక అదనపు ఎస్పీ, ఒక డీఎస్పీ, 15 మంది ఇతర అధికారులతో కూడిన బృందం 24/7 కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. 51 మందితో కూడిన సహాయక బృందం ఎలాంటి సాంకేతిక సమస్యలు లేకుండా దిశ యాప్ పనితీరును పర్యవేక్షిస్తోంది. ప్రత్యేకంగా దిశ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. మహిళల భద్రత కల్పించడంలో భాగంగా గస్తీ విధుల కోసం 900 ద్విచక్ర వాహనాలతోపాటు 163 బొలెరో వాహనాలను సమకూర్చింది. దాదాపు 3 వేల పోలీసు వాహనాలకు జీపీఎస్ ద్వారా దిశ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానించారు. ఫోరెన్సిక్ సైన్స్ విభాగాన్ని బలోపేతం చేసింది. కేంద్ర హోంశాఖ ప్రమాణాల ప్రకారం 60 రోజుల్లోపే రాష్ట్ర పోలీసులు అత్యధిక కేసుల్లో చార్జ్‌షీట్లు దాఖలు చేస్తున్నారు. దోషులను గుర్తించి సకాలంలో శిక్షలు పడేలా చూస్తున్నారు. టీడీపీ హయాంలో అత్యాచారం -హత్య కేసుల దర్యాప్తునకు సగటున 222 రోజులు సమయం పట్టగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక సగటున కేవలం 58 రోజుల్లోనే దర్యాప్తు పూర్తి చేస్తున్నారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించి దోషులకు సత్వరం శిక్షలు పడేలా చూస్తున్నారు.

జాతీయ స్థాయిలో 19 అవార్డులు

దిశ యాప్ ప్రభావంతో ఏపీలో మహిళలపై దాడులు, వేధింపులు తగ్గాయని జాతీయ నేర గణాంకాల నివేదిక (ఎన్‌సీఆర్‌బీ)-2021 వెల్లడించింది. ప్రతి లక్ష జనాభాకు తెలంగాణలో మహిళలపై నేరాల కేసులు 111.2 నమోదవుతుండగా కేరళలో 73.3 కేసులున్నాయి. అదే ఏపీలో 67.2 కేసులు మాత్రమే నమోదవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో మహిళలపై లైంగిక దాడులు – హత్య కేసులు గణనీయంగా తగ్గాయి. 2019లో ఆరు, 2020లో ఐదు కేసులు నమోదు కాగా 2021లో రెండు కేసులు నమోదయ్యాయి. అత్యాచార యత్నం కేసులు 2019లో 177, 2021లో 162 కేసులు నమోదయ్యాయి. బాలికలపై అత్యాచార యత్నం కేసులు 2019లో 45, 2020లో 40, 2021లో 35 నమోదయ్యాయి. మహిళలపై దాడుల కేసులు ఎనిమిది శాతం తగ్గాయి. ఇంత సమర్థంగా పని చేస్తున్న దిశ యాప్ జాతీయ స్థాయిలో ఇప్పటి వరకు 19 అవార్డులు సాధించింది.



తణుకు నియోజకవర్గం అభివృద్ధి పనుల నిమిత్తం విలువ రూ.788.66 కోట్లు

తణుకు నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు (జూన్ 2019 నుండి ఇప్పటి వరకు మండలం వారీగా)

వ. సం.	మౌలిక సదుపాయాలు & అభివృద్ధి	అత్తిలి మండలం		ఇరగవరం మండలం		తణుకు మండలం		తణుకు పట్టణం		మొత్తం	
		పనులు	మొత్తము రూ.	పనులు	మొత్తము రూ.	పనులు	మొత్తము రూ.	పనులు	మొత్తము రూ.	పనులు	మొత్తము రూ.
1	గడప గడపకు మన ప్రభుత్వం	6	2,000,000	7	2,000,000	4	2,000,000	25	22,000,000	42	28,000,000
2	సి.సి. రోడ్లు	93	102,710,000	33	56,200,000	39	184,728,000	80	166,817,000	245	510,455,000
3	సచివాలయ భవనముల నిర్మాణం	20	74,900,000	21	81,000,000	13	52,000,000	18	17,150,000	72	225,050,000
4	రైతు భరోసా కేంద్రాల నిర్మాణం	20	43,600,000	21	45,780,000	14	32,340,000	0	0	55	121,720,000
5	YSR ఆరోగ్య కేంద్రాలు (హెల్త్ సెంటర్స్)	15	26,250,000	15	26,250,000	9	16,180,000	2	11,500,000	41	80,180,000
6	బల్క్ మిల్క్ చిల్లింగ్ సెంటర్స్ - డ్వాక్రా	1	2,042,000	1	1,840,000	3	5,358,000	0	0	5	9,240,000
7	డిజిటల్ లైబ్రరీ భవనాల నిర్మాణం	3	4,820,000	21	33,810,000	5	8,020,000	0	0	29	46,650,000
8	కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం	33	20,500,000	0	0	8	12,700,000	26	42,572,000	67	75,772,000
9	సి.సి. డ్రైన్స్	40	76,033,000	24	58,900,000	34	92,475,000	56	74,093,000	154	301,501,000
10	జల జీవన్ మిషన్ ద్వారా త్రాగునీరు	20	45,994,000	108	184,560,000	13	84,657,000	0	0	141	315,211,000
11	జగనన్న కాలనీలు (పేదలందరికీ ఇల్లు) (భూ సేకరణ, పూడికలు, మౌలిక సదుపాయాలు - విద్యుత్, రోడ్లు, త్రాగునీటి సదుపాయం)	2,327	633,441,000	1,951	619,685,000	3,473	1,507,045,000	7,867	2,306,140,000	15,618	5,056,311,000
12	నాడు - నేడు	21	50,523,000	47	63,823,000	24	71,295,000	20	65,500,000	112	251,141,000
13	ఇరిగేషన్	0	0	10	5,000,000	15	4,500,000	0	0	25	9,500,000
14	ఆర్. & బి	0	0	1	25,000,000	1	20,000,000	0	0	2	45,000,000
15	[illegible]	57	898,000	36	946,000	58	840,000	2	2,544,000	153	5,228,000
16	అగ్రికల్చరల్ పరికరాలు	0	0	0	0	2	615,000	0	0	2	615,000
17	జిల్లా పరిషత్ పనులు	70	30,650,000	54	24,750,000	15	8,500,000	0	0	139	63,900,000
18	MP ల్యాడ్స్	1	1,000,000	3	2,000,000	0	0	0	0	4	3,000,000
19	LPG Crematorium	0	0	0	0	0	0	1	13,500,000	1	13,500,000
20	GTS	0	0	0	0	0	0	2	19,400,000	2	19,400,000
21	పార్కుల అభివృద్ధి	0	0	0	0	0	0	16	31,096,000	16	31,096,000
22	పైపు లైను విస్తరణ (పట్టణ ప్రాంతం)	0	0	0	0	0	0	29	26,778,000	29	26,778,000
23	AIIB స్కీము (65 కిమీ. పైపు లైన్ మరియు రిజర్వాయర్, ఫిల్టరేషన్ పంపింగ్ ఫేజ్ 1 &	0	0	0	0	0	0	0	647,400,000	0	647,400,000
		2,727	1,115,361,000	2,353	1,231,544,000	3,730	2,103,253,000	8,144	3,446,490,000	16,954	7,886,648,000

పనుల సంఖ్య -1,336 జగనన్న ఇల్లు - 15,618 మొత్తం పనుల సంఖ్య - 16,954

Total Amount : Rs.7,88,66,48,000 (ఏడు వందల ఎనభై ఎనిమిది కోట్ల అరవై ఆరు లక్షల నలభై ఎనిమిది వేల రూపాయలు)

అభివృద్ధి పనుల మొత్తం విలువ 788.66 కోట్లు

తణుకు నియోజకవర్గం సంక్షేమ పథకాల మొత్తం విలువ రూ.829.19 కోట్లు

తణుకు నియోజకవర్గం లో వివిధ సంక్షేమ పథకాలు (జూన్ 2019 నుండి ఇప్పటి వరకు మండలం ల వారీగా)

క్ర. సం.	పథకము పేరు	అత్తిలి మండలం		ఇరగవరం మండలం		తణుకు మండలం		తణుకు పట్టణం		మొత్తం	
		లబ్ధిదారుల సంఖ్య	మొత్తము రూ.	లబ్ధిదారుల సంఖ్య	మొత్తము రూ.	లబ్ధిదారుల సంఖ్య	మొత్తము రూ.	లబ్ధిదారుల సంఖ్య	మొత్తము రూ.	లబ్ధిదారుల సంఖ్య	మొత్తము రూ.
1	[illegible]	8369	20,81,08,500	8,574	31,02,75,000	5,227	22,78,05,000	6,408	28,74,90,000	28,578	1,03,36,78,500
2	[illegible]	2630	2,76,95,000	2,449	2,60,36,500	2,263	2,40,61,000	3,673	4,02,08,000	11,015	11,80,00,500
3	[illegible]	2557	6,76,37,920	2,446	6,63,39,808	2,214	6,52,30,269	3,650	12,07,19,511	10,867	31,99,27,509
4	[illegible]	6868	32,96,00,000	7,814	37,50,72,000	5,488	26,34,24,000	787	3,77,76,000	20,957	1,00,58,72,000
5	[illegible]	4113	1,33,13,000	6,508	1,16,94,830	2,902	60,90,040	567	12,30,991	14,090	3,23,28,861
6	[illegible]	6022	1,71,60,000	11,913	9,36,90,351	3,520	6,85,50,040	174	3,00,000	21,629	17,97,00,391
7	[illegible]	7315	37,60,000	4,475	3,23,40,236	3,349	2,92,27,418	108	6,64,245	15,247	6,59,91,899
8	[illegible]	0	0	1	10,000	4	50,000	519	15,42,455	524	16,02,455
9	[illegible]	1587	8,18,67,243	1,474	8,73,00,000	1,661	7,66,00,000	998	3,26,00,000	5,720	27,83,67,243
10	[illegible]	9597	64,27,69,000	9,724	59,57,42,300	9,148	80,80,37,357	9,598	20,80,14,750	38,067	2,25,45,63,407
11	[illegible]	3165	16,76,62,500	3,044	16,06,68,750	2,665	9,66,37,500	3,236	17,27,06,250	12,110	59,76,75,000
12	[illegible]	13233	27,50,47,554	12,521	26,12,64,024	10,768	15,91,07,654	9,442	19,79,38,303	45,964	89,33,57,535
13	[illegible]	39	55,00,000	33	37,00,000	36	36,00,000	39	47,00,000	147	1,75,00,000
14	[illegible]	1554	2,33,10,000	1,539	2,30,85,000	984	1,47,60,000	1,220	1,83,00,000	5,297	7,94,55,000
15	[illegible]	397	95,28,000	36	12,00,000	20	13,44,000	21	4,20,000	474	1,24,92,000
16	[illegible]	644	58,75,000	475	1,09,20,000	818	1,19,00,000	665	85,21,000	2,602	3,72,16,000
17	[illegible]	0	0	0	0	0	0	8	2,15,000	8	2,15,000
18	[illegible]	895	1,34,25,000	418	81,80,000	318	68,90,000	700	77,06,000	2,331	3,62,01,000
19	[illegible]	1357	27,50,00,000	1,327	28,48,00,000	1,467	26,84,00,000	826	11,74,00,000	4,977	94,56,00,000
20	[illegible]	113	7,80,000	78	4,95,000	60	3,00,000	144	29,01,282	395	44,76,282
21	[illegible]	4149	7,56,49,734	10,980	2,11,76,519	5,298	2,90,42,957	16,399	1,81,94,426	36,826	14,40,63,636
22	CMRF and LOC	4	67,000	0	0	0	0	42	4,20,000	46	4,87,000
23	[illegible]	697	69,70,000	754	75,40,000	662	66,20,000	1,489	1,48,90,000	3,602	3,60,20,000
24	[illegible]	513	1,29,83,500	591	88,45,000	1,065	1,60,07,000	623	98,52,532	2,792	4,76,88,032
25	[illegible]	0	0	24	48,00,000	26	52,00,000	0	0	50	1,00,00,000
26	[illegible]	0	0	0	0	0	0	0	0	19,802	10,40,29,584
27	[illegible]	0	0	0	0	0	0	0	0	1,55,458	3,54,52,600
	మొత్తం	75818	2,26,37,08,951	87,198	2,39,51,75,318	59,963	2,18,88,84,235	61,336	1,30,47,10,745	4,59,575	8,29,19,61,434

మొత్తం లబ్ధిదారులు సంఖ్య : 4,59,575 - (నాలుగు లక్షల యాభై తొమ్మిది వేల అయిదు వందల డెబ్బై అయిదు మంది లబ్ధిదారులు.)

లబ్ధి చేకూరిన సొమ్ము : 829,19,61,434 /- (ఎనిమిది వందల ఇరవై తొమ్మిది కోట్ల పంతొమ్మిది లక్షల అరవై ఒక్క వేల నాలుగువందల ముప్పై నాలుగు రూపాయలు)

పథకాల మొత్తం విలువ= రూ.829.19 కోట్లు

సాక్షి
విజయవాడ | బుధవారం | 21-12-2022

జాబ్ పాయింట్

ఇస్రో-ఐసీఆర్‌బీలో 526 పోస్టులు

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్(ఇస్రో)కి చెందిన ఇస్రో సెంట్రలైజ్డ్ రిక్రూట్‌మెంట్ బోర్డ్(ఐసీఆర్‌బీ).. వివిధ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ■ మొత్తం పోస్టుల సంఖ్య: 526

- పోస్టుల వివరాలు: అసిస్టెంట్లు, జూనియర్ పర్సనల్ అసిస్టెంట్లు, అప్పర్ డివిజన్ క్లర్క్(యూడీసీ), స్టెనోగ్రాఫర్లు. ■ ప్రాంతాల వారీగా ఖాళీలు: అహ్మదాబాద్-31, బెంగళూరు-215, హసన్-17, హైదరాబాద్-54, న్యూఢిల్లీ-02,శ్రీహరికోట-78, తిరువనంతపురం-129.
- అర్హత: పోస్టును అనుసరించి కనీసం 60 శాతం మార్కులతో గ్రాడ్యుయేషన్ /డిప్లొమా ఉత్తీర్ణులవ్వాలి. స్టెనోగ్రాఫర్ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కనీసం ఒక ఏడాది పని అనుభవం కలిగి ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. వయసు: 28 ఏళ్లు మించకూడదు.
- వేతనం: నెలకు రూ.25,500 చెల్లిస్తారు.
- ఎంపిక విధానం: రాతపరీక్ష/స్కిల్‌టెస్ట్/కంప్యూటర్ లిటరసీ టెస్ట్/స్టెనోగ్రఫీ టెస్ట్ ఆధారంగా ఎంపికచేస్తారు.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.
- ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది: 09.01.2023.
- పరీక్ష కేంద్రాలు:అహ్మదాబాద్,బెంగళూరు, చెన్నై,డెహ్రాడూన్,గువాహటి,హైదరాబాద్,కోల్‌కతా,లక్నో,ముంబై,న్యూఢిల్లీ,తిరువనంతపురం.
- వెబ్‌సైట్: www.isro.gov.in

అనంతపురం జిల్లాలో 80 అంగన్‌వాడీ పోస్టులు

అనంతపురం జిల్లా మహిళా, శిశు అభివృద్ధి సంస్థలో 10 ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లో అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం పోస్టుల సంఖ్య: 80
- పోస్టులు: అంగన్‌వాడీ వర్కర్/మినీ అంగన్‌వాడీ వర్కర్/అంగన్‌వాడీ హెల్పర్.
- అర్హత: పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి.
- వయసు: 21 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
- వేతనం: నెలకు అంగన్‌వాడీ వర్కర్ పోస్టులకు రూ.11,500, మినీ అంగన్‌వాడీ వర్కర్‌కు రూ.7000, అంగన్‌వాడీ హెల్పర్‌కు రూ.7000.
- దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తును సంబంధిత ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో అందజేయాలి.
- దరఖాస్తులకు చివరితేది: 24.12.2022
- వెబ్‌సైట్: https://ananthapuramu.ap.gov.in

నెల్లూరు ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో వివిధ ఉద్యోగాలు

నెల్లూరు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన వివిధ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం పోస్టుల సంఖ్య: 02
- పోస్టుల వివరాలు: జూనియర్ అసిస్టెంట్-01, క్లాస్ రూమ్ అటెండర్-01.
- అర్హత:ఏడో తరగతి,ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులవ్వాలి. పీజీడీసీఏ సర్టిఫికెట్ ఉండాలి. వయసు: 01.07.2022 నాటికి 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి.
- వేతనం: నెలకు జేఏ పోస్టుకు రూ.18,500, సీఆర్ఏ పోస్టుకు రూ.15,000 చెల్లిస్తారు.
- ఎంపిక విధానం: విద్యార్హతతో సాధించిన మార్కులు, ఉత్తీర్ణతా సంవత్సరం తదితరాల ఆధారంగా ఎంపికచేస్తారు.
- దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తును ప్రిన్సిపాల్, గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, నెల్లూరు చిరునామకు పంపించాలి.
- దరఖాస్తులకు చివరితేది: 28.12.2022
- వెబ్‌సైట్: spsnellore.ap.gov.in

ఎస్‌బీఐలో 36 సీనియర్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు

ముంబైలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.. కార్పొరేట్ సెంటర్ రెగ్యులర్/ఒప్పంద ప్రాతిపదికన డిప్యూటీ మేనేజర్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం పోస్టుల సంఖ్య: 36
- పోస్టుల వివరాలు: డిప్యూటీ మేనేజర్(డేటాబేస్ అడ్మినిస్ట్రేటర్)-06, డిప్యూటీ మేనేజర్(ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజనీర్)-02, డిప్యూటీ మేనేజర్(జావా డెవలపర్)-05, డిప్యూటీ మేనేజర్(డబ్ల్యూఏఎస్ అడ్మినిస్ట్రేటర్)-03, సీనియర్ ఎగ్జిక్యూటివ్(ఫ్రంటెండ్ యాంగ్యులర్ డెవలపర్)-03, సీనియర్ ఎగ్జిక్యూటివ్(పీఎల్-ఎస్‌క్యూఎల్ డెవలపర్)-03, సీనియర్ ఎగ్జిక్యూటివ్(జావా డెవలపర్)-10, సీనియర్ ఎగ్జిక్యూటివ్(టెక్నికల్ సపోర్ట్)-01, ఎగ్జిక్యూటివ్(టెక్నికల్ సపోర్ట్)-02, సీనియర్ స్పెషల్ ఎగ్జిక్యూటివ్(టెక్నాలజీ ఆర్కిటెక్ట్)-01.
- అర్హత: బీఈ/బీటెక్(కంప్యూటర్ సైన్స్/కంప్యూటర్ సైన్స్-ఇంజనీరింగ్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్/ఎలక్ట్రానిక్స్-కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్) లేదా ఎంసీఏ/ఎంఈ, ఎంటెక్/ఎంఎస్సీ(కంప్యూటర్ సైన్స్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ఎలక్ట్రానిక్-కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణతతోపాటు పని అనుభవం ఉండాలి. ■ వయసు: 31.07.2022 నాటికి ఎగ్జిక్యూటివ్ పోస్టులకు 32 ఏళ్లు, మిగిలిన పోస్టులకు 35 ఏళ్లు మించకూడదు.
- ఎంపిక విధానం: డీఎం పోస్టులకు ఆన్‌లైన్ రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపికచేస్తారు. మిగిలిన పోస్టులకు షార్ట్‌లిస్టింగ్,ఇంటర్వ్యూ, సీటీసీ నెగోషియేషన్ ఆధారంగా ఎంపికచేస్తారు.
- పని ప్రదేశం: నవీ ముంబై.
- ఆన్‌లైన్ దరఖాస్తు, రిజిస్ట్రేషన్ చివరితేది: 29.12.2022
- వెబ్‌సైట్: www.sbi.co.in

బీటెక్‌తో.. సర్కారీ కొలువుల బాట!



ఇంజనీరింగ్ స్పెషల్

» బీటెక్ అర్హతగా పలు ప్రభుత్వ ఉద్యోగాలు
» కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో అవకాశాలు
» బ్యాంకులు, పీఎస్‌యూలలోనూ నియామకాలు
» ఎంపిక పరీక్షల్లో విజయంతో కొలువుదీరొచ్చు

సర్కారీ కొలువులు.. సంప్రదాయ డిగ్రీ విద్యార్థులైనా.. టెక్నికల్ కోర్సుల విద్యార్థులైనా.. నేడు ప్రతి ఒక్కరి లక్ష్యంగా మారింది! ముఖ్యంగా బీటెక్ ఉత్తీర్ణులకు కేంద్ర ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో.. అలాగే రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిలో.. పలు శాఖల్లో ఉద్యోగాలు అందుకునే అవకాశం ఉంది! అయితే బీటెక్‌తో లభించే ప్రభుత్వ ఉద్యోగాలపై ముందు నుంచే అవగాహన పెంచుకొని ప్రయత్నిస్తే.. కోర్సు పూర్తవుతూనే కోరుకున్న కొలువు సొంతం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో.. బీటెక్‌తో అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలపై ప్రత్యేక కథనం..

బీటెక్ చదివే విద్యార్థులు చాలామంది క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో విజయం కోసం కృషి చేస్తుంటారు. ఒకవేళ ఆ ప్రక్రియలో నిరాశాజనక ఫలితం ఎదురైతే.. నిస్పృహకు గురవుతుంటారు. అయితే ఇంజనీరింగ్ అభ్యర్థులు ప్రభుత్వ రంగ కొలువులపై దృష్టి సారిస్తే.. చక్కటి అవకాశాలు దక్కించుకోవచ్చు అంటున్నారు నిపుణులు.

సెంట్రల్ టు స్టేట్

కేంద్ర ప్రభుత్వ విభాగాలు మొదలు రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకులు, త్రివిధ దళాలు, రైల్వేలు.. ఇలా ఎన్నో విభాగాల్లో బీటెక్ అర్హతగా ఉద్యోగ నియామకాలు జరుగుతున్నాయి. ఇందుకోసం సంబంధిత విభాగాలు ఎంపిక ప్రక్రియలు నిర్వహిస్తున్నాయి. వీటిల్లో ప్రతిభ ద్వారా డివిజనల్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్పెషలిస్ట్ ఆఫీసర్ వంటి ఉద్యోగాలు లభిస్తున్నాయి.

ఇంజనీరింగ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్

బీటెక్ విద్యార్థులకు జాతీయ స్థాయిలో ఉన్నత స్థాయి ఉద్యోగాలు అందించే పరీక్షగా ఇంజనీరింగ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్(ఈఎస్ఈ)ను పేర్కొనొచ్చు. ఇది కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఇంజనీరింగ్ విభాగాల్లో కొలువుదీరేందుకు చక్కటి మార్గం. ఈ పరీక్ష మూడు దశలుగా ఉంటుంది. మొదటి దశలో ఆబ్జెక్టివ్ విధానంలో జనరల్ స్టడీస్ అండ్ ఇంజనీరింగ్ ఆప్టిట్యూడ్ పేపర్(పేపర్-1), పేపర్-2(సంబంధిత ఇంజనీరింగ్ విభాగంపై) ఉంటాయి. వీటిలో ప్రతిభ ఆధారంగా తదుపరి దశలో మెయిన్ ఎగ్జామినేషన్‌ను నిర్వహిస్తారు. మెయిన్‌లో ఇంజనీరింగ్ సబ్జెక్ట్ నుంచే రెండు పేపర్లు ఉంటాయి. మెయిన్‌లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థులకు చివరి దశలో పర్సనాలిటీ టెస్ట్ నిర్వహిస్తారు. ఇందులోనూ ప్రతిభ చూపితే కేంద్ర ప్రభుత్వ శాఖల్లో గ్రూప్-ఎ, గ్రూప్-బి కేడర్‌లలో ఇంజనీర్లుగా కొలువు దీరొచ్చు.

గేట్ స్కోర్‌తో పీఎస్‌యూల్లో

అధిక శాతం మంది బీటెక్ అభ్యర్థులు రాసే జాతీయ స్థాయి పరీక్ష.. గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్(గేట్). వాస్తవానికి ఐఐటీలు, నిట్‌లు వంటి ప్రముఖ విద్యా సంస్థల్లో ఎంటెక్/పీహెచ్‌డీలో ప్రవేశాలకు ఉద్దేశించిన పరీక్ష ఇది. అయితే దీని స్కోర్ ఆధారంగా ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలకు కూడా పోటీ పడొచ్చు. గేట్‌లో మెరుగైన స్కోర్‌తో మహారత్న, నవరత్న, మినీరత్న హోదాలు పొందిన ప్రభుత్వ రంగ సంస్థలతోపాటు ఇతర పీఎస్‌యూలలోనూ ట్రైనీ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వంటి కొలువులు సొంతం చేసుకునే అవకాశం ఉంది. గేట్ పరీక్షలో మూడు విభాగాల(జనరల్ ఆప్టిట్యూడ్, ఇంజనీరింగ్ మ్యాథమెటిక్స్, సబ్జెక్ట్ పేపర్) నుంచి ప్రశ్నలు అడుగుతారు. ఇందులో పొందిన స్కోర్ ఆధారంగా ఆయా పీఎస్‌యూలకు దరఖాస్తు చేసుకుంటే.. మలి దశలో గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూలు నిర్వహించి నియామకాలు ఖరారు చేస్తున్నారు.

ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్

బీటెక్ ఉత్తీర్ణులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల పరంగా అందుబాటులో ఉన్న మరో మార్గం.. ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ ఎగ్జామినేషన్. బీఎస్సీ, బీటెక్ అర్హతతో నిర్వహించే ఈ ఎంపిక ప్రక్రియ ప్రిలిమ్స్, మెయిన్స్, పర్సనల్ ఇంటర్వ్యూ.. ఇలా మొత్తం మూడు దశలుగా ఉంటుంది. ప్రిలిమ్స్ పరీక్షను రెండు పేపర్లుగా నాలుగు వందల మార్కులకు నిర్వహిస్తారు. ప్రిలిమ్స్‌లో అర్హత పొందిన వారికి తదుపరి దశలో మెయిన్ ఎగ్జామినేషన్ ఉంటుంది. మెయిన్‌లో ఆరు పేపర్లు(జనరల్ ఇంగ్లిష్, జనరల్ నాలెడ్జ్, నాలుగు ఆప్షనల్ సబ్జెక్ట్ పేపర్లు) ఉంటాయి. వీటిలో జనరల్ ఇంగ్లిష్, జనరల్ నాలెడ్జ్ పేపర్లకు 300 మార్కులు చొప్పున, నాలుగు ఆప్షనల్ సబ్జెక్ట్‌లకు 200 మార్కులు చొప్పున కేటాయించారు. మెయిన్‌లో విజయం సాధించిన వారికి చివరగా పర్సనాలిటీ టెస్ట్ నిర్వహిస్తారు. మెయిన్, పర్సనాలిటీ టెస్ట్‌లో ప్రతిభ ఆధారంగా తుది విజేతలను ప్రకటించి ఐఎఫ్ఎస్‌కు ఎంపిక చేస్తారు.

బ్యాంకింగ్ రంగం-స్పెషలిస్ట్ ఆఫీసర్స్

బీటెక్ అభ్యర్థులకు బ్యాంకింగ్ రంగంలో స్పెషలిస్ట్ ఆఫీసర్ ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. ఐటీ ఆఫీసర్స్, సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్స్, నెట్‌వర్క్ ఇంజనీర్స్, డేటాఇంజనీర్స్ వంటి స్కేల్-1 స్థాయి కొలువులు లభిస్తున్నాయి. కంప్యూటర్ అప్లికేషన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ టెలి కమ్యూనికేషన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ బ్రాంచ్‌లతో బీటెక్ ఉత్తీర్ణులైనవారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ నియామక ప్రక్రియను ఐబీపీఎస్ మూడు దశలుగా చేపడుతుంది. తొలి రెండు దశలు ప్రిలిమినరీ, మెయిన్ ఎగ్జామ్ పేరుతో రాత పరీక్షలుగా.. మూడో దశలో పర్సనల్ ఇంటర్వ్యూ ఉంటుంది.

డీఆర్‌డీఓ.. సైంటిస్ట్

బీటెక్ ఉత్తీర్ణులైన వారికి అందుబాటులో ఉన్న మరో ప్రత్యేక అవకాశం.. డీఆర్‌డీఓ సైంటిస్ట్-బి ఉద్యోగాలు. మొత్తం 17 సబ్జెక్ట్ విభాగాల్లో ఉద్యోగ నియామకాలను డీఆర్‌డీఓకు చెందిన ఆర్ఏసీ చేపడుతుంది. ఆయా సబ్జెక్ట్‌లు, విభాగాలకు సంబంధించి బీటెక్‌తోపాటు తాము దరఖాస్తు చేయదలచుకున్న సబ్జెక్ట్ పేపర్‌లో గేట్‌లోనూ తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. పలు పోస్టులకు నేరుగా గేట్ స్కోర్ ఆధారంగా, మరికొన్ని పోస్ట్‌లకు గేట్ స్కోర్‌తోపాటు పర్సనల్ ఇంటర్వ్యూలో ప్రతిభ ఆధారంగా ఎంపిక చేస్తారు. రాత పరీక్షను ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాలకే నిర్వహిస్తారు. ఈ రాత పరీక్ష రెండు పేపర్లుగా ఉంటుంది. ఇందులో చూపిన ప్రతిభ ఆధారంగా పర్సనల్ ఇంటర్వ్యూకు ఎంపిక చేస్తారు. మిగిలిన సబ్జెక్ట్ విభాగాలకు గేట్ స్కోర్ ఆధారంగానే పర్సనల్ ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు.

ఎస్ఎస్‌సీ.. సీజీఎల్

బీటెక్ విద్యార్థులు..స్టాఫ్ సెలక్షన్ కమిషన్(ఎస్ఎస్‌సీ) నిర్వహించే కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ ఎగ్జామినేషన్(సీజీఎల్) ద్వారా కేంద్ర ప్రభుత్వ శాఖల్లో కొలువులకు దక్కించుకోవచ్చు.ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సహా పలు శాఖల్లో గ్రూప్-బి స్థాయి అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, అసిస్టెంట్ ఇంజనీర్ ఉద్యోగాలకు ఈ పరీక్ష ద్వారా నియామకాలు చేపడతారు. రాత పరీక్ష టైర్-1, టైర్-2 పేరుతో రెండు దశలుగా ఉంటుంది. టైర్-1 పరీక్షను 100 ప్రశ్నలు-200 మార్కులకు నిర్వహిస్తారు. ఇందులో జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్(25 ప్రశ్నలు), జనరల్ అవేర్‌నెస్(25 ప్రశ్నలు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్(25 ప్రశ్నలు), ఇంగ్లిష్ కాంప్రహెన్షన్(25 ప్రశ్నలు) నుంచి ప్రశ్నలు అడుగుతారు. టైర్-2 పరీక్ష నాలుగు పేపర్లలో నిర్వహిస్తారు. పేపర్-1..సెషన్-1, సెషన్-2లుగా ఉంటుంది. అదే విధంగా ప్రతి సెషన్‌ను రెండు సెక్షన్లుగా వర్గీకరిస్తారు. సెషన్-1(సెక్షన్-1)లో మ్యాథమెటికల్ ఎబిలిటీస్(మాడ్యూల్-1), రీజనింగ్ అండ్ జనరల్ ఇంటెలిజెన్స్(మాడ్యూల్-2) విభాగాల నుంచి 30 ప్రశ్నలు చొప్పున మొత్తం 60 ప్రశ్నలు అడుగుతారు. సెషన్-1 సెక్షన్-2లో మాడ్యూల్-1 పేరుతో ఇంగ్లిష్ లాంగ్వేజ్ అండ్ కాంప్రహెన్షన్‌లో 45 ప్రశ్నలు, మాడ్యూల్-2 పేరిట జనరల్ అవేర్‌నెస్ విభాగాల్లో 25 ప్రశ్నలు ఉంటాయి. మొత్తం 70 ప్రశ్నలకు 210 మార్కులు ఉంటాయి. సెషన్-1 సెక్షన్-3లో మాడ్యూల్-1 పేరుతో కంప్యూటర్ నాలెడ్జ్ నుంచి 20 ప్రశ్నలతో 60 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు.

రాష్ట్రాల స్థాయిలో ఉద్యోగాలు

- బీటెక్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లోనూ ఇంజనీర్‌లుగా కొలువుదీరే అవకాశాలు ఉన్నాయి. తెలంగాణకు సంబంధించి టీఎస్‌పీఎస్సీ, ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఏపీపీఎస్సీ ద్వారా ఈ నియామకాలు చేపడతారు.
- ఇరిగేషన్ అండ్ కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్, పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్,భూగర్భ జల వనరులు, రవాణ శాఖ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తదితర శాఖల్లో ఏఈ హోదాలో నియామకాలు జరుగుతాయి. ఈ నియామక ప్రక్రియకు సంబంధించి రెండు పేపర్లలో రాత పరీక్ష ఉంటుంది. ఒక పేపర్ జనరల్ స్టడీస్‌గా.. మరో పేపర్ సబ్జెక్ట్ పేపర్‌గా నిర్వహిస్తారు.
- ఇటీవల ఏపీపీఎస్సీ విడుదల చేసిన ఏఈఈ నోటిఫికేషన్‌లో రాత పరీక్ష మూడు పేపర్లుగా 450 మార్కులకు ఉంటుందని పేర్కొన్నారు.
- అదే విధంగా టీఎస్‌పీఎస్‌సీ ఏఈఈ నోటిఫికేషన్ ప్రకారం-రాత పరీక్ష రెండు పేపర్లుగా 300 మార్కులకు ఉంటుందని తెలిపారు.
- విద్యుత్ శాఖకు సంబంధించి ట్రాన్స్‌కో, జెన్‌కోలలోనూ అసిస్టెంట్ ఇంజనీర్, సబ్ ఇంజనీర్ నియామకాలు జరుగుతాయి. ఈ పోస్ట్‌ల ఎంపిక ప్రక్రియ కూడా రెండు పేపర్ల రాత పరీక్ష విధానంలో ఉంటుంది. ఒక పేపర్‌లో జనరల్ స్టడీస్ అంశాలు, మరో పేపర్‌లో కోర్ సబ్జెక్ట్ అంశాల నుంచి ప్రశ్నలు అడుగుతారు.

సినిమా

అక్షింతలు... కేరింతలు

ఈ ఏడాది ఇటు సౌత్.. అటు నార్త్‌లో పెళ్లి కళ కనిపించింది. అన్నీ కూడా దాదాపు ప్రేమ వివాహాలే. పెద్దల అనుమతితో వైభవంగా స్టార్స్ పెళ్లి చేసుకున్నారు. ఇక గతంలో పెళ్లి చేసుకున్న కొందరు స్టార్స్ ఈ ఏడాది తల్లిదండ్రులయ్యారు. ఈ ఏడాదే పెళ్లి చేసుకుని, పేరెంట్స్ అయినవారూ ఉన్నారు. పెద్దల అక్షింతలతో పెళ్లి చేసుకున్న, పిల్లల కేరింతలతో మురిసిపోతున్న స్టార్స్ గురించి తెలుసుకుందాం.


● నయన, విఘ్నేష్


● అనూష, నాగశౌర్య


● సోహైల్, హన్సిక


● ఆది, నిక్కీ


● గౌతమ్, మంజిమ


● పూర్ణ, షానిద్ ఆసిఫ్


● ఆలియా, రణ్‌బీర్

దక్షిణాదిలో లేడీ సూపర్ స్టార్‌గా పేరు తెచ్చుకున్న నయనతార ఈ ఏడాది పెళ్లి పీటలెక్కారు. తన ప్రేమికుడు, దర్శకుడు విఘ్నేష్ శివన్‌తో జూన్ 9న ఏడడుగులు వేశారామె. విజయ్ సేతుపతి, నయన జంటగా విఘ్నేష్ శివన్ తెరకెక్కించిన 'నానుమ్ రౌడీదాన్' ('నేను రౌడీ') చిత్రం వీరి ప్రేమకు పునాది అయింది. ఈ చిత్రనిర్మాణంలో భాగస్వామ్యం అయిన విఘ్నేష్-నయన నిజ జీవితంలోనూ భాగస్వాములు కావడం విశేషం. దాదాపు ఏడేళ్ల ప్రేమ తర్వాత పెళ్లితో ఒక్కటయ్యారు వీరు. కాగా పెళ్లయిన నాలుగు నెలలకే విఘ్నేష్-నయన తల్లిదండ్రులు కావడం హాట్ టాపిక్ అయింది. కారణం సరోగసీ ద్వారా వీరు తల్లిదండ్రులు అయ్యారు. ఇక యువ హీరో నాగశౌర్య ఈ ఏడాది ఓ ఇంటివాడయ్యారు. బెంగళూరుకు చెందిన ఇంటీరియర్ డిజైనర్ అనూష శెట్టి మెడలో నవంబర్ 20న మూడు ముళ్లు వేశారాయన. అనూషతో కొంత కాలంగా ఉన్న స్నేహం ప్రేమగా మారడం.. ఆ ప్రేమకు ఇరు కుటుంబ సభ్యులు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో వీరి వివాహం జరిగింది. అలాగే వైవిధ్యమైన పాత్రలతో తెలుగు, తమిళ ప్రేక్షకుల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నటుడు ఆది పినిశెట్టి పెళ్లి పీటలెక్కారు. తన ప్రేయసి, హీరోయిన్ నిక్కీ గల్రానీతో ఆయన ఏడడుగులు వేశారు. మే 18న వీరి వివాహం జరిగింది. అదే విధంగా 'దేశముదురు'తో తెలుగులో ఎంట్రీ ఇచ్చిన హీరోయిన్ హన్సిక కూడా వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. తన మిత్రుడు, ప్రియుడు అయిన వ్యాపారవేత్త సోహైల్ కతూరియాను ఆమె వివాహమాడారు. జైపూర్‌లో డిసెంబర్ 4న వీరి పెళ్లి జరిగింది. అలాగే హీరోయిన్ పూర్ణ దుబాయ్‌లో స్థిరపడిన వ్యాపారవేత్త, జేబీఎస్ గ్రూప్ కంపెనీ ఫౌండర్, సీఈవో షానిద్ ఆసిఫ్ అలీని వివాహం చేసుకున్నారు. అక్టోబర్ 25న వీరి వివాహం దుబాయ్‌లో జరిగింది. కాగా సీనియర్ నటుడు కార్తీక్ తనయుడు, హీరో గౌతమ్ కార్తీక్, నటి మంజిమా మోహన్ కూడా వివాహ బంధంతో ఒక్కటయ్యారు. 'దేవరాట్టం' సినిమాలో నటిస్తున్న సమయంలో ప్రేమలో పడ్డ గౌతమ్, మంజిమా నవంబర్ 28న చెన్నైలో పెళ్లి చేసుకున్నారు. ఇలా దక్షిణాదిన మూడు ముళ్ల బంధంతో ఒక్కటయిన జంటలు కొన్ని ఉన్నాయి.


● ఉపాసన, రామ్‌చరణ్

వచ్చే ఏడాది పేరెంట్స్‌గా ప్రమోషన్ పొందనున్నారు రామ్‌చరణ్-ఉపాసన. కోడలు గర్భవతి అనే విషయాన్ని ఈ నెల 12న అధికారికంగా ప్రకటించారు చిరంజీవి. 2012 జూన్ 14న రామ్‌చరణ్, ఉపాసనల వివాహం జరిగిన విషయం గుర్తుండే ఉంటుంది. అలాగే తమిళ దర్శకుడు అట్లీ కూడా తన భార్య ప్రియా మోహన్ గర్భవతి అని ఇటీవల ప్రకటించారు.


● 'దిల్' రాజు, తేజస్విని

అగ్రనిర్మాత 'దిల్' రాజు రెండో వివాహం 2020లో డిసెంబరు 10న తేజస్వినీతో జరిగిన విషయం గుర్తుండే ఉంటుంది. ఈ ఏడాది జూన్ 29న తేజస్విని ఓ బాబుకు జన్మనిచ్చారు. తనయుడికి అన్వయ్ రెడ్డి అని నామకరణం చేశారు.


● కాజల్, గౌతమ్


● ప్రణీత, నితిన్


● వీరేంద్ర, నమిత


● రాహుల్, చిన్మయి

ఈ ఏడాది నుంచి కాజల్ అగర్వాల్ మాతృత్వం తాలూకు మాధుర్యాన్ని ఆస్వాదిస్తున్నారు. రెండేళ్ల క్రితం అంటే.. 2020 అక్టోబరు 30న ముంబైకి చెందిన వ్యాపారవేత్త గౌతమ్ కిచ్లూతో కాజల్ అగర్వాల్ ఏడడుగులు వేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 19న కాజల్ ఓ బాబుకి జన్మనిచ్చారు. ఆ బాబుకి నీల్ కిచ్లు అని నామాకరణం చేశారు. మరోవైపు గత ఏడాది మే 30న వ్యాపారవేత్త నితిన్ రాజుని పెళ్లాడిన ప్రణీత ఈ ఏడాది ఓ పాపకు జన్మనిచ్చారు. తమకు కుమార్తె పుట్టిన విషయాన్ని జూన్ 10న ప్రకటించారు. పాపకు అర్నా అని పేరు పెట్టుకున్నారు. మరోవైపు నమిత కూడా ఈ ఏడాదే పేరెంట్స్ క్లబ్‌లో చేరారు. వ్యాపారవేత్త వీరేంద్ర చౌదరితో కలిసి 2017 నవంబరు 24న తిరుపతిలో ఏడడుగులు వేశారు నమిత. ఈ ఏడాది ఆగస్టులో మే 10న తాను గర్భవతిననే విషయాన్ని నమిత అధికారికంగా ప్రకటించారు. ఆ తర్వాత కవలలకు (ఇద్దరు మగశిశువులు) జన్మనిచ్చినట్లు ఆగస్టులో ప్రకటించారు. కృష్ణ ఆదిత్య, కిరణ్ రాజ్ అనేవి వీరేంద్ర చౌదరి, నమిత దంపతుల కుమారుల పేర్లు. ఇక దర్శక-నటుడు రాహుల్ రవీంద్రన్, ప్రముఖ సింగర్, డబ్బింగ్ ఆర్టిస్టు చిన్మయి ఈ ఏడాది తల్లిదండ్రులయ్యారు. ఈ ఏడాది జూన్‌లో కవలలకు (మగ శిశువు, ఆడశిశువు) జన్మనిచ్చారు చిన్మయి. శర్వస్, ద్రిప్త అనేవి వీరి పేర్లు. కాగా రాహుల్ రవీంద్రన్, చిన్మయిల వివాహం 2014 మేలో జరిగిన సంగతి తెలిసిందే. ఇక బాలీవుడ్‌వైపు వెళితే ప్రియాంకా చోప్రా, నిక్ జోనాస్ సరోగసీ ద్వారా మాల్టీ మేరీ చోప్రా జోనస్ అనే పాపకు తల్లిదండ్రులైనట్లు జనవరిలో ప్రకటించారు. కాగా నిక్ జోనాస్, ప్రియాంకా చోప్రాల వివాహం 2018 డిసెంబరులో జరిగింది. మరోవైపు 2016 ఏప్రిల్ 30న నటుడు కరణ్ సింగ్ గ్రోవర్‌ను పెళ్లాడిన హీరోయిన్ బిపాసా ఈ ఏడాది నవంబరు 12న ఓ పాపకు జన్మనిచ్చారు. ఈ పాప పేరు దేవి బసు సింగ్ గ్రోవర్.

హిందీలో కూడా ఈ ఏడాది కొన్ని జంటలు షాదీ ముబారక్ (వివాహ శుభాకాంక్షలు) అందుకున్నాయి. బాలీవుడ్ మోస్ట్ క్రేజీ కపుల్ రణ్‌బీర్ కపూర్, ఆలియా భట్ ఏప్రిల్ 14న ఏడడుగులు వేశారు. ఈ ఇద్దరూ 'బ్రహ్మాస్త్ర'లో జంటగా నటిస్తున్నప్పుడు ప్రేమలో పడి, నిజజీవితంలోనూ జంట అయ్యారు. దాదాపు నాలుగేళ్లు ప్రేమించుకుని, పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకున్నారు. ఈ ఏడాదే తల్లిదండ్రులయ్యారు కూడా. నవంబర్ 6న ఆలియా ఒక పాపకు జన్మనిచ్చారు. పాపకు రహా అని పేరు పెట్టారు. మరో జంట అలీ ఫజల్–రిచా చద్దా దాదాపు పదేళ్లు ప్రేమించుకున్నారు. 'ఫక్రీ' చిత్రం షూటింగ్‌లో ఇద్దరి మధ్య ఏర్పడిన పరిచయం.. ప్రేమగా మారింది. అక్టోబర్ 4న వీరి వివాహం జరిగింది. ఇక ఈ ఏడాది ఆరంభంలోనే భార్యాభర్తలుగా తమ జీవితాన్ని ఆరంభించారు సూరజ్ నంబియార్–మౌనీ రాయ్. జనవరి 27న వీరి వివాహం జరిగింది. మరోవైపు ప్రేమికుల దినోత్సవానికి నాలుగు రోజుల తర్వాత ఫిబ్రవరి 19న పెళ్లి చేసుకున్నారు ఫర్హాన్ అక్తర్–షిబానీ దండేకర్. ఫర్హాన్ హోస్ట్ చేసిన 'ఐ కేన్ డూ దట్' షోలో షిబానీ పాల్గొన్నారు. ఆ షోలోనే ఈ ఇద్దరూ తొలిసారి కలిశారు. 2015లో ఏర్పడిన వీరి పరిచయం ప్రేమగా మారి ఈ ఏడాది పెళ్లి వరకూ వచ్చింది. ఇంకోవైపు దాదాపు ఏడేళ్లు ప్రేమించుకుని ఏడడుగులు వేశారు విక్రాంత్ మస్సే–శీతల్ ఠాకూర్. ఈ ప్రేమికులు దినోత్సవానికి (ఫిబ్రవరి 14) మిస్టర్ అండ్ మిసెస్ అయ్యారు విక్రాంత్–శీతల్. ఇక దర్శకురాలు గునీత్–వ్యాపారవేత్త సన్నీల వివాహం ఈ నెల 12న జరిగింది. ఇలా ఈ ఏడాది హిందీ పరిశ్రమలో పెళ్లిళ్ల సందడి బాగానే కనిపించింది.

ఇక గ్యాప్ ఉండదు

- పల్నాటి సూర్య ప్రతాప్



''చాలామంది ఓ ఐడియా కోసం వర్క్ చేస్తారు. కానీ నా గురువు, నేను అన్నయ్యలా భావించే సుకుమార్‌గారు మాత్రం ఓ కొత్త ఐడియా వచ్చిన తర్వాత దానిపై డెప్త్‌గా వర్క్ చేస్తుంటారు. అలాగే అన్నింటికన్నా కథే గొప్పదని ఆయన అంటారు. నేనూ అదే నమ్ముతాను'' అన్నారు పల్నాటి సూర్య ప్రతాప్. నిఖిల్, అనుపమా పరమేశ్వరన్ జంటగా నటించిన చిత్రం '18 పేజెస్'. దర్శకుడు సుకుమార్ అందించిన కథతో పల్నాటి సూర్య ప్రతాప్ దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 23న విడుదల కానుంది. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో పల్నాటి సూర్యప్రతాప్ మాట్లాడుతూ– ''ఈ సినిమాలో కేవలం ప్రేమకథే కాదు.. విభిన్న రకాల భావోద్వేగాలు ఉన్నాయి. అలాగే ఫన్, థ్రిల్లింగ్ అంశాలు ఉన్నాయి. అందుకే ఇది రొటీన్ లవ్‌స్టోరీ కాదని చెబుతున్నాం. సినిమా చూస్తున్నంత సేపూ ప్రేక్షకులు ఇందులోని క్యారెక్టర్స్‌తో ట్రావెల్ అవుతుంటారు. కొన్ని సందర్భాల్లో తమ జీవితంలో జరిగిన సంఘటనలు గుర్తు చేసుకునే అవకాశం ఉంటుంది. ఇక నిఖిల్, అనుపమ అద్భుతంగా నటించారు. గీతా ఆర్ట్స్‌లో సినిమా చేస్తున్నానని దర్శకులు గౌరవంగా చెప్పుకుంటారు. అలాంటి బ్యానర్ అది. కొంత గ్యాప్ తర్వాత ఈ సినిమాతో దర్శకుడిగా వస్తున్న నాకు ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చారు అల్లు అరవింద్‌గారు. '18 పేజెస్' ఎండింగ్ పాజిటివ్‌గా ఉంటుంది'' అని అన్నారు. ఇంకా మాట్లాడుతూ– '''కుమారి 21ఎఫ్' చిత్రం విజయం సాధించిన తర్వాత దాదాపు ఏడేళ్లకు నా దర్శకత్వంలో వస్తున్న సినిమా ఇది. నేను కావాలని గ్యాప్ తీసుకోలేదు. 'కుమారి 21ఎఫ్' తర్వాత రైటింగ్ గురించి మరింత నేర్చుకోవాలని నా గురువుగారి దగ్గర చేరాను. సుకుమార్‌గారి నుంచి ఎంతో నేర్చుకున్నాను. అయితే దర్శకుడిగా ఇక నాకు గ్యాప్ ఉండకూడదని మేం నిర్ణయించుకున్నాం. సుకుమార్‌గారు, నేను అనుకున్న కథలు మూడు ఉన్నాయి. నేనూ ఓ కథ అనుకున్నాను. నా తర్వాతి చిత్రం మైత్రీ మూవీ మేకర్స్‌లో ఉంటుంది. అలాగే సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో ఓ కమిట్‌మెంట్ ఉంది'' అని అన్నారు.



వరుసగా నాలుగో ఏడాదీ జలసిరులతో కొత్త చరిత్ర

కోటి ఎకరాలకు జలధారలు

జలయజ్ఞంలో భాగంగా వైఎస్సార్ చేపట్టిన నెల్లూరు, సంగం బ్యారేజ్‌లను పూర్తి చేసిన సీఎం జగన్

- నిర్వాసితులకు వేగంగా పునరావాసం
- పులిచింతల, సోమశిల, కండలేరు, గండికోట, సీబీఆర్‌లలో గరిష్ట స్థాయిలో నీటి నిల్వ
- ప్రణాళికాబద్ధంగా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి

కడలి పాలవుతున్న నదీ జలాలను బీడు భూములకు మళ్లించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా దివంగత వైఎస్సార్ జలయజ్ఞం చేపడితే ఆయన తనయుడు సీఎం జగన్ ప్రణాళికాబద్ధంగా వాటిని పూర్తి చేస్తూ ఆయకట్టుకు నీళ్లందిస్తున్నారు. విభజన తర్వాత 2014 నుంచి 2019 మధ్య ఐదేళ్లు దుర్భిక్షంతో ప్రజలు తల్లడిల్లారు. మూడున్నరేళ్లుగా సమృద్ధిగా వర్షాలు కురుస్తుండటంతో కృష్ణా, గోదావరి, పెన్నా, వంశధార, నాగావళి, ఏలేరులో నీటి లభ్యత పెరిగింది. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో 2019, 2020, 2021 ఖరీఫ్, రబీతో కలిపి ఏటా కోటి ఎకరాలకు సీఎం జగన్ నీళ్లందించారు. రికార్డు స్థాయిలో దిగుబడులు సాధించి రాష్ట్రాన్ని మళ్లీ దేశ ధాన్యాగారంగా నిలిపారు. వరుసగా నాలుగో ఏడాదీ ఖరీఫ్, రబీలతో కలిపి కోటి ఎకరాలకు నీళ్లందించడం ద్వారా సీఎం జగన్ సరి కొత్త రికార్డు సృష్టించారు.

-సాక్షి, అమరావతి

ప్రాధాన్యత క్రమంలో..

జలయజ్ఞంలో భాగంగా వైఎస్సార్ చేపట్టిన ప్రాజెక్టుల తోపాటు కొత్త వాటిని సీఎం జగన్ ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తున్నారు. పెన్నా డెల్టాకు జీవనాడి లాంటి నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి నెల్లూరు బ్యారేజ్, మేకపాటి గౌతమ్‌రెడ్డి సంగం బ్యారేజ్‌లను పూర్తి చేసి ఈ ఏడాది సెప్టెంబరు 6న జాతికి అంకితం చేశారు. పోలవరంతోపాటు జలయజ్ఞం ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తున్నారు.





గరిష్టంగా నీటి నిల్వ

దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి నిర్మించిన కృష్ణా డెల్టా వరదాయిని పులిచింతల ప్రాజెక్టు నిర్వాసితులకు గత ప్రభుత్వం పునరావాసం కల్పించకపోవడం వల్ల 2019 వరకూ పూర్తి స్థాయిలో 45.77 టీఎంసీలను నిల్వ చేయలేని దుస్థితి నెలకొంది. సీఎం జగన్ అధికారంలోకి వచ్చాక కొద్ది రోజుల్లోనే నిర్వాసితులకు పునరావాసం కల్పించి 2019 ఆగస్టులోనే పులిచింతలలో 45.77 టీఎంసీలను నిల్వ చేసి కృష్ణా డెల్టాలో రెండో పంటకూ నీళ్లందించడానికి మార్గం సుగమం చేశారు. గండికోట, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, సోమశిల, కండలేరు నిర్వాసితులకు కూడా గత సర్కారు పునరావాసం కల్పించకపోవడం వల్ల పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేయలేని పరిస్థితి తలెత్తింది. సీఎం వైఎస్ జగన్ అధికారం చేపట్టాక గండికోట నిర్వాసితులకు రూ.వెయ్యి కోట్లతో, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్వాసితులకు రూ.250 కోట్లతో పునరావాసం కల్పించారు. గండికోటలో 26.85 టీఎంసీలు, చిత్రావతిలో పది టీఎంసీలు నిల్వ చేస్తున్నారు. బ్రహ్మంసాగర్ మట్టికట్టకు లీకేజీల వల్ల 2019 వరకూ కేవలం నాలుగైదు టీఎంసీలు కూడా నిల్వ చేయలేదు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బ్రహ్మంసాగర్ మట్టికట్టకు డయా ఫ్రమ్‌వాల్ ద్వారా లీకేజీలకు అడ్డుకట్ట వేసింది. ఇప్పుడు పూర్తి స్థాయిలో అంటే 17.74 టీఎంసీలను నిల్వ చేస్తున్నారు.

పట్టణ పేదలకు పెద్దన్న



రుణాలు మంజూరు చేసి మరో **1,18,616** ఇళ్ల పంపిణీ

1,43,600 టిడ్కో ఇళ్లు

ఒక్క రూపాయికే కేటాయింపు



సాక్షి, అమరావతి: పట్టణాల్లో సొంతిల్లు లేని నిరుపేదల కష్టాలను తొలగిస్తూ అన్ని వసతులతో తీర్చిదిద్దిన గృహాలను సీఎం జగన్ ఒక్క రూపాయికే అందించారు. రాష్ట్రవ్యాప్తంగా 88 యూఎల్బీల్లో 1,43,600 లక్షల ఇళ్లను ఇలా నిరుపేదలకు కేటాయించారు. గత సర్కారు గాలికి వదిలేసిన టిడ్కో ప్రాజెక్టును తిరిగి పట్టాలెక్కించారు. సబ్సిడీ, రుణాలు మంజూరు చేసి మరో 1,18,616 ఇళ్లను పేదలకు పంపిణీ చేస్తున్నారు. మొత్తం 2,62,216 జీ ప్లస్ త్రీ టిడ్కో ఇళ్లను లబ్ధిదారులపై ఆర్థిక భారం పడకుండా ఉచితంగా రిజిస్ట్రేషన్లు చేసి మరీ అందిస్తున్నారు. నిరుపేదలకు పెద్దన్నగా అండగా నిలిచారు.

కొత్త చట్టాలతో కొత్త పుంతలు

సాక్షి, అమరావతి: ఆక్వారంగ సుస్థిరాభివద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాల పట్ల దేశంలో పలు రాష్ట్రాలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. ఆక్వా రంగం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డెవలప్ మెంట్ అథారిటీ (ఏపీ సడా యాక్ట్ -2020), నాణ్యమైన సీడ్, ఫీడ్‌నందించడం ద్వారా దిగుబడుల్లో నాణ్యతను పెంపొందించడమే లక్ష్యంగా ఏపీ ఫిష్ ఫీడ్ (క్వాలిటీ కంట్రోల్) యాక్ట్-2020, ఏపీ ఆకాకల్చర్ సీడ్ (క్వాలిటీ కంట్రోల్) యాక్ట్ -2020లను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ చట్టాల అమలుతో ఆక్వారంగం కొత్తపుంతలు తొక్కుతోంది. రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతున్న ఈ చట్టాలను తమ రాష్ట్రాల్లో తీసుకొచ్చేందుకు గుజరాత్‌తో పాటు మహారాష్ట్ర, ఒడిశా, కేరళ, కర్నాటక, తమిళనాడు ఆసక్తి చూపిస్తున్నాయి. చట్టాల లక్ష్యాలు, విధి విధానాలు, అమలు తీరుపై ఆయా రాష్ట్రాల అభ్యర్థన మేరకు రాష్ట్ర మత్స్య శాఖాధికారులు నివేదిక అందచేశారు. త్వరలో క్షేత్ర స్థాయి పరిశీలనకు ప్రతినిధి బృందాలు రానున్నాయి.

ఏపీ సడా-2020తో మరింత రక్షణ

ఆక్వాకల్చర్ కార్యకలాపాలన్నీ ఏపీ సడా-2020 పరిధిలోకి తీసుకొచ్చారు. ఈ చట్టం కింద హేచరీలు, ప్రాసెసింగ్ యూనిట్స్, కోల్డ్ స్టోరేజీలు, ఫీడ్ ప్లాంట్స్, ఆక్వా షాపుల(తయారీ, పంపిణీదారులు, రిటైలర్స్)కు లైసెన్సులు/ఎండార్స్‌మెంట్‌లు పొందాల్సిందే. 'ఈ మత్స్యకార డాట్‌కామ్' వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకుంటే 6–25 రోజుల్లో జీవితకాల లైసెన్సులు/ఎండార్స్‌మెంట్ జారీ చేస్తారు. రాష్ట్రంలో 5.3 లక్షల ఎకరాల్లో ఆక్వా సాగవుతుండగా ఈ-ఫిష్ కింద 4.50 లక్షల ఎకరాల్లో నమోదు కాగా ఏపీ సడా చట్టం కింద 97 వేల ఎకరాల్లో ఆక్వాసాగుకు లైసెన్సులు జారీ చేశారు. ఈ చట్టం అమలు కోసం ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలో ఆక్వాకల్చర్ అథారిటీ, మత్స్యశాఖ మంత్రి చైర్మన్‌గా ఎగ్జిక్యూటివ్ కమిటీ, మత్స్యశాఖ కమిషనర్ చైర్మన్‌గా టెక్నికల్ ఎడ్వయిజరీ కమిటీ, కలెక్టర్లు, తహసీల్దార్లు చైర్మన్లుగా జిల్లా, మండల స్థాయి కమిటీలు ఏర్పాటయ్యాయి.

వన్ స్టాప్ సెంటర్లు

కోటిన్నర మంది అన్నదాతలకు వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల సేవలు

- 30 నెలల్లో రూ.16,00 కోట్ల విలువైన ఇన్‌పుట్స్ పంపిణీ
- 75 లక్షల మంది అన్నదాతలకు సాగు ఉత్పాదకాలు
- ఆర్బీకేల స్ఫూర్తితో కిసాన్ సమృద్ధి కేంద్రాలకు కేంద్రం సన్నాహాలు

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలందుకుంటున్న వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలు అన్నదాతలకు ఆలంబనగా నిలుస్తున్నాయి. వ్యవసాయదారుల ప్రతి అవసరాన్ని తీరుస్తున్నాయి. గ్రామ స్థాయిలో ఆర్బీకేలు అందిస్తున్న సేవలకు రోజురోజుకు ఆదరణ పెరుగుతోంది. సాగు ఉత్పాదకాల కోసమే కాకుండా సలహాలు, సూచనల కోసం కూడా ఆర్బీకేల తలుపు తడుతున్నారు. గత 30 నెలల్లో 75 లక్షల మంది రైతులకు రూ.16 వందల కోట్ల విలువైన సాగు ఉత్పాదకాలను పంపిణీ చేయగా కోటిన్నర మందికి పైగా వివిధ రకాల సేవలతో ప్రయోజనం పొందారు.

- సాక్షి, అమరావతి



తొలగిన వ్యయ ప్రయాసలు

విత్తనం.. ఎరువులు.. పురుగు మందులు.. పశువుల దాణా.. రొయ్యల మేత ఇలా ఏది కావాలన్నా గతంలో మండల కేంద్రం, జిల్లా కేంద్రానికి రైతన్నలు వెళ్లాల్సి వచ్చేది. వ్యయ ప్రయాసలు, రవాణా, లోడింగ్, అన్‌లోడింగ్ ఖర్చులు తడిసిమోపెడవడమే కాకుండా సాగువేళ విలువైన సమయం వృథా అయ్యేది. ఆర్బీకేల రాకతో ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటైన వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్స్‌లో పరీక్షించిన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతోపాటు పశు గ్రాసం, దాణా, న్యూట్రీషియన్ సప్లిమెంట్స్, రొయ్యలు, చేపల సాగుకు అవసరమైన మేత ఆర్బీకేల ద్వారా అందిస్తున్నారు. ఎక్కువ మంది రైతులు ఇంటి నుంచే తమకు కావాల్సిన ఉత్పాదకాలను బుక్ చేసుకొని పొందుతున్నారు. లేదంటే సిబ్బంది ద్వారా ఇండెంట్ పెట్టి తెప్పించుకుంటున్నారు. ఈ- క్రాప్, ఈ - ఫిష్ ద్వారా వ్యవసాయ, ఉద్యాన, పట్టు, ఆక్వా పంటలను నమోదు చేసుకుంటున్నారు.

అద్దె ప్రాతిపదికన యంత్ర పరికరాలు..

రాష్ట్రవ్యాప్తంగా 10,778 ఆర్బీకేలు 2020 మే 30 నుంచి అందుబాటులోకి వచ్చాయి. వీటిలో పట్టభద్రులైన 14,287 మంది సిబ్బంది రైతులకు సేవలందిస్తున్నారు. ప్రతీ ఆర్బీకేకు ఒక వలంటీర్‌ను కేటాయించారు. ఆర్బీకేల్లో ఏర్పాటు చేసిన స్మార్ట్ టీవీ, డిజిటల్ లైబ్రరీ, సీడ్, సాయిల్ టెస్టింగ్ కిట్స్, కియోస్కలు రైతుల అవసరాలను తీరుస్తూ నైపుణ్యాలను పెంపొందిస్తున్నాయి. ఆర్బీకేలకు అనుబంధంగా తెచ్చిన వైఎస్సార్ యంత్ర సేవా కేంద్రాల ద్వారా యంత్రపరికరాలను అద్దె ప్రాతిపదికన సన్న, చిన్నకారు రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చారు.

నైపుణ్యాభివృద్ధికి బాటలు

ఆర్బీకేలను కొనుగోలు కేంద్రాలుగా తీర్చిదిద్ది ధాన్యంతో సహా పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నారు. సీఎం యాప్ ద్వారా మార్కెట్ ధరలను రోజువారీ సమీక్షిస్తూ ధరలు పతనమైన ప్రతీసారి మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నారు. ఆర్బీకేలు కేంద్రంగా పొలం బడులు, ఉద్యాన బడులు, పట్టుబడులు, పశువిజ్ఞాన బడులు, మత్స్యసాగుబడుల ద్వారా రైతుల్లో నైపుణ్యాభివృద్ధికి బాటలు వేస్తున్నారు. ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించే రైతులకు ఆర్బీకేల ద్వారా గ్యాప్ సర్టిఫికేషన్ ఇచ్చేలా కృషి చేస్తున్నారు. ఆర్బీకేలకు అనుబంధంగా గోదాములతో పాటు పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తెస్తున్నారు. 9,640 మంది బ్యాంకింగ్ కరస్పాండెంట్లు ఆర్బీకేల ద్వారా బ్యాంకింగ్ సేవలందిస్తున్నారు. ఆర్బీకేల ద్వారా అమలు చేస్తున్న ఈ క్రాప్, పంటల బీమా లాంటి కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి.

ఈ ఏడాది నవంబర్ 30 వరకు ఆర్బీకేల సేవలు ఇలా

ఉత్పాదకాలు	క్వాంటిటీ	విలువ రూ.కోట్లు	లబ్ధిదారులు (లక్షల్లో)
విత్తనాలు	34.97లక్షల క్వింటాళ్లు	750	51
ఎరువులు	7లక్షల టన్నులు	786	20
పురుగు మందులు	1.50 లక్షల లీటర్లు	14	1.50

జాతీయ అంతర్జాతీయ ప్రశంసలు

కేంద్ర వ్యవసాయ శాఖతో పాటు నీతి అయోగ్, ఐసీఏఆర్, ఆర్బీఐ, వరల్డ్ బ్యాంక్, ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్(ఎఫ్ఏవో) లాంటి జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఆర్బీకేల సేవల పట్ల ప్రశంసలు కురిపించాయి. ఆర్బీకేల స్ఫూర్తితో కేంద్రం దేశవ్యాప్తంగా పీఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. ఆఫ్రికాలోని ఇథియోపియా కూడా మన ఆర్బీకేల సేవలను అందిపుచ్చుకునేందుకు ముందుకొచ్చింది.

అన్న బాటలో

- ఆర్బీకేల తరహాలో కిసాన్ సమృద్ధి కేంద్రాలు
- దేశమంతా ఈ-క్రాప్ అమలుకు కేంద్రం సన్నాహాలు
- నాడు – నేడు పాఠశాలల మాదిరిగా పీఎంశ్రీ స్కూళ్లు

సాక్షి, అమరావతి:

సచివాలయాల వ్యవస్థ ఏర్పాటుతో నవతరం పాలన మొదలైంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దూరదృష్టితో ప్రవేశపెట్టిన ఈ వ్యవస్థ పలు రాష్ట్రాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. ఆంధ్రప్రదేశ్ తరహాలో ఆర్బీకేలు, సచివాలయాలతో పాటు నాడు – నేడు స్కూళ్ల మాదిరిగా పీఎంశ్రీ స్కూళ్లు, కిసాన్ సమృద్ధి కేంద్రాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-క్రాప్ విధానాన్ని సైతం దేశమంతా అమలు చేసేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఏకంగా ఐదు కోట్లకు పైగా..

2020 జనవరి 26 నుంచి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 15,004 గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఏకంగా ఐదు కోట్ల మందికిపైగా ప్రజలు ప్రభుత్వ సేవలను పొందారంటే ఏ స్థాయిలో విజయవంతమయ్యాయో ఊహించవచ్చు. గ్రామ స్థాయిలో సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి సచివాలయంలో దాదాపు పది మంది ఉద్యోగులు నిత్యం సాయంత్రం 3 - 5 గంటల మధ్య స్పందన కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. 37,181 శాశ్వత సచివాలయాల భవనాలతో పాటు రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ భవనాలు, డిజిటల్ లైబ్రరీ భవనాల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఐక్యరాజ్యసమితికి అనుబంధంగా పనిచేసే యూనిసెఫ్‌ను సైతం సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ఆకట్టుకుంది. సచివాలయాల ప్రధాన కార్యాలయంలో యూనిసెఫ్‌కు చెందిన యూఎన్ వలంటీర్ల విభాగం ప్రతినిధుల బృందం ప్రత్యేకంగా విధులు నిర్వహిస్తోంది.



బుధవారం 21-12-2022

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+16+12 వెల: ₹ 5.50


సంపుటి: 15
సంచిక: 270

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'పారిశ్రామిక రంగానికి దీటుగా సేద్యరంగం ఎదగాలి. వ్యవసాయ ఫలాలు పదింతలు పెరగాలి'


నవరత్నాలతో
సామాజిక
సమన్యాయం పాటిస్తూ
నవ్యాంధ్రను దేశానికే దిక్సూచిగా
మలిచిన జననేతకు
జన్మదిన శుభాకాంక్షలు
వైఎస్సార్ వాహనమిత్ర
ఫ్యామిలీ డాక్టర్
వైఎస్సార్ సంపూర్ణ పోషణ
జగనన్న వసతిదీవెన
జగనన్న గోరుముద్ద
నాడు-నేడు
జగనన్న తోడు
వైఎస్సార్
నేతన్ననేస్తం
ఈబీసీ నేస్తం
జగనన్న ఇళ్ళపట్టాలు
వైఎస్సార్ సున్నా వడ్డీ
(పొదుపు సంఘాలు)
వైఎస్సార్ కాపునేస్తం
దిశ చట్టం
వైఎస్సార్
పెన్షన్ కానుక
వైఎస్సార్ లా నేస్తం
వైఎస్సార్
కంటివెలుగు
వైయస్సార్ విలేజ్ క్లినిక్
రైతు భరోసా కేంద్రం
ఇంటర్నెట్‌తో
గ్రామ గ్రంధాలయం
ప్రైమరీ స్కూల్
& అంగన్‌వాడీ)
గ్రామ సచివాలయం
వై.వి. సుబ్బారెడ్డి
తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్
విశాఖ, అనకాపల్లి, విజయనగరం జిల్లాల YSRCP రీజనల్ కో-ఆర్డినేటర్


'సంపద అట్టడుగు వర్గాలకు చేరితే వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM


పేజీలు: 16+16+12 వెల: ₹ 5.50

సంపుటి: 15 సంచిక: 270

బుధవారం 21-12-2022

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL






రాష్ట్రానికి వెలుగునిచ్చే సూర్యుడు
HAPPY BIRTHDAY
JAGANANNA
మన జగన్మోహనుడు
అవ్వాతాతల్లో ఆనందం.. అక్క చెల్లెమ్మల్లో సంతోషం.. అన్నదమ్ముల్లో నూతనోత్సాహం
విద్యార్థుల్లో సమరోత్సాహం.. అన్నదాతల్లో ఆత్మస్థైర్యం.. కార్మిక వర్గాల్లో ఉత్తేజం..
వ్యాపార వర్గాల భవిత బంగారం.. కూడు, గూడు, గుడ్డకు కరువు లేని కాలం..
అందరూ మన వాళ్లేనన్నది మన సిద్ధాంతం.. మూడున్నరేళ్ళుగా రాష్ట్రంలో నడుస్తోంది నవచరితం..
విప్లవాత్మక పథకాలు, కార్యక్రమాలతో దేశానికే ఆదర్శం..
మహిళా సాధికారతకు నిలువెత్తు నిదర్శనం
సామాజిక సాధికారతకు నిలువుటద్దం..
గల్లీ నుంచి ఢిల్లీ వరకు అందరూ మన వైపు చూసేలా పాలనలో పారదర్శకం..
జయహో జగనన్నా.. జయహో...
నిండు నూరేళ్ళూ మీరు ఆయురారోగ్యాలతో విలసిల్లాలని
మనసారా ఆకాంక్షిస్తూ..
జన్మదిన
శుభాకాంక్షలు...
వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి
రాజ్యసభ సభ్యులు
నెల్లూరు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు
శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి
తితిదే బోర్డు మెంబర్

బుధవారం 21-12-2022

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+16+12 వెల: ₹ 5.50

సంపుటి: 15 సంచిక: 270



'సంపద అట్టడుగు వర్గాలకు చేరితే వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది'



SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



రాజ్యసభ | ఏపీ ఇన్ పార్లమెంట్

ఎంఎస్‌ఎంఈలకు రుణసౌకర్యం మెరుగుపరచాలి

రాజ్యసభలో వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి

సాక్షి, న్యూఢిల్లీ: దేశ ఆర్థికవ్యవస్థకు వెన్నెముక వంటి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు (ఎంఎస్‌ఎంఈలకు) రుణసౌకర్యాన్ని మరింత మెరుగుపరచి, రుణాల చెల్లింపు కాలపరిమితిని 90 రోజుల నుంచి 180 రోజులకు పెంచాలని, క్రెడిట్ లింక్డ్ కేపిటల్ సబ్సిడీ పథకం పునరుద్ధరించాలని వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వచ్చే ఏడాది బడ్జెట్‌కు రూపకల్పన జరుగుతున్న ఈ తరుణంలోనే ఎంఎస్‌ఎంఈలకు రుణసౌకర్యం పెంపుపై ప్రభుత్వం దృష్టిపెట్టాలని కోరారు. ఆయన మంగళవారం రాజ్యసభలో ప్రత్యేక ప్రస్తావన ద్వారా ఈ అంశంపై మాట్లాడారు. ఎంఎస్‌ఎంఈలు దేశ జీడీపీలో 27 శాతం, ఎగుమతుల్లో 45 శాతం వాటా కలిగి ఉండటంతోపాటు 11 కోట్ల మందికి ఉపాధి కల్పిస్తున్నాయని చెప్పారు. పారిశ్రామికీకరణ ఫలాలను వెనకబడిన, గ్రామీణ ప్రాంతాలకు అందించడంలో చిన్న పరిశ్రమలు కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. ఎంఎస్‌ఎంఈలు సమర్థంగా నిర్వహించే విషయంలో రెండు అంశాలు అవరోధంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. రుణాల చెల్లింపునకు ప్రభుత్వం కేవలం 90 రోజుల కాలపరిమితి విధించడంతో ఎంఎస్‌ఎంఈలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. 90 రోజుల కాలపరిమితి సహేతుకంగా లేదని, ఎంఎస్‌ఎంఈల వర్కింగ్ క్యాపిటల్ సైకిల్ 90 రోజులకు మించి ఉండడంతో సకాలంలో రుణాలు తిరిగి చెల్లించలేని స్థితి ఉందని చెప్పారు. కొనుగోలుదారుల నుంచి సకాలంలో చెల్లింపులు రాకపోవడం రుణాల చెల్లింపులో జాప్యానికి ప్రధాన కారణమన్నారు. దీంతో అనేక చిన్న పరిశ్రమలు డిఫాల్టర్ల జాబితాలో చేరుతున్నాయని చెప్పారు. ఎంఎస్‌ఎంఈ రంగంలో నిరర్థక ఆస్తులు పెరిగిపోవడంతో బ్యాంకులు రుణాలిచ్చేందుకు విముఖత చూపుతున్నాయన్నారు. ఎంఎస్‌ఎంఈలు ఆధునిక టెక్నాలజీని ప్రవేశపెట్టడానికి ఉపకరించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన క్రెడిట్ లింక్డ్ క్యాపిటల్ సబ్సిడీ పథకాన్ని నిలిపేయడంతో సంస్థాగతమైన ఆర్థిక సహాయం పొందలేకపోతున్నాయని చెప్పారు. ఎంఎస్‌ఎంఈ చాంపియన్స్ పేరుతో కొత్త పథకం అమలు చేస్తున్నప్పటికీ, అది టెక్నాలజీ అభివృద్ధి కోసం ఏర్పాటు చేసింది కాదని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

క్యాసినోల కార్యకలాపాలపై మంత్రుల బృందం పరిశీలన

క్యాసినోలు, రేస్‌కోర్సులు, ఆన్‌లైన్ గేమింగ్ కార్యకలాపాల విలువను అంచనా వేసి వాటిపై ఎంత రేటు చొప్పున జీఎస్టీ విధించవచ్చో పరిశీలించడానికి జీఎస్టీ కౌన్సిల్ మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేసినట్లు కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి చెప్పారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ.. ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ కోసం నియమ నిబంధనలు రూపొందించే అంశాన్ని పరిశీలించేందుకు ప్రభుత్వం వివిధ మంత్రిత్వ శాఖలతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసిందని తెలిపారు. ఆన్‌లైన్ గేమింగ్‌పై ప్రస్తుతం 28 శాతం జీఎస్టీ విధిస్తున్నామన్నారు. స్కిల్‌గేమా లేక చాన్స్‌గేమా అనే దానితో నిమిత్తం లేకుండా బెట్టింగ్, గ్యాంబ్లింగ్ వంటి ఆన్‌లైన్ గేమ్స్‌పై జీఎస్టీ ఉందని చెప్పారు. ఆన్‌లైన్ గేమింగ్‌పై జీఎస్టీని సవాలు చేస్తూ కొన్ని కేసులు కూడా దాఖలయ్యాయని తెలిపారు.

ఏటీఎం దొంగతనాలు తగ్గుముఖం

ఆర్‌బీఐ డేటా ప్రకారం మూడేళ్లుగా ఏటీఎంలలో దొంగతనాలు తగ్గుముఖం పట్టాయని కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి భగవత్ కరాడ్ తెలిపారు. 2019–20లో 95 ఘటనల్లో రూ.9.14 కోట్లు, 2020–21లో 41 ఘటనల్లో రూ.4.45 కోట్లు, 2021–22లో 28 ఘటనల్లో 3.82 కోట్ల దొంగతనం జరిగినట్లు వైఎస్సార్‌సీపీ ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రశ్నకు సమాధానమిచ్చారు.

ఓపెన్ వర్సిటీ విభజన త్వరగా పూర్తిచేయాలి

బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ వర్సిటీ విభజన త్వరగా పూర్తిచేయడం వల్ల తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు మరింత ప్రయోజనం ఉంటుందని వైఎస్సార్‌సీపీ ఎంపీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ చెప్పారు. ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో ఉండడం వల్ల ఏపీలోని వేలాదిమంది విద్యార్థులు రూ.లక్షల్లో చెల్లించిన రుసుము తెలంగాణకు వెళ్లిపోతోందని తెలిపారు.

బీచ్‌శాండ్ మినరల్స్ ప్రాజెక్టులకు అనుమతులివ్వాలి

అటామిక్ ఎనర్జీ వద్ద పెండింగ్‌లో ఉన్న 14 బీచ్‌శాండ్ మినరల్స్ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని వైఎస్సార్‌సీపీ ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి కోరారు. రెండో అతిపెద్ద తీర ప్రాంతమున్న ఏపీలో యురేనియం, థోరియం వంటి ఖనిజాలకు అవకాశం ఉందని, ఆయా ప్రాజెక్టులు దేశాభివృద్ధికి ఎంతో తోడ్పడతాయని చెప్పారు.

లోక్‌సభ

డ్రగ్స్ నియంత్రణకు స్క్రీనింగ్ ఏర్పాటు చేయాలి

లోక్‌సభలో వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి

సాక్షి, న్యూఢిల్లీ: దేశంలో డ్రగ్స్ వినియోగం వల్ల వచ్చే ముప్పు తీవ్రవాదం కన్నా పెద్దదని వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి చెప్పారు. ఇది సరిహద్దు సమస్య, కరోనా కన్నా పెద్ద సమస్య అని తెలిపారు. కరోనా నియంత్రణకు వ్యాక్సినేషన్ చేపట్టినట్లే.. డ్రగ్స్ నియంత్రణకు సంబంధించి కఠినచట్టం తీసుకొచ్చి కళాశాలలు, వర్సిటీల్లో విద్యార్థులకు ఏటా తప్పనిసరిగా స్క్రీనింగ్ చేయాలని సూచించారు. దేశంలో డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం తీసుకునే చర్యలపై మంగళవారం లోక్‌సభలో జరిగిన స్వల్పకాలిక చర్చలో మిథున్‌రెడ్డి మాట్లాడారు. 2018లో ఎయిమ్స్ నివేదిక ప్రకారం దేశంలో 5 కోట్లమంది మాదకద్రవ్యాలు వినియోగించేవారున్నారని, అయితే ప్రస్తుతం ఆ సంఖ్య 10 కోట్లకు చేరిందని పలు నివేదికలు చెబుతున్నాయని పేర్కొన్నారు. ఎన్సీబీ నివేదికల ప్రకారం దేశంలో 2021లో రూ.26 వేల కోట్ల విలువైన హెరాయిన్ పట్టుకున్నారని తెలిపారు. కళాశాలలు, యూనివర్సిటీల్లో ప్రభుత్వఖర్చుతో ఏటా స్క్రీనింగ్ నిర్వహించి ఏయే విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలయ్యారో గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. తమ పిల్లలు అమాయకులని తల్లిదండ్రులు భావిస్తున్నారని, కానీ వాస్తవం అలా లేదని పేర్కొన్నారు. తన నియోజకవర్గంలో ఒక మెడికో డబ్బుల కోసం గంజాయి పెడ్లర్‌గా మారారని ఆవేదనతో వివరించారు. డ్రగ్స్‌పై పనిచేయడానికి ఏపీ ప్రభుత్వం చేపట్టినట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోను ఏర్పాటు చేయాలని సూచించారు.

ఫ్లూక్యూర్డ్ వర్జీనియా పొగాకును ఫసల్ బీమా యోజనలో చేర్చాలి

ఫ్లూక్యూర్డ్ వర్జీనియా పొగాకును ఫసల్ బీమా యోజనలో చేర్చాలని వైఎస్సార్‌సీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి కేంద్రాన్ని డిమాండ్ చేశారు. లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల మాండూస్ తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని ఫ్లూక్యూర్డ్ వర్జీనియా పొగాకు రైతుల్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. తీవ్రమైన ప్రకృతి వైపరీత్యంగా పరిగణించి పొగాకు బోర్డు ద్వారా ఒక్కో బ్యారన్‌కు రూ.50 వేలు, ఎకరాకు రూ.20 వేల చొప్పున రైతులకు పరిహారం చెల్లించాలని కోరారు.

ఏపీలో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం భరోసా

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతుభరోసా ద్వారా ఆర్థికసాయం అందిస్తోందని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎంపీలు కోటగిరి శ్రీధర్, బెల్లాన చంద్రశేఖర్ ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ.. కేంద్ర ప్రభుత్వం కూడా రైతుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ఏపీలో అర్హులైన రైతులకు రైతుభరోసా ద్వారా రూ.7,500, పీఎం కిసాన్ ద్వారా రూ.6 వేలు.. కలిపి ఏటా రూ.13,500 అందుతున్నట్లు తెలిపారు. కౌలు రైతులకు రుణసేవలు అందించడానికి ఏపీ ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాలను పీఏసీఎస్/డీసీసీబీలతో ఏకీకృతం చేసిందని చెప్పారు.

ఏపీలో ఎంఎఫ్‌పీ, ఏపీసీ ప్రాజెక్టులు

ఆంధ్రప్రదేశ్‌లో మెగా ఫుడ్‌పార్కులు (ఎంఎఫ్‌పీలు), ఆగ్రో ప్రాసెసింగ్ క్లస్టర్లు (ఏపీసీలు) అనుమతించినట్లు కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి ప్రహ్లాద్‌సింగ్ పటేల్ తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ మార్గాని భరత్‌రామ్ ప్రశ్నకు జవాబిచ్చారు. ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ (పీఎంఎఫ్‌ఎంఈ) పథకం ద్వారా బ్రాండింగ్, మార్కెటింగ్ కింద మాడుగుల హల్వా, ఆమోదం అనే రెండు గ్రూపులు ఆమోదించినట్లు తెలిపారు.

ఏపీ ఒక్కటే సమ్మతించింది

ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన (పీఎంఎంఎస్‌వై) కింద ప్రతికూల వాతావరణ పరిస్థితులతో ఏర్పడే నష్టాలు పూడ్చడానికి ఆక్వాకల్చర్ పంటల బీమాపై రూపొందించిన పైలెట్ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ఒక్కటే సమ్మతించిందని కేంద్ర మత్స్యశాఖ మంత్రి పురుషోత్తం రూపాలా తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎంపీలు మద్దిళ్ల గురుమూర్తి, ఎం.వి.వి.సత్యనారాయణ ప్రశ్నకు మంత్రి జవాబిచ్చారు.

ఏపీలో సచివాలయ వ్యవస్థతో ఎంతో మేలు

గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాల అమలు, సేవలు అందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ఎంతో ఉపకరిస్తోందని కేంద్రం గుర్తించిందని కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ సహాయ మంత్రి సాధ్వి నిరంజన్‌జ్యోతి చెప్పారు. వైఎస్సార్‌సీపీ ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, వల్లభనేని బాలశౌరి ప్రశ్నకు జవాబిచ్చారు. ఏపీ తరహా వ్యవస్థను దేశవ్యాప్తంగా అమలుచేసే ప్రతిపాదన ప్రస్తుతం లేదని చెప్పారు.

మరింత తేలిగ్గా రిజిస్ట్రేషన్లు

కొత్త సాఫ్ట్‌వేర్‌ను రూపొందిస్తున్న స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ

- టెక్నాలజీ పార్ట్‌నర్‌గా 'క్రిటికల్ రివర్ టెక్నాలజీస్' ఎంపిక
- ప్రస్తుతం పాత టెక్నాలజీ వినియోగం
- దాని స్థానంలో అత్యాధునిక టెక్నాలజీకి మార్పు
- గ్రామ సచివాలయాల్లోనూ రిజిస్ట్రేషన్ సేవలకు అనుగుణంగా నూతన సాఫ్ట్‌వేర్ రూపకల్పన



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఆస్తుల రిజిస్ట్రేషన్లు మరింత సులభతరం కానున్నాయి. ఇందుకోసం స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ త్వరలో అత్యాధునిక టెక్నాలజీని వినియోగించబోతోంది. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ల కోసం సీఏఆర్‌డీ (కార్డ్ : కంప్యూటర్ ఎయిడెడ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్)ని వినియోగిస్తోంది. దీని స్థానంలో త్వరలో అధునాతన టెక్నాలజీతో కార్డ్ 2.0ని తీసుకువస్తోంది. ఇందుకోసం క్రిటికల్ రివర్ టెక్నాలజీస్ కంపెనీని టెండర్ల ద్వారా నాలెడ్జ్ పార్ట్‌నర్‌గా ఎంపిక చేసింది. ఈ కంపెనీ ఆర్నెల్లలో కార్డ్ 2.0ని అభివృద్ధిచేసి ఇవ్వనుంది. ఇది అమల్లోకి వస్తే ప్రస్తుతం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అందుతున్న సేవలు ఇంకా సులభతరమవుతాయి. రిజిస్ట్రేషన్ల కోసం ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం ఉండదు. ఆన్‌లైన్‌లోనే నేరుగా తమ డాక్యుమెంట్‌ను తామే తయారుచేసుకునే సౌలభ్యం ఉంటుంది.

ప్రస్తుతం 30 ఏళ్ల నాటి సాఫ్ట్‌వేర్ వినియోగం

నిజానికి.. 1854 నుంచి రాష్ట్రంలో ఆస్తుల రిజిస్ట్రేషన్ల వ్యవస్థ అమల్లో ఉంది. దాని ప్రకారం రిజిస్ట్రేషన్లు మాన్యువల్‌గా జరిగేవి. 1999లో రిజిస్ట్రేషన్ల వ్యవస్థను కంప్యూటరీకరించారు. ఇందుకోసం అప్పట్లో ఎన్‌ఐసీ (నేషనల్ ఇన్ఫర్‌మాటిక్స్ సెంటర్)ని నాలెడ్జ్ పార్ట్‌నర్‌గా పెట్టుకున్నారు. ఎన్‌ఐసీతో కలిసి 'కార్డ్' పేరుతో ఒరాకిల్ సాఫ్ట్‌వేర్ ఆధారిత కంప్యూటర్ అప్లికేషన్‌ను తయారుచేసి దాని ద్వారా రిజిస్ట్రేషన్ల వ్యవస్థను నిర్వహిస్తున్నారు. మధ్యలో చిన్నచిన్న మార్పులు చేసినా ఇప్పటివరకు దాని ద్వారానే రిజిస్ట్రేషన్ల వ్యవస్థ నడుస్తోంది. ఈ టెక్నాలజీని ప్రవేశపెట్టి 30 ఏళ్లు దాటిపోవడంతో ప్రస్తుతం అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. దీనికి ఆధునిక టెక్నాలజీని జోడించడం కష్టమవుతోంది. ఈ నేపథ్యంలో కొత్త టెక్నాలజీకి మారడం రిజిస్ట్రేషన్ల శాఖకు అనివార్యమైంది.

గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల కోసం..

దీనికితోడు తాజాగా గ్రామ సచివాలయాల్లోనూ రిజిస్ట్రేషన్ల సేవలను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఇప్పుడున్న కార్డ్ సాఫ్ట్‌వేర్‌తో 15 వేల గ్రామ సచివాలయాలు, 294 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్వహించడం సాధ్యంకాదని తేలింది. దీనిపై అధ్యయనం చేసిన ప్రభుత్వ ఐటీ సలహాదారు బృందం కార్డ్ టెక్నాలజీని పూర్తిగా మార్చాలని సూచించింది. మళ్లీ అందుకోసం తమ నాలెడ్జ్ పార్ట్‌నర్‌గా ఎన్‌ఐసీని రిజిస్ట్రేషన్ల శాఖ సంప్రదించింది. కానీ, ఆ స్థాయి వనరులు లేకపోవడంతో రిజిస్ట్రేషన్ల శాఖ కోరిన విధంగా, దాని అవసరాలకు తగ్గట్లుగా కొత్త సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేయలేమని ఎన్‌ఐసీ తెలిపింది. దీంతో ప్రైవేటు రంగంలో అనుభవమున్న మరో నాలెడ్జ్ పార్ట్‌నర్ కోసం ఆర్జీఎస్ ద్వారా టెండర్లు పిలిచారు. టెండర్లలో క్రిటికల్ రివర్ టెక్నాలజీస్ కంపెనీ రూ.28.81 కోట్లకి తక్కువ బిడ్ వేయడంతో రాష్ట్ర ప్రభుత్వం దాన్ని నాలెడ్జ్ పార్ట్‌నర్‌గా ఎంపికచేసింది.

అత్యంత ఆధునికంగా కార్డ్ 2.0

ఈ కంపెనీ ఇప్పుడున్న కార్డ్ టెక్నాలజీని పూర్తి ఆధునీకరించడం, డేటాబేస్, నెట్‌వర్క్ సామర్థ్యాన్ని ప్రస్తుత, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా పెంచేలా కొత్త సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ను (కార్డ్ 2.0) ఆర్నెలల్లో ఈ సంస్థ తయారుచేయనుంది. కొత్త సాఫ్ట్‌వేర్ అందుబాటులోకి వస్తే రిజిస్ట్రేషన్లు త్వరగా అయిపోవడంతోపాటు ఎవరికి వారే డాక్యుమెంట్లు తయారుచేసుకునే వెసులుబాటు ఉంటుంది. అంతకంటే కీలకమైన గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు మరింత తేలిగ్గా జరగడానికి ఆస్కారం ఏర్పడుతుంది.

కొత్త టెక్నాలజీలోకి రిజిస్ట్రేషన్ల శాఖ

మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా రిజిస్ట్రేషన్ల శాఖను తీర్చిదిద్దేందుకు కార్డ్ 2.0ను తీసుకొస్తున్నాం. కొత్త నాలెడ్జ్ పార్ట్‌నర్ ద్వారా ఈ సాఫ్ట్‌వేర్‌ను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తాం. గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు సులభంగా వినియోగించుకునేలా ఈ సాఫ్ట్‌వేర్ తయారవుతోంది. దీనిద్వారా ప్రజలకు సులభంగా రిజిస్ట్రేషన్ సేవలు అందుతాయి.

– వి. రామకృష్ణ, కమిషనర్ అండ్ ఐజీ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ

నేడు జగనన్న క్రీడా సంబరాల ఫైనల్స్

- నాలుగు క్రీడాంశాల్లో ముగిసిన జోనల్ పోటీలు
- తుది సమరానికి 552 మంది క్రీడాకారులు సిద్ధం
- విజేతలకు రూ.50.24 లక్షల నగదు బహుమతులు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో జగనన్న క్రీడా సంబరాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజును పురస్కరించుకుని బుధవారం విజయవాడ కేంద్రంగా ఫైనల్స్ జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ రాష్ట్రవ్యాప్తంగా నాలుగు జోన్లలో నియోజకవర్గస్థాయి పోటీలను నిర్వహించింది. కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్ క్రీడాంశాల్లో 11,640మంది క్రీడాకారులు పాల్గొనడం విశేషం. మెగా టోర్నీ నిర్వహణకు శాప్ రూ.54.35 లక్షలు మంజూరు చేసింది. ఆయా స్థాయిల్లో విజేతలకు బహుమతులుగా రూ.50.24 లక్షలు అందించనుంది. తుది పోటీల్లో ఒక్కో జోన్ నుంచి 138 మంది చొప్పున 552 మంది క్రీడాకారులు తలపడనున్నారు.

టెన్త్ పరీక్ష ఫీజు చెల్లింపు గడువు 24 వరకు పొడిగింపు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో టెన్త్ పబ్లిక్ పరీక్షలకు ఫీజు చెల్లింపు గడువును ఈ నెల 24వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ డి.దేవానందరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సెస్సీ, ఓఎస్సెస్సీ, వొకేషనల్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన అభ్యర్థులు ఈ పొడిగింపు తేదీలోపు ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా ఫీజులు చెల్లించాలని పేర్కొన్నారు. ఆలస్య రుసుం రూ.50తో డిసెంబర్ 25 నుంచి 29 వరకు, రూ.200తో డిసెంబర్ 30 నుంచి జనవరి 3 వరకు, రూ.500 ఆలస్య రుసుంతో జనవరి 4 నుంచి 9 వరకు ఫీజు చెల్లించవచ్చని తెలిపారు.

'భట్రాజు పొగడ్తలు' పదంపై నిషేధం

ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

సాక్షి, అమరావతి: 'భట్రాజు పొగడ్తలు' అనే పదాన్ని ప్రభుత్వం నిషేధించింది. బీసీ సంఘాల ప్రతినిధుల వినతి మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సినిమాలు, టీవీ సీరియల్స్‌తోపాటు రాజకీయ వేదికలు, బహిరంగ సభల్లో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు తరచూ ఉపయోగించే ఈ పదాన్ని నిషేధిస్తూ బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జి.జయలక్ష్మి మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీచేశారు. వారి మనోభావాలను దెబ్బతీసేలా ఈ పదాన్ని ప్రయోగించే వారిపై ఇక నుంచి ఇండియన్ పీనల్ కోడ్–1860 కింద చట్టపరంగా చర్యలు తీసుకుంటారు.

హెరిటేజ్ పాపాలపై రాయండి రామోజీ

- అమూల్ రాకతో గణనీయంగా పెరిగిన పాల ధర
- హెరిటేజ్ కోసం చిత్తూరు డెయిరీని మూయించింది చంద్రబాబే
- మంత్రి సీదిరి అప్పలరాజు



సాక్షి, విశాఖపట్నం: రాష్ట్రంలో పాడి రైతుల స్థితిగతులను మార్చేసిన అమూల్ సంస్థపై కాకుండా హెరిటేజ్ పాపాలపై ఈనాడు పత్రికలో రాయాలని ఆ పత్రిక అధినేత రామోజీరావును మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు కోరారు. హెరిటేజ్ సంస్థ కోసం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అతి పెద్దదైన, లాభాల్లో ఉన్న చిత్తూరు డెయిరీని చంద్రబాబు మూయించారన్నారు. కానీ.. ఆ డెయిరీని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమూల్‌తో పునరుద్ధరించారని చెప్పారు. ఈ వాస్తవాలపై కథనాలు రాయడానికి చంద్రబాబు ఒప్పుకోరా? అని ప్రశ్నించారు. 'సర్వం అమూల్ పాలు' శీర్షికతో మంగళవారం ఈనాడులో ప్రచురితమైన కథనంపై మంత్రి మీడియాతో మాట్లాడారు. 1990లో రోజుకు 2.50 లక్షల లీటర్ల పాల కొనుగోలు సామర్థ్యం గల చిత్తూరు డెయిరీపై చంద్రబాబు కన్ను పడిందని, 1995లో ముఖ్యమంత్రి అయ్యాక ఆ డెయిరీకి పాపం చుట్టుకుందని, ఆ తర్వాత కొన్నేళ్లకు దానిని మూసివేయించారని చెప్పారు. ఆ తర్వాత తన హెరిటేజ్ మినహా ప్రకాశం, కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని డెయిరీలను తన సొంత మనుషుల చేతుల్లో పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని ఆరోపించారు.

అమూల్ వచ్చిందనే బాధ

చంద్రబాబు అండ్ కో, రామోజీరావులకు రాష్ట్రంలోకి అమూల్ వచ్చిందనే బాధ ఎక్కువగా ఉందని మంత్రి అప్పలరాజు ధ్వజమెత్తారు. '2020 జూలైలో అమూల్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. డిసెంబర్ నుంచి పాలసేకరణ మొదలు పెట్టే నాటికి లీటరు గేదె పాలు ధర రూ.60–రూ.64, ఆవు పాల ధర రూ.31–రూ.33 మధ్య ఉండేది. అమూల్ వచ్చాక ఇప్పుడు గేదె పాలు గరిష్టంగా రూ.87.56, ఆవు పాలకు రూ.35.70 చెల్లిస్తోంది. ఇలా ఇన్ని దశాబ్దాలుగా రాష్ట్రంలో చంద్రబాబు చెప్పుచేతల్లో నడిచే డెయిరీలు ఆర్జించిన రూ.లక్షల కోట్ల రైతుల కష్టం ఎవరి జేబుల్లోకి వెళ్లాయో, ఏ డెయిరీ వారు ఎంత తిన్నారో రామోజీ లెక్కలు కట్టి తన పత్రికలో రాయాలి. జగనన్న పాలవెల్లువ పథకం రాకపోతే రైతులకు ఈ ధర లభించేదా' అని ప్రశ్నించారు. ఫిలిం సిటీ కోసం రామోజీ వేల ఎకరాలు ఎలా కొన్నారో చెప్పాలని మంత్రి అప్పలరాజు డిమాండ్ చేశారు.

కూలీలపైకి దూసుకొచ్చిన లారీ

నలుగురు దుర్మరణం.. నెల్లూరు జిల్లాలో ఘోరం



ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీ బీదా మస్తాన్‌రావు

కందుకూరు/గుడ్లూరు: జాతీయ రహదారిపై మరమ్మతు పనులు చేస్తున్న కూలీలపైకి లారీ దూసుకువెళ్లడంతో నలుగురు దుర్మరణం చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం మోచర్ల సమీపంలో చెన్నై–కోల్‌కతా జాతీయ రహదారిపై మంగళవారం జరిగింది. ఉలవపాడు మండలం చాగొల్లు గ్రామానికి చెందిన మెండా సాయిచంద్, ఒరుగంటి సుబ్బానాయుడు, విజయరాజు, మన్నేటికోట గ్రామానికి చెందిన కళ్లగుంట మాధవరావు, ప్రకాశం జిల్లా సింగరాయకొండకు చెందిన షేక్ ఖాశీం, బింగినపల్లి గ్రామానికి చెందిన రవీంద్ర అనే ఆరుగురు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థలో రోజువారీ కూలీలుగా పనిచేస్తున్నారు. వారు యథావిధిగా మంగళవారం సాయంత్రం మోచర్ల గ్రామ సమీపంలో చెన్నై–కోల్‌కతా జాతీయ రహదారిపై మరమ్మతు పనులు చేస్తున్నారు. తాము పని చేసే వైపు వాహనాలు రాకుండా రెడ్ సిగ్నల్స్ ఏర్పాటుచేశారు. పనులు చేసే ప్రాంతానికి 50 మీటర్ల దూరంలో విజయరాజు నిలుచుని ఎర్రజెండా ఊపుతూ వాహనాలు రాకుండా చూస్తున్నాడు. అయితే, ఒంగోలు నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న లారీ ఒక్కసారిగా అతివేగంగా కూలీల వైపునకు దూసుకురావడాన్ని గమనించిన విజయరాజు తాను పక్కకు దూకడంతోపాటు పెద్దగా కేకలు వేస్తూ పనులు చేస్తున్నవారిని అప్రమత్తం చేసే ప్రయత్నం చేశాడు. కానీ వారు తేరుకునే లోపే పనులు చేస్తున్న కూలీలపై నుంచి లారీ దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో మెండా సాయిచంద్ (25), కళ్లగుంట మాధవరావు (45), షేక్ ఖాశీం (45) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. తీవ్రంగా గాయపడిన ఓరుగంటి సుబ్బానాయుడు((46)ను కావలిలోని ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. తీవ్రంగా గాయపడిన మరో కూలీ రవీంద్రకు తొలుత కావలిలో చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తీసుకువెళ్లారు. కందుకూరు డీఎస్పీ కండే శ్రీనివాసులు, కందుకూరు, కావలి పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఈ ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. డ్రైవర్ నిద్రమత్తు వల్లే ఘోర ప్రమాదం జరిగిందని డీఎస్పీ తెలిపారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో నెల్లూరు వైపు వెళుతున్న రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు ఘటనాస్థలాన్ని పరిశీలించి, నలుగురు కూలీలు మరణించడంపై దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.

జెండా ఊపుతున్నా ఆగలేదు

రోజులాగే మంగళవారం సాయంత్రం కూడా రోడ్డుపై ఉన్న చిన్నచిన్న గుంతలకు తారు వేస్తున్నాం. యాక్సిడెంట్ చేసిన లారీ చాలా వేగంగా వస్తోంది. జెండా ఊపుతున్నా ఆగకుండా మాపైకి వస్తుండడంతో నేను వెంటనే పక్కకు దూకేశాను. లారీ మావాళ్లపై నుంచి దూసుకువెళ్లింది.

– విజయరాజు, కూలీ

వేగులం కాదు.. ప్రజాసేవకులం

ఈనాడు కథనాన్ని నిరసిస్తూ పిడుగురాళ్లలో వలంటీర్ల భారీ ర్యాలీ



పిడుగురాళ్లలో ర్యాలీ నిర్వహిస్తున్న వాలంటీర్లు

పిడుగురాళ్ల: 'మేము వేగులం కాదు... ప్రజా సేవకులం... పచ్చమీడియా పిచ్చి రాతలు మానుకోవాలి..' అని పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణ, మండల వలంటీర్లు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈనాడులో అసత్య కథనాన్ని ఖండిస్తూ పిడుగురాళ్లలో వలంటీర్లు మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐలాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈనాడు పత్రిక ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు వలంటీర్లు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను పార్టీలు, కులమతాలకు అతీతంగా అర్హత గల ప్రతి లబ్ధిదారుని గడప వద్దకు చేరుస్తున్న తమకు పార్టీ రంగు పులిమేలా అసత్య కథనాలు రాయడం సిగ్గుచేటన్నారు. నిస్వార్థంగా సేవలు అందిస్తున్న తమపై ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా తప్పుడు రాతలు మానుకోవాలని డిమాండ్ చేశారు.

ప్యాకేజీ తీసుకునే సన్నాసి రాజకీయాలు చేయను

- పవన్ కళ్యాణ్‌పై మంత్రి అంబటి ధ్వజం
- డబ్బు తీసుకున్నట్టు ఒక్క రైతు కుటుంబం చెప్పినా రాజీనామా చేస్తా
- సత్తెనపల్లిలో సంపులో పడి మరణించిన కూలీలకు న్యాయం చేశా



సత్తెనపల్లి: జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌లాగా పార్టీని చంద్రబాబు పాదాల దగ్గర పెట్టి, ప్యాకేజీ తీసుకునే సన్నాసి రాజకీయాలు చేసే వ్యక్తిని కాదని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు చెప్పారు. మంగళవారం ఇక్కడ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 18న ధూళిపాళ్లలో పవన్ చేసిన ఆరోపణలపై స్పందించారు. 'రైతుల ఆత్మహత్యల పరిహారంలో నేను లంచాలు తీసుకుంటున్నానని పవన్ ఆరోపించారు. వాటిని నిరూపించమని సవాల్ విసిరితే పారిపోయాడు. ఆయన చెంచాగాళ్లు మాత్రం ఎల్లో, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. టీవీ 5, ఏబీఎన్, మహా టీవీ, ఈనాడు పేపర్, ఈటీవీ తప్పుడు కథనాలు ఇస్తున్నాయి. ఇద్దరికి ముసుగులు వేసి, వారికి వచ్చిన రూ. 5 లక్షల్లో నేను రూ. 2 లక్షలు అడిగానంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆత్మహత్య చేసుకున్న ఏ రైతు కుటుంబం దగ్గరైనా నేను పైసా తీసుకున్నట్లు వారితో చెప్పిస్తే తృణప్రాయంగా పదవికి రాజీనామా చేస్తా. నాపై నిందలు వేసి, శవాల మీద చిల్లర రాజకీయాలు చేస్తే కుదరదు' అని హెచ్చరించారు. 'సత్తెనపల్లి న్యూ వినాయకా రెస్టారెంట్‌లో ఆగస్టు 20న సంపులో పడి ఆ ఇంటి యజమాని కందకట్ల కొండలరావు, ఇద్దరు కూలీలు మరణించారు. కూలీల కుటుంబ సభ్యులు పరిహారాన్ని కోరుతూ యజమాని మృతదేహాన్ని తీసుకెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ విషయం హైదరాబాద్‌లో ఉన్న నా దృష్టికి వచ్చింది. కూలీల కుటుంబాలకు చెరో రూ.5 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఇప్పిస్తానని చెప్పాను. ఈలోగా కొండలరావు కుటుంబం నుంచి రూ. 5 లక్షలు ఇప్పిస్తామని, సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చాక తిరిగి ఇప్పిద్దామని చెప్పాను. సీఎం రిలీఫ్ ఫండ్ ఇంకా రానే లేదు. అయినా ఆరోపణలు చేయడం దుర్మార్గం. రైతుల ఆత్మహత్యల పరిహారంతో అసలు సంబంధమే లేని, నీటి సంపు ఘటనకు ముడిపెట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారు' అని తెలిపారు. 'గతంలో కుంకులగుంటకు పవన్ వచ్చినప్పుడు బైక్ యాక్సిడెంట్‌లో కాపు కులానికే చెందిన ఆయన అభిమాని అశోక్ చనిపోయాడు. ఆ కుటుంబాన్ని పవన్ పరామర్శిస్తారని, ఆర్థికంగా ఆదుకుంటామని పిలవడంతో ఆ యువకుడి తండ్రి ధూళిపాళ్లకు వచ్చారు. పవన్ ఆయన్ని పలకరించలేదు సరికదా.. అనుచరులతో అక్కడి నుంచి గెంటేశారు. పవన్ కుసంస్కారానికి ఇదే నిదర్శనం' అని మంత్రి అంబటి రాంబాబు చెప్పారు.

చెవిరెడ్డికి తెలుగురాష్ట్రాల సీఎంల పరామర్శ

సుబ్రమణ్యంరెడ్డికి నివాళులర్పించిన సినీ, రాజకీయ ప్రముఖులు



చెవిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి పార్థివదేహం



కన్నీటి పర్యంతమవుతున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన తల్లి

తిరుపతి రూరల్: పితృవియోగానికి గురైన ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కె.చంద్రశేఖర్‌రావు పరామర్శించారు. వారు మంగళవారం చెవిరెడ్డికి ఫోన్‌చేసి ఓదార్చారు. భాస్కర్‌రెడ్డి తండ్రి సుబ్రమణ్యంరెడ్డి అలియాస్ మణిరెడ్డి (76) సోమవారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తల్లి వైఎస్ విజయమ్మ, ముఖ్యమంత్రి సతీమణి వైఎస్ భారతి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్‌కె రోజా, పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టీటీడీ ఈవో ధర్మారెడ్డి, చీఫ్ విప్ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీమంత్రి ఎన్.రఘువీరారెడ్డి ఫోన్‌లో చెవిరెడ్డిని పరామర్శించారు. సినీనటుడు మంచు మోహన్‌బాబు, డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఎమ్మెల్యేలు భూమన కరుణాకరరెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎం.ఎస్.బాబు, చింతల రామచంద్రారెడ్డి, వెంకటేగౌడ, ద్వారకనాథ్‌రెడ్డి, జంగాలపల్లి శ్రీనివాసులు, ఆదిమూలం, కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వరరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఎస్.సి.వి.నాయుడు, జయదేవనాయుడు, జి.వి.శ్రీనాథరెడ్డి, తాటిపర్తి చెంచురెడ్డి, పలువురు అధికారులు, టీడీపీ, వైఎస్సార్‌సీపీ, బీజేపీ, జనసేన, సీపీఎం, సీపీఐ నాయకులు, వేలాదిమంది కార్యకర్తలు మణిరెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించారు.

స్వగ్రామం తుమ్మలగుంటలో నేడు అంత్యక్రియలు

చెవిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి అంత్యక్రియలు బుధవారం స్వగ్రామం తుమ్మలగుంటలోని శ్మశానవాటికలో నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల మధ్య దహనక్రియలు జరగనున్నాయి.

ఎమ్మెల్యే ఎలీజాకు తప్పిన ప్రమాదం

- విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన కారు
- సురక్షితంగా బయటపడిన ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులు



ఆడమిల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో దెబ్బతిన్న ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా కారు

కామవరపుకోట: చింతలపూడి ఎమ్మెల్యే వీఆర్ ఎలీజాకు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. కారులో ఉన్న ఎలీజా, ఆయన కుటుంబ సభ్యులు సురక్షితంగా బయటపడ్డారు. కామవరపుకోట మండలం ఆడమిల్లిలో మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. ఎమ్మెల్యే ఎలీజా తన కుటుంబ సభ్యులతో కలిసి వైద్యపరీక్షల నిమిత్తం సోమవారం జంగారెడ్డిగూడెం నుంచి హైదరాబాద్ వెళ్లారు. ఆస్పత్రిలో వైద్య పరీక్షలు పూర్తయ్యాక తిరిగి అదేరోజు రాత్రి 9గంటల సమయంలో బయలుదేరారు. విజయవాడ, ఏలూరు మీదుగా జంగారెడ్డిగూడెం క్యాంప్ ఆఫీస్‌కు వస్తుండగా.. తెల్లవారుజామున మూడు గంటల సమయంలో కామవరపుకోట మండలం ఆడమిల్లి వద్దకు వచ్చేసరికి కారు అదుపుతప్పి రోడ్డుకు కుడివైపున ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. కారులో ఉన్న ఎయిర్ బెలూన్స్ ఓపెన్ అవటంతో ఎమ్మెల్యే ఎలీజాతోపాటు ఆయన సతీమణి ఝాన్సీ, కుమారుడు సందీప్, గన్‌మన్ గణపతి, డ్రైవర్ క్షేమంగా బయటపడ్డారు. స్థానిక నాయకులు ఘటనాస్థలానికి చేరుకుని ఎమ్మెల్యే, ఆయన కుటుంబ సభ్యులను మరొక కారులో జంగారెడ్డిగూడెం క్యాంప్ ఆఫీస్‌కు తీసుకెళ్లారు. చింతలపూడి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు జంగారెడ్డిగూడెం క్యాంప్ ఆఫీస్‌కు చేరుకుని ఎమ్మెల్యే ఎలీజాను పరామర్శించారు.

సత్యమేవ జయతే

సాక్షి


బుధవారం 21-12-2022

WWW.SAKSHI.COM

పేజీలు: 16+16+12 వెల: ₹ 5.50

సంపుటి: 15
సంచిక: 270

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'సంపద అట్టడుగు వర్గాలకు చేరితే వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది'



ముందే ముగియనున్న పార్లమెంట్ సమావేశాలు

ఈనెల 29 వరకు కొనసాగాల్సిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు కాస్త ముందే ముగియనున్నాయి. క్రిస్మస్, నూతన సంవత్సర హడావుడి నేపథ్యంలో 23వ తేదీనే సెషన్‌ను పూర్తి చేయాలని కేంద్రం నిర్ణయించినట్లు సమాచారం.

- వివరాలు 8లో



ఖర్గే వ్యాఖ్యలపై దుమారం

'స్వాతంత్య్రం కోసం బీజేపీ నుంచి ఒక కుక్క కూడా చనిపోలేదు' అన్న కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది.

వివరాలు 8లో ▸



రూ.97 కోట్లు ఆప్ నుంచి రాబట్టండి

ప్రభుత్వ ప్రకటనల మాటున సొంత ప్రకటనలకు వాడిన రూ.97 కోట్లను ఆప్ నుంచి రాబట్టాలని సీఎస్‌ను ఢిల్లీ ఎల్జీ ఆదేశించారు.

వివరాలు 8లో ▸



మరణ మృదంగం

కరోనా బాధితులతో చైనాలోని ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. రోజుకు 40 వేల మంది కరోనా బారిన పడుతున్నారు.

వివరాలు 8లో ▸



ట్రంప్‌పై నేరాభియోగాలు మోపండి

పార్లమెంట్‌పై పార్టీ కార్యకర్తల దాడి కేసులో ట్రంప్‌పై నేరాభియోగాలు మోపాలని న్యాయ శాఖకు సంబంధిత కమిటీ సూచించింది.

వివరాలు 8లో ▸

ఉపాధిపై ఫోకస్

జాతీయ, అంతర్జాతీయ సంస్థల శిక్షణతో విద్యార్థుల నైపుణ్యాలకు పదును

- మైక్రోసాఫ్ట్, సేల్స్ ఫోర్స్ సహా పలు కంపెనీల ద్వారా ఉచిత శిక్షణ
- కరిక్యులమ్ సంస్కరణలతో 30 శాతం నైపుణ్యాధారిత కోర్సులు
- 25 మార్కెట్ ఓరియెంటెడ్, 67 బ్యాచులర్ వొకేషనల్ డిగ్రీ ప్రోగ్రామ్‌లకు శ్రీకారం
- 10 నెలల ఇంటర్న్‌షిప్, 2 నెలల కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సర్వీస్ తప్పనిసరి
- యూనివర్సిటీలు, కాలేజీల్లో 553 ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇంక్యుబేషన్, స్టార్టప్ సెంటర్లు
- తొలిసారిగా క్వాలిటీ అస్యూరెన్స్ సెల్, ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ బోర్డు
- ఫలితంగా రాష్ట్రంలో క్రమేణా పెరుగుతున్న ప్లేస్‌మెంట్లు, ప్యాకేజీలు



సాక్షి, అమరావతి: వివిధ పథకాల ద్వారా పిల్లల చదువులు సాఫీగా సాగేలా సంపూర్ణ సహకారం అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థుల నైపుణ్యాలకు పదును పెట్టడం ద్వారా ఉద్యోగావకాశాలు పెంపొందించేలా చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేసేలా జగనన్న విద్యా దీవెన, వసతి.. భోజనాల నిమిత్తం జగనన్న వసతి దీవెనతోపాటు ఇతర పథకాల ద్వారా తల్లిదండ్రులపై భారం పడకుండా చదువులకు తోడ్పాటు అందిస్తున్న విషయం తెలిసిందే. మరోవైపు ఉన్నత విద్యా సంస్థలను బలోపేతం చేసి ప్రమాణాలు పెంచేందుకు కరిక్యులమ్‌లో మార్పులు చేసింది. ప్రొఫెషనల్, నాన్ ప్రొఫెషనల్ కోర్సుల పాఠ్య ప్రణాళికలను బలోపేతం చేసింది. ఇతర డిగ్రీ కోర్సుల్లో పాఠ్యాంశాలను సవరించడంతో పాటు 30 శాతం నైపుణ్య కోర్సులను ప్రవేశపెట్టింది. నాలుగేళ్ల ఆనర్ డిగ్రీ కోర్సులను తెచ్చి 10 నెలల ఇంటర్న్‌షిప్ అమలు చేస్తుండడంతో మంచి ఫలితాలకు మార్గం ఏర్పడింది. విద్యార్థులకు 2 నెలల కమ్యూనిటీ సర్వీసు ప్రాజెక్టులను తప్పనిసరి చేశారు. దీని వల్ల విద్యార్థుల్లో సామాజిక చైతన్యంతో ఆత్మస్థైర్యం పెరిగింది. అన్ని కాలేజీల్లో బోధనా మాధ్యమంగా ఇంగ్లీషును తప్పనిసరి చేశారు. దీనికి అనుగుణంగా

మిగతా 2వ పేజీలో ▶



సోదాలపై హైకోర్టును ఆశ్రయించిన మార్గదర్శి

తాను విచారించనన్న జస్టిస్ రమేశ్.. నేటి విచారణ జాబితాలో చేర్చాలని రిజిస్ట్రీకి ఆదేశం

సాక్షి, అమరావతి: చిట్‌ఫండ్ చట్ట నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన సమాచారం, రికార్డులు ఇవ్వకపోవడంతో అధికారులు చట్టపరంగా చేస్తున్న సోదాలపై మార్గదర్శి చిట్‌ఫండ్ యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించింది. అధికారులపై, ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూ, తమ కంపెనీ విషయంలో ఎలాంటి తొందరపాటు చర్యలు చేపట్టకుండా అధికారులను నియంత్రించాలంటూ పిటిషన్ దాఖలు చేసింది. చట్ట నిబంధనల ప్రకారం నడుచుకునేలా అధికారులను ఆదేశించాలంటూ

మిగతా 2వ పేజీలో ▶

పిల్లల్లో న్యూమోనియా నివారణే లక్ష్యం

ఐదేళ్లలోపు పిల్లలకు వైద్య శాఖ స్క్రీనింగ్

- రాష్ట్రంలో 21 లక్షల మంది పిల్లలకు గానూ 14 లక్షల మందికి స్క్రీనింగ్
- 92 వేల మందిలో దగ్గు, జలుబు, ఇతర లక్షణాలున్నట్లు గుర్తింపు
- న్యూమోనియా నిర్ధారణ పరీక్షలు చేసి, చికిత్స



సాక్షి, అమరావతి: ఐదేళ్లలోపు పిల్లల్లో శ్వాసకోశ సంబంధిత సమస్యలను గుర్తించి వారికి ముందుగానే వైద్యం చేయడం ద్వారా మరణాలను కట్టడి చేయడంపై వైద్య శాఖ దృష్టి సారించింది. ఇందులో భాగంగా న్యూమోనియా వ్యాధి నివారణ, ప్రజల్లో అవగాహన కల్పించడానికి గత నెల 12 నుంచి ఇంటింటి సర్వేను ప్రారంభించారు. ఇందుకోసం ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించారు. వాతావరణంలో వచ్చే మార్పులతో పిల్లలు వివిధ అనారోగ్య సమస్యలకు గురవుతుంటారు. ఆ సమస్యల్లో న్యూమోనియా ప్రధానమైనది. దేశంలో ఏటా ఐదేళ్ల లోపు పిల్లల మరణాల్లో 16శాతం న్యూమోనియా కారణంగానే నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో న్యూమోనియా నియంత్రణకు ప్రభుత్వం ఇప్పటికే టీకా పంపిణీ చేస్తోంది.

7.32 లక్షల మంది చిన్నారుల స్క్రీనింగ్

రాష్ట్రవ్యాప్తంగా ఐదేళ్లలోపు చిన్నారులు 21,50,790 మంది ఉన్నారు. కాగా సర్వేలో భాగంగా ఇప్పటి వరకూ 7,32,820 మంది చిన్నారులను ఏఎన్‌ఎంలు స్క్రీనింగ్ చేశారు. వీరిలో 92,396 మందిలో శ్వాసకోశ సంబంధిత సమస్యలు దగ్గు, జలుబు, ఇతర సమస్యలున్నట్టు గుర్తించారు. తీవ్ర న్యూమోనియా సమస్య ఉన్న పిల్లలను మెరుగైన వైద్యం కోసం పీహెచ్‌సీల నుంచి పెద్దాస్పత్రులకు రెఫర్ చేశారు. ఇక్కడ చికిత్స పొంది డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన అనంతరం

మిగతా 2వ పేజీలో ▶



వదల బొమ్మాళీ.. నిన్నొదల!

- మృతి చెందిన వ్యక్తుల సోషల్ మీడియా ఖాతాల ద్వారా సైబర్ ముఠాల దందా
- సైబర్ నేరాల్లో ఇటువంటి నేరాలు 18 నుంచి 22 శాతం
- అలాంటి ఖాతాలను తొలగించాలని సూచిస్తున్న నిపుణులు
- అందుకోసం ఆప్షన్లు అందుబాటులో ఉంచిన సామాజిక మాధ్యమాలు

2లో

అండర్-14 బాక్సింగ్‌లో తలపడుతున్న ఆంధ్రప్రదేశ్, తమిళనాడు క్రీడాకారులు



ఏపీకి 54 పతకాలు

- సత్తా చాటిన రాష్ట్ర క్రీడాకారులు
- బాక్సింగ్, రెజ్లింగ్, వెయిట్‌లిఫ్టింగ్‌లో పతకాల పంట
- విజయవంతంగా కొనసాగుతున్న ఏకలవ్య గురుకులాల జాతీయ క్రీడలు.. ఏర్పాట్లపై ఇతర రాష్ట్రాల క్రీడాకారులు సంతృప్తి

- వివరాలు 2లో

పాడి రైతుకు వెన్నుదన్నుగా నిలుస్తుంటే నిందలా?

సహకార రంగాన్ని నాశనం చేసింది చంద్రబాబే

- సహకార రంగాన్ని గాడిలో పెట్టేందుకు వైఎస్ జగన్ ప్రభుత్వం కృషి
- జగనన్న పాల వెల్లువ పథకం అమలు
- కొలతల్లో మోసాలకు చెక్.. ప్రైవేటు డెయిరీల దోపిడీకి అడ్డుకట్ట
- అమూల్ ద్వారా ఎక్కువ ధరకు పాల సేకరణ
- ఎన్నికల్లో ఇచ్చిన హామీకంటే మిన్నగా రైతులకు లీటర్‌కు రూ.20 వరకు లబ్ధి
- రెండేళ్లలో 5సార్లు పాల సేకరణ ధర పెంపు
- గేదె పాలు లీటరుకు రూ.16.09, ఆవు పాలపై రూ.8.36 పెంపు
- రైతులకు అదనంగా లీటర్‌పై రూ.5 నుంచి రూ.20 వరకు లబ్ధి
- పది రోజులకోసారి అణా పైసలతో సహా రైతుల ఖాతాల్లో జమ
- రూ.2452 కోట్లతో 4,796 బీఎంసీయూలు, 11,800 ఎంసీయూలు ఏర్పాటు
- ఇవేమీ పట్టించుకోకుండా ప్రభుత్వంపై విషం చిమ్ముతున్న ఈనాడు



- వివరాలు 2లో

ఏపీకి 54 పతకాలు



మిజోరాం, మధ్యప్రదేశ్ మధ్య ఫుట్‌బాల్ మ్యాచ్

సాక్షి, అమరావతి: ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు సత్తా చాటుతున్నారు. ఏకంగా 54 పతకాలను కైవసం చేసుకున్నారు. గుంటూరు, విజయవాడలో మంగళవారం జరిగిన వివిధ క్రీడల్లో రాష్ట్ర విద్యార్థులు అద్భుత ప్రదర్శనతో వివిధ క్రీడల్లో రాణించారు. బాక్సింగ్‌లో ఆంధ్ర బాలికలు పసిడి పంచ్‌లతో అదరగొట్టారు. బాక్సింగ్ అండర్–14 కేటగిరిలో ఏపీ క్రీడాకారిణులు ఆరు బంగారు, ఒక రజతం, ఒక కాంస్య పతకం, అండర్–19లో 5 బంగారు, రెండు రజత, ఒక కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. రెజ్లింగ్‌లో అండర్–14, అండర్–19 లోనూ రాష్ట్ర హవా కొనసాగింది. ఫ్రీ స్టైల్ రెజ్లింగ్ ఓవరాల్ చాంపియన్‌షిప్ అండర్–14 విభాగంలో 165 పాయింట్లతో ఆంధ్రప్రదేశ్ చాంపియన్‌గా నిలిచింది. 155 పాయింట్లతో తెలంగాణ రన్నరప్ అయ్యింది. అండర్–19లో 195 పాయింట్లతో తెలంగాణ మొదటి స్థానం సాధించగా, 160 పాయింట్లతో ఏపీ రన్నరప్‌గా నిలిచింది. వెయిట్‌లిఫ్టింగ్‌లోనూ ఏపీకి పతకాల పంట పండింది. 44, 58, 63 కేజీల బాలికల విభాగంలో మొదటి స్థానంలో నిలవగా, 48, 53 కేజీల విభాగంలో మూడో స్థానంలో నిలిచింది. వాలీబాల్ బాలుర సెమీఫైనల్‌లో ఏపీ ఫైనల్‌కు దూసుకెళ్లగా, బాలికల సెమీస్‌లో తెలంగాణ ఫైనల్‌కు అర్హత సాధించింది. మరోవైపు తెలంగాణ విద్యార్థులు కూడా వివిధ క్రీడల్లో రాణించి.. 75 పతకాలను సాధించారు.

ఆతిథ్యం సూపర్..

ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యం ఇస్తున్న ఈ జాతీయ క్రీడల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఏర్పాట్లపై అన్ని రాష్ట్రాల క్రీడాకారులు, సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. 4,300 మంది విద్యార్థులు, 500 మందికి పైగా పర్యవేక్షకులకు విజయవాడ ఆంధ్రా లయోలా కాలేజీ, గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసింది. ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి కాంతిలాల్ దండే ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ.. పలు సూచనలిస్తున్నారు. గిరిజన సంక్షేమ శాఖ, గురుకులాల అధికారులు క్రీడావేదికల వద్దే ఉంటూ విద్యార్థుల బాగోగులు, ఇతర అంశాలను పర్యవేక్షిస్తున్నారు. క్రీడాకారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక వైద్య బృందాన్ని కూడా ఏర్పాటు చేసింది. రోజుకు 7వేల మందికి పౌష్టిక, రుచికరమైన ఆహారం అందిస్తున్నారు.

సోదాలపై హైకోర్టును ఆశ్రయించిన మార్గదర్శి

▶ మొదటి పేజీ తరువాయి

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ బి.శ్రీనివాసరావు వ్యాజ్యంలో కోరారు. ఈ వ్యాజ్యం మంగళవారం న్యాయమూర్తి జస్టిస్ దొనడి రమేశ్ ముందు విచారణకు వచ్చింది. విచారణను కొద్దిసేపు వాయిదా వేయాలని మార్గదర్శి తరఫు న్యాయవాది ఎం.ఆర్.కె.చక్రవర్తి కోరారు. ఇందుకు న్యాయమూర్తి అంగీకరించారు. మధ్యాహ్నం ఈ వ్యాజ్యం మరోసారి విచారణకు వచ్చింది. మార్గదర్శి తరఫున సీనియర్ న్యాయవాది బి.ఆదినారాయణ రావు లేచి నిల్చోగానే.. న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ స్పందిస్తూ నాట్ బిఫోర్ (నేను ఈ వ్యాజ్యాన్ని విచారించను) అని స్పష్టం చేశారు. ఇందుకు కారణాలేమిటో మాత్రం తెలియజేయలేదు. బుధవారం విచారణ జాబితాలో ఈ వ్యాజ్యాన్ని చేర్చాలని రిజిస్ట్రీని న్యాయమూర్తి ఆదేశించారు. ఈ వ్యాజ్యాన్ని మరో న్యాయమూర్తికి నివేదించేందుకు వీలుగా ఈ కేసు ఫైల్‌ను ప్రధాన న్యాయమూర్తి ముందుంచాలని పేర్కొన్నారు. జస్టిస్ రమేశ్ న్యాయమూర్తి కావడానికి ముందు తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ)గా బాధ్యతలు నిర్వర్తించారు. 2014 నుంచి 2019 వరకు అప్పటి అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్‌తో కలిసి పనిచేశారు.

వదల బొమ్మాళీ.. నిన్నొదల!

మృతి చెందిన వ్యక్తుల సోషల్ మీడియా ఖాతాల ద్వారా సైబర్ ముఠాల దందా



సాక్షి, అమరావతి: సైబర్ ముఠాలు మృతులనూ వదిలి పెట్టడం లేదు. మృతి చెందిన వ్యక్తుల సోషల్ మీడియా ఖాతాలను దుర్వినియోగం చేస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా సైబర్ నేరాల్లో ఈ తరహావి 18 నుంచి 22 శాతం వరకు ఉన్నాయని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి చెందిన ఇంటర్‌నెట్ ఇన్‌స్టిట్యూట్ తాజా నివేదిక వెల్లడించింది. 2070 నాటికి ప్రపంచంలో జీవించి ఉన్నవారి సంఖ్య కంటే సోషల్ మీడియాలో ఎక్కువ ఖాతాలు ఉంటాయని కూడా ఆ సంస్థ అంచనా వేయడం గమనార్హం. అంటే వ్యక్తులు మరణిస్తున్నా.. వారి సోషల్ మీడియా ఖాతాలు జీవించే ఉంటున్నాయి. సుదీర్ఘంగా క్రియారహితంగా ఉంటున్న అటువంటి ఖాతాలను సైబర్ ముఠాలు తమ మోసాలకు వేదికగా చేసుకుంటున్నాయి. ఆ ఖాతాలను హ్యాక్‌చేసి ఆర్థిక మోసాలతోపాటు ఇతర వ్యక్తులను వేధించడ, ఇతరత్రా మోసాలకు పాల్పడుతున్నాయి.

తొలగించడమే మేలు

మరణించిన వ్యక్తుల పేరిట గల వివిధ సోషల్ మీడియా ఖాతాలను తొలగించాలని సైబర్ నిపుణులు సూచిస్తున్నారు. వ్యక్తుల సోషల్ మీడియా వేదికపై ఉనికిని 'డిజిటల్ ఫుట్ ప్రింట్' అని వ్యవహరిస్తున్నారు. ఆ వ్యక్తులు మృతి చెందితే వారి 'డిజిటల్ ఫుట్ ప్రింట్'ను అంటే.. సోషల్ మీడియాలో వారి ఉనికిని కూడా తొలగించాలి. గూగుల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగామ్, లింక్‌డిన్, యాపిల్, ట్విట్టర్ ఖాతాలను తొలగించాలని నిపుణులు చెబుతున్నారు. అందుకోసం సోషల్ మీడియా మాధ్యమాలు స్పష్టమైన ప్రత్యేక ఆప్షన్లు అందుబాటులో ఉంచాయి. వివిధ సోషల్ మీడియా ఖాతాలను తొలగించేందుకు అనుసరించాల్సిన విధానాలు ఇవీ.

గూగుల్.. యాక్సెస్ యూజర్

గూగుల్ 'ఇన్ యాక్టివ్ అకౌంట్ మేనేజర్' అనే ఫీచర్‌ను అందుబాటులో ఉంచింది. గూగుల్ ఖాతాలు ఉన్నవారు తమకు నమ్మకమైన వ్యక్తికి తమ ఖాతాను నిర్వహించేందుకు (యాక్సెస్ చేసేందుకు) అవకాశం ఇవ్వొచ్చు. అలా యాక్సెస్‌కు అవకాశం పొందిన వ్యక్తి ఆ ఖాతాను ఎప్పుడు పడితే అప్పుడు నిర్వహించేందుకు అవకాశం ఉండదు. గూగుల్ ఖాతాదారుడు తన ఖాతా క్రియారహితంగా (ఇన్‌యాక్టివ్‌గా) ఎంతకాలం ఉండే అవకాశం ఉందో ముందే అంచనా వేసి ఆ నిర్ణీత కాల వ్యవధిని పేర్కొనాలి. అంటే 3 నెలలు, 6 నెలలు, 12 నెలలుగా ఆ కాల వ్యవధిని పేర్కొనాలి. ఆ వ్యవధి దాటిన తరువాత కూడా గూగుల్ ఖాతాదారుని ఖాతా ఇన్‌యాక్టివ్‌గా ఉంటే.. అంతకుముందు ఆ ఖాతాదారుడు యాక్సెస్ ఇచ్చిన వ్యక్తి ఆ ఖాతాను నిర్వహించవచ్చు. ఆ ఖాతాదారుడు మరణిస్తే ఆ విషయాన్ని గూగుల్‌కు తెలియజేయాలి. దాంతో గూగుల్ సంబంధిత ఖాతాను శాశ్వతంగా మూసివేస్తుంది. ఫలితంగా ఆ ఖాతాను మరెవరూ దుర్వినియోగం చేసే అవకాశం ఉండదు.

లింక్‌డిన్.. డెత్ సర్టిఫికెట్

మృతిచెందిన వ్యక్తుల లింక్‌డిన్ ఖాతాలను తొలగించేందుకు ఆ సంస్థ ఓ విధానాన్ని అందుబాటులో ఉంచింది. మృతిచెందిన లింక్‌డిన్ ఖాతాదారుని కాంటాక్ట్ జాబితాలో ఉన్న ఎవరైనా సరే ఆ ఖాతాదారుడు మృతిచెందిన విషయాన్ని తెలిపి ఆ ఖాతాను తొలగించమని కోరవచ్చు. కాకపోతే మృతి చెందిన వ్యక్తి పూర్తి పేరు, వారి లింక్‌డిన్ ఖాతా ప్రొఫైల్ యూఆర్ఎల్, ఈమెయిల్ చిరునామా, ఆ ఖాతాదారుడు మృతిచెందిన తేదీని తెలియజేయడంతోపాటు డెత్ సర్టిఫికెట్‌ను కూడా అప్‌లోడ్ చేయాలి. వాటిని సరిచూసి అన్నీ సక్రమంగా ఉంటే మృతిచెందిన వ్యక్తి ఖాతాను లింక్‌డిన్ సంస్థ తొలగిస్తుంది.

ఫేస్‌బుక్/ఇన్‌స్ట్రాగామ్.. లెగసీ కాంటాక్ట్

ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగామ్ ఖాతాల కోసం లెగసీ కాంటాక్ట్ అనే ఆప్షన్‌ను నిర్వహిస్తోంది. ఫేస్‌బుక్/ఇన్‌స్ట్రాగామ్ ఖాతా ఉన్న వ్యక్తి తన ప్రొఫైల్ సెట్టింగులలోకి వెళ్లి లెగసీ కాంటాక్ట్‌లో తన నమ్మకస్తుల పేరును సూచించవచ్చు. ఆ ఖాతాదారుడు మృతి చెందితే ఆ విషయాన్ని లెగసీ కాంటాక్ట్‌గా గుర్తింపు పొందిన వ్యక్తి ఫేస్‌బుక్/ఇన్‌స్ట్రాగామ్ ప్రొఫైల్ ద్వారా తెలిపితే సంబంధిత ఖాతాను తొలగిస్తారు. దాంతో ఆ ఖాతా ఇన్‌యాక్టివ్ అయిపోతుంది. ఆ ఖాతా ఎందుకు ఇన్‌యాక్టివ్ అయిందో లెగసీ కాంటాక్ట్ వ్యక్తి ఓ చిన్న వాక్యాన్ని ఆ ఖాతాలో పోస్ట్ చేసే సౌలభ్యం కూడా ఉంది.

యాపిల్.. లెగసీ కాంటాక్ట్

ఫేస్‌బుక్, ఇన్‌స్టాగామ్ వేదికల తరహాలోనే యాపిల్ కూడా లెగసీ కాంటాక్ట్ ఆప్షన్‌ను అందుబాటులో ఉంచింది. యాపిల్ ఖాతాదారు తాను మృతిచెందితే.. తన ఫొటోలు, మెసెజ్‌లు, నోట్స్, ఫైల్స్, యాప్ డౌన్‌లోడ్లు, డివైస్ బ్యాకప్ మొదలైనవి అందుబాటులో ఉంచేందుకు తన నమ్మకమైన వ్యక్తిని లెగసీ కాంటాక్ట్‌గా నామినేట్ చేయవచ్చు. ఐఫోన్ సెట్టింగులలోకి వెళ్లి ఫీచర్ ద్వారా పాస్‌వర్డ్/సెక్యూరిటీ ఆప్షన్ ద్వారా ఒకరి లెగసీ కాంటాక్ట్ నామినేట్ చేయొచ్చు. కానీ లెగసీ కాంటాక్ట్‌గా నామినేట్ అయిన వ్యక్తికి ఆ ఐఫోన్‌లోని పేమెంట్ ఆప్షన్లు/పాస్‌వర్డ్ మాత్రం అందుబాటులో ఉండవు.

ట్విట్టర్.. కుటుంబ సభ్యులు

ట్విట్టర్ ఖాతాదారు మరణిస్తే ఆయన/ఆమె కుటుంబ సభ్యులు ఎవరైనా ఆ విషయాన్ని ట్విట్టర్‌కు తెలపాలి. తమ గుర్తింపు కార్డుతోపాటు మృతి చెందిన వ్యక్తి డెత్ సర్టిఫికెట్‌ను సమర్పించాలి. వాటిని పరిశీలించిన సక్రమంగా ఉన్నాయని నిర్ధారిస్తే మృతి చెందిన వ్యక్తి ట్విట్టర్ ఖాతాను ఆ సంస్థ తొలగిస్తుంది.

ఇతర వేదికలు.. డిజిటల్ వీలునామాలు

ఆఫ్టర్ నోట్, సెక్యూర్ సేఫ్ వంటి వెబ్‌సైట్లు తమ యూజర్లకు డిజిటల్ వీలునామా రూపొందించే ఆప్షన్‌ను అందుబాటులో ఉంచాయి. వివిధ ఆన్‌లైన్ ఖాతాల లాగిన్ వివరాలను ఆ డిజిటల్ వీలునామాలో భద్రపరచవచ్చు. యూజర్లు తమకు నమ్మకమైన ముగ్గురు వ్యక్తులను ట్రస్టీలుగా ఆ డిజిటల్ వీలునామాలో పేర్కొనాలి. ఆ ఖాతాదారు మృతిచెందితే అంతకుముందు డిజిటల్ వీలునామా ప్రకారం పేర్కొన్న ముగ్గురు ట్రస్టీలకు ఆ ఖాతాదారుని ఆన్‌లైన్ ఖాతాలను తొలగించే అధికారం కల్పిస్తారు.

పాడి రైతుకు వెన్నుదన్నుగా నిలుస్తుంటే నిందలా?

- హెరిటేజ్, వందిమాగధుల కోసం సహకార సంఘాలను దెబ్బతీసిన బాబు
- తెలంగాణ ప్రభుత్వం ఏపీలో 3 లక్షల లీటర్ల సేకరణను నిలిపివేస్తే నోరుమెదపని బాబు
- టీడీపీ హయాంలో 8 డెయిరీలు మూత
- యూహెచ్‌టీ, పౌడర్ ప్లాంట్‌లు, 2 ఏఎంసీసీయూలు, 141 బీఎంసీయూలు మూత
- పాడి రైతులకు బాబు చేసిన అన్యాయాలపై ఏనాడూ రాయని రామోజీ



చంద్రబాబు హయాంలో మూసివేసిన చిత్తూరు డెయిరీ

సాక్షి, అమరావతి: ప్రభుత్వాధినేతగా చేతనైతే ప్రజలకు మేలు చేయాలి. ఆయన్ని ప్రజలు నెత్తిన పెట్టుకుంటారు. రైతులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇందుకు ఉదాహరణ. రాష్ట్రానికి మంచి చేయకపోగా, కీడు చేసిన వ్యక్తిని ప్రజలు తిరస్కరిస్తారు. ఇందుకు ఉదాహరణ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు. ఓసారి కాదు..పలుమార్లు తిరస్కరణకు గురైనా, చంద్రబాబు, ఆయన తాబేదారు పత్రికలు వాస్తవాలు గ్రహించే స్థితిలో లేరు. అవాస్తవాల అల్లికలతో వైఎస్ జగన్ ప్రభుత్వం మీద విషం చిమ్మడమే వారికి తెలిసిన విద్య. ఇందుకు అమూల్ పాలపై ఈనాడు వండిన కథనమే ఉదాహరణ. అసలు సహకార రంగాన్ని సమూలనాశనం చేసిన చంద్రబాబు హయాంలో పాడి రైతులకు మేలు జరిగినట్టుగా, ఇప్పుడు అన్యాయం జరుగుతున్నట్టుగా ఈనాడు వాస్తవాలను వక్రీకరించింది. ప్రభుత్వంపై బురద చల్లుతూ రోత పుట్టించేలా ఉన్న రామోజీ రాతలపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. రాష్ట్రంలో పాడి రైతులకు వైఎస్ జగన్ ప్రభుత్వం చేస్తున్న మేలును పరిశీలిద్దాం.

సొంత హెరిటేజ్ డెయిరీ కోసం, తన వందిమాగధులకు పాల డెయిరీలను కట్టబెట్టడానికి చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేసిన సహకార రంగాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు గడిచిన మూడేళ్లుగా వైఎస్ జగన్ ప్రభుత్వం కృషి చేస్తోంది. జగనన్న పాల వెల్లువ పథకం ద్వారా రైతుల నుంచి పాలు సేకరించడమే కాదు.. గ్రామాల్లో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. మూతపడ్డ సహకార డెయిరీలను దశలవారీగా తెరిపిస్తోంది. చిత్తూరు డెయిరీ పునరుద్ధరణకు ఇటీవలే కేబినెట్ ఆమోదం కూడా తెలిపింది. మరో వైపు లీటర్‌కు రూ.4 మేర అదనపు ప్రయోజనం కల్పిస్తామంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామీకంటే మిన్నగా పాడి రైతులకు రూ.5 నుంచి రూ.20 వరకు లబ్ధి చేకూర్చింది. పాలల్లో వెన్న శాతమెంతో, ఘన పదార్థాల (ఎస్ఎన్ఎఫ్) శాతమెంతో తెలిసేలా రైతులకు అవగాహన కల్పిస్తోంది. కొలతల్లో మోసాలకు చెక్ పెట్టింది. ప్రైవేటు డెయిరీల దోపిడీకి అడ్డుకట్ట వేసింది. అంతేకాదు.. రైతులు పోసిన పాలకు ప్రతి పది రోజులకు ఒకసారి అణా పైసలతో సహా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది. ఇవేమీ పట్టించుకోకుండా ఈనాడు విషం చిమ్మే ప్రయత్నం చేసింది.

నాడు నోరు మెదపలేదెందుకు?

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సహకార సంఘాలకు పాడి రైతులు ప్రతి రోజూ 3.90 లక్షల లీటర్ల పాలు పోసేవారు. వాటిలో 3 లక్షల లీటర్లు ఒక్క ఏపీ నుంచే జరిగేవి. వీటిని హైదరాబాద్‌లోని ఫ్యాక్టరీల్లో ప్రాసెస్ చేసి మార్కెట్‌కు తీసుకొచ్చేవారు. రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబు గద్దెనెక్కగానే రాత్రికి రాత్రి ఏపీ నుంచి పాల సేకరణను నిలిపివేస్తున్నట్టు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. అప్పటివరకూ చెల్లించాల్సిన రూ.45 కోట్లకు పైగా బకాయిలను సైతం రైతులకు ఎగ్గొట్టింది. సంఘాలకు పాలుపోసే రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. అంతేకాదు.. విభజనకు ముందు లాభాల్లో ఉన్న డెయిరీలన్నీ బాబు హయాంలో ఒక్కొక్కటిగా మూతపడ్డాయి. 2017 జనవరి 23న కడప జిల్లాలోని పులివెందుల డెయిరీ, 2018 జూలై 31న తూర్పు గోదావరి జిల్లాలోని రాజమండ్రి డెయిరీ, 2018 నవంబర్ 30న కృష్ణాలోని మినీ డెయిరీ–కంకిపాడు, 2019 మార్చి 15న చిత్తూరు జిల్లాలోని మదనపల్లి డెయిరీ, 8 సహకార డెయిరీలు మూతపడ్డాయి. అంతేకాదు.. అన్నమయ్య జిల్లాలోని అల్ట్రా హై ట్రీట్‌మెంట్ (యూహెచ్‌టీ) ప్లాంట్, ప్రకాశం జిల్లాలోని మిల్క్ పౌడర్ ప్లాంట్, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున ఆటోమేటిక్ మిల్క్ కూలింగ్ యూనిట్ (ఎంసీసీ)తో పాటు 141 బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ (బీఎంసీయూ)లు మూతపడ్డాయి. ఇవేమీ పట్టించుకోని రామోజీ.. మూతపడ్డ డెయిరీలు, ప్లాంట్లు, ఎంసీసీలు, బీఎంసీయూల కోసం ఏనాడూ సింగిల్ కాలమ్ వార్త రాసిన పాపాన పోలేదు.

పాలుపోసే రైతులకు ప్రోత్సాహకాలు

గతంలో కనీస నాణ్యతలేని దాణా (16 శాతం ప్రొటీన్)ను కేవలం 8 నెలలు మాత్రమే రైతులకు సరఫరా చేసే వారు. అమూల్ మాత్రం 20 నుంచి 22 శాతం ప్రొటీన్ కలిగిన దాణా 50 కేజీల బస్తా రూ.1,100 చొప్పున ఏడాది పాటు ఇస్తున్నారు. ఇప్పటివరకు 2090.51 టన్నుల దాణాను రైతులకు అందించారు. పైగా ఏడాదిలో కనీసం 180 రోజులు పాలు పోసే ఆదర్శ రైతులకు లీటర్‌కు రూ.0.50 పైసల ఇన్సెంటివ్ కూడా వారి ఖాతాల్లో జమ చేస్తున్నారు. పాడి రైతులకే కాకుండా సొసైటీల నిర్వహణ ఖర్చు కింద లీటర్‌కు రూపాయి చెల్లిస్తోంది. ఎలాంటి ఇన్సెంటివ్‌లు చెల్లించని హెరిటేజ్, సంగం లాంటి ప్రైవేటు డెయిరీలు సొసైటీల నిర్వహణ ఖర్చు కింద చెల్లించేది లీటర్‌కు 50 పైసలు మాత్రమే. మరో పక్క గేదెలపై రూ.30 వేలు, ఆవులపై రూ.25 వేలు చొప్పున వర్కింగ్ క్యాపిటల్‌గా అందిస్తున్న ప్రభుత్వం.. కొత్త పాడి పశువుల కొనుగోలుకు గేదెకు రూ.93 వేలు, ఆవుకు రూ.76 వేలు చొప్పున ఆర్థిక సహాయం చేస్తోంది.

రూ.2,451.66 కోట్లతో మౌలిక వసతుల కల్పన

మహిళా పాల సహకార సంఘాలకు మద్దతుగా వైఎస్ జగన్ ప్రభుత్వం గ్రామ స్థాయిలో 5 సెంట్ల విస్తీర్ణంలో ఒక్కొక్కటి రూ.20.42 లక్షల అంచనాతో 4796 బీఎంసీయూలు, 3.5 సెంట్ల స్థలంలో ఒక్కొక్కటి రూ.12.81లక్షల అంచనాతో 11,800 ఏఎంసీయూలను నిర్మిస్తోంది. ఇందుకోసం రూ.2451.66 కోట్లు ఖర్చు చేస్తోంది. మొదటి దశలో 1,276 బీఎంసీయూలు, 1905 ఏఎంసీయూలను రూ.690 కోట్లతో నిర్మిస్తోంది. నాణ్యతకు పెద్ద పీట వేసేందుకు మిల్క్ ఎనలైజర్స్ వంటి ఆధునిక పరికరాలు సొసైటీలకు అందించారు. రాజమహేంద్రవరం, జి.కొత్తపల్లి, ఒంగోలు, మదనపల్లి, పులివెందుల, అనంతపురం సహకార డెయిరీల్లో క్వాలిటీ కంట్రోల్ లేబొరేటరీలను బలోపేతం చేశారు. కొలతల్లో మోసాలకు చెక్ పెట్టేందుకు తూనికలు – కొలతల శాఖకున్న అధికారాలను పశు వైద్యులకు అప్పగించి వారితో ఏర్పాటు చేసిన బృందాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తోంది. పాల నాణ్యతపై పాడి రైతులకు అవగాహన కల్పిస్తోంది. పాల నాణ్యత, బిల్లుల చెల్లింపుల్లో పారదర్శకతను పెంచింది.

సీఎం జగన్ రెండేళ్లలో రూ.236.51 కోట్లు చెల్లింపు

వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టే చర్యలు చేపట్టారు. సహకార రంగంలోని డెయిరీలను బలోపేతం చేసే లక్ష్యంతో 'జగనన్న పాల వెల్లువ'కు 2020 డిసెంబర్‌లో శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అమూల్ ద్వారా ఎక్కువ ధరకు పాల సేకరణ ప్రారంభించింది. 3 జిల్లాలతో ప్రారంభించి ఇప్పటివరకు 17 జిల్లాలకు విస్తరించింది. ప్రతి రోజూ సగటున 1.64 లక్షల లీటర్ల పాలు సేకరిస్తోంది. పది రోజుల్లోనే సొమ్ములు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. ఇప్పటివరకు 5.50 కోట్ల లీటర్ల పాలు సేకరించి, 2,50,482 మంది మహిళా పాడి రైతులకు రూ.236.51 కోట్లు చెల్లించారు. సంక్రాంతిలోగా మిగిలిన జిల్లాలకూ విస్తరించనున్నారు. అమూల్ రాకతో ప్రైవేటు డెయిరీలు సైతం పోటీ పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమూల్ వచ్చే సమయానికి హెరిటేజ్ డెయిరీ గరిష్ఠంగా లీటర్ గేదె పాలకు రూ.64, ఆవు పాలకు రూ.31.26 చొప్పున చెల్లించేది. అమూల్ వచ్చీరాగానే 11శాతం కొవ్వు, 9 శాతం ఎస్ఎన్ఎఫ్‌తో గేదె పాలకు లీటర్‌కు రూ.71.47 చొప్పున, 5.4 శాతం కొవ్వు, 8.7 శాతం ఎస్ఎన్ఎఫ్‌తో ఆవు పాలకు రూ. 34.20 చొప్పున ధర నిర్ణయించారు. అంటే హెరిటేజ్ ఇచ్చే ధరకంటే గేదె పాలకు లీటర్‌కు రూ.7.41, ఆవు పాలకు రూ. 2.94 ఎక్కువ ఇచ్చారు. అక్కడితో ఆగలేదు.. ఈ రెండేళ్లలో పాల సేకరణ ధర 5 సార్లు పెంచారు. గేదె పాలపై లీటర్‌కు రూ.16.09, ఆవు పాలపై రూ.8.36 చొప్పున పెంచారు. ప్రస్తుతం లీటర్ గేదె పాలపై గరిష్ఠంగా రూ.87.56, ఆవు పాలకు రూ.42.56 చెల్లిస్తున్నారు. ఆ స్థాయిలో ప్రైవేటు డెయిరీలు చెల్లించడంలేదు. ప్రస్తుతం హెరిటేజ్ సంస్థ గేదె పాలకు రూ.72, ఆవుపాలకు 33.92 మాత్రమే చెల్లిస్తోంది. అంటే అమూల్‌కు పాలు పోసే రైతులు లీటర్‌కు రూ.5 నుంచి రూ.20 మేర అదనంగా లబ్ధి పొందుతున్నారు. ప్రైవేటు డెయిరీలతో పోల్చుకుంటే ఈ రెండేళ్లలో రూ.26 కోట్ల మేర అదనంగా లబ్ధి పొందారు. వైఎస్ జగన్ ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టకపోయి ఉంటే ప్రైవేటు డెయిరీలు పాల సేకరణ ధరను నామమాత్రంగా ఏ రెండు రూపాయలో పెంచి, చేతులు దులుపుకొనేవి. అమూల్ రాకతో ఈ డెయిరీలు కూడా రెండేళ్లలో లీటర్‌కు రూ.15కు పైగా పెంచాల్సివచ్చింది. దీనివల్ల వాటికి పాలు పోసే రైతులు రూ.2,354.22 కోట్ల మేర లబ్ధి పొందారు.

చిత్తూరు డెయిరీ పునరుద్ధరణకు చర్యలు

తన హెరిటేజ్ కంపెనీకి లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా లాభాల బాటలో ఉన్న చిత్తూరు డెయిరీని నష్టాల పాలు చేసి మూతపడేలా చేశారు చంద్రబాబు. బాబు హయాంలో 2003లో చిత్తూరు జిల్లా కోఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్‌కు లిక్విడేషన్ ప్రకటించారు. ఉద్యోగులకు బలవంతంగా వీఆర్ఎస్ ప్యాకేజీ ప్రకటించి వీధిన పడేశారు. లిక్విడేషన్ ప్రక్రియ నేటికీ పూర్తి కాలేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మూతపడిన డెయిరీల పునరుద్ధరణకు 2021లో కమిటీ వేశారు. ఈ కమిటీ సూచన మేరకు డెయిరీ ఆస్తులను ఉత్పత్తి ఆధారంగా లీజుకు ఇవ్వాలని నిర్ణయించారు. ఇదే ఆలోచనతో అన్నమయ్య జిల్లా మదనపల్లిలో మూతపడ్డ యూహెచ్‌టీ ప్లాంట్‌ను లీజుకివ్వాలని నిర్ణయించారు. ఇలా సహకార రంగ బలోపేతానికి నిర్విరామంగా శ్రమిస్తుంటే.. ఇవేమీ పట్టని రామోజీ పాడి రైతులకు ఏదో అన్యాయం జరిగిపోయిందంటూ గగ్గోలు పెట్టడం విస్మయానికి గురిచేస్తోంది.

ఉపాధిపై ఫోకస్

▶ మొదటి పేజీ తరువాయి

ద్విభాషా పాఠ్య పుస్తకాలు రూపొందించి అందించారు. తద్వారా తెలుగు మీడియం నుంచి ఇంగ్లిష్ మీడియంలోకి విద్యార్థులను సాఫీగా మార్చేందుకు సులువైంది. 25 మార్కెట్ ఓరియెంటెడ్ కోర్సులు, 67 బ్యాచులర్ వొకేషనల్ డిగ్రీ ప్రోగ్రాములకు తోడు లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా విద్యార్థులకు అదనపు నైపుణ్యాలకు వీలుగా పలు ఆన్‌లైన్ కోర్సులను కూడా అందుబాటులోకి తెచ్చారు.

దేశంలో తొలిసారిగా క్వాలిటీ అస్యూరెన్స్ సెల్

దేశంలోనే తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం క్వాలిటీ అస్యూరెన్స్ సెల్‌ను ఏర్పాటు చేసింది. అన్ని కాలేజీల్లోనూ తప్పనిసరిగా మౌలిక సదుపాయాలు మెరుగుపడేలా చూడడంతో పాటు తగిన బోధనా సిబ్బంది ఉండేలా పర్యవేక్షణకు వీలైంది. మరోపక్క అన్ని కాలేజీలకు న్యాక్, ఎన్‌బీఏ వంటి గుర్తింపు ఉండేలా మార్గదర్శనం చేస్తోంది. పలువురు నిపుణులతో తొలిసారిగా ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ బోర్డును సీఎం జగన్ ఏర్పాటు చేశారు. విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయడం, నైపుణ్యాలు పెంచే లక్ష్యంతో 553 ఎంటర్ ప్రెన్యూర్‌షిప్, ఇంక్యుబేషన్, స్టార్టప్ సెంటర్లను యూనివర్సిటీలు, కాలేజీల్లో ఏర్పాటు చేశారు. మైక్రోసాఫ్ట్ సంస్థ ద్వారా 1.62 లక్షల మందికి వివిధ కోర్సుల్లో రూ.32 కోట్లతో ఉచిత శిక్షణ అందించారు.

ఇంటర్న్‌షిప్‌తో సత్ఫలితాలు

ఇంజనీరింగ్‌తోపాటు నాన్ ప్రొఫెషనల్ అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులలో నాలుగేళ్ల ఆనర్ డిగ్రీని ప్రవేశపెట్టి ఇంటర్న్‌షిప్ తప్పనిసరి చేయడంతో మంచి ఫలితాలు వస్తున్నాయి. రెగ్యులర్ కోర్సులతో పాటు విద్యార్థులలో నైపుణ్యాల పెంపునకు మైక్రోసాఫ్ట్, సేల్స్ ఫోర్స్ వంటి సంస్థలు సహా 20 కంపెనీల ద్వారా విద్యార్థులకు అప్ స్కిల్లింగ్ శిక్షణ అందిస్తున్నారు. పరిశ్రమలకు అవసరమైన రీతిలో మానవ వనరులను తీర్చిదిద్దడంతో అనేక కంపెనీలు మన విద్యార్థుల వైపు దృష్టి సారిస్తున్నాయి. గత మూడేళ్లుగా పెరుగుతున్న ప్లేస్‌మెంట్ల సంఖ్య ఇందుకు నిదర్శనం. రాష్ట్ర ఉన్నత విద్యామండలి గణాంకాల ప్రకారం 2018–19లో ప్లేస్‌మెంట్ల సంఖ్య 37 వేలు ఉండగా 2021–22లో ఏకంగా 85 వేలకు పెరిగింది. దీన్ని 1.20 లక్షలకు పెంచాలని లక్ష్యంగా నిర్దేశించుకుని కృషి చేస్తున్నారు.

మంచి ప్యాకేజీలతో కొలువులు

నైపుణ్యాలకు తగినట్లుగా ఆయా కంపెనీలు మంచి ప్యాకేజీలను అందిస్తున్నాయి. 2018–19లో రాష్ట్రంలో సగటు ప్యాకేజీ రూ.2.50 లక్షల వరకు ఉండగా ప్రస్తుతం రూ.5 లక్షలకు పైగా పెరిగింది. గరిష్ఠ ప్యాకేజీలో రూ.30 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు అందుకుంటున్న విద్యార్థులు సైతం ఉన్నారు. గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్, ఐబీఎం, టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, కాగ్నిజెంట్, క్యాప్‌జెమినీ తదితర సంస్థలు విద్యార్థులకు భారీ ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. కరోనా సమయంలోనూ రాష్ట్రంలో ప్లేస్‌మెంట్ల సంఖ్య గణనీయంగా పెరగడం విశేషం.

శిక్షణ అందిస్తున్న సంస్థలు

సంస్థ	అభ్యర్థుల సంఖ్య	సంస్థ	అభ్యర్థుల సంఖ్య
మైక్రోసాఫ్ట్	60,159	పైథాన్	3,742
సేల్స్‌ఫోర్స్	22,404	హెచ్ఆర్	2,091
ఏడబ్ల్యూఎస్	12,076	జీఎఫ్ఎస్ఐ	1,968
పాలోఆల్టో	9,263	డిజిటల్ మార్కెటింగ్	2,931
బ్లూప్రిజం	3,545	నెట్‌వర్కింగ్	1,746
సెలోనిస్ ప్రాసెస్	1,915	జావా డెవలపర్	2,143
అల్టరీఎక్స్	1,728	డీజీ డెవలపర్	1,890
యూఐపాత్	917	యానిమేషన్	950
ఫుల్ స్టాక్	4,135	గూగుల్ ఆండ్రాయిడ్	1,840

పరిశ్రమలతో కాలేజీల అనుసంధానం

డిగ్రీ కోర్సుల్లో విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ తప్పనిసరి చేసిన ప్రభుత్వం అన్ని కళాశాలలను పరిశ్రమలు, ఐటీ సంస్థలు, ప్రముఖ వాణిజ్య సంస్థలతో సహా కోర్సులతో సంబంధమున్న 27,119 సంస్థలతో అనుసంధానించింది. ఇందుకు ఉన్నత విద్యామండలి ద్వారా ప్రత్యేక పోర్టల్‌ను ఏర్పాటు చేసింది. దాదాపు 2.5 లక్షల మంది డిగ్రీ విద్యార్థులు ఇంటర్న్‌షిప్ కొనసాగిస్తున్నారు.

ముందు వరుసలో రాష్ట్రం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆశయానికి అనుగుణంగా రెగ్యులర్ కోర్సులలో ఇంటర్న్‌షిప్‌తో పాటు ఆన్‌లైన్ వర్చువల్ సర్టిఫికేషన్ కోర్సులను ఉచితంగా అందిస్తున్నాం. దాదాపు 1.50 లక్షల మందికి సర్టిఫికేషన్ కోర్సులు నిర్వహించిన ఘనత దేశంలో ఏపీకే దక్కుతోంది. 2.5 లక్షల మందికి రెగ్యులర్ ఇంటర్న్‌షిప్‌లను అందించడంలోనూ మన రాష్ట్రం ముందు వరసలో ఉంది. వచ్చే రెండు మూడేళ్లలో డిగ్రీ విద్యార్థులలో 60 శాతానికి పైగా ఉద్యోగావకాశాలు పొందేలా చూడాలన్నది లక్ష్యం. ఈ ఏడాది రూ.40 లక్షల ప్యాకేజీ వచ్చిన విద్యార్థులు 100మందికి పైగా ఉన్నారు. ఇక రూ.25 లక్షలు, రూ.30 లక్షలు వచ్చిన విద్యార్థులు చాలా మందే ఉన్నారు.
– కె.హేమచంద్రారెడ్డి, చైర్మన్, ఉన్నత విద్యామండలి

రెగ్యులర్ కోర్సులు చేస్తూనే..

విద్యార్థులు రెగ్యులర్ కోర్సులు చేస్తూనే అదనపు నైపుణ్యాలను సంతరించుకునేలా ఉచిత ఆన్‌లైన్ శిక్షణలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. మైక్రోసాఫ్ట్, సేల్స్‌ఫోర్సు లాంటి సంస్థల ద్వారా ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కోర్సులను ఉచితంగా అందిస్తోంది. ఈ కోర్సుల్లో 2.15 లక్షల మందికి ఆన్‌లైన్ శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించుకోగా భారీ స్పందనతో 2,45,700కి చేరుకుంది.

మరికొన్ని సంస్థలతో ఒప్పందాలు

ఏపీసీటీఈ, నాస్కామ్, మైక్రోసాఫ్ట్, సేల్స్‌ఫోర్స్, ఏడబ్ల్యూఎస్, ఒరాకిల్, పాలో ఆల్టో నెట్‌వర్క్, యూఐపాత్, స్మార్ట్ బ్రిడ్జ్, ఎడ్యుస్కిల్స్, ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ప్రెస్, ఎన్ఐఐటీ ఫౌండేషన్, క్యూస్ గ్రూప్, నాంది ఫౌండేషన్, క్వెస్ గ్రూప్, టీమ్ లీజ్, ది హిందూ, రైస్, లాంచ్ ప్యాడ్, సైలర్ అకాడమీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. ఈ సంస్థల ఉచిత నైపుణ్య కోర్సులతో పాటు ఇతర సర్టిఫికేషన్ కోర్సులు అందనున్నాయి. ఇవే కాకుండా ఐబీఎం, సిస్కో, అడోబ్, గూగుల్, బోర్డు ఇన్ఫినిటీ, ఇన్ఫోసిస్ సంస్థలతోనూ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఒప్పందాలు చేసుకోనుంది.

సాంకేతికతను అందిపుచ్చుకునేలా..

రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ, ఉన్నత విద్యా మండలి అధునాతన సాంకేతికత అంశాల్లో విద్యార్థులను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దుతున్నాయి. సేల్స్ ఫోర్స్ డెవలపర్, సేల్స్‌ఫోర్స్ అడ్మిన్, మైక్రోసాఫ్ట్ అజూర్, ఫుల్ స్టాక్ (డాట్ నెట్), ఫుల్ స్టాక్ (పైథాన్), హెచ్ఆర్, బీఎఫ్ఎస్ఐ ఎనలిస్ట్, బిజినెస్ డెవలప్‌మెంట్, మెడికల్ స్క్రైబ్, వీఎం వేర్, గూగుల్ ఆండ్రాయిడ్, ఏడబ్ల్యూఎస్ క్లౌడ్, నెట్ వర్కింగ్, క్లౌడ్ నెట్‌వర్కింగ్, డేటా ఎనలిటిక్స్, ఏఐ ఎంఎల్, సైబర్ సెక్యూరిటీ వంటి కోర్సులలో విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తున్నాయి.

పిల్లల్లో న్యూమోనియా నివారణే లక్ష్యం

▶ మొదటి పేజీ తరువాయి

ఆరోగ్య పరిస్థితిపై పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్‌లు, ఏఎన్ఎంలు ఫాలోఅప్ చేసేలా చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే ఫ్యామిలీ డాక్టర్ ట్రయల్ రన్ నడుస్తోంది.

అనకాపల్లి టాప్

ఐదేళ్లలోపు పిల్లలకు స్క్రీనింగ్ నిర్వహణలో అనకాపల్లి జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంది. ఈ జిల్లాల్లో 61,822 మంది చిన్నారులుండగా వీరిలో 62.59 శాతం మందికి ఇప్పటికే స్క్రీనింగ్ పూర్తయింది. 58.55 శాతంతో శ్రీకాకుళం రెండో స్థానంలో, 56.46 శాతంతో కాకినాడ మూడో స్థానంలో ఉన్నాయి. కేవలం 19.05శాతంతో ప్రకాశం జిల్లా అట్టడుగు స్థానంలో ఉంది.

వచ్చే ఫిబ్రవరి నెలాఖరు వరకు..

ఐదేళ్ల లోపు పిల్లల్లో న్యూమోనియా సమస్యను నివారించడానికి చర్యల్లో భాగంగా ఇంటింటి సర్వే చేస్తున్నాం. న్యూమోనియా నిర్ధారణ అయితే వెంటనే చికిత్స ప్రారంభిస్తున్నాం. తల్లిదండ్రులకు సరైన అవగాహన లేక పిల్లల్లో సమస్య తీవ్రమయ్యే పరిస్థితులుంటాయి. ఈ క్రమంలోనే సర్వే చేపడుతున్నాం. వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలాఖరు వరకు సర్వే కొనసాగుతుంది.
– జె.నివాస్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్


HAPPY BIRTHDAY
జనం మెచ్చిన
నాయకుడు
జనం కోసం నడిచే
సేవకుడు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ..
ఆంధ్ర ప్రజల అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ..
ప్రజా సంక్షేమం కోసం అనునిత్యం తపిస్తూ..
నవరత్నాలతో సువర్ణ పాలన అందిస్తూ...
ప్రతి ఇంట సంతోషాలను పూయించిన జననేత
మన ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు
మేడా రఘునాధ్ రెడ్డి
Chairmen : MRKR
మేడా మధుసూధన్ రెడ్డి
MD: MRKR
మేడా వెంకట మల్లికార్జున రెడ్డి
శాసన సభ్యులు, రాజంపేట, అన్నమయ్య జిల్లా.
MRKR కన్‌స్ట్రక్షన్స్ & ఇండస్ట్రీస్ ప్రై।। లి।।
వై.ఎస్.ఆర్. జిల్లా
హైదరాబాద్

క్లుప్తంగా...

104, 108 కాల్ సెంటర్ల ఆకస్మిక సందర్శన


సాక్షి,అమరావతి: మంగళగిరి ఏపీఐఐసీ బిల్డింగ్‌లోని 104, 108 కాల్ సెంటర్లను వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. తొలుత ఆరో ఫ్లోర్‌లోని 104 కాల్ సెంటర్‌ను సందర్శించి, 104కు ఎలాంటి కాల్స్ వస్తున్నాయి? వచ్చే కాల్స్ ని ఎలా పరిష్కరిస్తున్నారు, రికార్డు చేస్తున్నారా లేదా అని ఆరా తీశారు. అనంతరం ఐదో ఫ్లోర్‌లోని 108 కాల్ సెంటర్‌ను సందర్శించి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఆరోగ్య, కుటుంబ శాఖ కమిషనర్ జె.నివాస్, ఆరోగ్య శ్రీ సీఈవో హరీందరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోక్సో కోర్టులకు ఇన్‌చార్జి స్పెషల్ పీపీల నియామకం

గుంటూరు లీగల్: రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పోక్సో కోర్టుల్లో స్పెషల్ పీపీలుగా విధులు నిర్వహిస్తున్న వారి పదవీకాలం ముగియడంతో ఇన్‌చార్జి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమిస్తూ ప్రాసిక్యూషన్స్ డైరెక్టర్ జి.సత్య ప్రభాకరరావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. చిత్తూరు పోక్సో కోర్టు స్పెషల్ పీపీ బి.లీలావతి పదవీకాలం ముగియడంతో ఆమె స్థానంలో తొమ్మిదవ అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జి కోర్టు ఏపీపీని ఇన్‌చార్జిగా, కడప పోక్సో కోర్టు స్పెషల్ పీపీ ఎస్.రామ సుబ్బారెడ్డి పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో ఒకటవ అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జి కోర్టు ఏపీపీ గ్రేడ్–1ను ఇన్‌చార్జిగా నియమించారు. అలాగే ఏలూరు పోక్సో కోర్టు స్పెషల్ పీపీ ఎస్.శ్రీనివాస సత్యనారాయణ రెడ్డి అలియాస్ శేఖర్ రెడ్డి పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో రెండవ అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జి కోర్టు ఏపీపీని ఇన్‌చార్జిగా, గుంటూరు పోక్సో కోర్టు స్పెషల్ పీపీ కె.శ్యామల పదవీకాలం ముగియడంతో ఆమె స్థానంలో నాలుగవ అదనపు జిల్లా జడ్జి కోర్టులో డకోయిటీ యాక్ట్ కేసులకు సంబంధించిన స్పెషల్ పీపీని ఇన్‌చార్జిగా, విజయవాడ పోక్సో కోర్టు స్పెషల్ పీపీ జి.నారాయణరెడ్డి పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో ఎనిమిదవ అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జి కోర్టు ఏపీపీ గ్రేడ్–1ను ఇన్‌చార్జిగా వేశారు. ప్రభుత్వం నుంచి తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు వీరు ఈ పదవిలో కొనసాగనున్నారు.

తెలుగు రాష్ట్రాల్లోనూ 'నాటా' సేవలు

- నాటా అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్‌రెడ్డి



సాక్షి, అమరావతి: అమెరికాలోని తెలుగువారి సంక్షేమానికి కృషి చేస్తూ.. ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఉత్తర అమెరికా తెలుగు సమితి(నాటా).. ఏపీ, తెలంగాణలో కూడా 'నాటా సేవా డేస్' పేరుతో వివిధ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని నాటా అధ్యక్షుడు డాక్టర్ కొరసపాటి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం విజయవాడలో ఆయన నాటా సభ్యులతో కలిసి మీడియాతో మాట్లాడారు. 2011లో అమెరికాలో డాక్టర్ ప్రేమ్ సాగర్‌రెడ్డి అడ్వైజర్ కౌన్సిల్ చైర్మన్‌గా 'నాటా' ఆవిర్భవించిందని చెప్పారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి మహాసభలు నిర్వహిస్తుంటామని చెప్పారు. ఈ క్రమంలోనే 2023 జూన్ 30 నుంచి జూలై 2 వరకు అమెరికా డల్లాస్‌లో 'నాటా తెలుగు మహాసభలు' ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి సీఎం జగన్‌ను ఆహ్వానించామని.. ఆయన కూడా సానుకూలంగా స్పందించారని చెప్పారు. నాటా సేవా డేస్‌లో భాగంగా బస్సు యాత్ర చేపట్టామని.. ఈ నెల 9 నుంచి 27 వరకు ఏపీ, తెలంగాణ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 24న తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్‌లో సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున్న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 26న నాటా అడ్వైజర్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ప్రేమ్‌సాగర్‌రెడ్డికి నెల్లూరులో పౌరసన్మానం, 27న బిట్రగుంటలో స్కూల్ భవనానికి, మధ్యాహ్న భోజన గదికి సహాయం చేయటం, శ్రీసిటీ సందర్శనతో తమ బస్సు యాత్ర ముగుస్తుందని చెప్పారు.

టీబీ నియంత్రణకు సహకరించండి

- వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి కృష్ణబాబు
- గ్లాండ్ ఫార్మాస్యూటికల్స్ కంపెనీ రూ.42 లక్షల చెక్కు అందజేత

సాక్షి, అమరావతి: 2025 నాటికి రాష్ట్రంలో క్షయవ్యాధి(టీబీ) నిర్మూలనకు అందరూ సహకారం అందించాలని వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి కృష్ణబాబు పిలుపునిచ్చారు. వెయ్యి మంది టీబీ రోగులకు ఆరు నెలలపాటు అదనపు పోషకాహారం అందించడానికి రూ.42 లక్షల చెక్‌ను ఔషధ తయారీ సంస్థ గ్లాండ్ ఫార్మాస్యూటికల్స్ కంపెనీ ప్రతినిధి గణేశ్ మంగళవారం కృష్ణబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి మరింత మంది చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. టీబీ రోగులకు ప్రభుత్వం వైద్యం, మందులతోపాటు ప్రతి నెలా రూ.500 చొప్పున పోషకాహారం కోసం అందిస్తున్నట్లు వివరించారు. గ్లాండ్ ఫార్మా ప్రతినిధి గణేశ్ మాట్లాడుతూ ఒక్కో రోగికి నెలకు రూ.700 చొప్పున ఆరు నెలలకు రూ.4,200 ఖర్చు పెట్టడానికి సహకారం అందించామన్నారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ నివాస్ పాల్గొన్నారు.

గల్ఫ్ సర్వీస్‌లకు డిమాండ్ ఫుల్



- రాష్ట్ర ప్రభుత్వం చొరవతో అక్టోబర్ 31 నుంచి షార్జా–విజయవాడ సర్వీస్ ప్రారంభం
- 100 శాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్న విమానం
- నెలకు 4వేల మంది ప్రయాణికుల రాకపోకలు

విమానాశ్రయం(గన్నవరం): విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం(గన్నవరం) నుంచి గల్ఫ్ దేశాలకు నడుపుతున్న విమాన సర్వీస్‌లకు ఆదరణ పెరుగుతోంది. నాలుగేళ్ల క్రితం అంతర్జాతీయ విమానాశ్రయ హోదాను పొందిన ఈ ఎయిర్‌పోర్ట్ నుంచి విదేశాలకు రాకపోకలు సాగించే ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. అందుకు తగ్గట్లుగా ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సంస్థ సర్వీస్‌లను కూడా విస్తరిస్తోంది. గతంలో గల్ఫ్ దేశాలకు రాకపోకలు సాగించేందుకు ఈ ప్రాంత ప్రయాణికులు పొరుగు రాష్ట్రాల్లోని హైదరాబాద్, చెన్నై, బెంగళూరు విమానాశ్రయాలపై ఆధారపడాల్సి వచ్చేది ఇప్పుడు విజయవాడ విమానాశ్రయం నుంచి షార్జా, మస్కట్, కువైట్‌కు డైరెక్ట్ విమాన సర్వీస్‌లు అందుబాటులోకి రావడంతో సమయం, డబ్బు ఆదా అవుతున్నాయని ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రెండు నుంచి ఐదు సర్వీస్‌లకు...

రాష్ట్ర విభజన హామీల్లో భాగంగా 2018 ఆగస్టు 1న విజయవాడ విమానాశ్రయానికి కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ హోదా కల్పించింది. అదే ఏడాది డిసెంబర్ నుంచి తొమ్మిది నెలలపాటు సింగపూర్–విజయవాడ మధ్య వారానికి రెండు విమాన సర్వీస్‌లు నడిచాయి. ఆ తర్వాత దుబాయ్, అబుదాబికి సర్వీస్‌లు నడపాలని భావించినా కోవిడ్ వల్ల సాధ్యం కాలేదు. అప్పట్లో కోవిడ్ వల్ల విదేశాల్లో చిక్కుకుపోయిన వేలాది మంది తెలుగు వారిని ప్రత్యేక విమానాల్లో తీసుకురావడంలో ఈ ఎయిర్‌పోర్ట్ కీలకంగా నిలిచింది. కోవిడ్ తగ్గిన తర్వాత తెలుగువారు ఎక్కువగా ఉండే కువైట్, మస్కట్, యూఏఈలోని షార్జా నుంచి విజయవాడకు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఐదు సర్వీస్‌లను నడుపుతోంది. వీటిలో షార్జా–విజయవాడ మధ్య వారానికి రెండు సర్వీస్‌లు, మస్కట్‌కు ఒక సర్వీస్‌ను నడుపుతుంది. కువైట్, మస్కట్ నుంచి వారంలో ఒక్కొక్క సర్వీస్‌లు ఇక్కడికి వస్తున్నాయి. ఈ సర్వీసుల్లో నెలకు 4వేల మంది వరకు ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు.

షార్జా సర్వీస్‌కు విశేష స్పందన..

రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ఈ ఏడాది అక్టోబర్ 31వ తేదీ నుంచి షార్జా–విజయవాడ మధ్య ప్రారంభమైన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానానికి ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. వారానికి రెండు రోజులపాటు 186 మంది ప్రయాణికుల సామర్థ్యం కలిగిన 737–800 బోయింగ్ విమానాన్ని నడుపుతున్నారు. ఈ విమానం షార్జా నుంచి వంద శాతం ఆక్యుపెన్సీతో విజయవాడకు నడుస్తోంది. ఇక్కడి నుంచి షార్జాకు 70శాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్నట్లు ఎయిర్‌పోర్ట్ వర్గాలు తెలిపాయి. ఈ సర్వీస్ యూఏఈలోని షార్జాతోపాటు దుబాయి, అబుదాబికి రాకపోకలు సాగించే ప్రయాణికులకు ఉపయోగకరంగా ఉంది. దీనివల్ల యూఏఈ నుంచి యూరప్, ఆఫ్రికా దేశాలకు వెళ్లేందుకు సులువైన కనెక్టివిటీ సదుపాయం కూడా ఉంది. ప్రయాణికుల ఆదరణకు అనుగుణంగా భవిష్యత్‌లో షార్జా–విజయవాడ మధ్య వారానికి నాలుగు నుంచి ఏడు సర్వీస్‌లకు పెంచేందుకు కూడా ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సిద్ధంగా ఉంది. రానున్న రోజుల్లో సింగపూర్, మలేషియా, శ్రీలంక, దుబాయికి సర్వీస్‌లు నడపాలని రాష్ట్ర ప్రభుత్వంతోపాటు ఎయిర్‌పోర్ట్ అధికారులు పౌరవిమానయాన శాఖకు విజ్ఞప్తి చేశారు. ఎయిర్‌పోర్ట్‌లో నూతనంగా నిర్మిస్తున్న అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ అందుబాటులోకి వస్తే మరిన్ని అంతర్జాతీయ విమాన సర్వీస్‌లు నడిచే అవకాశం ఉంటుంది.

సర్వే అధికారి ఇంట్లో ఏసీబీ సోదాలు

- ఏకకాలంలో 8 చోట్ల తనిఖీలు
- రూ.1,36,31,349 విలువైన అక్రమ ఆస్తుల గుర్తింపు
- కీలక పత్రాలు స్వాధీనం



వివరాలు నమోదు చేసుకుంటున్న అధికారులు

నగరంపాలెం(గుంటూరు వెస్ట్) : అక్రమ ఆస్తులు ఉన్నాయనే సమాచారంతో ఓ సర్వే అధికారి ఇంట్లో, కార్యాలయం, బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) గుంటూరు అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. గుంటూరు నగరంలోని రాజేంద్రనగర్‌లో ఉంటున్న పసుపులేటి వెంకటేశ్వర్లు పల్నాడు జిల్లా నరసరావుపేటలోని సర్వే, భూమి రికార్డుల కార్యాలయంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారిగా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం ఉదయం సుమారు ఆరు గంటల నుంచి ఏసీబీ అధికారులు బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. రాజేంద్రనగర్‌లోని ఇంటితోపాటు, నరసరావుపేటలోని కార్యాలయం, సమీప బంధువులు, వ్యాపార భాగస్వాముల ఇళ్లల్లో తనిఖీలు కొనసాగాయి. ఆయా ప్రాంతాల్లో జరిగిన తనిఖీల్లో ఖరీదైన ఆస్తులకు సంబంధించి కీలకమైన పత్రాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం రాత్రి కూడా తనిఖీలు కొనసాగించారు. తనిఖీల్లో దాదాపు రూ.2,17,75,009 విలువ చేసే ఆస్తులను వెంకటేశ్వర్లు సంపాదించినట్లు బయటపడింది. వీటిలో దాదాపు రూ.1,36,31,349 విలువైన అక్రమ ఆస్తులున్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందని ఏసీబీ అధికారులు వెల్లడించారు తదుపరి దర్యాప్తు నిమిత్తం విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపర్చగా, కేసు పరిశోధనలో ఉందని తెలిపారు. సదరు అధికారిపై కేసు నమోదు చేశామని ఏసీబీ గుంటూరు ఏఎస్పీ జె.వెంకట్రావు చెప్పారు. కాగా పెదకాకాని మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు 1996లో సర్వే, ల్యాండ్ రికార్డుల విభాగంలో డిప్యూటీ సర్వేయర్‌గా నియమితులై..2022 సెప్టెంబర్‌లో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్‌గా ఉద్యోగోన్నతి పొందారు.

పోలీస్ జాగిలాల నిర్వహణ బడ్జెట్ పెంపు

సాక్షి, అమరావతి: పోలీసు జాగిలాల నిర్వహణ బడ్జెట్ పరిమితిని ప్రభుత్వం పెంచింది. ఏడాదికి ఆహారం, వైద్యం, గ్రూమింగ్ పరికరాలు, బీమా వ్యయాల బడ్జెట్‌ను పెంచుతూ హోం శాఖ ముఖ్య కార్యదర్శి హరీశ్ కుమార్ గుప్తా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అన్ని కేటగిరీల కింద ఒక్కో జాగిలానికి ఏడాదికి రూ.73,150గా ఉన్న బడ్జెట్‌ను రూ.1.37లక్షలకు పెంచారు.

ముగిసిన సాంస్కృతిక సంబరాలు

- నెల రోజులపాటు నిర్వహించిన పోటీల్లో సందడి చేసిన 12 వేల మంది కళాకారులు
- రాష్ట్రస్థాయి విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన మంత్రి రోజా



ప్రతిభ చూపిన కళాకారులతో మంత్రి రోజా

సాక్షి, అమరావతి: నెల రోజులపాటు నిర్వహించిన 'జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు' అంబరాన్ని తాకాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ, సృజనాత్మక సమితి ఆధ్వర్యంలో 26 జిల్లాల్లోని కళాకారులకు నాలుగు జోన్లలో పోటీలు నిర్వహించారు. తిరుపతి, గుంటూరు, రాజమండ్రి, విశాఖలో సుమారు నెల రోజులుగా కొనసాగిన సాంస్కృతిక సంబరాల్లో 12వేల మందికి పైగా కళాకారులు పాల్గొన్నారు. మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో రాష్ట్రస్థాయి పోటీల ముగింపు కార్యక్రమంలో విజేతలకు పర్యాటక, సాంస్కృతిక, యువజన శాఖ మంత్రి ఆర్కే రోజా బహుమతులను ప్రదానం చేశారు. అతిథులుగా విచ్చేసిన జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ప్రభుత్వ సలహాదారు (ఎలక్ట్రానిక్ మీడియా) ఆలీ, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషుతో కలిసి సీఎం జగన్ పుట్టిన రోజు కేక్‌ను కట్ చేశారు. ప్రత్యేక ఆకర్షణగా జబర్దస్త్ టీం ప్రేక్షకులకు వినోదాన్ని పంచింది. కార్యక్రమంలో రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక సమితి చైర్‌పర్సన్ వంగపండు ఉష, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి విజేతలు వీరే:

రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సోలో విభాగంలో మల్లాది శివనంద యశస్వి (కర్ణాటక సంగీతం–గాత్రం, విజయవాడ), ఎ.లక్ష్మీశైలజ (లలిత సంగీతం–గాత్రం, విశాఖపట్నం), ఎంపీ హరిప్రియ (భరత నాట్యం, రాజమహేంద్రవరం), కె.త్రినయని (కూచిపూడి), ఎస్.శివప్రసాద్ (జానపద నృత్యం, నంద్యాల) విజేతలుగా నిలిచారు. బృంద విభాగంలో జి.పూజిత (జానపద సంగీతం–గాత్రం, అన్నమయ్య), వి.వెంకటేశ్వరరావు (కోలాటం, నెల్లూరు), ఎస్.సత్యం (తప్పెటగుళ్లు, విజయనగరం), జి.రామ్ మోహన్ (లంబాడి, అన్నమయ్య), ఎం.బాలాజీబాబు (కాళిక వేషాలు, అల్లూరి సీతారామ రాజు), వి.నీలమ్మ (తంబుర కథ, రాజమహేంద్రవరం), సీహెచ్ శ్రీనివాస్ (డప్పులు, కృష్ణాజిల్లా) విజేతలుగా ఎంపికయ్యారు. జోనల్ స్థాయిలో సోలో విభాగంలో గెలుపొందిన వారికి రూ.10 వేలు, బృందానికి రూ.25 వేలు, రాష్ట్ర స్థాయిలో సోలో విభాగంలో విజేతలకు రూ.50 వేలు, బృంద విజేతలకు రూ.లక్ష చొప్పున నగదు బహుమతులు అందజేశారు. కళాకారులను ఘనంగా సత్కరించారు.

మహిళకు ఏపీఎన్‌ఆర్‌టీఎస్ సాయం



పెంచలమ్మకు టికెట్, దారి ఖర్చులకు నగదు అందజేస్తున్న బాలిరెడ్డి తదితరులు

కడప కార్పొరేషన్: ప్రమాదంలో తీవ్ర గాయాలైన మహిళకు ఏపీఎన్‌ఆర్‌టీఎస్ సాయమందించింది. ఆమెకు వసతి, భోజన సదుపాయాలు కల్పించి సురక్షితంగా స్వదేశానికి పంపేందుకు సాయపడింది. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె మండలం మంగంపేటకు చెందిన పెంచలమ్మ జీవనోపాధి కోసం కువైట్ వెళ్లి ప్రమాదవశాత్తు కిందపడి తీవ్ర గాయాలపాలైంది. చేయి కూడా విరిగింది. స్వదేశానికి వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న ఆమెకు వైఎస్సార్‌సీపీ కువైట్ కన్వీనర్ ఎం.బాలిరెడ్డి ధైర్యం చెప్పి, వసతి, భోజన సదుపాయాలు కల్పించారు. ఏపీఎన్‌ఆర్‌టీఎస్, వైఎస్సార్‌సీపీ సభ్యులు ఎన్.మహేష్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పి.సురేష్ కుమార్ రెడ్డి, సుబ్బారెడ్డి, శివశంకర్‌రెడ్డి, హనుమంతురెడ్డి, మణిల సాయంతో టికెట్, దారి ఖర్చులకు రూ.20వేలు సమకూర్చి ఈ నెల 18న జజీరా ఎయిర్‌వేస్ ద్వారా ఇండియాకు పంపించారు. 19న ఆమె స్వస్థలానికి చేరుకుంది. పెంచలమ్మ మాట్లాడుతూ కువైట్‌లో తనను ఆదుకునేందుకు సాయపడిన ఏపీ సీఎం వైఎస్ జగన్, ఏపీఎన్‌ఆర్‌టీఎస్ చైర్మన్ మేడపాటి వెంకట్, సీఈవో దినేష్ కుమార్, డైరెక్టర్ ఇలియాస్, కువైట్ కన్వీనర్ బాలిరెడ్డి, నాయని మహేశ్వర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంధన పొదుపుతో ఆర్థికాభివృద్ధి

- ఇంధన సంరక్షణ అవార్డుల ప్రదానోత్సవంలో కె.విజయానంద్



గోల్డ్, సిల్వర్ విభాగంలో ఇంధన పరిరక్షణ అవార్డులు అందుకున్న వివిధ రంగాల ప్రతినిధులు

సాక్షి, అమరావతి: ఇంధన పొదుపు వల్ల రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్నారు. ప్రతి ఇల్లు, పరిశ్రమ, వాణిజ్య సముదాయాలు విద్యుత్‌ను ఆదా చేసేలా మారాలని ప్రభుత్వం కోరుకుంటోందని చెప్పారు. జాతీయ ఇంధన సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ఇంధన సంరక్షణ మిషన్ (ఏపీఎస్‌ఈసీఎం) ఆధ్వర్యంలో స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డులు(సెకా)–2022 ప్రదానోత్సవం విజయవాడలో మంగళవారం జరిగింది. ఇంధన సంరక్షణ చర్యల్లో భవనాలు, పరిశ్రమలు, సంస్థల విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు బంగారు, వెండి పతకాలను విజయానంద్ అందజేశారు. ఎన్టీపీసీ, సింహాద్రి నేషనల్ థర్మల్ పవర్ స్టేషన్ (విశాఖపట్నం), పడుగుపాడు గ్రామ పంచాయతీ (నెల్లూరు), కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ (వడ్డేశ్వరం), డివిజనల్ రైల్వే ఆస్పత్రి (విజయవాడ), ఏపీఎస్‌ఆర్‌టీసీ బస్ స్టేషన్ (చిత్తూరు), ఏషియన్ పెయింట్స్ (విశాఖపట్నం), ఎస్‌ఎస్‌ఎల్ టెక్స్‌టైల్స్ (యడ్లపాడు) బంగారు పతకాలను పొందాయి. ఎలక్ట్రిక్ ట్రాక్షన్ ట్రైనింగ్ సెంటర్ (విజయవాడ), ఉదయనాడ హాస్పిటల్ ప్రైవేట్ లిమిటెడ్ (నంద్యాల), మద్దిలపాలెం ఏపీఎస్‌ఆర్‌టీసీ బస్ డిపో (విశాఖ), తొలుకోడు గ్రామ పంచాయతీ, ఎస్‌పీహెచ్ ఇండియా (అనంతపురం), ఎస్ఎస్ఎల్ టెక్స్‌టైల్స్ లిమిటెడ్ (ఇంకొల్లు), డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ (ఇబ్రహీంపట్నం) వెండి పతకాలు పొందాయి. ఇంధన పొదుపు, ఇంధన సామర్థ్యం అనే అంశంపై షార్ట్ వీడియో పోటీలో గెలుపొందిన విద్యార్థులకు కూడా విజయానంద్ అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో ఇంధన సామర్థ్య చర్యలను అమలు చేయడం ద్వారా 16వేల మిలియన్ యూనిట్ల ఇంధన పొదుపును సాధించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఏపీ ట్రాన్స్ కో సీఎండీ బి.శ్రీధర్, ఏపీఎస్‌ఈసీఎం సీఈవో ఎ.చంద్రశేఖర్ రెడ్డి, ఏపీట్రాన్స్‌కో విజిలెన్స్ జేఎండీ బి.మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మూడో విడత టిడ్కో ఇళ్ల పంపిణీ వేగవంతం

- నేడు రామచంద్రాపురం, అమలాపురంలో **2,720** ఇళ్ల పంపిణీ
- ఈ నెలలోనే శ్రీకాకుళం, నంద్యాల, అడవి తక్కెళ్లపాడు, పొన్నూరులో కూడా
- సీఆర్‌డీఏ పరిధిలోని 8 లే అవుట్లలోనూ ఈ నెలలోనే పంపిణీ
- ఇప్పటికే తొలి రెండు విడతల్లో **40,840** ఇళ్ల పంపిణీ
- జనవరి చివరికి **1,20,120** ఇళ్ల పంపిణీ లక్ష్యం

సాక్షి, అమరావతి: పట్టణ పేదలకు సొంతిళ్లు అందించేందుకు నిర్మించిన టిడ్కో ఇళ్ల పంపిణీ వేగం పుంజుకుంది. జనవరి చివరికి మొత్తం 1,20,120 ఇళ్లు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది. ఇప్పటికే మొదటి, రెండో విడతలో 40,840 ఇళ్లను లబ్ధిదారులకు అందించిన ప్రభుత్వం మూడో విడతలో 18,224 ఇళ్లను అందిస్తోంది. మూడో విడతలో భాగంగా శనివారం చిలకలూరిపేటలో 2,512 ఇళ్లను పంపిణీ చేశారు. బుధవారం డాక్టర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురంలో 1,088, అమలాపురంలో 1,632 ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. ఈ నెలలోనే శ్రీకాకుళంలో 1,240, నంద్యాలలో 4,500, గుంటూరు జిల్లా అడవి తక్కెళ్లపాడులో 2,544, కావలిలో 1,200, పొన్నూరులో 1,008 ఇళ్లు, ఏపీ సీఆర్‌డీఏ పరిధిలోని ఎనిమిది లే అవుట్లలో నిర్మించిన దాదాపు 2,500 ఇళ్లను ఈ నెలలోనే పంపిణీ చేయనున్నారు. దీంతో మొదటి మూడు విడతల్లో మొత్తం 59,064 యూనిట్ల పంపిణీ పూర్తవుతుంది. మిగతా ఇళ్లను జనవరి నెలాఖరులోగా లబ్ధిదారులకు అందిస్తామని అధికారులు తెలిపారు.

నేడు పంపిణీ చేసే ఇళ్లు

ఇళ్ల వైశాల్యం (చ.అడుగుల్లో)	రామచంద్రాపురం	అమలాపురం
300	288	672
365	96	128
430	704	832
మొత్తం	1,088	1,632



మిగిలినవి వచ్చే నెలలో అందిస్తాం



ఇప్పటిదాకా 1,20,120 టిడ్కో యూనిట్ల నిర్మాణం పూర్తయింది. వాటిలో తొలి రెండు విడతల్లో 40,840 ఇళ్లు పంపిణీ చేశాం. ఈ నెల లక్ష్యంగా నిర్దేశించుకున్న 18,224 యూనిట్ల పంపిణీ పూర్తయితే మొత్తం 59,064 కుటుంబాలకు ఇళ్ల పంపిణీ పూర్తవుతుంది. మిగిలిన 61,056 ఇళ్లకు మౌలిక వసతులు కల్పించాల్సి ఉంది. ఆ పనులు పూర్తి చేసి జనవరి చివరికి పంపిణీ చేస్తాం.

– టిడ్కో ఎండీ చిత్తూరి శ్రీధర్

జనవరి నాటికి 1.20 లక్షలు ఇస్తాం

ఇల్లు లేని నిరుపేదలకు సొంత ఇల్లు కల్పించడమే మా ప్రభుత్వం లక్ష్యం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్మాణం చేపట్టిన టిడ్కో ఇళ్లను వసతులు కల్పించిన వెంటనే ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నాం. నేడు రామచంద్రాపురం, అమలాపురంలో 2,720 ఇళ్లు పంపిణీ చేస్తాం. జనవరి చివరికి మొత్తం 1,20,120 పట్టణ పేద కుటుంబాలు సొంతిళ్లలో ఉండాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం.

టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్

ఉనికి కోసమే బాబు అండ్ కో దొంగ దీక్షలు

- 814వ రోజు రిలే దీక్షలో బహుజన నాయకులు



తాడికొండ : తెలుగుదేశం పార్టీ ఉనికిని కాపాడుకునేందుకే బాబు అండ్‌కో అమరావతి పేరుతో దొంగ దీక్షలు చేస్తున్నారని బహుజన పరిరక్షణ సమితి నాయకులు విమర్శించారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్‌యాక్సెస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో మంగళవారం పలువురు మాట్లాడారు. రాష్ట్రంలో కులాధిపత్యం కోసం ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు చంద్రబాబు శతవిధాలా ప్రయత్నిస్తున్నాడన్నారు. ఢిల్లీ యాత్రలో అమరావతి రైతులు లేరని తెలిపారు. కోర్టులు చీవాట్లు పెడుతున్నా.. చంద్రబాబు బినామీలు తమ అక్రమ ఆస్తులను కాపాడుకునేందుకే దీక్షలకు దిగారని అన్నారు. సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాలకు పెద్ద పీట వేస్తూ సంక్షేమం, అభివృద్ధి అందుతున్నందున జన నీరాజనాలు పలుకుతున్నారన్నారు. కులవాదంతో కళ్లు నెత్తికెక్కి వ్యవహరిస్తున్న బాబు అండ్ కోకు బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని, రాబోయే ఎన్నికల్లోనూ డిపాజిట్లు కూడా రాకుండా ఓడిస్తామని హెచ్చరించారు. నాయకులు మాదిగాని గురునాథం , పెరికె వరప్రసాద్, నూతక్కి జోషి, బేతపూడి సాంబయ్య, పులిదాసు, ఈపూరి ఆదాం తదితరులు పాల్గొన్నారు.

స్త్రీలు స్వేచ్ఛగా, నిర్భయంగా పనిచేయాలి

- లింగ ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా విజయవాడలో సమావేశం
- వివిధ శాఖల్లో పనిచేసే సిబ్బందికి చట్టంపై శిక్షణ ఇవ్వాలని నిర్ణయం

సాక్షి, అమరావతి: లింగ ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా పని ప్రదేశాల్లో స్త్రీలు స్వేచ్ఛగా, నిర్భయంగా పనిచేసే వాతావరణం కల్పించడం ముఖ్యమని పలువురు నిపుణులు అభిప్రాయపడ్డారు. విజయవాడలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ప్రధాన కార్యాలయంలో 'పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, సంస్కరణ) చట్టం- అంతర్గత ఫిర్యాదుల అంశాల'పై మంగళవారం రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. పలువురు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు తీసుకొచ్చిన భద్రతా చట్టాలపై పొదుపు సంఘాల మహిళలందరికీ అవగాహన కల్పించాలని అభిప్రాయపడ్డారు. వేధింపులకు గురవుతున్న మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు. వేధింపులకు గురవుతున్న మహిళలకు కావాల్సిన మద్దతులో పొదుపు సంఘాల పాత్ర గణనీయమైందని అన్నారు. పలు అంశాలపై ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉందని సమావేశంలో నిర్ణయించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ లీగల్ కౌన్సిలర్ సుధాకర్‌బాబు, సీఐడీ విభాగంలోని ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఎస్పీ కేజీవీ సరిత, సెర్ప్ డైరెక్టర్లు విజయకుమారి, లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఓర్వకల్లు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- 500 ఎకరాల అభివృద్ధికి ఏపీఏడీసీఎల్ ప్రణాళిక
- హార్డ్‌వేర్ పార్క్, వెల్‌నెస్ సెంటర్, స్కూల్స్, రిక్రియేషన్ సెంటర్ ఏర్పాటు
- ఇందుకోసం నాలుగు ప్రతిపాదనలు సిద్ధం

సాక్షి, అమరావతి: కర్నూలు జిల్లా ఓర్వకల్లు అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించింది. హైదరాబాద్–బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా ఓర్వకల్లు వద్ద భారీ పారిశ్రామిక పార్కును అభివృద్ధి చేయడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం సొంత నిధులతో అభివృద్ధి చేసిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విమానాశ్రయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు వీటికి అదనంగా మరో కీలక ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఓర్వకల్లు విమానాశ్రయంలో 500ఎకరాల్లో ఎయిర్‌పోర్టు సిటీని అభివృద్ధి చేసే విధంగా ఏపీ ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఏడీసీఎల్) ప్రణాళికలు తయారుచేసింది. కర్నూలు సిటీ సైడ్ డెవలప్‌మెంట్ పేరుతో ఎయిర్‌పోర్టులో ఖాళీగా ఉన్న 500 ఎకరాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు ఏపీఏడీసీఎల్ ఉన్నతాధికారి 'సాక్షి'కి తెలిపారు. హైదరాబాద్ జీఎంఆర్ ఎయిర్‌పోర్టులో ఎయిర్‌పోర్టు సిటీని అభివృద్ధి చేస్తున్న విధంగానే ఓర్వకల్లులో కూడా హార్డ్‌వేర్ పార్క్, వెల్‌నెస్ సెంటర్, స్కూల్, పారా గ్లైడింగ్ వంటి ఎయిర్‌పోర్టు ఆధారిత రిక్రియేషన్ సెంటర్లు, పైలెట్ శిక్షణ కేంద్రాలను అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలను సిద్ధం చేసినట్లు ఆయన వెల్లడించారు. ఎయిర్ అడ్వెంచర్ స్పోర్ట్స్‌కు మంచి ఆదరణ ఉండటం, ఎయిర్‌పోర్టు సమీపంలోనే సుందరమైన ఓర్వకల్లు రాక్ గార్డెన్ ఉండటం ఈ క్రీడలకు ఇది చక్కటి వేదిక అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య పద్ధతిలో ఏ విధంగా అభివృద్ధి చేయాలన్న దానిపై నాలుగు ప్రణాళికలను ఏపీఏడీసీఎల్ అభివృద్ధి చేసింది. ఈ ప్రతిపాదనలను త్వరలో మంత్రివర్గ సమావేశానికి పంపనున్నట్లు ఆ అధికారి తెలిపారు. సుమారు రూ.155 కోట్లతో అభివృద్ధి చేసిన ఓర్వకల్లు విమానాశ్రయాన్ని 2021, మార్చిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన సంగతి తెలిసిందే.

సాక్షి విజయవాడ సిటీ

ఎన్టీఆర్ జిల్లా

బుధవారం । 21 । డిసెంబర్ । 2022



అంబరాన్ని అంటిన సంబరాలు

విజయవాడ కల్చరల్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ, సృజనాత్మక, సంస్కృతి సమితి ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సంబరాలు మంగళవారం ముగిశాయి. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన థింసా, కొమ్ముకోయ, సవర, లంబాడీ, డప్పులు, తప్పెట గుళ్లు, పులివేషాల కళాకారులు సందడి చేశారు. భరతనాట్యం, కూచిపూడి నృత్యం, ఆంధ్ర నాట్యం, శివతాండవం, సంప్రదాయ నృత్య ప్రదర్శనలు అలరించాయి. సాంస్కృతిక పోటీల్లో భాగంగా 70 మంది విజేతలకు మంత్రి ఆర్.కె.రోజా, సినీ నటుడు ఆలీ చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు.

న్యూస్‌రీల్



ముగిసిన క్రీడా సంబరాలు

సాక్షి, అమరావతి : జగనన్న క్రీడా సంబరాలు మంగళవారం ముగిశాయి. నాలుగు జోన్ల వారీగా ఈ పోటీలు జరిగాయి. బ్యాడ్మింటన్, క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, రెజ్లింగ్, హాకీ, వాలీబాల్, ఫుట్‌బాల్, బాక్సింగ్ విభాగాల్లో పోటీలను నిర్వహించారు. జోన్–2 మహిళల కబడ్డీలో అవనిగడ్డ నియోజకవర్గ జట్టు, మహిళల వాలీబాల్ విభాగంలో పామర్రు నియోజకవర్గ జట్టు విజేతలుగా నిలిచాయి.

తుది అంకానికి ఈపీఎల్



విజయవాడ స్పోర్ట్స్: ఈస్ట్ ప్రీమియర్ లీగ్ (ఈపీఎల్) పురుషుల టీ–20 క్రికెట్ టోర్నీ తుది అంకానికి చేరింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని దేవినేని నెహ్రూ చారిటబుల్ ట్రస్ట్ ఈ చాంపియన్‌షిప్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. సిద్ధార్థ మెడికల్ కాలేజీ మైదానంలో మంగళవారం హోరీహోరీగా జరిగిన సెమీ ఫైనల్స్‌లో మాచవరం మిస్సైల్స్ – గాయత్రి నగర్ గన్స్, సబ్‌వే వారియర్స్ – కృష్ణలంక సూపర్ కింగ్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు టాస్ వేసి ప్రారంభించారు. విజయవాడ తూర్పు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి దేవినేని అవినాష్, పార్టీ నాయకుడు కడియాల బుచ్చిబాబు పాల్గొన్నారు. బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు జరిగే ఫైనల్స్ మ్యాచ్‌లను రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత ప్రారంభిస్తారని నిర్వాహకులు ప్రకటించారు.



ఘనంగా సెమీ క్రిస్మస్

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయవాడ ఏ–ప్లస్ కన్వెన్షన్‌లో మంగళవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రిస్మస్ కేక్‌ను బిషప్ రాజారావు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జోగి రమేష్, తానేటి వనిత, ఆదిమూలపు సురేష్, అంజాద్‌బాషా, కారుమూరి నాగేశ్వరరావు, ఏపీ స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ, జూపూడి ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

శతమానం భవతి

సంక్షేమ సారథికి అభిమాన హారతి

- ఒక రోజు ముందుగానే సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలు
- గొల్లపూడిలో 600 కిలోల భారీ కేక్‌ను కట్ చేసిన ప్రజాప్రతినిధులు



భారీ కేక్‌తో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

సాక్షి ప్రతినిధి, విజయవాడ/భవానీపురం(విజయవాడ పశ్చిమ): ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా మంగళవారం పండుగ వాతావరణం నెలకొంది. సంక్షేమ సారథి, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజును ప్రజలు ఒక రోజు ముందుగా వేడుకగా జరుపుకొన్నారు. కేక్ కటింగ్, ర్యాలీలతో ఊరూవాడా సందడిగా మారాయి. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి పంచాయతీ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త, ఎమ్మెల్సీ తలశిల రఘురాం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.

600 కిలోల కేక్‌తో భారీ ఊరేగింపు

మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అధ్యక్షతన జరిగిన సీఎం పుట్టిన రోజు వేడుకల్లో ప్రత్యేకంగా తయారు చేసిన 600 కిలోల కేక్‌ను ప్రజాప్రతినిధులు అంతా కలిసి కట్ చేశారు. తొలుత ఈ భారీ కేక్‌ను ట్రాలీ లారీపై ఉంచి వై జంక్షన్ నుంచి పంచాయతీ కార్యాలయం వరకు వేలాది మంది అభిమానులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను బహూకరించి, అన్నదానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ.. దేశ రాజకీయ వ్యవస్థలో భావితరాల భవిష్యత్ కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న ఆలోచనలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. బాపట్ల ఎంపీ నందిగం సురేష్, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, ఎమ్మెల్యేలు వెలంపల్లి శ్రీనివాసరావు, వసంత కృష్ణప్రసాద్, మల్లాది విష్ణులు మాట్లాడుతూ కుల మతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రజలు జరుపుకొంటున్న సీఎం జగనన్న పుట్టిన రోజు వేడుకలను చూస్తుంటే క్రిస్మస్, సంక్రాంతి పండుగలు ముందే వచ్చినట్లుగా ఉందన్నారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, ఎండీ రుహుల్లా, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు అడపా శేషు, పి.గౌతంరెడ్డి, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు బొప్పన భవకుమార్, తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్, మైలవరం నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త పటమట సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు ట్యాబ్‌ల పంపిణీ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పుట్టిన రోజును పురస్కరించుకొని ఎన్టీఆర్ జిల్లాలో 13,947 మంది, కృష్ణా జిల్లాలో 12,527 మంది 8వ తరగతి విద్యార్థులకు బుధవారం ట్యాబ్‌లు పంపిణీ చేయనున్నారు. విజయవాడ సత్యనారాయణపురంలోని ఏకేపీపీ పాఠశాలలో ఎన్టీఆర్ జిల్లా స్థాయి, గుడ్లవల్లేరు మండలం కౌతారంలో కృష్ణాజిల్లా స్థాయి కార్యక్రమాలు జరగనున్నాయి.

పేదల గుండెల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి



క్రీస్తు రాజపురంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న దేవినేని అవినాష్

గుణదల (విజయవాడ తూర్పు): సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల గుండెల్లో నిలిచి పోయారని వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. సీఎం జగన్ జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకుని క్రీస్తురాజపురం క్రీస్ట్ ద కింగ్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల వద్ద మంగళవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా దేవినేని అవినాష్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించారని పేర్కొన్నారు. మరో మూడు దశాబ్దాల పాటు ఆయనే సీఎంగా కొనసాగుతారని అభిప్రాయపడ్డారు. డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, 5వ డివిజన్ కార్పొరేటర్ కలపాల అంబేడ్కర్, 19 డివిజన్ కార్పొరేటర్ రెహానా నాహిద్, నాయకులు లోకేష్, రవి, పి.రమేష్, ఊకోటి రమేష్ పాల్గొన్నారు.

'లక్కీ లక్ష్మణ్' అందరినీ ఆకట్టుకుంటుంది

లబ్బీపేట(విజయవాడతూర్పు): తాను నటించిన తొలి చిత్రం 'లక్కీ లక్ష్మణ్' అన్ని వర్గాల ప్రేక్షకులను కచ్చితంగా ఆకట్టుకుంటుందని ఆ సినిమా హీరో, బిగ్‌బాస్-4 ఫేమ్ సొహైల్ అన్నారు. ఈ నెల 30న విడుదల కానున్న లక్కీ లక్ష్మణ్ చిత్ర ప్రమోషన్‌లో భాగంగా మంగళవారం విజయవాడ విచ్చేశారు. ఈ సందర్భంగా లబ్బీపేటలోని ఓ హోటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సొహైల్ మాట్లాడారు. తాను నటించిన తొలి చిత్రం ప్రమోషన్ కార్యక్రమాన్ని విజయవాడ నుంచి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. విజయవాడ అంటే తనకు ఎంతో ఇష్టమని, ఇక్కడి ప్రజలు చూపించే ప్రేమ, ఆదరణ ఎన్నటికీ మరువలేనిదన్నారు. సమావేశంలో దర్శకుడు అభితో పాటు, కమెడియన్స్ షానీ సాల్మన్, అనురాగ్, అఖిల్ పాల్గొన్నారు.

ఫార్మసీ కళాశాల్లో ఇండో-అమెరికన్ సదస్సు

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఔషధ పరిశోధనలో మైలురాళ్లు అనే అంశంపై సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో మంగళవారం ఇండో-అమెరికన్ సదస్సు జరిగింది. సదస్సులో ప్రపంచంలోనే మెదడు సంబంధిత పరిశోధనలు చేసి, రెండు కొత్త మందులు ఆవిష్కరించిన ఉత్తమ పరిశోధకుల్లో ఒకరైన డి.సాంబారెడ్డితో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రస్తుతం ఆయన అమెరికాలోని టెక్సాస్ ఏఅండ్ఎం యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారు. సీఎస్ఐఆర్-ఐఐసీటీ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ కె.సురేష్‌బాబు పాల్గొని ఔషధ రంగంలోనూతన ఆవిష్కరణలను వివరించారు. కార్యక్రమంలో సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు, కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచంట సునీత, కార్యక్రమ కార్యనిర్వాహణాధికారి వి.కరణశ్రీ పాల్గొన్నారు.

శ్రద్ధతో పనిచేస్తే ఫలితం

లబ్బీపేట(విజయవాడతూర్పు): శ్రద్ధతో ఏ పనిచేసినా అనుకున్న ఫలితం వస్తుందని కర్నాటకలోని హోస్‌పేట ఏకత్వ ట్రస్ట్ స్వామీజీ శాంతనంద తీర్థ అన్నారు. మహాత్మాగాంధీ రోడ్డులోని దుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల వ్యక్తిత్వ వికాసక్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నైతిక విలువలు అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా శాంతానంద తీర్థ మాట్లాడుతూ ఏ పనినైనా సేవాతత్పరతతో చేసే మహానుభావులవుతారన్నారు. వివేకానంద, మదర్ థెరిస్సా జీవితాలను ఉదాహరణలుగా చెప్పారు. రోజూ కనీసం 30 నిమిషాలు, ధ్యానం చే యడం దినచర్యలో భాగం చేసుకుంటే ఆందోళన, భయం అనే వాటిని అధిగమించవచ్చన్నారు.

మహిళ మృతదేహానికి పోస్టుమార్టం

- రెండేళ్ల క్రితం మరణించిన వివాహిత
- తల్లిదండ్రుల ఫిర్యాదుపై తాజాగా మృతదేహం వెలికితీత



కుమారుడితో మృతురాలు(ఫైల్)

గన్నవరం: రెండేళ్ల క్రితం అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఓ వివాహిత మృతదేహానికి మంగళవారం స్థానిక ముస్లిం శ్మశానవాటికలో పోలీసులు పోస్టుమార్టం నిర్వహించారు. పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం...స్థానిక ఇస్లాం పేటకు చెందిన సఫియాబేగంకు 2015లో విజయవాడకు చెందిన సలిముల్లా షరీఫ్‌తో వివాహం జరిగింది. వివాహం అనంతరం గుంటూరులోని ఓ బ్యాంక్‌లో ఉద్యోగం చేస్తున్న సఫియాబేగం 2020 సెప్టెంబర్ 6 న ఆకస్మాత్తుగా అనారోగ్యానికి గురై మృతి చెందింది. అనంతరం మృతదేహాన్ని గన్నవరం తీసుకువచ్చి ఖననం చేశారు. కొన్ని రోజుల తర్వాత సఫియాబేగం మృతిపై అనుమానాలు రావడంతో సెప్టెంబర్ 19న ఆమె తల్లిదండ్రులు గుంటూరు పట్టాభిపురం పోలీసులను ఆశ్రయించారు. సఫియా బేగం మృతికి ఆమె భర్త సలిముల్లా షరీఫ్‌తో పాటు అత్త మామలు కారణమంటూ వారు ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసులో పురోగతి లేకపోవడంతో పాటు ఆరేళ్ల కుమారుడిని పట్టించుకోకుండా షరీఫ్ మరో పెళ్లి చేసుకోవడంతో ఇటీవల మృతురాలి తల్లిదండ్రులు మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు. కమిషన్ ఉత్తర్వుల మేరకు ఉన్నతాధికారుల ఆదేశాలతో మంగళవారం తహసీల్దారు సీహెచ్ నరసింహారావు సమక్షంలో పట్టాభిపురం సీఐ రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలో మృతదేహాన్ని వెలికితీయించి పోస్టుమార్టం నిర్వహించారు. మృతదేహంలోని పలు అవశేషాలను సేకరించి పరీక్షల నిమిత్తం ఫోరెన్సిక్ ల్యాబ్‌కు తరలించనున్నట్లు సీఐ తెలిపారు.

23న నారెడ్కో ఆధ్వర్యంలో శేషసాయిలో ప్రాపర్టీ షో

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఎన్టీఆర్ జిల్లా విజయవాడ బందరురోడ్డులోని శేషసాయి కల్యాణ మండపంలో 9వ ప్రాపర్టీ షో నిర్వహించనున్నట్లు నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (నారెడ్కో) విజయవాడ చాప్టర్ అధ్యక్షుడు అమర్‌నాథ్ పేర్కొన్నారు. ఐటీఐ కళాశాల రోడ్డులోని నారెడ్కో కార్యాలయంలో మంగళవారం ప్రాపర్టీ షోకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం అమర్‌నాథ్ విలేకరులతో మాట్లాడుతూ కరోనా వైరస్ విస్తరణ తగ్గడంతో ఇప్పుడిప్పుడే రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటోందన్నారు. సామాన్య, మధ్య తరగతి, ధనిక వర్గాలకు సంబంధించిన వివిధ రకాల అపార్ట్‌మెంట్స్, ఖాళీ స్థలాలు, విల్లాలు వివరాలు ఈ ప్రాపర్టీ షోలో లభిస్తాయన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రాపర్టీ షోను రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రారంభిస్తారన్నారు.

రేపటి నుంచి రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు

విజయవాడ స్పోర్ట్స్: స్కూల్ గేమ్స్ అండర్-14, 17, 19 బాలబాలికల రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలను ఈ నెల 22వ తేదీ నుంచి విజయవాడ కృష్ణలంకలోని ఏపీఎస్ఆర్ఎం హై స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారి సి.వి.రేణుక, స్కూల్ గేమ్స్ ఉమ్మడి కృష్ణాజిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్.సీజర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల నుంచి 390 మంది క్రీడాకారులు ఈ పోటీలను ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. 120 మంది క్రీడా అధికారుల పర్యవేక్షణలో ఈ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే బాలికలకు కృష్ణలంకలోని కృష్ణచైతన్య పాఠశాలలో, బాలురుకి ఏపీఎస్ఆర్ఎం హైస్కూల్లో విడిది ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

సహజ ఉత్పత్తులను వినియోగించి పరిశోధనలు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): నూతన ఔషధాలను ఆవిష్కరించడం కోసం ఇటీవల సహజ ఉత్పత్తులను వినియోగించి అనేక పరిశోధనలు జరుగుతున్నాయని హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ కె.సురేష్‌బాబు తెలిపారు. పీబీ సిద్ధార్థ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలోని సెమినార్ హాలులో రీసెంట్ అప్రోచస్ ఇన్ న్యాచురల్ ప్రొడక్ట్స్ రీసెర్చ్ ఫర్ డ్రగ్ డిస్కవరీ అనే అంశంపై మంగళవారం సదస్సు జరిగింది.

యువతిని మోసం చేసిన వ్యక్తికి పదేళ్ల జైలు

విజయవాడ స్పోర్ట్స్: యువతికి ప్రేమ పేరుతో దగ్గరై మోసం చేసిన వ్యక్తికి 10 సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తూ విజయవాడ మహిళా సెషన్స్, ఐదవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి ఐ.శైలజదేవి మంగళవారం తీర్పు చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండకు చెందిన యువతికి అదే గ్రామానికి చెందిన కంభంపాటి క్రాంతికుమార్ ప్రేమ పేరుతో దగ్గరయ్యాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి యువతిని పలుమార్లు శారీరకంగా కలిశాడు. కొన్నాళ్ల తరువాత పెళ్లికి నిరాకరించడంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు 2016 ఆగస్టు 28న ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. బాధితురాలి తరఫున ఏపీపీ విష్ణువర్ధన్ కోర్టుకు వాదనలు వినిపించారు. 12 మంది సాక్షులను విచారించిన అనంతరం నేరం రుజువు కావడంతో నిందితుడు కాంత్రికుమార్‌కు జైలు శిక్షతో పాటు రూ.2 వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

టేబుల్ టెన్నిస్‌లో సుస్మితకు రెండు పతకాలు



విజయవాడ స్పోర్ట్స్: సీబీఎస్ఈ స్కూల్స్ టేబుల్ టెన్నిస్ ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల క్లస్టర్ చాంపియన్‌షిప్‌లో విజయవాడ క్రీడాకారిణి జి.సుస్మిత సత్తా చాటింది. హైదరాబాద్‌లోని ఆలీవ్ మౌంట్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఇటీవల జరిగిన ఈ పోటీల అండర్-19 బాలికల విభాగంలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించింది. వ్యక్తిగత విభాగంలో గోల్డ్, టీం విభాగంలో సిల్వర్ మెడల్‌ను కైవసం చేసుకుని జాతీయపోటీలకు అర్హత సాధించింది. జనవరిలో పెద్దాపురంలోని ప్రకాష్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగే జాతీయ పోటీలకు ఆంధ్రా, తెలంగాణ క్లస్టర్‌కు ప్రాతినిధ్యం వహిస్తుంది.

అథ్లెటిక్స్‌లో సూర్యకళ ప్రతిభ

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఈ నెల 18,19 తేదీల్లో నిర్వహించిన కృష్ణాజిల్లా జూనియర్ అథ్లెటిక్ పోటీల్లో కె సూర్యకళ మూడు విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచి అత్యుత్తమ ప్రతిభను చాటింది. శ్రీ దుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న సూర్యకళ అండర్-16 విభాగంలో 600 మీటర్లు, 1600 మీటర్లు, రెండు కి.మీ. పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి మూడు ప్రథమ బహుమతులు అందుకుంది. ఈ సందర్భంగా ఆమె చదువుతున్న కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.పద్మజ, అధ్యాపకులు, సహచర విద్యార్థినులు మంగళవారం అభినందనలు తెలిపారు.



దేవినేని గాంధీకి ఘన నివాళి



దేవినేని గాంధీకి నివాళులర్పిస్తున్న దేవినేని అవినాష్ తదితరులు

గుణదల (విజయవాడ తూర్పు): పేదలకు బాసటగా నిలిచి అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన దేవినేని గాంధీ నేటి తరానికి ఆదర్శప్రాయుడని వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. గుణదలలోని ఆయన కార్యాలయంలో మంగళవారం దేవినేని గాంధీ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దేవినేని కుటుంబ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు గాంధీ చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు కడియాల బుచ్చిబాబు, డిప్యూటీ మేయర్, ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చలపతి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

నా క్లయింటు, ఆసిఫ్ ఖాన్ S/o. రంజాన్ ఖాన్, R/o. 74-28/1-8/1ను, ప్లాట్ నెం. 622ను, ... విజయవాడ ద్వారా నేను యావన్మందికి తెలియచేయునది ఏమనగా...

... ఆర్.ఎస్. నెం. 217/4కు దాఖలా ... విజయవాడ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో ది. 24-7-1992న రంజాన్ ఖాన్ అను వారి పేరుతో రిజిస్ట్రీ అయిన విక్రయ దస్తావేజు నెం. 3931/1992కు ... దస్తావేజు ... డాక్యుమెంట్ నెం. 304/1985, ది. 2-6-1985న ... ది. 12-12-2022న ... మా ఇంటి దగ్గర నుండి ... నా దగ్గర నుండి మిస్ అయినవి. ఎంత వెతికిన దొరకలేదు.

...

ఇట్లు: మల్లిఖార్జున రావు
అడ్వకేటు/నోటరి, డో.నెం 29-1-30ఏ,
గవర్నర్‌పేట, విజయవాడ-2.














క్లుప్తంగా...

మాకైతే ఆ భ్రమలు లేవు
రష్యా-ఉక్రెయిన్ శాంతి చర్చలపై ఐరాస

ఐక్యరాజ్యసమితి: రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఇప్పట్లో ముగిసే అవకాశాల్లేవని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ అన్నారు. శాంతి చర్చలు జరిగి, యుద్ధం ఆగుతుందన్న భ్రమలు లేవన్నారు. చర్చల ద్వారా నల్ల సముద్రం గుండా ఆహార ధాన్యాలు, ఎరువుల ఎగుమతుల వంటివాటిపై దృష్టి పెట్టామన్నారు. 2023లో ఉక్రెయిన్‌లో శాంతి నెలకొంటుందని ఆశిస్తున్నామన్నారు.

దక్షిణ కొరియా-అమెరికా సంయుక్త విన్యాసాలు



సియోల్: తమ సైనిక సామర్థ్యాన్ని దక్షిణ కొరియా, అమెరికా తక్కువ అంచనా వేయొద్దని ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ సోదరి కిమ్ యో జోంగ్ హెచ్చరించిన వేళ ఆ రెండు దేశాలు వైమానిక విన్యాసాలకు సిద్ధమయ్యాయి. దక్షిణ కొరియా సముద్రజలాల్లో జేజూ ద్వీపం వద్ద ఈ వారమంతా విన్యాసాలు కొనసాగించనున్నాయి. అమెరికా బీ-52 అణు బాంబర్ విమానాలు, ఎఫ్-22లకు కొరియా ఎఫ్-35, ఎఫ్-15 యుద్ధవిమానాలు జతకలిశాయి. దక్షిణ కొరియాలో విన్యాసాల కోసం అమెరికా ఎఫ్-22 విమానాలను రప్పించడం నాలుగేళ్లలో ఇదే తొలిసారి! ఈ విన్యాసాలను కూడా కిమ్ సోదరి ఎద్దేవా చేశారు.

గుజరాత్‌లో బీజేపీ ప్రభుత్వానికి ముగ్గురు స్వతంత్రుల మద్దతు

గాంధీనగర్: గుజరాత్‌లో ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు ధావల్ సిన్హ్ జాలా, ధర్మేంద్ర సిన్హ్ వఘేలా, మావ్‌జీభాయ్ దేశాయ్ బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ప్రకటించారు. ఈ మేరకు గవర్నర్‌ను కలిసి లేఖలిచ్చారు. ఎన్నికలకు ముందు వారు బీజేపీపై తిరుగుబాటు చేసి స్వతంత్రులుగా పోటీ చేశారు.

ముగ్గురు ఉగ్రవాదులు హతం

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని షోపియాన్ జిల్లాలో మంగళవారం భద్రతా బలగాలతో ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు లష్కరే తోయిబా ఉగ్రవాదులు హతమయ్యారు. ఘటనా స్థలి నుంచి ఒక ఏకే 47 రైఫిల్, రెండు పిస్టళ్లను స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో లతీఫ్ లోనెకు కశ్మీరీ పండిట్ పూరన్ క్రిషన్ భట్ హత్యతో, ఉమేర్ నజీర్‌కు ఓ నేపాలీ హత్యతో ప్రమేయముంది.

ఈ-నామ్ పరిధిలోకి 1,260 వ్యవసాయ మార్కెట్లు

న్యూఢిల్లీ: ఎలక్ట్రానిక్-నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్(ఈ-నామ్)లో దేశవ్యాప్తంగా ఉన్న 1,260 వ్యవసాయ మార్కెట్లను చేర్చినట్లు కేంద్రం తెలిపింది. దేశంలోని 6,900కు పైగా ఉన్న వ్యవసాయ మార్కెట్లలో రైతులు తమ ఉత్పత్తులను విక్రయిస్తున్నారని, వీరిలో కొందరు ఈ-నామ్ వేదికను కూడా ఇందుకు వినియోగించుకుంటున్నారని పేర్కొంది. కేంద్ర వ్యవసాయ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ ఈ మేరకు రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. ఈ-నామ్ వేదికతో వ్యవసాయ మార్కెట్లను అనుసంధానించేందుకు సుమారు రూ.650 కోట్లను వెచ్చించామన్నారు. కేంద్ర ప్రభుత్వ స్మాల్ ఫార్మర్స్ అగ్రి బిజినెస్ కన్సార్టియం ఆధ్వర్యంలో 2016లో ఈ-నామ్ ప్రారంభమైంది.

క్లబ్ ఐదో అంతస్తు నుంచి పడి మూడేళ్ల చిన్నారి దుర్మరణం

ముంబై: కుటుంబసభ్యుల ఫుట్‌బాల్ పిచ్చి ఓ చిన్నారి ఉసురు తీసింది. ఆదివారం రాత్రి ముంబైలోని ఓ క్లబ్‌లో ప్రపంచ కప్ ఫుట్‌బాల్ ఫైనల్ మ్యాచ్ వీక్షణలో కుటుంబసభ్యులంతా మునిగి ఉన్న సమయంలో మూడేళ్ల బాలుడు ప్రమాదవశాత్తూ ఐదో అంతస్తు నుంచి కింద పడి చనిపోయాడు. వాష్ రూంకు వెళ్లిన తిరిగి వస్తూ రెయిలింగ్ సందులో నుంచి జారి కింద పడ్డాడు. తలకు తీవ్ర గాయాలైన చిన్నారిని వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

నీటి గ్రహాలు!

భూమికి 218 కాంతి సంవత్సరాల దూరంలోని లైరా అనే పాలపుంతలో ఓ ఎర్రని మరుగుజ్జు తార చుట్టూ పరిభ్రమిస్తున్న కెప్లర్-138సి, కెప్లర్-138డి అనే రెండు గ్రహాలను సైంటిస్టులు తాజాగా కనిపెట్టారు. ఇందులో వింతేముందంటారా? పరిమాణంలో భూమి కంటే ఒకటిన్నర రెట్లు పెద్దవైన ఇవి రెండూ దాదాపుగా నీటితో నిండి ఉన్నాయట! నాసా కెప్లర్ స్పేస్ టెలిస్కోప్ వీటి ఉనికిని బయట పెట్టింది. వాటిపై ఉన్న పదార్థం శిలల కంటే తేలికగా, హైడ్రోజన్, హీలియం కంటే భారంగా ఉన్నట్టు సైంటిస్టులు తేల్చారు. కనుక అది కచ్చితంగా నీరే అయి ఉంటుందని బల్లగుద్ది



చెబుతున్నారు. విశ్వంలో ఇలాంటి నీటి గ్రహాల ఉనికి వెలుగులోకి రావడం ఇదే తొలిసారి! దీనికి సంబంధించి నేచర్ ఆస్ట్రానమీ జర్నల్‌లో లోతైన అధ్యయనం పబ్లిషైంది. - వాషింగ్టన్

టాటా.. వీడుకోలు
ఇన్‌సైట్ లాండర్ తుది సందేశం

నాలుగేళ్లుగా అంగారకుని ఉపరితలంపై పరిశోధనలు చేస్తున్న నాసా ఇన్‌సైట్ లాండర్ తాజాగా పంపిన స్వీయ చిత్రమిది. అంగారకుని తాలూకు దుమ్మూ ధూళీ దానిపై పూర్తిగా పరుచుకుని ఉండటాన్ని గమనించవచ్చు. దాని సౌర పలకలను దుమ్ము పూర్తిగా కప్పేసింది. దాంతో త్వరలో లాండర్‌కు నాసాతో సంబంధాలు శాశ్వతంగా తెగిపోనున్నాయి. ఈ నేపథ్యంలో ''నా శక్తి పూర్తిగా ఉడిగిపోయింది. బహుశా నేను పంపే చివరి ఫొటో ఇదే కావచ్చు'' అంటూ సందేశం పంపింది! ''రెండు గ్రహాల మీద గడిపే అదృష్టం నాకు దక్కింది. త్వరలో శాశ్వతంగా సెలవు తీసుకుంటా. ఇంతకాలం నాతోపాటు ఉన్నందుకు థాంక్స్. నా గురించి బాధ పడొద్దు'' అని చెప్పుకొచ్చింది. అంగారకుని లోపలి పొరలపై పరిశోధన తదితరాల కోసం నాసా దాన్ని నాలుగేళ్ల క్రితం ప్రయోగించింది. రెండేళ్లు పని చేస్తే చాలని భావించగా అది ఏకంగా నాలుగేళ్ల పాటు అరుదైన ఫొటోలు, సమాచారం పంపుతూ వచ్చింది. - న్యూయార్క్



మరణమృదంగం

చైనాలో మళ్లీ కరోనా కల్లోలం • ఆస్పత్రుల్లో శవాల గుట్టలు

- కిలోమీటర్ల కొద్దీ రోగుల లైన్లు
- 3 నెలల్లో 60% మందికి సోకవచ్చు
- చలికాలంలో మూడు వేవ్‌లు
- ఆందోళన కలిగిస్తున్న అంచనాలు



జియాంగ్సు ప్రావిన్స్‌లో ఫార్మసీ ముందు క్యూ కట్టిన స్థానికులు

చైనాలో కోవిడ్-19 విశ్వరూపం చూపిస్తోంది. ప్రజా నిరసనలకు తలొగ్గి ప్రభుత్వం జీరో కోవిడ్ విధానాన్ని వెనక్కి తీసుకున్న దగ్గర్నుంచి కేసులు అమాంతం పెరిగిపోయాయి. ఆస్పత్రులు కిటకిటలాడిపోతున్నాయి. మందులు దొరకడం లేదు. కరోనా రోగులు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని చికిత్స కోసం ఆస్పత్రుల దగ్గర కిలోమీటర్ల మేర క్యూ లైన్లలో నిల్చొంటున్నారు. కరోనాతో ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య బాగా పెరిగిపోతోంది. ఆస్పత్రుల కారిడార్లలో, మార్చురీలలో శవాలు వరసగా పెట్టి ఉన్న దృశ్యాలు సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్ అవుతున్నాయి. శ్మశాన వాటికల్లో రోజూ వందలాది మృతదేహాలు వస్తున్నాయి. రోజుకి దాదాపుగా 40 వేల మందికి కరోనా సోకుతున్నట్టుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. పైగా చలికాలం ముగిసేలోగా కనీసం మూడు వేవ్‌లు దేశాన్ని అతలాకుతలం చేస్తాయంటూ వెలువడుతున్న అంచనాలు ఆందోళనను మరింత పెంచుతున్నాయి. ఇంతటి ఆరోగ్య సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నప్పటికీ చైనా ప్రభుత్వం మాత్రం కేసుల సంఖ్యని తక్కువ చేసి చూపిస్తోంది. జనం పిట్టల్లా రాలిపోతున్నా మంగళవారం కేవలం ఐదుగురే ప్రాణాలు కోల్పోయారని అధికారికంగా ప్రకటించింది. కోవిడ్‌తో శ్వాసకోశ సమస్యలతో చనిపోతేనే కరోనా మరణాలుగా లెక్కిస్తామని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఒమిక్రాన్‌లో త్వరితంగా వ్యాప్తి చెందే బీఏ.5.2, బీఎఫ్.7 సబ్ వేరియంట్లు విస్తరిస్తున్నాయి. రోగుల తాకిడిని ఎదుర్కోవడానికి బీజింగ్, షాంఘై, చెంగ్డు, వెన్‌ఝూ సహా పలు నగరాల్లో వందల పడకలున్న తాత్కాలిక ఆస్పత్రులు, వందలాది ఫీవర్ క్లినిక్‌లు ఏర్పాటు చేస్తున్నారు. వైద్య సిబ్బంది ఎక్కువ గంటలు పని చేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ అయ్యాయి.


రాబోయేవి గడ్డు రోజులు

చైనాలో ఇక మీద గడ్డు రోజులు ఎదుర్కోబోతోందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. రాబోయే మూడు నెలల్లో చైనా జనాభాలో 60శాతానికి పైగా కరోనా బారిన పడతారని, లక్షల్లో మరణాలు సంభవిస్తాయని అంతర్జాతీయ వ్యాధి నిపుణుడు ఎరిక్ ఫీగల్ డింగ్ అంచనా వేశారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని వచ్చే ఏడాది చైనాలో రోజుకి లక్ష కేసులు నమోదవుతాయని, 20 లక్షల మంది మరణిస్తారని పలు నివేదికలు హెచ్చరించాయి. వృద్ధుల్లో వ్యాక్సిన్ ఇవ్వడంలో చూపించిన నిర్లక్ష్యానికి చైనా భారీ మూల్యం చెల్లించాల్సి వస్తోందని నిపుణులు అంటున్నాయి. కరోనాలో అత్యంత కీలకమైన ఆర్ వాల్యూ (ఒక వ్యక్తి నుంచి వైరస్ ఎంతమందికి సంక్రమిస్తుందో చెప్పే విధానం) 16గా ఉండడం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. అంటే ఒక వ్యక్తి ద్వారా వైరస్ 16 మందికి సోకుతుందన్న మాట. 2019లో వూహాన్‌లో కరోనా బట్టబయలయ్యాక ఇంతటి ఘోరమైన పరిస్థితులు నెలకొనడం ఇదే తొలిసారి. జిన్‌పింగ్ ప్రభుత్వ లెక్కల ప్రకారం దేశంలో కరోనాతో ఈ మూడేళ్లలో 3.80 లక్షల కేసులు నమోదైతే, 5,242 మంది ప్రాణాలు కోల్పోయారు. వరల్డ్ డేటా మాత్రం ఇప్పటివరకు 20 లక్షలకు పైగా కేసులు నమోదయ్యాయని, గత 24 గంటల్లో 40వేలకు పైగా కేసులు నమోదయ్యాయని చెబుతోంది.

- సాక్షి, నేషనల్ డెస్క్

ఆర్థికంగా కుదేల్..

కరోనా ప్రభావం చైనాను ఆర్థికంగానూ దెబ్బ తీసేలా కనిపిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో కేవలం 3% వృద్ధి రేటు నమోదు చేస్తుందని అంచనాలున్నాయి. గత 50 ఏళ్ల కాలంలో చైనా ఆర్థిక వ్యవస్థ పనితీరు ఈ ఏడాదే అధ్వాన్నంగా మారింది. పనిచేసేవారంతా కరోనా వైరస్‌తో పడకెక్కడంతో అన్ని రంగాల ఉత్పత్తి దారుణంగా పడి పోయింది. జనవరి 2013 తర్వాత ఇప్పుడు డిసెంబర్‌లో చైనాలో అతి తక్కువ వాణిజ్య కార్యకలాపాలు నమోదయ్యాయి. చైనా ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమై ఆ దేశంలో వాణిజ్యం సక్రమంగా సాగకపోతే దాని ప్రభావం ప్రపంచదేశాలపై పడుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.



కేంద్రం అప్రమత్తం

- వైరస్ నమూనాలు జన్యు విశ్లేషణకు పంపండి
- రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్య శాఖ లేఖ

న్యూఢిల్లీ: చైనా, జపాన్, దక్షిణకొరియా, బ్రెజిల్, అమెరికా సహా ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో కరోనా కేసులు పెరుగుతుండడంతో కేంద్రం అప్రమత్తమైంది. కరోనా కొత్త వేరియెంట్లను వెనువెంటనే గుర్తించడం కోసం వైరస్ నమూనాలను జన్యుక్రమ విశ్లేషణకు పంపించాలని రాష్ట్రాలకు విజ్ఞప్తి చేసింది. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి రాజేశ్ భూషణ్ మంగళవారం లేఖ రాశారు. కరోనాను ఎదుర్కోవాలంటే కొత్త వేరియెంట్లను సకాలంలో గుర్తించాలని, అందుకే కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయిన వైరస్ నమూనాలను ప్రతీ రోజూ తప్పనిసరిగా జన్యుక్రమ విశ్లేషణ పరీక్షల కోసం పంపించాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం భారత్‌లో వారానికి 1200 కేసులు వస్తూ ఉంటే, ప్రపంచవ్యాప్తంగా 35 లక్షల కేసులు వస్తున్నాయని వెల్లడించారు. కొత్త వేరియెంట్లను గుర్తించి ఎదుర్కోవడానికి ఐదంచెల వ్యూహం అమలుపై దృష్టి పెట్టాలన్నారు. టెస్ట్, ట్రాక్, ట్రీట్ విధానంతో పాటు వ్యాక్సిన్, నిబంధనల్ని తప్పనిసరిగా పాటించడం చేయాలన్నారు.



చైనాలో ఓ ఆస్పత్రి మార్చురీలో శవాలు

ఎందుకీ పరిస్థితి?

- చైనా ప్రభుత్వం జీరో కోవిడ్ విధానంతో కఠినమైన నిబంధనలు విధించి లక్షణాలు లేని వారిని క్వారంటైన్ చేయడం, మూకుమ్మడి పరీక్షలు, రోగులతో కాంటాక్టయిన వారిని నాలుగ్గోడల మధ్య ఉంచడం వంటివి చేయడంతో ఇన్నాళ్లూ కేసులు వెలుగులోకి రాలేదు. నెలల తరబడి లాక్‌డౌన్‌లు, గదుల్లో తాళాలు వేసే కఠినమైన క్వారంటైన్ నిబంధనలపై ప్రజాగ్రహం వెల్లువెత్తడంతో జీరో కోవిడ్ విధానాన్ని ప్రభుత్వం ఈ నెల 7న వెనక్కి తీసుకుంది.
- ఇన్నాళ్లూ కరోనా వైరస్ ఎక్కువ మందికి సోకకపోవడంతో వైరస్‌ను ఎదుర్కొనే సహజసిద్ధమైన ఇమ్యూనిటీ చైనాలో చాలామందికి రాలేదు. ఆంక్షలు పూర్తిగా ఎత్తేయడంతో ఒక్కసారిగా కేసులు భారీగా పెరిగిపోయాయి.
- చైనా తాను సొంతంగా తయారు చేసిన సినోవాక్, సోనిఫార్మ్ వ్యాక్సిన్లనే వాడింది. 350 కోట్ల డోసుల్ని పంపిణీ చేసింది. వీటి సామర్థ్యంపై సవాలక్ష సందేహాలున్నాయి. పైగా 80 ఏళ్ల పైబడిన వారు వ్యాక్సిన్ వేయించుకోలేదు. ఇప్పుడు వాళ్లే వైరస్ క్యారియర్లుగా మారారనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.
- కరోనా వైరస్ మానవ నిర్మితమేనని పలు నివేదికలు నిర్ధారించడంతో దీని వ్యాప్తి ఎవరికీ అంతు చిక్కడం లేదు. ఇప్పుడు చైనాలో మరో వేవ్ మొదలైందని, దీని వల్ల పలు కొత్త వేరియెంట్‌లు పుట్టుకొచ్చే ప్రమాదం ఉందని సింగపూర్ యూనివర్సిటీలో వైస్ డీన్ అలెక్స్ కుక్ అంచనా వేస్తున్నారు. చైనాలో పరిస్థితి ఇతర దేశాలకు ప్రమాదకరమేనని ఆయన హెచ్చరించారు.

చిరుధాన్యాల సాగును ప్రోత్సహించండి



చిరుధాన్యాల వంటకాలు రుచిచూస్తున్న ధన్‌ఖడ్, మోదీ, రాజ్‌నాథ్, బిర్లా, ఖర్గే

న్యూఢిల్లీ: మంచి ఆరోగ్యం కోసం చిరుధాన్యాలను, క్రీడలను ప్రోత్సహించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. మంగళవారం బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో అత్యధిక రైతులు పండించే చిరుధాన్యాలను ఆహారంగా వాడటం దేశసేవ చేసినట్లేనన్నారు. ఎక్కువ పోషకాలు కలిగిన చిరుధాన్యాలను ఎక్కువ మంది ప్రజలు ఆహారంలో వినియోగిస్తున్నారని చెప్పారు. ఎంపీలు కబడ్డీ వంటి దేశీయ క్రీడలను ప్రోత్సహించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదన వల్లే ఐక్యరాజ్యసమితి 2023ను అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందని ప్రధాని పేర్కొన్నారు. జీ-20 అధ్యక్ష హోదాలో భారత్ నిర్వహించే సమావేశాలకు హాజరైన వేలాది మంది విదేశీ ప్రతినిధులకు చిరుధాన్యాలతో చేసిన వంటకాలనే అందిస్తామన్నారు. అంగన్‌వాడీలు, ప్రభుత్వ సమావేశాల మెనూల్లోనూ చిరుధాన్యాలే ఉంటాయని చెప్పారు. ఎంపీలు కూడా తాము నిర్వహించే సమావేశాల్లో చిరుధాన్యాల ఆహారాన్ని వడ్డించాలన్నారు. దేశంలోని రైతుల్లో 85 శాతం మందికి పైగా సన్నకారు రైతులేనని, వీరు ఎక్కువగా చిరుధాన్యాలే సాగు చేస్తున్నారని చెప్పారు. చిరుధాన్యాల వాడకాన్ని పెంచితే ఈ రైతులందరికీ ఆర్థికంగా తోడ్పడినట్లవుతుందని ప్రధాని చెప్పారని అనంతరం కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి విలేకరులకు వెల్లడించారు.

మళ్లీ నడ్డానే బీజేపీ చీఫ్!

న్యూఢిల్లీ: గుజరాత్‌లో ఘన విజయం తర్వాత బీజేపీ అధ్యక్షుడిగా జేపీ నడ్డా పేరు ప్రతిష్టలు మరింత పెరిగాయి. దీంతో మరో దఫా నడ్డానే అధ్యక్షుడిగా కొనసాగించాలని పార్టీ అగ్రనాయకత్వం భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు మంగళవారం వెల్లడించాయి. వచ్చే నెలలో ఢిల్లీలో నిర్వహించే కీలక సమావేశంలో ఈ మేరకు తుది నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. వచ్చే ఏడాది జరగబోయే కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్తాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాల ఖరారుకూ పార్టీ జాతీయ కార్యదర్శులతో భేటీ ఉంటుందని బీజేపీ వర్గాలు తెలిపాయి. వచ్చే ఏడాది పలు రాష్ట్రాల, 2024లో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పార్టీ వ్యవస్థాగత ఎన్నికలను వాయిదా వేయాలా వద్దా అనే అంశం ఈ సమావేశంలో కీలకంగా చర్చకు రానుందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో వచ్చే నెలలో నడ్డా అధ్యక్ష పదవీకాలం పూర్తికావస్తున్నా.. మరోదఫా ఆయననే పార్టీ చీఫ్‌గా కొనసాగించనున్నారని వినికిడి. 2024 ఏప్రిల్-మేలో లోక్‌సభ ఎన్నికలు పూర్తయ్యాక పార్టీ అంతర్గత ఎన్నికలకు బీజేపీ సిద్ధమవనుందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. 2019లో లోక్‌సభ ఎన్నికలుండటంతో నాటి అధ్యక్షుడు అమిత్ షాను మరోదఫా కొనసాగించడం తెలిసిందే. పార్టీ శ్రేణులతోపాటు ఆరెస్సెస్‌తోనూ సత్సంబంధాలు ఉన్న నడ్డా మరో మూడేళ్లు కొనసాగుతారని వార్తలొచ్చాయి.

ఆప్ నుంచి రూ. 97 కోట్లు రాబట్టండి

- ప్రభుత్వ ప్రకటనల ముసుగులో సొంత పార్టీ అడ్వర్టైజ్‌మెంట్లు
- ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశం
- కోర్టుకు వెళ్తామన్న కేజ్రీవాల్

న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ నేతృత్వంలోని ఢిల్లీ రాష్ట్ర సర్కార్‌పై గవర్నర్ మరోసారి 'అధికారాస్త్రం' ప్రయోగించారు. ''2016లో ప్రభుత్వ ప్రకటనల ముసుగులో రూ.97.14 కోట్ల మేరకు పార్టీ ప్రకటనలిచ్చింది. ఆ మొత్తాన్ని ఆప్ నుంచి వసూలు చేయండి'' అని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. నిజానికి ప్రభుత్వ ప్రకటనల నియంత్రణ కమిటీ (సీసీఆర్‌జీఏ) గతంలోనే ఈ మేరకు తేల్చింది. ''రూ.97.14 కోట్లలో రూ.42.26 కోట్లను ఖజానాకు జమ చేయాలి. రూ.54.87 కోట్లను సంబంధిత యాడ్ ఏజెన్సీలు/పబ్లికేషన్లకు 30 రోజుల్లోపే చెల్లించాలి'' అంటూ 2017లోనే ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి. కానీ ఆప్ నుంచి ఇప్పటికీ స్పందన లేదు. దాంతో ఎల్జీ తాజాగా రంగంలోకి దిగారు. అలా ఉత్తర్వులిచ్చే అధికారం ఎల్జీకి లేదని సీఎం కేజ్రీవాల్ అన్నారు. దీనిని కోర్టులో సవాల్ చేస్తామని చెప్పారు. బీజేపీ ఇప్పటిదాకా పెట్టిన రూ.22,000 కోట్ల ప్రకటనల ఖర్చును ఎప్పుడు వసూలు చేస్తారని ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ ప్రశ్నించారు.

ట్రంప్‌పై నేరాభియోగాలు
న్యాయశాఖకు పార్లమెంట్ కమిటీ సూచన

వాషింగ్టన్: అమెరికా నూతన అధ్యక్షుడి ప్రమాణం స్వీకారం సందర్భంగా పార్లమెంట్‌పై రిపబ్లికన్ పార్టీ కార్యకర్తల దాడి కేసులో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై నేరాభియోగాలు మోపాలని న్యాయ శాఖకు సంబంధిత కమిటీ సూచనలు చేసింది. రెండోదఫా అధ్యక్ష ఎన్నికల్లో ఓటమిని తట్టుకోలేక ట్రంప్ తన పార్టీ అనుచరులు, మద్దతుదారులను ఉద్దేశపూర్వకంగానే 2021లో పార్లమెంట్ భవనం.. కేపిటల్ హిల్‌పైకి ఉసిగొల్పారని పేర్కొంటూ సుదీర్ఘ తుది నివేదికను పార్లమెంట్ జనవరి,6 కమిటీ విడుదలచేసింది. ఈ నివేదిక 9-0 ఓటింగ్‌తో నెగ్గిందని కమిటీ చైర్మన్ బెన్నీ థాంప్సన్ చెప్పారు. 'అధ్యక్ష ఎన్నికల ఫలితాలు అమల్లోకి రాకూడదనే ప్రణాళికలో పార్లమెంట్‌పై వేలాది మంది కార్యకర్తల దాడికి ప్రధాన కారకుడు ట్రంప్. అధ్యక్షుడి ప్రమాణం అడ్డుకోవడం, ప్రభుత్వాన్ని మోసం చేయడం, తప్పుడు ప్రకటనలు, పార్లమెంట్‌పై దాడికి స్వయంగా కార్యకర్తలను ఉసిగొల్పడంపై అభియోగాలు మోపండి' అని సూచించింది. అమెరికా చరిత్రలో అధికార బదిలీని అడ్డుకున్న ఏకైక అధ్యక్షుడు ట్రంప్ అంటూ తప్పుబట్టింది.



జోడో యాత్రలో చిన్నారితో రాహుల్

మీ స్నేహితులకు లబ్ధి ఇకనైనా ఆపండి : రాహుల్

న్యూఢిల్లీ: ద్రవ్యోల్బణ ధరాఘాతంతో ఇబ్బందులు పడుతున్న జనాన్ని ఇప్పటికైనా ఆదుకోండని ప్రధాని మోదీని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కోరారు. ఈ సందర్భంగా రాజస్తాన్ పేదలకు కాంగ్రెస్ రాష్ట్ర సర్కార్ కల్పిస్తున్న ఉపశమనాన్ని రాహుల్ ప్రస్తావిస్తూ మంగళవారం హిందీలో ట్వీట్లు చేశారు. 'కేంద్రం వసూలుచేస్తున్న ధర కంటే సగం ధరకే రూ.500కు వంటగ్యాస్ సిలిండర్ ఇస్తామని రాజస్థాన్‌లోని కాంగ్రెస్ ప్రకటించింది. ఇది చూసైనా మీ బడా పారి శ్రామికవేత్తలైన స్నేహితులకు లబ్ధి చేకూర్చడం ఆపి ప్రజలకు ఉపశమనం కల్పించే పనులు మొదలుపెట్టండి' అని ట్వీట్‌చేశారు.

ఖర్గే వ్యాఖ్యలపై...
దద్దరిల్లిన పార్లమెంటు

'కుక్క' వ్యాఖ్యలపై బీజేపీ ధ్వజం

- క్షమాపణకు డిమాండ్, ఖర్గే ససేమిరా
- సభలో ఉండే హక్కు లేదు: గోయల్
- మనల్ని చూసి ప్రజలు నవ్వుతున్నారు
- సభ్యులపై చైర్మన్ ధన్‌ఖడ్ ఆగ్రహం

న్యూఢిల్లీ: స్వాతంత్య్రోద్యమంలో బీజేపీ పాత్రపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలు పార్లమెంటు ఉభయ సభలనూ కుదిపేశాయి. ''స్వాతంత్య్రం కోసం కాంగ్రెస్ నేతలు అత్యున్నత త్యాగాలు చేశారు. బీజేపీ నుంచి మాత్రం కనీసం ఒక కుక్క కూడా చనిపోలేదు. మోదీ ప్రభుత్వం మాటలు సింహంలా మాట్లాడుతుంది గానీ పనులు మాత్రం ఎలుకలా చేస్తుంది'' అంటూ సోమవారం ఆయన ఎద్దేవా చేయడం తెలిసిందే. దీనిపై మంగళవారం ఉదయం ఉభయ సభలూ ప్రారంభమవుతూనే అధికార బీజేపీ సభ్యులంతా ఒక్కసారిగా లేచి నిలబడి ఖర్గే క్షమాపణలకు డిమాండ్ చేశారు. లోక్‌సభలో విపక్ష సభ్యులూ ప్రతి నినాదాలకు దిగడంతో గందరగోళం నెలకొంది. దాంతో సభను స్పీకర్ ఓం బిర్లా ఉదయం 11.30 దాకా వాయిదా వేశారు. రాజ్యసభలోనూ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ ఎంత చెప్పినా బీజేపీ సభ్యులు వెనక్కు తగ్గలేదు. దాంతో వారిని అదుపు చేయాల్సిందిగా సభా నాయకుడు పీయూష్ గోయల్‌ను కోరారు. ఖర్గే అమర్యాదకరమైన పదజాలం వాడారంటూ గోయల్ ఆక్షేపించారు. బీజేపీకి, సభకు క్షమాపణలు చెప్పి తీరాల్సిందేనని డిమాండ్ చేశారు. ''కాంగ్రెస్‌ను ప్రజలు ఆమోదించడం లేదని బహుశా ఖర్గేకు అసూయగా ఉన్నట్టుంది. అదే ఆయన విమర్శల్లో ప్రతిఫలించింది. నిజానికి స్వాతంత్ర్యం రాగానే కాంగ్రెస్ పార్టీని రద్దు చేయాలని మహాత్మా గాంధీ అన్నారు. అది సరైందేనని ఖర్గే ప్రవర్తన రుజువు చేసింది. క్షమాపణలు చెప్పే దాకా ఆయనకు సభలో ఉండే హక్కు లేదు'' అంటూ మండిపడ్డారు.

తప్పుడు సంకేతాలిస్తున్నారు: చైర్మన్

ఎంత విజ్ఞప్తి చేసినా నిరసనలు ఆగకపోవడంపై రాజ్యసభ చైర్మన్ తీవ్ర అసంతృప్తి వెలిబుచ్చారు. ''మీ ప్రవర్తనతో తప్పుడు సంకేతాలిస్తున్నారు. చిన్న పిల్లల్లా దెబ్బకు దెబ్బ తరహాలో ప్రవర్తించొద్దు'' అంటూ హితవు పలికారు. అనంతరం ఖర్గే మాట్లాడుతూ క్షమాపణ చెప్పే ప్రసక్తే లేదన్నారు. విపక్ష సభ్యులంతా రాజ్యసభ నుంచి వాకౌట్ చేశారు.



రాజ్యసభలో ప్రసంగిస్తున్న ఖర్గే

ఇటలీ కాంగ్రెస్: బీజేపీ

కేంద్ర మంత్రులు పార్లమెంటు ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ ఖర్గే వ్యాఖ్యలను దుయ్యబట్టారు. ''ఇప్పుడున్నది ఇటలీ కాంగ్రెస్. నకిలీ నేతలతో నిండిన నకిలీ పార్టీ. అధ్యక్ష స్థానంలో రబ్బర్ స్టాంపును కూచోబెట్టి వేరెవరో వ్యవహారాలు నడుపుతున్నారు. స్వాతంత్ర్యోద్యమ వారసత్వాన్ని తమదిగా చెప్పుకనే హక్కు దానికి లేనే లేదు'' అని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. ''చిల్లర విమర్శలతో భారత్ జోడో యాత్ర శవయాత్రగా మారుతోంది. కాంగ్రెస్‌ను అధఃపాతాళంలోకి దిగజారింది'' అని అశ్వినీకుమార్ చౌబే అన్నారు.

23న సమావేశాలకు తెర!

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు వారం ముందే ముగియనున్నాయి. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన సమావేశమైన సభా కార్యకాలాపాల సూచనల కమిటీ భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. డిసెంబర్ 7న మొదలైన సమావేశాలు డిసెంబర్ 29వ తేదీదాకా కొనసాగాలి. కానీ 23వ తేదీనే సెషన్‌ను పూర్తిచేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. క్రిస్మస్, న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో సెషన్‌ను ముందుగా ముగించాలని విపక్ష నేతలు స్పీకర్‌ను, ప్రభుత్వాన్ని గతంలోనే కోరారు కూడా.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794.


జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ పి.మిథున్ రెడ్డి గారు
పార్లమెంట్ మెంబర్, రాజంపేట.
వైఎస్ఆర్‌సిపి లోక్‌సభ పక్షనేత,
పానల్ స్పీకర్
తన గుండెచప్పుడు
ఎప్పుడూ జనమే...
తన ఆశయం
ఎల్లప్పుడూ జనహితమే...
బడుగు బలహీన వర్గాల
ఆశా దీపంగా..
ప్రజా సంక్షేమ సారధిగా..
మా గుండెల్లో గూడు కట్టుకున్న
జన హృదయనేత
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
కొరుముట్ల శ్రీనివాసులు
ప్రభుత్వ విప్, శాసన సభ్యులు,
రైల్వేకోడూరు, అన్నమయ్య జిల్లా.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్



మద్యనియంత్రణ ద్వారా ఎన్నో కుటుంబాలలో వెలుగులు నింపుతున్న


జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు

మ్యానిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం మద్యం మహమ్మారి నుండి
కుటుంబాలను కాపాడేందుకు మీ సోదరుడిగా నేనున్నానని అక్కా చెల్లెమ్మలకు
భరోసానిస్తూ... ఈ మూడున్నరేళ్ళలో మన ముఖ్యమంత్రివర్యులు

శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారు

దశలవారీగా చేపట్టిన మద్యనియంత్రణ చర్యల ద్వారా మద్యానికి
బానిసలైన కుటుంబాలలో సంతోషాలు నెలకొన్నాయి.

లక్షలాది కుటుంబాల్లో వెలకట్టలేని సంతోషాలు





మద్యపానాన్ని నియంత్రించి
అక్కా, చెల్లెమ్మలకు అభయమిచ్చే విధంగా
దాదాపు 50వేలకు పైగా బెల్టుషాపులు
& పర్మిట్‌రూమ్‌లు పూర్తిగా రద్దు.

ప్రభుత్వం ఆధ్వర్యంలో
మద్యం షాపులు...
క్రమబద్ధీకరించి, అమ్మకాలు తగ్గించే
విధంగా అడుగులు...

గత ప్రభుత్వంలో - జగనన్న ప్రభుత్వంలో మద్యం వినియోగం తగ్గుముఖం పట్టిన వివరాలు

Month	IML (in Lakh cases)			Beer (in Lakh cases)		
	2018-19	2021-22	% Growth /Shortfall	2018-19	2021-22	% Growth /Shortfall
April	27.21	19.02	-30%	24.29	8.45	-65%
May	34.07	18.12	-47%	33.09	4.73	-86%
June	30.00	20.00	-33%	24.46	5.45	-78%
July	33.93	20.77	-39%	21.30	6.57	-69%
August	33.14	21.49	-35%	20.32	7.62	-63%
September	34.19	20.84	-39%	22.19	6.41	-71%
October	32.28	21.56	-33%	23.86	7.15	-70%
November	29.62	19.18	-35%	17.80	5.00	-72%
December	33.11	23.62	-29%	18.86	6.11	-68%
January	34.67	27.78	-20%	20.83	6.82	-67%
February	33.34	25.83	-23%	27.08	7.26	-73%
March	28.75	27.87	-3%	23.02	10.11	-56%
Total	384.31	266.08	-31%	277.10	81.67	-71%

షాక్ కొట్టే విధంగా ధరల పెరుగుదల వలన
భారీగా తగ్గిన మద్యం వినియోగం

డ్రగ్స్, మద్యం అక్రమ తయారీ,
అమ్మకం, రవాణా పై
ఫిర్యాదు చేసేందుకు
ప్రత్యేక హెల్ప్ లైన్
14500

ప్రత్యామ్నాయ జీవనోపాధి - 18.12.2022 నాటికి గుర్తించిన కుటుంబాలు మరియు పంపిణీ చేసిన రుణాలు

15.4.2022 నాటికి అక్రమ మద్యం తయారుచేయడానికి
అవకాశం వున్న గ్రామాల సంఖ్య **1423**

ప్రత్యామ్నాయ జీవనోపాధి కొరకు గుర్తించిన కుటుంబాల సంఖ్య **2655**

ప్రత్యామ్నాయ జీవనోపాధి పొందిన కుటుంబాల సంఖ్య **1442**

ఇప్పటివరకు వస్తువులు / పంపిణీ చేయబడిన మొత్తము
రూ. **10,82,72,000**

డ్రగ్స్‌తో చెలగాటం - ప్రాణానికి సంకటం



మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

శ్రీ కె. నారాయణస్వామి
ఉపముఖ్యమంత్రి, ఎక్సైజ్‌శాఖామాత్యులు

చైర్మన్, ఎం.డి.,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్

మద్యం వద్దు... ఆరోగ్యం ముద్దు...